# కావ్య పరిచయము

[illegible]



శాస్త్రనిఘంటువు - 12

# చరిత్ర - రాజనీతి శాస్త్రము


సంకలనము

డా. వై. విఠల్‌రావు, ఎమ్. ఏ., పిహెచ్. డి., బి.ఎడ్.,

రిటైర్డ్ హెడ్, చరిత్రశాఖ, డి. ఎన్. ఆర్. కాలేజి,

భీమవరం

పరిశీలన

ఆచార్య జి. రాంరెడ్డి, ఎమ్. ఏ., ఎల్. ఎల్. బి.,

వైస్ ఛాన్సెలర్, ఓపెన్ యూనివర్సిటీ,

హైదరాబాదు





తెలుగు అకాడమి

హైదరాబాదు

1983

Saastra nighantuvu: charitra-raajaneeti Saastramu: (Dictionary of History and Political Science) Compilor: Dr. Y. Vittal Rao; Scrutinizer: Prof. G. Ram Reddy, First Edition 1983; pp iv + 106.



*First Edition, 1983*

*Copies: 1000*

Published by TELUGU AKADEMI, Hyderabad - 500 029, (Andhra Pradesh) under the Centrally Sponsored Scheme of production of Books and Literature in Regional languages at the University level, of the Government of India in the Ministry of Education and Social Welfare (Department of Culture) New Delhi.



*Price:* Rs. 6-00

Printed in India
Text at Avon Printing Works, Esamia Bazar, Hyderabad – 500 027
Cover at A. P. Printers & Packagers, Hyderabad – 500 001
Andhra Pradesh.

# భూమిక

తెలుగు అకాడమి ఇంటర్మీడియట్ స్థాయిలో పాఠ్యగ్రంథాలను, డిగ్రీ స్థాయిలో పఠనీయ గ్రంథాలను సిద్ధపరుస్తున్న సమయంలో అనేక సాంకేతిక పదాలను సేకరించి, ప్రమాణీకరించి ప్రయోగించవలసి వచ్చింది. తరవాతి కాలంలో సువిస్తృత పరిధి కలిగిన అనువాదాలు, మోనోగ్రాఫ్‌లు మొదలయిన సంప్రదింపు గ్రంథాలు ప్రచురించే సందర్భంలో ఈ పదాల సంఖ్య పెరుగుతూ వచ్చింది. అకాడమీ ప్రచురణలలో ఉపయోగించిన సాంకేతిక పదాలను రాష్ట్రవ్యాప్తంగా పునరభ్యసన గోష్ఠులలో చర్చించి, విశ్వవిద్యాలయాచార్యుల సహాయంతో పునఃప్రమాణీకరించడమైనది. గ్రంథ ప్రచురణ సందర్భంలో రచయితల, సంపాదకుల, పాఠకుల ఉపయోగార్థం ఆ యా గ్రంథాలలో వచ్చే పారిభాషిక పదాలను వాటి చివర చేర్చడమేకాక, ప్రత్యేక కోశాలుగా కూడా ప్రచురించడం జరిగింది.

కాలక్రమాన ఆ యా గ్రంథాలలో ప్రయోగించిన పారిభాషిక పదాలతోబాటు ఉత్తరోత్తరా ప్రచురించబోయే వైజ్ఞానిక గ్రంథాలలో ఉపయోగించే పదాలను, ఆ యా శాస్త్రాలలో విశేష పరిశ్రమ చేసి పేరుమోసిన విద్వాంసుల జీవిత విశేషాలను, పరిశోధన విశేషాలను, సాంకేతిక పదజాలాన్ని, చిహ్నాలనూ వివరిస్తూ అవసరాన్నిబట్టి రేఖాచిత్రాలతో సహా ప్రచురించవలెనని సంకల్పించడం జరిగింది. ఇంతకుముందు తెలుగులో కొన్ని పారిభాషిక పదకోశాలు వచ్చినప్పటికి అవి నిఘంటువులుగా పేర్కొనదగినవి కావు. వాటి పరిధి పరిమితం. ఈ శాస్త్రనిఘంటువుల ద్వారా విద్యార్థుల, అధ్యాపకుల తక్షణ ప్రయోజనాలేకాక అనియత, నియతేతర విద్యాభిమానుల అవసరాలను కూడా చాలా వరకు తీర్చగలమని ఆశిస్తున్నాము. ఎంతో అభివృద్ధి పొందిన భాషలలో తప్ప శాస్త్ర నిఘంటువులు రావేదు. అందువల్ల ఈ మా ప్రయత్నం తెలుగు భాషను మరింత పరిపుష్టం చేయడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాము.

ఇంత విస్తృత పరిధిలో తెలుగులో శాస్త్ర నిఘంటువులను సిద్ధపరిచి ప్రచురించడం ఇదే మొదటిసారి. అందువల్ల వీటిలో ఏవైనా కొన్ని లోపాలుండవచ్చు. సహృదయ విమర్శకులు చేసిన సూచనలు పరిశీలించి మలిముద్రణలో పరిష్కృత నిఘంటువులను ప్రచురించగలము.

**అంగ్‌కోర్‌వాట్ Angkorvat** ఆగ్నేయాసియా లోని కంబోడియా (కంబుజ రాజ్యము) లోని విష్ణుదేవాలయము. దీనిని క్రీ. శ. 9వ శతాబ్దం లోని రెండో జయవర్మ నిర్మించినాడు. ఇది ఖ్మేర్ (Khmer) వాస్తు శిల్పశైలి ననుసరించి నిర్మితము.

**అంచనాల కమిటీ Estimates committee** శాసన సభ కమిటీలలో ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒక కమిటీ. భారత రాజ్యాంగంలో కేంద్ర పార్లమెంట్‌లోను, రాష్ట్ర శాసన సభలలోను ఒక్కొక్క కమిటీ ఉన్నది. దీని ముఖ్య విధులు బడ్జెట్ అంచనాలను పరిశీలించి పొదుపు చర్యలను గురించి ప్రభుత్వానికి సిఫారసు చేయడం, ఏ రూపంలో బడ్జెట్ అంచనాలు సమర్పించవలెనో, సూచనలు చేయడం.

**అంతర్జాతీయతావాదము Internationalism** సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక ప్రగతి కోసం రాజ్యాలు పరస్పరం సహకరించుకొని తీరవలెననే వాదము. ఇది తీవ్ర జాతీయ వాదానికి విరుద్ధము.

**అంతర్జాతీయ న్యాయము International law** రాజ్యాల పరస్పర సంబంధాలను నియతం చేసే నిబంధనల సముదాయమే అంతర్జాతీయ న్యాయము. దీనిలో (i) అంతర్జాతీయ సంస్థలు, వ్యవస్థలు, వాటి పరస్పర సంబంధాలు, అవి పనిచేసే తీరుతెన్నులు, వాటికి సంబంధించిన న్యాయ నిబంధనలు, రాజ్యాలతోను, వ్యక్తులతోను వాటి సంబంధాలు (ii) అంతర్జాతీయ సమాజానికి సంబంధించిన హక్కులపట్ల, విధులపట్ల ఆసక్తి ఉన్నంతవరకు వ్యక్తులకూ, రాజ్యేతర సంస్థలకూ సంబంధించిన కొన్ని న్యాయ నిబంధనలు చేరి ఉంటాయి.

**అక్బర్ Akbar the great** అక్బర్ మూడో మొఘల్ చక్రవర్తి (1556-1605). హుమాయూన్, హమీదాలు తల్లిదండ్రులు, అక్బర్ అమర్ కోటలో జన్మించినాడు. రెండో పానిపట్టు యుద్ధంలో బైరాంఖాన్ సహాయంతో హేమూను ఓడించి ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమించినాడు. 1595నాటికి ఉత్తర భారతం మీద ఆధిపత్యం సంపాదించి, దక్షిణాన గోదావరి వరకు సామ్రాజ్యాన్ని విస్తరించినాడు. రాజనీతిలో పేరు పొందినాడు. ఇతడు సున్నీ మతస్థుడైనా అన్ని మతాలను ఆదరించడమేగాక "దీన్ ఇలాహి" అనే సర్వమతాల లోని సారాన్ని గ్రహించి కొత్త మతాన్ని ప్రతిపాదించినాడు. సామ్రాజ్య సుస్థిరతకు తోడ్పడే పరిపాలనా విధానాన్ని నెలకొల్పి, మన్సబ్దారీ విధానమనే సైనిక పాలనా పద్ధతిని అనుసరించినాడు. విద్వాంసులు, కళాకారులను ఆదరించినాడు. రాజధాని ఆగ్రాలో కోటనేగాక, దానిదగ్గర ఫతేపూర్ సిక్రీ అనే మరొక నగరం నిర్మించినాడు.

**అక్బర్ నామా Akbar nama** అబుల్ ఫజల్ పర్షియన్ భాషలో వ్రాసిన అక్బర్ జీవిత చరిత్ర. ఆనాటి సామాజిక విషయాలను విస్తృతంగా తెలిపే గ్రంథము.

**అక్షరాజ్యాల కూటమి Axis powers (Rome-Berlin-Tokyo Axis)** రెండో ప్రపంచ యుద్ధానికి ముందు దురాక్రమణ విధానాన్ని అవలంబించిన జర్మనీ, ఇటలీ, జపాన్‌లు అక్షరాజ్యాల కూటమిగా ఏర్పడినాయి. యుద్ధ పర్యవసానముతో ఈ రాజ్యాలు ఓడిపోయి, కూటమి శిథిలమైంది.

**అజంతాగుహలు Ajanta caves** మహారాష్ట్రంలో ఔరంగాబాద్‌కు సుమారు 96 కి. మీ. దూరంలో

ఉన్నవి. ఈ గుహాలయాలు శిల్ప చిత్ర కళా మయమైనవి. ఈ గుహల నిర్మాణం క్రీస్తుశకం మొదటి శతాబ్దంలో ఆరంభించి ఎనిమిదవ శతాబ్ది వరకు సాగినది. 1819లో యూరపియన్ సైనికులు ఈ గుహలను కనిపెట్టినారు. చిత్రలేఖనం కూడా కుడ్య చిత్రాలలో ఆకర్షణీయంగా ఉంటుంది. శిల్పాలలో ముఖ్యమైనది బుద్ధ విగ్రహము. చిత్రాలలో ముఖ్యమైనవి అజంతా సుందరి, బోధిసత్త్వ పద్మపాణి మొదలైనవి.

**అట్లాంటిక్ ప్రకటనపత్రము Atlantic charter** రెండో ప్రపంచయుద్ధ సమయంలో 1941 ఆగస్టు 14న యుద్ధానంతరం సుస్థిర ప్రపంచశాంతి స్థాపించేటందుకు బ్రిటిష్ ప్రధాన మంత్రి విన్‌స్టన్ చర్చిల్, అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ అట్లాంటిక్ మహా సముద్రంలో ఒక యుద్ధ నౌకమీద కలుసుకొని అట్లాంటిక్ ప్రకటన పత్రం మీద సంతకాలు చేసినారు. యుద్ధం చేస్తున్న దేశాల ఆదర్శాలు విశదీకరించి అవి సఫలమయ్యేటట్లు చేయడమే మిత్ర దేశాల కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రపంచ ప్రజల ఆర్థిక, సాంఘిక శాంతి భద్రతలకు సహకరించడం, లేమినీ, భయాన్నీ తొలగించడం అట్లాంటిక్ ప్రకటన పత్రం లక్ష్యము.

**అత్యవసరాధికారాలు Emergency powers** భారత రాజ్యాంగం ప్రకారం అత్యవసర పరిస్థితిలో భారత రాష్ట్రపతికి అత్యవసరాధికారాలు ఉన్నాయి. దేశంలో ఉత్పన్నమయే ఈ క్రింది మూడు (3) రకాల అత్యవసర పరిస్థితులను బట్టి ఆ అధికారాలు కలుగుతాయి.

(1) యుద్ధము, విదేశీ దురాక్రమణ లేదా అంతః కల్లోలాల వలన

(2) ఒక రాష్ట్రంలో రాజ్యాంగబద్ధమయిన ప్రభుత్వ నిర్వహణ సాధ్యం కాకపోవడం వలన

(3) దేశ ఆర్థిక సుస్థిరతకు భంగం వాటిల్లినపుడు

**అదృఢ రాజ్యాంగము Flexible constitution** రాజ్యాంగంలో సవరణ అవసరమైతే సులభంగా, మామూలు శాసన నిర్మాణ విధానంలో సవరణలు చేయడానికి వీలున్న రాజ్యాంగం అదృఢ రాజ్యాంగము. (రాజ్యాంగము, దృఢ రాజ్యాంగము చూడండి)

**అద్వైత సిద్ధాంతము Advaitism** ఈ సిద్ధాంతాన్ని హిందూమతాన్ని సుప్రతిష్ఠితం చేసిన శంకరాచార్యులు (788-820) ప్రతిపాదించినాడు. "భగవంతుని (బ్రహ్మపదార్థం) మాయావిలాసమే ప్రపంచరూపంలో జీవులరూపంలో కనిపిస్తుంది. ప్రతిజీవిలోనూ ఉండేది, పరమాత్మ లేదా బ్రహ్మ పదార్థాంశమే. జీవాత్మ పరమాత్మలో ఐక్యం కావడమే మోక్షము. ఈ జ్ఞానం సాధించినవాడే జీవన్ముక్తుడు" అని ఈ సిద్ధాంతసారము.

**అధికార పృథక్కరణ సిద్ధాంతము Theory of separation of powers** ప్రజలకు రాజకీయ స్వేచ్ఛదృష్ట్యా ప్రభుత్వంలోని మూడు అంగాలైన శాసన నిర్మాణశాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖలు దేనికది స్వతంత్రంగా ఉండవలెననే సిద్ధాంతము. దీనిని ఫ్రెంచ్ రాజనీతిశాస్త్రజ్ఞుడు మాంటెస్క్యూ (Montesquieu) ప్రతిపాదించినాడు.

**అధికారము Authority** ఏ సాంఘిక వ్యవస్థలోనైనా విధానాలను నిర్ణయించడానికి, ప్రస్తుతాంశాలమీద తీర్పులు ప్రకటించడానికి వివిధ వివాదగ్రస్త విషయాలను పరిష్కరించడానికి నాయకునిగా వ్యవహరించడానికి ఇతర వ్యక్తులకు మార్గదర్శకత్వం వహించడానికి అవసరమైన అధికారము.

**అధికారవిభజన Division of powers** సమాఖ్య రాజ్యాలలో అధికార విభజన ఉంటుంది. ఒక

సమాఖ్య రాజ్యంలో అధికార విభజన ఆయా దేశ పరిస్థితులనుబట్టి జరుగుతుంది. కొన్ని సమాఖ్యలలో కొన్ని అధికారాలను కేంద్రానికి, మరికొన్ని రాష్ట్రాలకు, మిగిలిన అవశిష్టాధికారాలను రాష్ట్రాలకు ఇస్తారు. మరికొన్ని అవశిష్టాధికారాలు కేంద్రప్రభుత్వానికి ఉంటాయి. మొదటితరహా విభజన అమెరికా సంయుక్తరాష్ట్రాలలో ఉంది. రెండో రకం కెనడాలోను, భారతదేశంలోనూ ఉంది.

**అధినివేశ ప్రతిపత్తి** Dominion status బ్రిటిష్ సామ్రాజ్యభాగాలు కొన్ని 19 వ శతాబ్దాంతంలోను, కొన్ని 20 వ శతాబ్దంలోను స్వపరిపాలనాధికారం పొందిన డొమినియన్‌లు లేదా అధినివేశాలు. డొమినియన్ లేదా అధినివేశ ప్రతిపత్తి ముఖ్యలక్షణము కల దేశ శాసనసభకు కార్యనిర్వాహకవర్గ బాధ్యత, శాసనసభలో సంపూర్ణ ప్రజా ప్రాతినిధ్యం ఉంటుంది. ఈ విధానం పరిణామం చెంది అధినివేశాలు పూర్తి సర్వసత్తాధికార రాజ్యాలయినాయి.

**అధీన సంఘము** Subordinate union బ్రిటిష్ పాలనలో భారతదేశంలో స్వదేశ సంస్థానాధీశులకు బ్రిటిష్ ప్రభుత్వానికి మధ్య ఉన్న సంబంధాలు చరిత్రలో మూడో దశ (మొదటి ఘట్టము - వలయబద్ధ విధానము, రెండో ఘట్టము - అధీన సంబంధ నిరోధ విధానము చూడండి). విక్టోరియా మహారాణి ప్రకటనానంతరము 1858 తరవాత సంస్థానాధీశులు రాజభక్తితో ప్రవర్తిస్తూ ఒడంబడికలను భక్తిపూర్వకంగా ఆదరిస్తున్నంతకాలం వారి హక్కులు సుస్థిరంగా నిలుస్తాయని పేర్కొనడం జరిగింది. ఇది బ్రిటిష్ పాలన అంతమయ్యే వరకు పాటించడం జరిగింది.

**అధీన సంబంధ నిరోధ విధానము** Subordinate isolation భారతదేశంలో ఆంగ్లప్రభుత్వానికి స్వదేశ సంస్థానాధీశులకు ఉన్న సంబంధాలలో రెండో ఘట్టము (1818-1857) (వలయబద్ధ విధానము మొదటిఘట్టము చూడండి.) ఈ విధానానికి "అధీన సహకారము" (Subordinate co-operation) అని కూడా పేరు. దీని ప్రకారం ఈస్ట్ఇండియా కంపెనీకి సామంతులైన సంస్థానాధీశుల మధ్య తగాదాలను కంపెనీ పరిష్కరిస్తుంది. సంస్థానాధీశులు కంపెనీ అనుమతి లేనిదే ఎట్లాంటి లావాదేవీలు జరుపుకోకూడదు. వారి ఆంతరంగిక వ్యవహారాలలో కంపెనీ జోక్యం కలిగించుకోదు. కాని అవసరమైనప్పుడు కంపెనీకి వారు సైనిక సహాయం చేయవలె.

**అనంతవర్మ చోడగంగదేవుడు** Anantavarma Chodagangadeva కళింగరాజ్యాన్ని పాలించిన గాంగ వంశస్థులలో అనంతవర్మ చోడగంగదేవుడు ముఖ్యుడు (1078-1150). కుళోత్తుంగచోళు డతనిని ఓడించి కప్పం తీసుకొన్నాడు. కుళోత్తుంగుని మరణానంతరం అనంతవర్మ గోదావరి వరకు అధికారాన్ని విస్తరింపజేసినాడు. రాజధానిని కళింగనగరంనుంచి కటకానికి మార్చినాడు. అనంతవర్మ పూరీ జగన్నాథస్వామి ఆలయం, శ్రీ కూర్మంలోని ఆలయాలను నిర్మించినాడు. ఇతనినే కొందరు "కళింగగంగు" అని అంటారు.

**అనవేమారెడ్డి** Anavema Reddy కొండవీటి రెడ్డిరాజులలో మూడవవాడు. (1364, 1386) పరాక్రమంలోను, దానధర్మాలలోను పేరుపొందిన రాజు.

**అనుమతి** Assent ఒక బిల్లు శాసన సభలు రెండూ ఆమోదించిన తరవాత రాజ్యాధిపతిగాని, రాష్ట్రాధిపతిగాని దానికి ఆమోదం తెలిపేది అనుమతి అంటారు. అట్లా అనుమతి పొందినప్పుడు బిల్లు చట్ట మవుతుంది.

**అబుల్ ఫజల్** Abul Fazl మొగల్ చక్రవర్తి అక్బర్ వంశాన్ని, రాజ్యపాలనా విధానాన్ని వివరించిన అక్బర్ ఆస్థాన విద్వాంసుడు.

**అబుల్ హసన్ (తానాషా)** Abul Hasan (Tanashah) బహమనీ రాజ్యం క్షీణానంతరం గోల్కొండ రాజ్యాన్ని కులీకుతుబ్‌షా స్థాపించినాడు. ఇతని వంశంలో చివరివాడు అబుల్ హసన్ (1672-1687). తాన్‌షా (తానీషా) అని ప్రజలీతని కీర్తించినారు. ఇతని దగ్గర మంత్రి, సేనానిగా అక్కన్న, మాదన్న లుండేవారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ గోల్కొండ మీద దండెత్తి ఆక్రమించుకొని తానీషాను దౌలతాబాద్ కోటలో బందీగా చేసినాడు.

**అబ్దుర్ రజాక్** Abdur Rajak ఇతడు పర్షియన్ రాయబారి. సంగమ వంశరాజుల కాలంలో విజయనగరాన్ని 1448లో సందర్శించి, నగరవైభవాన్ని పొగుడుతూ లోకంలో కనీవినీ ఎరగనంత సుందరంగా ఉందనీ, నగరంచుట్టూ ఏడుప్రాకారాలు ఉన్నాయనీ బంగారు, వెండి, ముత్యాలు, కెంపులు వజ్రాలు, బహిరంగంగా బజారులో రాశులుపోసి వర్తకులు విక్రయించేవారని వ్రాసినాడు.

**అభిప్రాయనివేదన** Initiative ఈపద్ధతిప్రకారం ప్రజలే కొన్ని ముఖ్యశాసనాల ముసాయిదాను రూపొందించి వాటిమీద శాసనాలు చేయమని ప్రభుత్వాన్ని అర్థిస్తారు. శాసనసభ ఆమోదించిన తరవాత అది శాసనమవుతుంది. ముసాయిదా తయారు చేయకుండానే ఒక విషయంమీద శాసనం చేయమని ప్రజలు అడగవచ్చు. ప్రభుత్వమే దానిని రూపొందించి శాసన నిర్మాణ విధానంచేస్తుంది.

**అభిశంసన తీర్మానము** Censure motion శాసనసభ ప్రభుత్వాన్ని అదుపులో ఉంచడానికి అనుసరించే చర్యలలో ఒకటి. మంత్రులకు సంబధించిన శాఖల నిర్వాహణ తీరుమీద ఆక్షేపణ అసంతుష్టి, అనంగీకారం తెలపడానికి శాసనసభ చేసే తీర్మానము.

**అభ్యుదయ వాదోద్యమము** Progressivism అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడు థియోడోర్ రూజ్‌వెల్ట్ కాలంలో సాంఘికంగా ఆహార పదార్థాల, మందుల విషయమై అవినీతి కార్యకలాపాల విషయమై సంస్కరణలు అవసరమయి అభ్యుదయవాదోద్యమము అనే సంస్కరణ ఉద్యమం బయలుదేరింది. మేథావులయిన రచయితలు, లెస్టర్ వార్డ్, థోర్‌స్టేన్‌వెబ్లిన్, జాన్‌డూయిలు అభ్యుదయంకోసం సాంఘిక ప్రణాళికలు అవసరమని వాదించినారు.

**అమరారామము** Amara ramam ఇది ఆంధ్ర ప్రదేశ్‌లోని శైవక్షేత్రాలలో ప్రసిద్ధి చెందిన పంచరామాలలో ఒకటి. ఇదే అమరావతి. (అమరావతి చూడండి).

**అమరావతి** Amaravathi ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఉన్న నగరము. శాతవాహన రాజుల కాలంలో హైందవ, బౌద్ధసంస్కృతికి కేంద్రము. ఆంధ్రశిల్పకౌశలము ఇక్కడిశిల్పాలలో పరాకాష్ట నందుకొన్నది. గ్రీక్‌శిల్ప ప్రభావం కాకుండా అమరావతి శిల్పశైలి అనిప్రత్యేక పద్ధతి సార్థకం చేసినది అమరావతి స్తూపము. దీనినే అమరారామము అనికూడా అంటారు.

**అమీన్** Amin షేర్షాకాలంలో భూమిని కొలిచి భూమిశిస్తు నిర్ణయించే ఉద్యోగి. శాంతి భద్రతలను కాపాడటం, దొంగతనాలను అరికట్టడం, దొంగలను శిక్షించడం కూడా ఇతని పని.

**అమీర్ ఖుస్రూ** Amir khusru ఢిల్లీ సల్తనత్ కాలంలో బాల్బన్ నుంచి ఘియాజుద్దీన్ తుఘ్లక్‌ల వరకు పోషణ పొందిన ప్రసిద్ధకవి. పర్షియన్, ఉర్దూలలో కావ్యాలు వ్రాసినాడు.

..................... (Parrot of India) అని ఇతనికి బిరుదు. ఇతని ప్రసిద్ధ చరిత్ర గ్రంథాలు. "తుఘ్లక్ నామా" "తారీ-ఖ్-అలాయ్".

**అమ్మరాజు Amma raju** ఆంధ్ర దేశంలో వేంగీ రాజ్యాన్ని పాలించిన తూర్పు చాళుక్యులలో రెండో భీముని (క్రీ.శ. 934-946) కుమారుడు అమ్మరాజు విజయాదిత్యుడు. ఈ అమ్మరాజు (క్రీ. శ. 946-970) రాజ మహేంద్రాన్ని రాజ ధానిగా చేసుకొని పరిపాలన చేసినాడు.

**అరవింద ఘోష్ Aaravind ghosh** భారత పునర్వికాస జాతీయోద్యమాలలో అసాధారణ పాత్ర వహించిన, బెంగాలీ విశ్వవిద్యాలయంలో "ఇండియన్ మజ్లిస్" విద్యార్థి సంస్థకు కార్యదర్శి. ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షలో నెగ్గిన మొదటి భారతీయుడు. గుర్రపుస్వారీ పరీక్షకు ఇష్టపడక ఉద్యోగము వదలివేసినాడు. బరోడా విశ్వ విద్యాలయం వైస్ ప్రిన్స్‌పాల్‌గా పనిచేసినాడు. "ఇందు ప్రకాశ్" పత్రికకు జాతీయ కాంగ్రెస్ లక్ష్యాలను విమర్శిస్తూ వ్యాసాలు వ్రాసేవాడు. బెంగాల్‌లో జాతీయ కళాశాల ప్రిన్స్‌పాల్‌గా "వందేమాతరం" "కర్మయోగి" పత్రికలకు సంపాదకుడు. ఆలీపూర్ బాంబ్ కేసులో బెంగాలీ యువకులతో బాటు అరెస్ట్ అయినాడు. సుదీర్ఘ విచారణయిన తరవాత విడుదల అయి, పుదుచ్చే రికి తరలి, ఆశ్రమాన్ని స్థాపించి ఆధ్యాత్మిక జీవ నంలో 1950 వ సం॥లో మరణించేవరకు గడిపి నాడు. అతడు వ్రాసిన గ్రంథాలలో ముఖ్యమైనది దివ్యజీవనము (The Divine Life)

**అరవీడు Aravidu** ఇది విజయనగర రాజవంశా లలో ఒక వంశము. ఈ వంశంలో తిరుమల రాయలు, శ్రీరంగరాయలు రెండో వెంకటపతి రాయలు, మూడో వెంకటపతి రాయలు ప్రము ఖులు. వీరికి కొంతకాలం చంద్రగిరి రాజధానిగా ఉండినది. ఈ వంశస్థుల పాలన క్రీ. శ. 1678 నాటికి సమాప్తమయింది.

**అరాజక వాదము Anarchism** అసలు రాజ్యాధి కారమే అనవసరమని చెప్పే సిద్ధాంతము. దీనికి ప్రూధాన్ (Proudhon), బకునిన్ (Bakunin) క్రొప్టొకిన్ (Kroptokin) మొదలైనవారు ప్రధాన సిద్ధాంత కారులు. రాజ్యాలలోని ఆర్థిక, సాంఘిక, నైతిక లోపాలు సహించరానివి. అవి మానవ ప్రకృతిని వక్రమార్గానికి త్రిప్పినాయి. కాబట్టి రాజ్యాధికారం వల్ల గాక స్వయం కృషివల్లనే పర స్పర సహాయ సహకారాలు లభింప చేసుకోవచ్చు నని ఈ వాదం సిద్ధాంతీకరిస్తుంది.

**అర్థశాస్త్రము Arthasastra** క్రీస్తు పూర్వం నాల్గవ శతాబ్దంలో మగధ సామ్రాజ్యాన్ని పరి పాలించిన చంద్రగుప్త చక్రవర్తికి ప్రధాన మంత్రి అయిన కౌటిల్యుడు రచించిన ప్రధాన గ్రంథము. ప్రాచీన కాలమందలి లౌకిక వ్యవహారాలను విపు లంగా తెలిపే గ్రంథము. రాజ్యపరిపాలనా క్రమం ప్రధానమైన విషయమైనా అప్పటి సాంఘిక పరిస్థితులు, ఆర్థిక వ్యవహారాలు విశ దంగా, వివరంగా తెలియజేసే గ్రంథము.

**అర్ధ సమాఖ్య రాజ్యము Quasi-federation** సమాఖ్య లక్షణాలతో ఉన్నా ఆ సమాఖ్య అసం పూర్ణంగా ఉండటం. పూర్తి సమాఖ్య రాజ్య లక్ష ణాలు లేని సమాఖ్య రాజ్యము.

**అలీన విధానము Policy of non-alignment** అమెరికా, రష్యా ఆధిపత్యంలో ఏర్పడిన రక్షణ కూటాలలో చేరక స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించే రాజ్యపద్ధతి. భారతదేశం ఈ పద్ధతిని అనుసరిస్తున్న రాజ్యాలలో ప్రధానమై నది.

**అలెగ్జాండర్ Alexander the Great** ప్రపంచ మందలి యుద్ధాగ్రేసరులలో పేరుపొందిన వాడు. మొదట పారశీక రాజైన డెరియస్‌ను క్రీ. పూ. 300 ప్రాంతంలో ఓడించి ఆటుతరవాత ఆఫ్ఘనిస్థాన్‌లను స్వాధీనం చేసుకొన్నాడు. హిందూ దేశాన్ని జయించవలెననే కోరికతో మన దేశంపై దండయాత్ర చేసినాడు.

అలెగ్జాండర్ తనను ఎదుర్కొనిన పురుషోత్తముని ధైర్యసాహసాలకు మెచ్చుకొని అతనికి తాను జయించిన అతని రాజ్యము, మరికొన్ని ప్రాంతాలను కలిపి ఇచ్చినాడు. చాలా దండయాత్రలు చేసి క్రీ. పూ. 323లో గ్రీకు తిరుగు ప్రయాణంలో బాబిలన్ నగరంలో మరణించినాడు.

**అల్పసంఖ్యాక ప్రాతినిధ్యము Minority representation** మత, భాషా ప్రాతిపదికలమీద అల్పసంఖ్యాక వర్గాలకు పాలక సంస్థలలో ప్రాతినిధ్యం కల్పించడం.

**అల్లాఉద్దీన్ ఖిల్జీ Allauddin khilji** ఢిల్లీ సుల్తాన్‌లలో ఖిల్జీవంశంలో ముఖ్యుడు. (1296 1316) ఇతని కాలంలో సుల్తాన్‌ల సార్వభౌమాధికారం యావత్ భారతంలోను గౌరవనీయమైంది. రాజ్య సంపాదనలో విస్తరణలో క్రూరమైన విధానాల ననుసరించినాడు. మాలిక్ కఫూర్ సేనాని సహాయంతో దక్షిణ దిగ్విజయ యాత్రలో యాదవులను, కాకతీయులను, హోయసాలులను, పాండ్యులను ఓడించి రామేశ్వరం వరకూ సాగించి "రెండో అలెగ్జాండర్" అనే బిరుదు పొందినాడు.

**అల్లూరి సీతారామరాజు Alluri Sitarama raju** భారతదేశాన్ని బ్రిటిష్ పాలకుల అధికారంనుండి విడిపెంచడానికి గోదావరి, విశాఖపట్నం జిల్లాలలోని మన్య ప్రాంతాల కొండ జాతి వారిని సమీకరించి వారిలో జాతీయోద్యమ భావాన్ని ప్రచారం చేసి నర్సీపట్నం దగ్గిర వారిని కూడగట్టుకొని వీరోచిత పోరాటం సాగించిన వీరుడు.

**అవశిష్టాధికారాలు Residuary powers** సమాఖ్య రాజ్యాంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు వివరంగా, స్పష్టంగా ఉంటాయి. పరిపాలనాంశాలలో కొన్ని అధికారాలు కేంద్రానికి మరికొన్ని రాష్ట్రాలకు కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఉండే అధికారాలు ఉమ్మడి జాబితాలో పేర్కొనడం జరుగుతుంది. అంతేకాక ఏ జాబితాలోను పేర్కొనని అధికారాలు అవశిష్టాధికారాలు. అవి కేంద్రానికి కాని, రాష్ట్రాలకు కాని ఇవ్వడమవుతుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోను, ఆస్ట్రేలియాలోను ఇవి రాష్ట్రాల అధీనంలోను, భారతదేశంలోను కెనడాలోను కేంద్రం అధీనంలోను ఉంటాయి.

**అశోకుడు Asoka** మగధ రాజ్యమేలిన మౌర్య వంశరాజులలో మూడవవాడు. చంద్రగుప్తుని మనుమడు. బిందుసారుని కొడుకు. క్రీ. పూ. 269 లో రాజ్యపాలన ప్రారంభించి కళింగ యుద్ధంలో రక్తపాతం చూసి తాను ఇతర రాజ్యాల మీదకు దండెత్తడం మానినాడు. బౌద్ధ ధర్మాలను ఆచరించినాడు. బౌద్ధమత వ్యాప్తికి కృషి చేసినాడు. బౌద్ధ ధర్మ ప్రచారానికి, రాజ్య పాలన పద్ధతికి సంబంధించిన వివరాలు అశోకుని శిలా శాసనాలు తెలియచేస్తాయి. అశోకుని ధర్మచక్రం భారతజాతికి రాజ ధర్మ సూచికము. అశోకుడు క్రీ.పూ. 232-231 లో మరణించినాడు.

**అష్టప్రధాన్ Ashtapradhan** మహారాష్ట్ర రాజ్యస్థాపకుడైన శివాజీ మంత్రి మండలిని అష్టప్రధాన్‌లనే వారు. పీష్వే ప్రధాన మంత్రి. అమాత్యుడు ఆర్థిక మంత్రి. మంత్రి స్వదేశ వ్యవహారాలకు, సచివుడు ఆంతరంగిక వ్యవహారాలకు, సుమంత్ విదేశ వ్యవహారాలకు. సేనాపతి సైనిక వ్యవహారాలకు. పండితరావు దానాధ్యక్షుడు దాన ధర్మాలకు, విద్యా పోషణ మొదలైనవాటికి, న్యాయాదీశుడు న్యాయశాఖకు మంత్రులు.

**అసఫ్ జా Asaf Jah** ఇతని పూర్తి పేరు మీరు ఖమారుద్దీన్ చిన్-కిలిచ్‌ఖాన్. మొగల్ చక్ర

వర్తి మహమ్మదుషా కాలంలో 1723 లో హైదరాబాదు సుబేదారుగా ఉండి "అసఫ్‌జా'' అనే బిరుదును పొంది స్వతంత్ర హైదరాబాదు సంస్థానాన్ని స్థాపించినాడు. ఇతనినే నిజామ్-ఉల్-ముల్క్ అంటారు. నిజామ్ సంతతివారు అసఫ్‌జా వంశస్థులుగా 1948 వరకు పాలించినారు.

**అహల్యాబాయి Ahalyabai** ఇందూర్ మహారాష్ట్రాధిపతి మల్హార్ రావ్ హోల్కార్ (1728-64) కోడలు అహల్యాబాయి. ఆమె భర్త ఖండేరావు. తండ్రి ముందే చనిపోవడం చేత (1754) మామగారి అనంతరం తానే పాలించినది (1754-1795).

**అళియ రామరాయలు Aliya Rama Rayalu** విజయ నగర రాజ్యంలో శ్రీకృష్ణ దేవరాయల పాలనానంతరం సింహాసనానికి అంతర్యుద్ధం జరిగింది. దాని ఫలితంగా కృష్ణదేవరాయల అల్లుడు (అళియ) రామరాయలు, కృష్ణ దేవ రాయ ల తమ్ముడు అచ్యుతరాయల కుమారుడు సదాశివుని 1543 లో సింహాసనం మీద నిలిపి అధికారం హస్తగతం చేసుకొని తానే రాజుగా వ్యవహరించినాడు. చివరికి రాకాసిగండి (తళ్ళికోట) యుద్ధంలో (1565) దక్కన్ మహమ్మదీయ సుల్తాన్‌ల చేత ఓడి హతుడైనాడు.

# ఆ

**ఆంగ్లికానిజమ్ Anglicanism** 16 వ శతాబ్దంలో యూరప్‌లో మత సంస్కరణోద్యమ ఫలితంగా క్రైస్తవ చర్చ్‌లో కాథలిక్ మతానికి విరుద్ధంగా ప్రొటస్టెంట్ మతం ఉద్భవించింది. ఇంగ్లండ్‌లో పరిణమించిన ప్రొటెస్టెంట్ మతానికి ఆంగ్లికానిజమ్ అని పేరు. ఇది ఎనిమిదో హెన్రీ రాజు కాలంలో ఆరంభమయింది.

**ఆంధ్రులు Andhras** ఆంధ్రుల ప్రసక్తి మొట్ట మొదట క్రీ. పూ. 500 నాటి ఐతరేయ బ్రాహ్మణంలో ఉన్నది. ప్రాచీన రచనలలో ఆంధ్ర శబ్దం మొదట అంధ్ర శబ్దంగా ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అశోకుని శిలా శాసనం వల్ల విదర్భ దేశానికి తూర్పున గల మండలంలో ఆంధ్రదేశం ఉన్నట్లు తెలుస్తుంది.

క్రీ. పూ. 200 మొదలు క్రీ. శ. 200 వరకు ఆంధ్ర సామ్రాజ్యాన్ని శాతవాహనులు పాలించినారు. ఆంధ్ర సామ్రాజ్యంలో పెద్ద భాగం నేడు తెలుగు దేశంలో ఉన్నది. నేటి ఆంధ్ర ప్రదేశ్ భాషా ప్రాతిపదికమీద ఏర్పడిన తెలుగు వారి రాష్ట్రము.

**ఆక్వినాస్, సెంట్ థామస్ Aquinas, St. Thomas** మధ్యయుగ క్రైస్తవ మతాచార్యులలో అగ్రగణ్యుడు. ఇటలీ దేశస్థుడు (1227-1274). అతని రచనలు రాజనీతి శాస్త్రానికి సంబంధించినవి. డీ రెజిమిని ప్రిన్సిపమ్, సమ్మాథియోలాజికా, సమ్మాకాంట్రా జెంటిలెన్, అరిస్టాటిల్ పాలిటిక్స్ మీద వ్యాఖ్యానాలు. అరిస్టాటిల్ తత్త్వంలోని సత్యాన్ని లోకానికి ఆక్వినాస్ చాటినాడు. అందుకే అతనిని క్రైస్తవీ కృతుడయిన అరిస్టాటిల్ (**Christianised Aristotle**) అంటారు.

**ఆగస్ట్ ప్రకటన August declaration** ప్రథమ ప్రపంచ సంగ్రామ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వం భారత రాజకీయ సమస్యను సానుభూతితో యుద్ధానంతరం పరిశీలిస్తామని చేసినది. 1917 ఆగస్ట్ 20 న అప్పటి భారత రాజ్య కార్యదర్శి మాంటెగూ చేసిన ప్రకటన ప్రకారం క్రమేపి స్వపరిపాలనా సంస్థలను నెలకొల్పి బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని నెలకొల్పి కామన్‌వెల్త్‌తో ముఖ్య దేశంగా భారత దేశాన్ని చేయడమే ఉద్దేశము అని ఉంది.

**ఆగస్ట్ ప్రతిపాదన August offer** రెండో ప్రపంచయుద్ధ సమయంలో భారతీయ రాజకీయ ప్రతిష్టంభనను తొలగించడానికి 1940 లో ఆగస్ట్ 8 న బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన దేశంలో వివిధ రాజకీయ పక్షాల మధ్య ఒప్పందం కుదిర్చి గవర్నర్‌జనరల్ కార్య నిర్వాహక మండలిలో వివిధ పక్షాల ప్రతినిధులను చేర్చి సంప్రదింపుల సంఘాన్ని నియమించేటట్లు చేసింది. కాని కాంగ్రెస్ పక్షం దీనిని తిరస్కరించింది.

**అగస్టస్ Augustus** ప్రాచీన రోమ్‌లో క్రీ. పూ. 44 లో జూలియస్ సీజర్ హతుడైన తరవాత పాలించిన నాయకత్రయంలో ఒకడు ఆక్టేలియస్. క్రీ. పూ. 27 నాటికి ఏకైక నాయకుడైన క్రీ. శ. 14 వరకు రోమ్ శాసన సభచే "ఆగస్టస్" అనే బిరుదు పొంది పాలించినాడు. ఇతని పరిపాలన కాలాన్ని ఆగస్టస్ యుగము అంటారు.

**ఆదర్శము Ideology** ఒక సాంఘిక చింతనా సంప్రదాయము ఒక సిద్ధాంతంతో సార్థకమైన కార్యక్రమంతో అధిక సంఖ్యాయిక ప్రజల రాజకీయ కార్యకలాపాలమీద ప్రభావం చూపేది. వివిధ ఆదర్శాల సంఘర్షణ ఉండవచ్చు.

**ఆదర్శవాదము Idealism** ఇది ఒక రాజకీయ సిద్ధాంతము. రాజ్యము ఆదర్శవంతమైన వ్యవస్థ. దానిని సమగ్రంగానూ ఆదర్శప్రాయంగానూ రూపొందించడమే రాజ్యం ముఖ్యలక్ష్యము. వ్యక్తి ఆశయాలు, రాజాశయాలు ఆదర్శ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటాయి. కాబట్టి వ్యక్తికీ రాజ్యానికీ ఆశయాలను సాధించడంలో పరస్పర వైరుధ్యంగాని సంఘర్షణగాని లేదని ఈ సిద్ధాంత సారాంశము. జర్మన్ తత్త్వవేత్త హెగెల్, ఇంగ్లీష్ తత్త్వవేత్త గ్రీన్ ప్రధాన ప్రతిపాదకులు.

**ఆధిపత్య చట్టము Act of supermacy** యూరప్‌లో మత సంస్కరణోద్యమ సమయంలో ఇంగ్లండ్‌లో ఎనిమిదో హెన్రీరాజు కాలంలో 1534 లో జరిగిన పార్లమెంట్ చట్టమిది. దీని ప్రకారం ఆంగ్లికానా ఎక్లేషియా అనే ఇంగ్లీష్ చర్చికి రాజే సర్వాధికారి. పరదేశానికి చెందిన ఏ అధికారమైనా నిరాకరించి పార్లమెంట్ చట్టాన్ని అంగీకరించడానికి ప్రమాణం చేయవలె.

**ఆధునికీకరణ Modernisation** మానవ సమాజాల పరిణామగతిలో సంప్రదాయం నుంచి ఆధునికత వైపు పురోగమించడం.

**ఆనంద గోత్రజులు Anandagotras** ఒక రాజ వంశం శాతవాహన సామ్రాజ్య పతనానంతరం గుంటూరు మండలంలో పల్లవులకు ప్రత్యర్థులై కందాపురం రాజధానిగా చేసుకొని పాలించింది. 6 వ శతాబ్దంలో వీరి రాజ్యం విష్ణుకుండినుల హస్తగతమైంది.

**ఆనందరంగపిళ్ళై Anandaranga Pillai** పుదుచ్చేరిలో 18 వ శతాబ్దంలో ఫ్రెంచ్ గవర్నర్ డూప్లే దగ్గర దుబాసీ (ద్విభాషి) గా పనిచేసినాడు. ఆ కాలంనాటి చారిత్రక విషయాలు తమిళ భాషలో 12 సంపుటాలలో దినచర్యగా (Diary) వ్రాసినాడు. ఇంగ్లీషులోకి తర్జుమా అయింది. ఇది చారిత్ర కాధారాలలో ఒకటి.

**ఆనెగొంది Anegondi** కర్ణాటక రాష్ట్రంలో రాయచూరు జిల్లాలో ఉన్న స్థలము. హరిహర రాయలు, బుక్కరాయలు ఆనెగొంది పాలకులై విద్యారణ్యుని సహాయంతో విజయనగరాన్ని నిర్మించినారు.

**అరిస్టాటిల్ Aristotle** గ్రీక్ తత్వవేత్త. (క్రీ. పూ. 384-322) ఇతడు ప్లేటో ముఖ్యశిష్యుడు. రాజనీతి శాస్త్రానికి మూలపురుషుడు. గ్రీక్ చక్రవర్తి అలెగ్జాండర్‌కు గురువు. ఇతని ప్రధాన గ్రంథము ''పాలిటిక్స్''. ఇది ఆ కాల పరిస్థితులమీద ఆధారపడి వాస్తవికంగా రూపొందింది. అనేక శాస్త్రాలమీద గ్రంథాలు రచించినాడు. శాస్త్రాలకు పిత అని అంటారు.

**ఆర్డినన్స్ Ordinance** రాజ్యాధినేతలు కొన్ని ప్రత్యేక పరిస్థితులలో అంటే శాసనసభ సమావేశంలో లేనప్పుడుగాని, రద్దయినప్పుడుగాని తదితర క్లిష్ట సమయాలలోగాని జారీచేసే ఉత్తర్వు. శాసనసభ సమావేశమయిన తరువాత ఈ ఉత్తర్వును ఆమోదించవలె. ఆమోదం పొందిన వెంటనే అది చట్టమవుతుంది. సాధారణంగా ఆర్డినెన్స్, పరిమితి కాలములోనే అమలులో ఉంటుంది.

**ఆర్థిక సమానత్వము Economic equality** ప్రాథమిక జీవిత అవసరాలు తీర్చుకోవడానికి ప్రతివారికి చాలినంత ఆర్థికస్తోమత ఉండవలె ననడమే ఆర్థిక నమానత్వ సిద్ధాంత ప్రధాన లక్ష్యము. సంపదలో గల వ్యత్యాసాలను పారదోలి ప్రాపంచిక వస్తువులలో ప్రతిఒక్కరికీ సమానభాగం కేటాయించే ప్రయత్నము.

**ఆర్యులు Aryans** ఆర్యభాషలు మాట్లాడేవారు ఆర్యులు. ఆర్యులంటే పూజ్యులు అనే భావం కూడ ఉన్నది. ఆర్యభాషలను మాట్లాడేవారు చాలా కాలం కిందట ఆసియా మైనరులోని కాస్పియన్ సముద్రానికి హిందూకుష్ పర్వతాలకు మధ్య ఉన్న ప్రదేశంలో నివసించినారు. 4000 సంవత్సరాల కిందట ఆర్యులలో ఒక ప్రధానశాఖ భారతదేశానికి, వేరొక శాఖ యూరప్ ఖండ ప్రదేశాలకు తరలినారు.

**అల్బుకర్క్ అల్ఫాన్సొడి Albuquerque Alfonsode** 16 వ శతాబ్దంలో పోర్చుగీస్‌వారు భారతదేశంలో వర్తక స్థావరాలు ఏర్పరుచుకొన్నప్పుడు అల్మిడా అనే పోర్చుగీసు గవర్నర్ తర్వాతవచ్చినవాడు ఆల్బుకర్క్. స్వదేశరాజులలో ముఖ్యంగా విజయనగరరాజుల మైత్రి సంపాదించి కీలక స్థావరాల నాక్రమించి, గోవాను 1510 లో వశపరచుకొన్నాడు. పోర్చుగీస్ అధికారం సుస్థిరం చేయడమే అతని ఆశయము. మలకా 1151లో, ఆర్మజ్‌లు 1515 లో వశపరచుకొన్నాడు. పోర్చుగీసువారు భారతీయ కన్యలను వివాహమాడటానికి ప్రోత్సహించినాడు. పోర్చుగీస్ సైన్యంలో భారతీయులకు శిక్షణ ఇచ్చే ఇతని విధానం ఫ్రెంచ్ గవర్నర్ డూప్లేకు, ఆంగ్ల గవర్నరయిన క్లైవుకు మార్గం చూపింది.

**అల్బెరూని Alberuni** (973-1048) అరేబియాదేశ చరిత్ర రచయిత సుల్తాన్ గజనీ మహమూద్‌తో భారతదేశానికి వచ్చి పంజాబ్‌లో చాలా సంవత్సరాలున్నాడు. అసలుపేరు "అబు-రిహాన్-మహమ్మద్" 'అల్బెరూని' అంటే యజమాని అని అర్థము. సంస్కృతం నేర్చుకొన్నాడు. ఇతని గ్రంథము "తహికిక్-ఇ-హింద్" (భారతదేశ విచారణ), అప్పటి దేశపరిస్థితులు తెలుసుకోవడానికి గొప్ప చారిత్రకాధారము.

**ఆస్టిన్ సార్వభౌమాధికార సిద్ధాంతము (Austin's Theory of Sovereignty)** రాజనీతిశాస్త్రంలో సార్వభౌమత్వాన్ని చర్చించిన, అభివృద్ధిచేసినవారిలో ఇంగ్లీష్ న్యాయశాస్త్రవేత్త జాన్ ఆస్టిన్ ఒకడు. ఒక సమాజంలో నిర్దిష్టమైన ఏ ఇతర అధికారానికి విధేయుడై ఉండక, అందరి విధేయతనూ పొందితే అటువంటి అధికారం సార్వభౌమత్వము, అటువంటి సమాజం రాజకీయంగా స్వతంత్రమైనది" అని ఆస్టిన్ సిద్ధాంతము. ఇది విమర్శకు గురిఅయింది. సార్వభౌమాధికారం ఎవరిలోఉంటుందో నిర్ణయించడం కష్టమని, బహుత్వవాదులు సార్వభౌమాధికారము పరిమితమవుతుందని విమర్శించినారు.

(సార్వభౌమాధికారము:బహుత్వవాదము చూడండి)

## ఇ

**ఇంక్విజిషన్** Inquisition కాథలిక్ చర్చిలో బయలుదేరిన మత ద్రోహులను విచారణ చేసి శిక్ష విధించడానికి ఆ చర్చి స్థాపించిన మతసంబంధ న్యాయస్థానము.

**ఇంజంక్షన్** Injunction ఈ న్యాయస్థాన ఉత్తర్వు ఎవరి నుద్దేశించి జారీచేయడం జరుగుతుందో అతడు దాని ప్రకారం నడుచుకోవలె. అయితే ఇది సామాన్యప్రజానీకాన్ని ఉద్దేశించి చేసే ఆజ్ఞ. దీనికి మాండమస్‌కు, ప్రొహిబిషన్‌కు భేదముంది. మాండమస్ సామాన్య ప్రజను ఉద్దేశించిందికాదు, ప్రొహిబిషన్ హైకోర్టు కింది కోర్టుకు ఇచ్చే ఉత్తరువు.

**ఇండికా** Indica మెగాస్తనీస్ అనే గ్రీక్ రాయబారి మౌర్య చంద్రగుప్తుని ఆస్థానంలో ఉండి భారతదేశంలో తాను చూసిన, భిన్న విషయాలను వివరిస్తూ వ్రాసిన గ్రంథము. "ఇండికా" అప్పటి పరిస్థితులు తెలుసుకోవడానికి ముఖ్య చారిత్ర కాధారము.

**ఇక్ష్వాకులు** Ikshvakus ఆంధ్రదేశంలో శాతవాహనుల అనంతరం స్వతంత్రించిన రాజవంశాలలో ఒకటి. ఇప్పటి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నల్లగొండజిల్లాలుండే ప్రాంతాన్ని క్రీ. శ. 3 వ శతాబ్దంనుంచి 4 వ శతాబ్దంవరకు విజయపురి (నేటి నాగార్జునసాగర్ ప్రాంతము) రాజధానిగా పాలించినారు. నాగార్జునకొండకు శ్రీ పర్వతమని పేరు. వీరిని శ్రీ పర్వతీయులని కూడా అంటారు. శాంతిమూలుడు మూలపురుషుడు. తరవాతి ముఖ్యరాజులు వీరపురిష దత్తుడు. ఎహువల శాంతి మూలుడు. ఈ కాలంలో వైదిక మతాచరణతోపాటు మహాయాన బౌద్ధమతం వికసించింది. నాగార్జునకొండ గొప్ప విజ్ఞాన కేంద్రమైంది. వీరి అనంతరం బృహత్ఫలాయనులు, ఆనందగోత్రజులు పాలించినారు.

**ఇగ్నేషియస్ లయోలా** Ignatius Layola. యూరప్‌లో 16 వ శతాబ్దంలో ప్రొటస్టెంట్ మత సంస్కరణోద్యమాన్ని ప్రతిఘటించడానికి కాథలిక్ మతసంస్కరణోద్యమాన్ని కొనసాగించిన ముఖ్యులలో ఇగ్నేషియస్ లయోలా ఒకడు. స్పెయిన్ దేశస్థుడు. రోమన్ కాథలిక్ చర్చి అధిపతి పోప్ అనుమతితో 1534 లో సొసైటీ ఆఫ్ జీసస్ (జీసస్ సంఘము)ను స్థాపించినాడు. ఈ సంఘసభ్యులకు జెసూట్‌లనిపేరు.

**ఇతిహాసాలు** Epics పూర్వచరిత్రను తెలిపేవి ఇతిహాసాలు. మనదేశంలో అత్యంత గౌరవ స్థానాన్ని పొందిన ఇతిహాసాలు రెండు. వాల్మీకి రచించిన రామాయణము, వ్యాసుడు రచించిన మహాభారతము. వీటిలోని మూలకథలు ప్రాచీనాలే. రామాయణము ఆర్యులు దక్షిణాపథంలోకి వ్యాపించిన విషయాన్ని మహాభారతము అప్పటి ఉత్తరహిందూస్థానంలోని రాజకీయ పరిస్థితులనూ తెలుపుతాయి.

**ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ గవర్నమెంట్** Instrument of Government బ్రిటన్‌లో స్టూవర్ట్ రాజైన మొదటి ఛార్లెస్ అనంతరం ఆలివర్ క్రామ్‌వెల్ ఆధిపత్యంలో (1649–1659) కామన్ వెల్త్ అనే పేరుతో ఒక గణరాజ్యము (రిపబ్లిక్) ఏర్పడింది. 1657 లో డిసెంబర్ 12వ తేదీన అప్పటి బేర్‌బోన్స్ పార్లమెంట్ రద్దయి, సేనానాయకులు లాంబర్ట్ నాయకత్వంలో రూపొందించిన రాజ్యాంగం ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ గవర్నమెంట్. క్రామ్‌వెల్, దీని ప్రకారం, పరిరక్షకుడు (ప్రొటెక్టర్) గా ఉండి ఒకేసభగల పార్లమెంట్ ఉండి, సర్వాధికారంతో ఉంటాడు. ఇది అతని నియంతృత్వానికి దారితీసింది.

**ఇబన్ బటూటా** Ibn Batuta మూర్ జాతి యాత్రికుడు. క్రీ. శ. 1325 ప్రాంతమప్పుడు

చైనాలోను, భారత దేశంలోను పర్యటించి మహమ్మద్‌బిన్ తుఘ్లక్ కొలువులో ఉండి, తన అనుభవాలను గ్రంథస్తం చేసినాడు. ఇది తుఘ్లక్ చరిత్రకు ముఖ్యాధారము.

**ఇరవై ఒక్క డిమాండ్‌లు Twenty one demands** మొదటి ప్రపంచ యుద్ధంలో (1914-1918) జపాన్ రాయబారి రహస్యంగా చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు యువాన్‌షికేకు, ఈ ఇరవై ఒక్క కోరికలు (డిమాండ్‌లు) అందజేసినాడు. వీటి ఉద్దేశం చైనామీద జపాన్ సర్వాధిపత్యాన్ని పొందడానికని తోస్తుంది.

**ఇస్లామ్ Islam** ముస్లింల మతం 'ఇస్లామ్' ఏకేశ్వరోపాసన, నిర్గుణోపాసన, పూజారుల ప్రమేయంలేని నిరాడంబర ఆరాధన విధానము, సాంఘిక సమత్వము, ఈ మతంలో ముఖ్య లక్షణాలు. వీటి వివరణ ముస్లిమ్ పవిత్రగ్రంథము 'కొరాన్'లో కనిపిస్తుంది. ఈ ఆరాధనలో అయిదు ముఖ్య లక్షణాలు: (1) కలిమా-కొరాన్‌లో విశ్వాసము, (2) నమాజ్-ప్రార్థన, (3) జకాత్-దాన ధర్మాలు, (4) రంజాన్-ఉపవాసము, (5) హజ్-మక్కాకు తీర్థయాత్ర.



**ఈజిప్ట్ నాగరకత Egyptian civilisation** ఈజిప్ట్ నైల్‌నది వరప్రసాదమని హెరొడోటస్ అన్నాడు. ఈజిప్ట్ నాగరకత నైల్‌లోయలో వికసించింది. ప్రాచీన కాలంలో ఈజిప్టు దేశము విశిష్ట నాగరికతకు పుట్టినిల్లు. యూరోప్ ఖండం అంధకారంలో ఉన్నకాలంలో ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచినది ఈజిప్టు. 19 వ శతాబ్దంలో పురావస్తుతత్వ వేత్తల పరిశోధన కాలంలో ఈజిప్టు ఉపయోగించిన చిత్రమైన లిపిని చదువడానికి వీలు కలగడంవల్ల వారిని గురించి చాలా తెలుసుకోవడానికి వీలు కల్గినది.

**ఈజియన్ నాగరకత Aegean civilisation** క్రీ. పూ. 3000 నుంచి 1400 వరకు తూర్పు మధ్యధరా ప్రాంతంలో వెలసిన నాగరకత, గ్రీక్ నాగరకతకు పూర్వంది. దీనినే క్రీట్, లేదా మినోవన్ నాగరకత అని అంటారు. క్రీట్ ద్వీపంలో నాసస్ నగరం రాజధానిగా మైనాస్‌రాజు పాలించి ఖ్యాతి గాంచినందువల్ల ఇక్కడి నాగరకతకు 'మినోవన్' నాగరకత అని పేరు కూడా వచ్చింది. తరవాత ఇది గ్రీక్ నాగరకత ప్రాబల్యంవల్ల క్షీణించింది.



**ఉటోపియా Utopia** ఇది ఒక గ్రంథము. 16 వ శతాబ్దంలో ఇంగ్లండ్‌లో ఎనిమిదో హెన్రీ రాజు కాలంలో ఆక్స్‌ఫర్డ్ సంస్కర్తలు, మానవతావాదులు క్రైస్తవ చర్చిలోని దురాచారాలను తీవ్రంగా విమర్శించసాగినారు. అట్లా విమర్శించి, ఆదర్శమైన జీవనవిధానంతో కూడిన సాంఘిక వ్యవస్థను సర్ థామస్‌మూర్ 'ఉటోపియా' అనే గ్రంథంలో ఊహాచిత్రణచేసి భవిష్యత్ పురోగమనానికి దారి చూపినాడు.

**ఉదారవాదము Liberalism** ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమనే వాదము. రాజకీయస్వేచ్ఛ, ప్రజాసార్వభౌమత్వము దీని మూల స్తంభాలు.

**ఉన్నత న్యాయస్థానము** Supreme court భారత ప్రభుత్వంలో సర్వోన్నత న్యాయస్థానము. రాజ్యాంగ విషయమై ప్రాథమిక విచారణాధికారమే గాక రాష్ట్రాల హైకోర్టుల నుంచివచ్చే అప్పీళ్ళను విచారించడం, రాష్ట్రపతికి న్యాయసంబంధమైన సలహానివ్వడం, ఈ కోర్ట్ అధికారాలు. న్యాయ సమీక్ష అధికారం కూడా దీనికి ఉంది.

**ఉపనిషత్తులు** Upanishads 'ఉప-ని-షత్' అంటే గురువుదగ్గర కూర్చొన్న శిష్యునికి బోధించినది. ఆర్యుల వైదిక వాఙ్మయంలోని బ్రాహ్మణాలు, ఆరణ్యకాలలో మోక్షం గురించిన చర్చలు ఉపనిషత్తులు. వీటిలో కర్మ, భక్తి, యోగ జ్ఞాన మార్గాలను గురించి, జన్మ, పునర్జన్మ, ఆత్మ, పరమాత్మ, సుఖదుఃఖాలు, జన్మరాహిత్యం మొదలయిన ఐహిక ఆముష్మిక సమస్యలను గురించి చర్చలు ఉన్నాయి. భారతీయ ఆధ్యాత్మిక చింతన ఉపనిషత్తులలో పరాకాష్ఠ నందుకొన్నది.

**ఉపయోగితావాదము** Utilitarianism ఆంగ్లేయుల సిద్ధాంతము. జెరిమీ బెంథామ్ అనే ఆంగ్ల రాజనీతి తత్త్వజ్ఞుడు (1748-1832) ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినాడు. ఉపయోగితావాదం ప్రకారం, మానవుడు సంతోషంగా ఉండవలె, బాధను తొలగింపకోవలె, సంతోషం చేకూర్చేదే ఉపయోగము; ఇది ప్రయోజనము కలిగి ఉంటుందని, రాజకీయ, సాంఘిక సంస్థల మనుగడ ఈ 'అధిక ప్రయోజనం' మీద, అత్యధిక సంఖ్యాకుల అత్యధిక సంతోషంమీద ఆధారపడి ఉంటుందని తెలుస్తుంది.

**ఉభయ ప్రభుత్వ విషయాలు** Concurrent powers రాజ్యాంగ శాసనం శాసనాధికార విషయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించి, కొన్ని కొన్ని విషయాలమీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెండింటికీ శాసనాధికారం కలిగిస్తే, ఆ విషయాలు ఉభయప్రభుత్వ విషయాలు అంటారు.

**ఉమ్మడి జాబితా** Concurrent list కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాసనాలు చేసే అంశాలను భారతరాజ్యాంగం విడివిడిగా పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రజాబితా, ఉమ్మడి జాబితాలున్నాయి. ఉమ్మడి జాబితాలో క్రిమినల్ అంశాలను కేంద్ర జాబితా (Union list) లని, రాష్ట్ర అంశాలను రాష్ట్ర ఖాతా (State list)లు పేర్కొనడం జరిగింది. రెండుప్రభుత్వాలకు సంబంధించి సమష్టి అంశాలు ఉమ్మడిఖాతా (Concurrent list) ఉన్నాయి. ఈ జాబితాలు, అంశాలమీద ఏ ప్రభుత్వమైనా శాసనం చేయవచ్చు.

# ఎ

**ఎడ్వర్డ్, ఆరు** Edward, VI ట్యూడర్ వంశ ఎనిమిదో హెన్రీ కుమారుడు (1547-1553), మత సంస్కరణోద్యమం ఫలితంగా ఇంగ్లండ్‌లో ఆంగ్లికన్ ప్రొటెస్టంట్ మతానికి ఇతని కాలంలో ప్రచార మెక్కువయింది. లాటిన్ భాషలో 'ఆరాధన క్రమాలు' (The Book of Common Prayers) ఇతని కాలంలో ఇంగ్లీష్‌లోకి తర్జుమా అయింది.

**ఎన్నికల కమిషన్** Election Commission భారతదేశంలో ఎన్నికలు నిర్వహించడానికి రాజ్యాంగం ఏర్పరచిన ఒక శాశ్వత యంత్రాంగము. ఈ కమిషన్ అధిపతి చీఫ్ ఎలెక్షన్ కమీషనర్. ఇతర ఎలెక్షన్ ఆఫీసర్‌లు ఉంటారు. వీళ్ళను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ కమిషన్ నిర్వహించే పనులు : రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు పార్లమెంట్ ఉభయసభ ఎన్నికలు,

రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరపడం.

**ఎరాస్మస్, డెసిడేరియస్ Erasmus Desidarius** యూరప్ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ సమయంలో డచ్ దేశస్థుడు ఎరాస్మస్(1606-1536) మానవతావాదులలో ఒకడు. బైబిల్ గ్రీక్ భాషలోకి అనువదించినాడు. 'ప్రెయిజ్ ఆఫ్ ఫాలీ' అనే గ్రంథాన్ని చక్కని శైలిలో వ్రాసినాడు.

**ఎలిజబెత్ I Elizabeth I** (1588-1603) ట్యూడర్ వంశీయుడైన ఎనిమిదో హెన్రీ, ఆన్ బొలీన్‌లకు ఏకైక పుత్రిక, తన సోదరి మేరీరాణి రద్దుచేసిన ప్రొటెస్టెంట్ చట్టాలను తిరిగి అమలు జరిపి ఇంగ్లండ్‌లో ఆంగ్లికన్ మతాన్ని పునరుద్ధరించింది. కాథలిక్‌ల కుట్రలను విఫలంచేసి, స్పెయిన్‌రాజు రెండవ ఫిలిప్ తలపెట్టిన నౌకాదండయాత్ర 'ఆర్మడా' అనే దానిని విఫలంచేసి ఇంగ్లండ్ సురక్షితంగా ఉండేటట్లు చేసింది. ఈమె పాలనాకాలం స్వర్ణయుగమని పేరు గాంచింది. ఈ యుగంలో విదేశ వాణిజ్యాభివృద్ధి, ఆంగ్లభాషాభివృద్ధి, సారస్వతపోషణ, షేక్స్‌పియర్ మొదలైన గ్రంథకర్తలు విలసిల్లినారు.

# ఏ

**ఏక కేంద్రప్రభుత్వము Unitary government** ఏక కేంద్ర ప్రభుత్వ విధానంలో ప్రభుత్వాధికారాలన్నీ ఒకే కేంద్రంలో ఉంటాయి. దేశానికంతటికీ ఒకే పరిపాలనా విధానముంటుంది. పరిపాలనా సౌకర్యంకోసం దేశాన్ని భాగాలుగా విభజించినా వాటికి స్వతంత్ర ప్రతిపత్తి ఉండదు. కేంద్రప్రభుత్వం వాటిని ఏర్పరుస్తుంది.

**ఏక శాసనసభ Unicameral legislative** ప్రజాస్వామ్య రాజ్యాలలో శాసనాలు రూపొందించడానికి శాసనసభ ఒకే సభగా ఉంటే అది ఏక శాసనసభ అవుతుంది.

**ఏకశిలా నగరము Ekasilanagaram** (ఓరుగల్లు చూడండి.)

**ఏకాంత విధానము Policy of isolation** అమెరికా సంయుక్తరాష్ట్రాలు అంతర్యుద్ధానికి ముందు యూరప్ విషయంలో విదేశ వ్యవహారాలలో చిక్కుకోవడంగాని సంబంధం పెట్టుకోవడంగాని లేకుండా ఏకాంత విధానాన్ని అనుసరించింది. తొలి అధ్యక్షుడైన జార్జ్ వాషింగ్‌టన్ కాలంనుంచి అమెరికా ఈ విధానాన్ని అనుసరించింది.

**ఏషియంటో సంధి Asiento treaty** బ్రిటన్‌లో ఆనిరాణి కాలంలో స్పానిష్ వారసత్వ యుద్ధము (1702-1713) యుట్రెచెట్ సంధితో ముగిసింది. ఇతర నిబంధనలతోపాటు, ఒక అంశం ఏష్యంటో సంధి. దీని ప్రకారం, స్పెయిన్ వలసలలో బ్రిటన్ బానిస వ్యాపారం చేయడానికి అంగీకరించింది. ఇదిగాక సాలీనా బ్రిటిష్‌వారు స్పానిష్‌మెయిన్‌కు బానిసలు లేకుండా వర్తక సరుకులున్న ఒకవ్యాపార నౌకను పంపించవచ్చు అన్నారు.

**ఏసుక్రీస్తు Jesus Christ** క్రైస్తవమత స్థాపకుడు. ఇతడు జన్మించిన కాలంనుంచి క్రీ. శ. అని వాడుకలోకి వచ్చింది. జోడా దేశంలోని బెత్లెహామ్‌లో కన్య అయిన మేరీకి జన్మించినాడు. అతని బోధన సారాంశము : దేవుని సామ్రాజ్యం వస్తుంది. మానవుని పాపాలను క్షమించి, వారికి నవ్య ఆధ్యాత్మిక జీవిత మొసవ్వడమనే భగవంతుని ప్రయోజన విషయాన్ని సాధించడానికి జన్మించిన అతని పుత్రుడు ఏసు (జీసస్). రోమన్ అధికారులు అతని బోధనలను నిరసించి గోల్గోథా అనేచోట అతనిని సిలువవేసి వధించినారు.

ఐక్యరాజ్యసమితి **United Nations Organisation** రెండో ప్రపంచ యుద్ధానంతరం (1945), శాంతిరక్షణకు మిత్రరాజ్యాలు తటస్థ రాజ్యాలు కలిసి స్థాపించిన ప్రపంచ సంస్థ (24, అక్టోబర్, 1945) నానాజాతి సమితి వ్యవస్థలోని లోటుపాట్లను సరిదిద్ది ఏర్పరిచిన వ్యవస్థ. దీనిలో ఆరు ప్రధానాంశాలున్నాయి. సాధారణ సభ, భద్రతాసమితి, ఆర్థిక సాంఘికమండలి, ధర్మకర్తృత్వమండలి, అంతర్జాతీయ న్యాయస్థానము, సచివాలయము. సాధారణ సభలో ఐక్యరాజ్య సమితి (U. N. O.) సభ్యులందరూ ఉంటారు. ప్రస్తుతం 140 పైగా దేశాలు సభ్యత్వం పొందినాయి. భద్రతాసమితిలో పదిహేనుమంది సభ్యులలో అయిదుదేశాలు శాశ్వత సభ్యులు (చైనా, ఫ్రాన్స్, U. S. S. R. బ్రిటన్, అమెరికా) లు. మిగతావి తాత్కాలిక సభ్యులు. ఇది శాశ్వతంగా పనిచేసే విభాగము. శాశ్వత సభ్యులలో ఏ ఒక్కటి వీటో చేసినా తీర్మానం వీగిపోతుంది. ఆర్థిక సాంఘిక మండలి తన ప్రత్యేక సంస్థలతో ప్రపంచ ఆర్థిక, సాంఘిక, తదితర రాజకీయం కాని విషయాలు సమీక్షించి, చర్చ జరిపి, తగిన చర్యను తీసుకోవలసినదిగా సమితికి తెలియజేస్తుంది. పరిశోధన, సర్వేలద్వారా సమాచారం సేకరించి అన్ని దేశాలకు అందజేస్తుంది. అంతర్జాతీయ సంక్షేమమే దీని ప్రధానలక్ష్యము. ధర్మకర్తృత్వమండలి, ధర్మకర్తృత్వ ప్రదేశాలు (ఒక అగ్రరాజ్య సంరక్షణలో ఉండేది) గురించి నిర్వహిస్తుంది. అంతర్జాతీయ న్యాయస్థానంలో 15 మంది న్యాయాధిపతులు ఉంటారు. 'దిహేగ్' కేంద్ర స్థానము. అంతర్జాతీయ కేసులను విచారణచేసి తీర్పు చెబుతుంది. సచివాలయము సెక్రటరీ జనరల్ ఆధిపత్యంలో పనిచేస్తుంది. అతనికి పాత్ర ప్రాముఖ్య మెక్కువయింది. అతనికి సహాయ సిబ్బంది ఉన్నది. ఐక్యరాజ్య సమితి కేంద్రస్థానము లేక్ సక్సెస్ (న్యూయార్క్). ప్రపంచశాంతి సౌభాగ్యాలే దీని లక్ష్యము.

ఐనీ అక్బరీ **Aine Akbari** అక్బర్ కాలంనాటి చరిత్రకు ముఖ్యమౌలికాధారంగా ఉన్న గ్రంథము. దీనిని అబుల్‌ఫజల్ వ్రాసినాడు. రాజకీయ విధానాలను, పరిపాలన విషయాలను గురించిన వివరాలు ఇందులో ఉన్నాయి.

ఐర్ **Eire** ఇది స్వతంత్ర ఐరిష్ రాజ్యము. 1912 లో చట్టం ప్రకారం స్థాపితమైన దక్షిణ ఐర్లండ్ ప్రాంతము, ఐర్‌గా 1927 నాటికి నామాంతరం పొందింది. బ్రిటిష్ కామన్‌వెల్త్ రాజ్యాలలో ఒకటిగా ఉండి, 1947 లో విడిపోయింది.

# ఒ

ఒకే పార్టీ పద్ధతి **One Party system** దేశ రాజకీయ వ్యవస్థలో ఒకే రాజకీయపార్టీ ఉండి, ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపే అవకాశం కలిగి ఉండే పద్ధతి. కమ్యూనిస్టు దేశాలన్నింటిలో ఒకే రాజకీయపక్షం ఉంటుంది.

## ఓ

**ఓరుగల్లు Warangal** ఇప్పటి వరంగల్లు. క్రీ. శ. 11 వ శతాబ్దంనుంచి 14 వ శతాబ్దంవరకు ఆంధ్రదేశంలో పాలించిన రాజవంశాలలో ఒకటైన కాకతీయుల రాజధాని నగరము. మొదట అనుమకొండ రాజధాని. రుద్రదేవమహారాజు (1150-1195) ఓరుగల్లుకు మార్చినాడు.

## ఔ

**ఔరంగజేబ్ Aurangazeb** ప్రముఖ మొగల్ చక్రవర్తులలో కడపటివాడు. అక్బర్‌వలె భారత దేశాన్ని సమైక్యంచేసి మహా సామ్రాజ్యాన్ని స్థాపించవలెనని ఆశించినాడు. కాని అక్బర్ అంతటి సువిశాల దృక్పథం లేదు. తనుఅవలంబించిన పరమత ద్వేషం, రాచరిక నిరంకుశత్వంవల్ల తన పాలనా యంత్రాంగం కూలిపోయింది.

తను చనిపోయేముందు తన కుమారునికి వ్రాసిన లేఖలో "దేశానికిగాని, ప్రజలకుగాని నేను చేసిన మంచి కించిత్తైనా లేదు...భవిష్యత్ అంధకార బంధురము" అని వ్రాసినాడు.

## క

**కంకార్డాట్ Concordat** ఫ్రెంచి విప్లవకారులచే విచ్ఛేదమయిన కాథలిక్ చర్చిని ఫ్రాన్స్‌లో పునఃస్థాపితం చేయడానికి నెపోలియన్ బోనపార్ట్ (1799-1815) ఏడో పోప్ పయస్ చేసుకొన్న రాజీని (1801) కంకార్డాలో అంటారు. అయితే చర్చి ప్రభుత్వానికి లోబడి ఉంటుంది. ఈ ఒప్పందము 1905 వరకు ఫ్రాన్స్‌లో అమలులో ఉంది.

**కంచి (Kanchi or Conjeevaram)** ఇది ప్రాచీన పల్లవుల రాజధాని నగరము. కాంచీపురమని మరొకపేరు. తరవాత మహాపల్లవులకు కూడా రాజధాని. నరసింహవర్మ పల్లవుడు. ఆ కాలంలో యువాన్‌చాంగ్ దీనిని సందర్శించి 100 సంఘారామాలు. 10,000 బౌద్ధభిక్షువులు, 80 దేవాలయాలున్నాయని చెప్పినాడు. ఇది ఘటికా స్థానము, విద్యావ్యాసంగాలకు కేంద్రము. ధర్మపాలుడు, దిఙ్నాగుడు మొదలైన విద్వాంసుల స్థలము. పల్లవుల కాలంలో నిర్మించిన కైలాసనాథదేవాలయం ఇక్కడే ఉన్నది. అద్వైతమతాచార్యులు శంకరులు (788-820) ఇక్కడ మఠాన్ని స్థాపించినారు.

**కదంబులు Kadambas** దక్షిణాపథంలో శాతవాహనరాజ్యం క్షీణించడంతో, మైసూర్ ప్రాంతంలో (అప్పటి వనవాసి) చుటుకుల వంశస్థుల అనంతరం పల్లవుల నోడించి స్వతంత్రించినవారు కదంబులు. మయూరశర్మ స్థాపకుడు (క్రీ. శ. 340-370) వంశకర్త ప్రాంగణంలో కదంబవృక్షము ఉన్నందువల్ల ఆ పేరు వచ్చినదని తాలగుంద శాసనం చెబుతుంది. చివరికి బాదామి చాళుక్యుడైన రెండో పులకేశి వీరి రాజ్యాన్ని జయించినాడు.

**కనిష్కుడు Kanishka** మౌర్య సామ్రాజ్యం క్షీణించిన ఫలితంగా దండయాత్రలు చేసిన విదేశ జాతీయులలో యూచీవారిలో ఒక శాఖ కుషాన్‌లు. వారిలో ముఖ్యుడు కనిష్కుడు. ఇతని ముఖ్య పట్టణము పురుషపురము (పెషావర్) కనిష్కు-

పురమని వేరే నగరం నిర్మించినాడు. ఇతడు బౌద్ధమతం స్వీకరించి పోషించినాడు. గాంధార శిల్పము (గ్రీక్ శిల్ప ప్రభావము) మహాయాన బౌద్ధమతము పురుషపురములో గొప్ప బౌద్ధ స్తూపమును నిర్మించినాడు.

**కన్ఫ్యూషియస్ Confucius** (క్రీ. పూ. 551-478) క్రీస్తుపూర్వం 1122 నుండి క్రీస్తు పూర్వం 256 వరకు చైనాను చోవ్ వంశ రాజులు పాలించినారు. ఈ కాలంలోనే కన్‌ఫ్యూషియస్ తత్వవేత్త ఉద్భవించినాడు. క్రీ. పూ. 501 లో 'లూ' కు ప్రధాన మంత్రిగా ఉండి, రాజు దుర్వర్తనవల్ల పదవీ విరమణచేసి నీతులు బోధించినాడు. అతడు వ్రాసి సంకలనం చేసిన గ్రంథాలను 'పంచజింగ్' అంటారు. దేశసంక్షోభానికి నైతిక పతనం కారణము. అందుచేత కుటుంబ వ్యవస్థను నైతిక స్థాయిలో ఉంచవలెనన్నాడు.

**కమిటీ పద్ధతి Committee system** ఆధునిక యుగంలో శాసన సభా కార్యకలాపాలు ఎక్కువ భాగము కమిటీలద్వారా నెరవేరుతున్నాయి. శాసన సభల సంఖ్య ఎక్కువకావడంతోను, అవి నిర్వహించవలసిన పనులు విపరీతంగా పెరిగి పోవడంతోనూ శాసనాలన్నీ సభ వారందరూ చర్చించడానికి వీలుండదు. అందువల్ల కమిటీల ఆవశ్యకత ఎక్కువైంది. కమిటీలలో ఆయా విషయాలకు సంబంధించిన పరిజ్ఞానము, అనుభవము ఉన్నవ్యక్తులను సభ్యులుగా నియమిస్తారు. కమిటీలలో రకాలున్నాయి, కొన్ని శాశ్వతమైనవి. కొన్ని తాత్కాలికమైనవి.

**కమ్యూనల్ అవార్డ్ Communal award** 1932 ఆగస్టులో బ్రిటిష్ ప్రధానమంత్రి రామ్‌సే మాక్డొనాల్డ్ భారతదేశ ప్రత్యేక నియోజకవర్గాల సమస్య మీద వివిధ పక్షాలమధ్య సమాధానం కుదరనందు వల్ల తన తీర్పును 'కమ్యూనల్ అవార్డ్'ను ప్రకటించినాడు. అస్పృశ్యులకు, వెనుకబడిన జాతులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటుచేసినాడు. గాంధీకిది సమ్మతం లేక ఎరవాడ జైలులో ఉన్నా ఉపవాస దీక్ష ఆరంభించగా దేశనాయకుల తీవ్ర ప్రయత్నం వల్ల పూనా ఒప్పందం జరిగి ఒకరాజీకి రావడమైనది. వెనుకబడిన జాతుల అభ్యర్థులను తామే నిర్ణయించుకొని, ఇతర వర్గాలతో చేరి సమష్టిగా ఎన్నికలు జరగడానికి వీలయింది. అట్లాగే అవార్డ్ మార్పు చేయడమైనది.

**కమ్యూనిజమ్ Communism** శ్రామిక నియంతృత్వంద్వారా వర్గ రహిత, రాజ్య రహిత సమాజాన్ని విప్లవాత్మకంగా ఏర్పరిచే ఉద్యమము. ఈ వాదాన్ని కార్ల్‌మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్‌లు 1848 లో ప్రచురించిన కమ్యూనిస్ట్ మానిఫెస్టోలో పెట్టుబడిదారీ వ్యవస్థను సామ్యవాద వ్యవస్థలోకి మార్చడానికి అవలంబించే ప్రత్యేక పద్ధతిగాను, సిద్ధాంతంగానూ నిర్వచించినారు.

**కరికాల చోళుడు Karikalachola** ప్రాచీన చోళరాజ్యంలో సంగం వాఙ్మయ కాలం (క్రీ. శ. 2-4 శతాబ్దాలు)లో ప్రఖ్యాతి గాంచిన చోళరాజులలో ముఖ్యుడు. ఇతని రాజధాని ఉరయూరు. తమిళ దేశమంతటా సార్వభౌమత్వం స్థాపించి, సింహళ దండయాత్ర గావించి 12,000 నుండి యుద్ధఖైదీల చేత కావేరినదికి వరద కట్టలు, చోళ నౌకాశ్రయం పూహార్ చుట్టూ రక్షణ శ్రేణులు కట్టించినాడని ప్రతీతి. ఇతడు శైవుడు.

**కలకత్తా చీకటిగది Black hole of calcutta** బెంగాల్ నవాబు సిరాజిద్దౌలా కలకత్తాలో ఆంగ్ల స్థావరాలకు రక్షణ శ్రేణులు నిర్మించడం విరమించమని చెప్పినా ఆంగ్లేయులు ధిక్కరించిన కారణం చేత జూన్ 1756 లో యుద్ధం ప్రకటించి, కలకత్తాలో పట్టుబడిన 146 మంది ఆంగ్లోద్యోగులను ఒక రాత్రిపూట ఇరుకైన గదిలో (18'×14'40) నిర్బంధించినాడని ఉదంతము. మరునాటి ఉదయా-

నికి 22 మంది మాత్రమే సజీవులుగా ఉన్నారు. కాని ఇది అభూత కల్పన అని కొందరు అన్నా, ఇటీవలి పరిశోధనల ప్రకారం కొంత సత్యమున్న దని కొందరు అంటున్నారు.

**కవూర్, కౌంట్ Count cavour** (1810-1861) ఇటలీ జాతి ఐక్యతకు, ఏకీకరణకు పాటు పడిన సార్డీనియా పీడ్మాంట్, సెవాయ్ రాజయిన విక్టర్ ఇమాన్యుయల్ దగ్గర ఛాన్సలర్. ఇతడు రాజ్యాంగవేత్త. ఇటలీ ఐక్యత ఆ రాజవంశ ఆధ్వ ర్యంలోనే సాధ్యమవుతుందని దృఢంగా నమ్మి, కృషిచేసి సాధించినవాడు. కాని ఏకీకరణ పూర్తి కాకుండానే మరణించినాడు.

**కళింగ గంగు Kalinga gangu** అనంతవర్మ చోడగంగ దేవుడు చూడండి.

**కళింగ దేశము Kalinga** భారతదేశ తూర్పు కోస్తాలో మహానది, గోదావరినదులమధ్య ప్రాంత దేశము. ప్రస్తుతం ఒరిస్సాలో ఒక భాగము. అశోకమౌర్యుని జీవితంలో కళింగయుద్ధం ప్రసి ద్ధము. ఈ యుద్ధంవల్ల అశోకునిలో తీవ్రమైన మార్పు వచ్చింది. తరవాత యుద్ధమే విరమించి నాడు. బౌద్ధం స్వీకరించినాడు. మౌర్య సామ్రాజ్య క్షీణానంతరం చేత (చేది) వంశరాజు ఖారవేలుడు పాలించినాడు. తరవాతి రాజ వంశాలలో క్రమంగా గాంగులు, గజపతులు ముఖ్యులు.

## కా

**కాకతీయులు Kakatiyas** కాకతీయులు దాసు క్యాంతర్గతమైన తెలంగాణాలో క్రీ.శ. 11-14 శతా బ్దాలలో పాలించినారు. 'కాకతి' అనే శక్తి దేవ తను పూజించిన కారణంవల్లవారికాపేరు వచ్చిందని భావిస్తున్నారు. కాకర్త్య గుండన మూలపురుషుడు. వీరిలో ముఖ్యపాలకులు రుద్రదేవుడు (1150-1195), గణపతిదేవుడు (1199-1262), రాణి రుద్రమ్మ (1260-92), ప్రతాప రుద్రుడు చివరి పాలకుడు (1296-1323). ఓరుగల్లు (వరం గల్లు) వీరి రాజధాని. మొదట అనుమకొండ రాజ ధాని. తుఘ్లక్ ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో మహమ్మ దీయ రాజ్యంగా అయింది. వీరి పాలన కాలం విదేశవాణిజ్యానికి, వీరశైవమతాభివృద్ధికి, తెలుగు దేశికవిత్వానికి, రుద్రేశ్వరాలయం (వేయిస్తంభాల గుడి), రామప్ప, పాలంపేట, సిద్ధేశ్వర, పద్మాక్షి, స్వయం భూకేశవాలయాల నిర్మాణానికి ప్రసిద్ధి చెందినది. ఓరుగల్లులోని 'ద్వారాతోరణాలు' రాతితో చెక్కినవి వాస్తు శిల్పాలకు ప్రసిద్ధి చెంది నవి. వీరి కాలంలో అనేక పెద్దచెరువులు నిర్మించ టం జరిగింది.

**కాథలిక్ మతము Catholic religion** క్రీ.శ 16వ శతాబ్దికి పూర్వం అనేక వందల సంవత్స రాలుగా కాథలిక్ క్రైస్తవ మతం రోమ్ కేంద్రంగా పోప్ ఆధిపత్యం కింద వృద్ధిపొందుతూ యూరప్ అంతటా వ్యాపించింది. కాథలిక్ అంటే సార్వత్రికమని అర్థము. దీనినే రోమన్ కాథలిక్ మతమంటారు.

**కాన్‌స్టంటైన్ Constantine** (306 - 337) ఇతడు రోమన్ చక్రవర్తి. క్రీ.శ. 306లో బ్రిటన్ లోని రోమన్ సేనలతనిని సీజర్‌గా గుర్తించినాయి. క్రీ. శ. 324 నాటికి ప్రత్యర్థుల నందరినీ ఓడించి అఖండ రోమన్ సామ్రాజ్యానికి చక్రవర్తి అయినాడు. క్రైస్తవమతాన్ని స్వీకరించిన ప్రథమ చక్రవర్తి. ప్రాచ్యరోమ్ అనే 'కాన్ స్టాంటినోపుల్' నగరాన్ని స్థాపించినాడు.

**కానుంగో Qanungo** షేర్షా (1539 - 45) కాలంలో భూమిశిస్తు వసూలుకు అత్యాచారాలు జరగకుండా కాపాడటానికి నియమితుడైన ఉద్యోగి. పాలనాయంత్రాంగానికి మూల స్తంభం

వంటివాడు.

**కాపయనాయకుడు** Kapayanayaka ముసునూరి ప్రోలయ నాయకుని వారసుడు. ఓరుగల్లు పతనంతో తురుష్కులాక్రమించిన కాకతీయ రాజ్య ప్రాంతంలో హిందూ సామ్రాజ్య పునరుద్ధరణకు ప్రయత్నించినవాడు. 1336లో మాలిక్ మక్బూల్ అనే ముస్లిమ్ పాలకుని పారదోలి 'ఆంధ్ర సురత్రాణ' అనే బిరుదు పొందినాడు. చివరకు రేచెర్ల అనపోతానాయుని చేతిలో ఓడిపోయినాడు. ఇతనితో ముసునూరి వంశమంతరించినది.

**కాఫీర్లు** Kaffirs దక్షిణాఫ్రికాలో ఒకజాతి వారు. యుద్ధప్రియులు. 19 వ శతాబ్దంలో బోయర్లనే డచ్ వ్యవసాయదారులు ఈజాతి వాళ్లను నాశనంచేసి బ్రిటిష్ ప్రభుత్వం వారి భూములను తమకు దాఖలుచేయలేదని కలహం పెట్టుకొన్నారు.

**కాబట్, జాన్** John Cabot ఇంగ్లీష్ రాజు; ట్యూడర్ వంశీయుడు. ఏడవ హెన్రీ కాలంలో (1485-1509) జాన్ కాబట్ జినోవా నావికుడు. బ్రిస్టల్ నుంచి బయలుదేరి అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా పోయి ఉత్తర అమెరికా లాబ్రడార్ చేరినాడు.

**కాబాల్** Cabal బ్రిటన్‌లో స్టూవర్ట్‌రాజు రెండో చార్లెస్ 1660-1685, కాలంలో మంత్రివర్గంలోని అయిదుగురు మంత్రుల పేర్ల ప్రథమాక్షరాలతో ఏర్పరచిన పదము. మంత్రుల పేర్లు క్లిఫర్డ్ (Clifford), ఆర్లింగ్‌టన్ (Arlington) బకింగ్‌హామ్ (Buckingham), ఆష్లీకూపర్ (Ashley cooper), లాడర్‌డేల్ (Lauderdale).

**కాబినెట్ మిషన్** (Cabinet Mission) ఇది బ్రిటిష్ మంత్రివర్గ రాయబారము. లార్డ్ పెథిక్ లారెన్స్, ఎ.వి. అలెగ్జాండర్, సర్‌స్టాఫర్డ్ క్రిప్స్‌లు దీనిలో ముఖ్యులు. భారత రాజకీయ సమస్యా పరిష్కారానికి 1946 మార్చి 23 నుంచి జూన్ 29 వరకు భారతదేశంలో ఉండి ఈ రాయబార వర్గం వివిధ రాజకీయపక్షాలతో చర్చలు జరిపింది. భారత రాజ్యాంగానికి ప్రతిపాదనలు చేసింది. కాని విఫలమయినాయి.

**కాబినెట్ విధానము** Cabinet system కార్యనిర్వాహక వర్గంగా మంత్రివర్గం శాసన సభకు బాధ్యత వహించి ప్రభుత్వాన్ని నిర్వహిస్తుంది. ఇది ఇంగ్లండ్‌లోను, భారత దేశంలోను అమలులో ఉంది. మంత్రివర్గానికి చెందిన రాజకీయ పార్టీకి శాసన సభలో మెజారిటీ ఉండవలె. మంత్రివర్గ సభ్యు లందరూ పథకాలు, విధానాలు అన్నింటికీ సమష్టి బాధ్యత వహించవలె. శాసనసభ విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు మంత్రివర్గమంతా ఉమ్మడిగా రాజీనామా ఇవ్వవలె.

**కామన్‌వెల్త్** Common wealth, ప్రొటెక్టరేట్ (Protectorate) బ్రిటన్‌లో ప్యూరిటన్ విప్లవం ఫలితంగా మొదటి ఛార్లెస్ మరణానంతరం(1649) కామన్‌వెల్త్ అనే పేరుతో ఒక గణరాజ్యం ఏర్పడింది. 1649-1658 వరకు ఆలివర్ క్రామ్‌వెల్ అధిపతి అయి రక్షకుడుగా (ప్రొటెక్టర్) బాధ్యత నిర్వహించినాడు. అందుకు 'ప్రొటెక్టరేట్' అని కూడా పేరు వచ్చింది. అతని తరవాత అతని కుమారుడు రిచర్డ్ క్రామ్‌వెల్ అసమర్థతవల్ల అది అంతమయింది.

**కామన్స్ సభ** House of Commons బ్రిటిష్ పార్లమెంట్ రెండు సభలలో ఇది దిగువ శాసన సభ. ప్రభువులు కాని ఇతర ప్రజాసామాన్యులచే ఎన్నికయిన ప్రజాప్రతినిధి సభ. 21 ఏళ్లు నిండిన స్త్రీ పురుషు లందరికీ ఎన్నుకోవడానికి హక్కు ఉన్నది. దీని కాలపరిమితి అయిదేళ్ళు.

**కారన్ వాలీస్** Corn Wallis ఇతడు భారతదేశంలోఇంగ్లీష్ కంపెనీ పాలనలో 1786-93లో ఉన్న గవర్నర్ జనరల్. స్వదేశ సంస్థానాధీశుల పట్ల తటస్థ విధానాన్ని అనుసరిస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని పటిష్ఠం చేసినాడు. శాశ్వత శిస్తు

నిష్టయం అనే జమీందారీశిస్తు విధానాన్ని ప్రవేశ పెట్టినాడు. అయితే ఉన్నతోద్యోగాలలో భార తీయుల సమర్థతలో నమ్మకంలేక "ఆంగ్లీకరణ" విధాన మనుసరించినాడు. కాని బ్రిటిష్ సామ్రాజ్య శ్రేయస్సుకు మైసూరు పాలకుడు టిప్పుసుల్తాన్‌తో యుద్ధం (మూడో మైసూర్ యుద్ధము) చేయ వలసి వచ్చింది.

**కార్ఖ్కాన్‌లు Karkoons** షేర్షా పాలనలో ప్రతి పరగణాలోను హిందీలోను, పర్షియన్‌లోను లెక్కలు వ్రాయడానికి నియమితులైన ఉద్యో గులు.

**కార్పెట్ క్రాసింగ్ Carpet crossing** శాసన సభలో రాజకీయ పక్షాలలో పార్టీ ఫిరాయింపు విధానాలలో ఒకటి. శాసన సభలో ఒక ప్రతి పక్షానికి చెందిన సభ్యులు ఇంకొక ప్రతిపక్షంలో కాని, సంకీర్ణ పక్షంలోకాని చేరటం.

**కార్పెట్ బాగర్స్ Carpet Baggers** అమెరికా సంయుక్త రాష్ట్రాలలో అంతర్యుద్ధం (1861-65) తరవాత దక్షిణప్రాంత పునర్నిర్మాణ కార్యక్రమం సమయంలో ఉత్తరాదివారు అందినమటుకు కాజేయ వలెనని దక్షిణాదికి వచ్చినారు. వీరు వచ్చేటప్పుడు తమ సర్వస్వాన్ని ఒక చిన్న తివాసి మూటలో తెచ్చుకొన్నారు. దక్షిణాదివారు వారిని అవహేళన చేస్తూ 'కార్పెట్ బాగర్స్' అని అన్నారు. అంటే అవకాశ వాదులన్నమాట.

**కార్బనారీ Carbonari** 19-వ శతాబ్ద తొలి సంవత్సరాలలో ఇటలీలో, ఏకీకరణ విషయమై ఏర్పడిన రహస్య సంఘాలలో ఒకటి. దీని అర్థం 'బొగ్గును కాల్చేవారు.' నేపుల్స్‌లో స్థాపితమయింది. మాజినీ అనే ఇటలీ రాజకీయవేత్త కొంతకాలం ఇందులో సభ్యుడు. రాజ్యాంగబద్ధమైన స్వేచ్ఛ సాధించవలెనని దీని ఉద్దేశము.కార్బనారీది నలుపు, ఎరుపు, నీలం రంగులున్న పతాకము.

**కార్మిక సంఘవాదము Trade Unionism** పెట్టుబడిదారీ విధానంలో ప్రతి పరిశ్రమలోని కార్మికులు సంఘంగా ఏర్పడవలెననేవాదము. దీని ఉద్దేశ్యం కార్మికులు తమ జీవన పరిస్థితులను మెరుగుపరచుకోవడం, దానికి ఆందోళన సాగించడం, అవసరమైతే సమ్మెలు చేయడం. ఇదే సామ్యవాదానికి దారితీసింది.

**కార్య నిర్వాహక వర్గము Executive** ప్రభుత్వాంగాలలో శాసనాలను అమలుపరచేది. ఈ కార్యంలో సహకరించే వ్యక్తులందరినీ కలిపి కార్య నిర్వాహక వర్గమను అనవచ్చు. పార్లమెంటరీ విధానంలో నామమాత్ర కార్యనిర్వాహక వర్గమనీ, యుద్ధ కార్య నిర్వాహక వర్గమనీ వర్గీకరిస్తారు. భారత దేశంలో అధ్యక్షుడు మొదటి రకానికి, ప్రధాన మంత్రి,మంత్రులు రెండోరకానికి చెందినవారు. ఏక సభ్య కార్యనిర్వాహక వర్గము, బహుసభ్య కార్య నిర్వాహక వర్గము అని విభజన కూడా చేయ వచ్చు. మొదటిదానికి అమెరికాలో అధ్యక్షుడు, రెండో దానికి స్విట్జర్లండ్‌లో ఫెడరల్ కౌన్సిల్ రష్యాలో ప్రిసీడియమ్‌లు ఉదాహరణలు.

**కాల్విన్, జాన్ John Calvin (1509-64)** మార్టిన్ లూథర్ ఆరంభించిన ప్రొటెస్టంట్ మతాన్ని జ్వింగ్లే అనే అతడు స్విట్జర్లండ్‌లో ప్రవేశపెట్టి వేసిన పునాదులమీద, విశిష్టమైన ప్రొటెస్టంట్ మతాన్ని నిర్మించినాడు. దీనినే కాల్వినిజమ్ అని, ప్యూరిటనిజమ్ అని అంటారు. జెనీవాలో స్థిరపడి 1536-64లో మతగురువుగాను, రాజ్యాధినేతగాను, నీతి నియమాలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి ప్రొటెస్టంట్ మతాన్ని సంస్కరించినాడు. "ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ క్రిస్టియన్ రెలిజన్'', అతని సుప్రసిద్ధ గ్రంథము. ఇతని మతము అత్యంత ప్రాభవం సంపాదించుకొన్నది.

# కి

**కిచెన్ కాబినెట్ Kitchen Cabinet** అమెరికా సంయుక్తరాష్ట్రంలో అధ్యక్షుడు ఆండ్రూ జాన్సన్ (1829-37) మంత్రివర్గంలో సభ్యులు కాని కొంతమంది స్నేహితులతో ప్రభుత్వ సమస్యలు చర్చించేవాడు. ఆ బృందానికి "కిచెన్ కాబినెట్" అని ప్రతిపక్షంవారు నామకరణం చేసినారు.

# కు

**కుక్లక్స్ క్లాన్ Kuklux Klan** ఇది అమెరికా సంయుక్తరాష్ట్రాలలో 1866 లో స్థాపితమైన రహస్య సంస్థ. అంతర్యుద్ధానంతరం తెల్లవారు, నీగ్రోలమీద దమననీతి సాగించడం దీని ఉద్దేశ్యము. కొందరు యువకులు ముసుగులు వేసుకొని గుర్రాలమీద స్వారీచేస్తూ, చనిపోయిన తెల్లవారి దయ్యాలమని నీగ్రోలను బెదిరించేవారు. వీరి పైశాచిక తాండవం వల్ల నీగ్రోలను పూర్తిగా వెనకకు నెట్టివేయడం జరిగింది.

**కుతుబ్ షాహి Qutb Shahi** (1512-1687) ఇది ఒక రాజవంశము. బహమనీ రాజ్యపతనానంతరం దక్కన్‌లో గోల్కొండరాజ్యాన్ని స్థాపించి స్వతంత్రించిన రాజవంశము. కులీ కుతుబ్‌షా దీని స్థాపకుడు. మొహమ్మద్ కులీ అనే సుల్తాన్ భాగ్యనగర్ అనే నేటి హైదరాబాద్‌ను స్థాపించినాడు, చార్మినార్ నిర్మించినాడు (1593). అబుల్ హసన్ తానీషా ఆఖరి సుల్తాన్. చివరికి వీరి రాజ్యము మొఘలాయీ సామ్రాజ్యంలో కలసిపోయింది.

**కుబ్జవిష్ణువర్ధనుడు Kubja Vishnu Vardhana** తూర్పు చాళుక్య స్థాపకుడు (624). బాదామి చాళుక్యవంశ రెండో పులకేశి తమ్ముడు. తన అన్న మరణానంతరం స్వతంత్రించినాడు. పిఠాపురం రాజధాని. తరవాత పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు సమీపంలో 'వేంగీ' రాజధాని. ఈ వంశము 13 వ శతాబ్దంవరకు పాలించింది.

**కులీన పాలన Aristocracy** రాజ్యంలో ఒక ప్రత్యేకమైన సాంఘికవర్గము. రాజ్యాధికారంతో ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ వ్యవస్థలో యోధులకు, ఉన్నత వంశస్థులకు, పండిత విద్వాంసులకు, ధనవంతులకు అధికారం ఉంటుంది. ప్రభుత్వం విజ్ఞతాయుతంగా ఉండవచ్చు. కాని ప్రజాస్వామ్యానికి విరుద్ధము. క్రమంగా అల్పజన పాలనగా మారుతుంది.

**కులోత్తుంగ చోళుడు Kulothunga Chola** (1070-1122) తూర్పు చాళుక్యరాజు రాజరాజ నరేంద్రుని (1018-1061) కుమారుడు, చోళులతో సంబంధంవల్ల చోళ చాళుక్య రాజ్యాలకు వారసుడై పాలించినాడు. కళింగను జయించినాడు. ఈ దండయాత్ర జయం గొండర్ అనే తమిళ కవి రచించిన 'కళింగతుప్పరణి' లో వర్ణించబడింది. ఇతని తరవాత చోళ సామ్రాజ్యం క్షీణించింది.

**కుశల స్తబ్ద విధానము Masterly Inactivity** భారతదేశంలోని బ్రిటిష్ వైస్రాయ్ లారెన్స్ ప్రభువు (1864-69) ఆఫ్ఘనిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలగచేసుకోకుండా అమీర్‌తో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ రష్యా వారిని ఆఫ్ఘనిస్తాన్‌కు దూరంగా ఉంచే విధానము.

## కృ

**కృష్ణదేవరాయలు Krishnadevarayalu** విజయనగర చక్రవర్తులలో తుళువ వంశానికి చెందిన శ్రీకృష్ణదేవరాయలు ప్రఖ్యాతిగన్నవాడు. పరిపాలనా దురంధరుడు, కవి, కళాపోషకుడు. తూర్పుదిక్కు దిగ్విజయయాత్ర గావించి కళింగ గజపతి ప్రతాపరుద్రుని నోడించి, కృష్ణానది దక్షిణంగా ఉండే దేశమంతా తన సామ్రాజ్యంగా చేసినాడు. అల్లసాని పెద్దన ఆస్థానకవి మొదలుగా తెలుగుకవులను పోషించినాడు. వీరు 'అష్ట దిగ్గజాలు'గా ప్రసిద్ధులు. 'మదాలస చరిత్ర' 'జాంబవతీ పరిణయము' అనే సంస్కృత కావ్యాలే గాక 'ఆముక్తమాల్యద' లేదా 'విష్ణు చిత్తీయము' అనే తెలుగు ప్రబంధాన్ని రచించినాడు. న్యూనిస్, పేస్ అనే విదేశీయులు అప్పటి విజయనగర వైభవాన్ని పొగుడుతూ వ్రాసినారు. ఇతని కాలంలో వాస్తు శిల్పంకూడా బాగా అభివృద్ధి చెందింది. కృష్ణదేవరాయల కాలం ఆంధ్ర కర్ణాటక దేశాల చరిత్రలో స్వర్ణయుగము.

## కె

**కెవెలియర్ పార్లమెంట్ Cavalier Parliament** బ్రిటన్‌లో రాచరికం పునఃప్రతిష్ఠితమయి, స్టూవర్ట్ వంశానికి చెందిన రెండో ఛార్లెస్ (1660-1685) కాలంలో 1661 లో సమావేశమైన పార్లమెంట్. 1679 వరకు ఉంది. దీని సభ్యులు రాజు పట్ల శ్రద్ధ, విధేయతగల యువకులు. 'కెవెలియర్' అంటే గుర్రపు రౌతు. అంతకుముందు మొదటి ఛార్లెస్‌రాజు కాలంలో అంతర్యుద్ధసమయంలో రాజు పక్షంవారు గుర్రపుస్వారీలో ఆరితేరినవారు. అందుకు రెండో ఛార్లెస్‌కాలంలో పార్లమెంట్‌కు కెవెలియర్ పార్లమెంట్ అని పేరు వచ్చింది.

## కే

**కేంద్రజాబితా Union List** భారతరాజ్యాంగం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమాఖ్య కాబట్టి 9 వ షెడ్యూల్ ప్రకారం అధికార విభజన చేసింది. కేంద్రజాబితా, రాష్ట్రజాబితా, ఉమ్మడి జాబితా అని విభాగాలు ఉన్నాయి. కేంద్ర జాబితాలో రక్షణ, విదేశాంగ విధానము, రైల్వేలు, తంతితపాలాలు, నాణేలు కరెన్సీ మొదలైన 7 పాలనాంశాలున్నాయి.

**కేంద్రమంత్రి మండలి Union Council of Ministers** రాష్ట్రపతి తన విధులు నిర్వహించడంలో సలహా సహకారా లివ్వడానికి ప్రధాన మంత్రి ఆధ్వర్యంలో రాజ్యాంగం ఏర్పాటు చేసిన మంత్రి మండలి. మంత్రులు సమష్టిగా లోక్ సభకు బాధ్యులు. వీరు పార్లమెంట్ సభ్యులై ఉండవలె. ఈ మంత్రులలో మూడురకాలు. కాబినెట్ హోదా ఉన్నవారు, స్టేట్‌మంత్రులు డిప్యూటీ మంత్రులు. మంత్రులు పరిపాలనాశాఖల ఆధిపత్యాన్ని నిర్వహిస్తారు. శాసనసభలో బిల్లులను ప్రవేశ పెడతారు.

## కొ

**కొత్వాల్ Kotwal** మొఘల్ చక్రవర్తుల పాలనలో నగరపాలనకోసం ప్రతిపట్టంలోను నియమితమైన అధికారి. పోలీస్, న్యాయవిధులను నిర్వహించి, జనసంఖ్యా వివరాలు సేకరించడం, పన్నులు వసూలు చేయడం, పౌరసౌకర్యాలు కలగచేయడం ఇతని ముఖ్యమైన ఇతర విధులు.

**కొలంబస్, క్రిస్టాఫర్ Christopher Columbus** స్పెయిన్ పాలకుల ప్రోత్సాహంతో అట్లాంటిక్ మహాసముద్రయానం చేసి 1492 లో పశ్చిమ ఇండియా దీవులలోని ఒకద్వీపం చేరుకొన్నాడు. అంతవరకు యూరప్‌దేశస్థులకు తెలియని అమెరికా ఖండాన్ని తొలిసారిగా కనుక్కొన్నాడు.

## కో

**కోణార్క Konark** కళింగ (ప్రస్తుతఒరిస్సాలేదా ఓఢ్రదేశం)లో పూరీ సమీపంలో ఉన్నస్థలము. 13వ శతాబ్దంలో గాంగవంశరాజు నరసింహదేవుడు ఇక్కడ ప్రసిద్ధ సూర్యదేవాలయాన్ని కట్టించినాడు.

**కోత తీర్మానము Cut motion** శాసనసభ ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రతిపాదించినప్పుడు కొన్ని పద్ధతులను నిరాకరించవచ్చు. ఆ సందర్భంలో ప్రవేశపెట్టే తీర్మానము.

**కోరమ్ Quorum** ఒక సమావేశానికి ఉండవలసిన కనీస సభ్యుల సంఖ్య. కోరమ్ ఉన్నప్పుడే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. లేకపోతే వాయిదా పడుతుంది.

**కోవారంటో Quo warranto** రాజ్యాంగబద్ధమైన నివారణ చర్యలలో పౌరహక్కుల రక్షణకోసం, సుప్రీమ్‌కోర్టు జారీ చేయగలిగే రిట్‌లలో ఒకటి. సక్రమమైన అధికారం లేకుండా ప్రజాసంస్థలో అధికారం చెలాయించే వ్యక్తులను ఆ అధికారాన్ని చెలాయించకుండా నిరోధిస్తుంది.

## కౌ

**కౌటిల్యుడు Kautilya** ఇతనికి చాణక్యుడు, విష్ణుశర్మ అని నామాంతరాలున్నాయి. తక్షశిలవాస్తవ్యుడు. కడపటి నందరాజుల (మగధ) ఆస్థానంలో అవమానితుడై చంద్రగుప్తమౌర్యునితో కలసి నందవంశ నిర్మూలన గావించి, చంద్రగుప్తమౌర్యునికి ప్రధానమంత్రిగా ప్రశంసనీయమైన పాత్ర వహించినాడు. 'అర్థశాస్త్రము' రచించినాడు. (అర్థశాస్త్రము చూడండి.)

## క్రి

**క్రిప్స్ (సర్ స్టాఫర్డ్) రాయబారము Cripps (Sir Stafford) Mission** 1942 లో భారత దేశానికి వచ్చిన బ్రిటిష్ మంత్రివర్గంలో లేబర్ పక్షానికి చెందినవాడు. భారత రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారానికి కొన్ని ప్రతిపాదనలు చేసినాడు. యుద్ధానంతరం అధినివేశ ప్రతిపత్తి ప్రసాదించడానికి, రాజ్యాంగం తయారుచేయడానికి రాజ్యాంగసభ ఏర్పాటు చేయవలెనని, యుద్ధ కాలంలో ప్రభుత్వ నిర్వహణలో భారతనాయకులు పాల్గొనవలెనని రక్షణశాఖ మాత్రం వారి అధికారంలో ఉండదని ప్రతిపాదించినాడు. కాని చివరకది విఫలమయింది.

**క్రిసెండమ్ Christendom** మధ్య యుగాంతానికి యూరప్‌లోని అధికసంఖ్యాకులు వివిధభాషలు మాట్లాడినా, వివిధజాతులవారైనా తామంతా కలసి ఒకే క్రైస్తవ ప్రపంచానికి (క్రిసెండమ్) చెందిన వారమని భావించేవారు.

## క్రూ

**క్రూసేడ్‌లు Crusades** ఇవి మతయుద్ధాలు. క్రైస్తవమతానికి, ఇస్లామ్ మతానికి శతాబ్దాలుగా (క్రీ. శ. 11 వ శతాబ్దంనుంచి 13 వ శతాబ్దం వరకు) జరిగిన వాగ్వివాదాలు, ఘర్షణలు యుద్ధరంగానికి దారితీసినాయి. స్పానిష్ పదం 'క్రుజద' అంటే క్రూసేడ్ (క్రాస్‌తో గుర్తించడం). క్రైస్తవుల పుణ్యస్థలము జెరూసలేమ్‌ను సెల్జుక్ టర్క్‌లు ఆక్రమించినప్పుడు ఈ యుద్ధాలు జరిగినాయి.

## క్వి

**క్విట్ ఇండియా ఉద్యమము Quit India Movement** 1942 లో భారత స్వాతంత్ర్య సమరం చివరి ఘట్టంలో కాంగ్రెస్ పక్షంవారే కాక అన్నివర్గాలు, అన్ని జాతుల వారు భేదాలు మరచి విదేశీయులను తమ మాతృభూమి నుంచి వెళ్ళగొట్టడానికి, స్వాతంత్ర్యం సంపాదించడానికి జరిగిన ఉద్యమము.

## ఖ

**ఖజురాహో Khajuraho** రాజపుత్ర యుగంలో బుందేల్ ఖండ్‌లో చందేల వంశం వారి రాజధాని ఖజురాహో (ఖర్జూరవాహ). ఈ వంశ మూలపురుషుడు జయశక్తి వల్ల, జజకభుక్తి అని కూడా పేరు వచ్చింది. చందేల వంశంవారు నిర్మించిన హిందూదేవాలయాలు ప్రసిద్ధమైనవి. కందార్య మహాదేవుని దేవాలయం మనోహరమైనది.

**ఖరోష్ఠిలిపి Kharoshti Script** అశోకమౌర్యుని శాసనాలు వాయవ్య ప్రాంతంలో రెండు ఖరోష్ఠి లిపిలో ఉన్నాయి. ఈ లిపి కుడినుంచి ఎడమకు నడుస్తుంది. క్రీ. పూ. 6వ శతాబ్దంలో పర్షియన్‌లు ప్రవేశపెట్టినట్లు పండితులు ఊహిస్తు

న్నారు. క్రీ. శ. 4వ శతాబ్దం తరవాత అంత రించింది.

**ఖలీఫాలు Caliphale** క్రీ. శ. 632 లో ఇస్లామ్ మత స్థాపకుడు మొహమ్మద్ మరణించడంతో అతని స్థానాన్ని అలంకరించడానికి, కురైష్ అనే తెగవారికి, మొహమ్మద్ అల్లుడు అలీ అనుచరులకు వాదం వచ్చింది. చివరికి మొహమ్మద్ మామగారు అతని బోధనలను నమ్మిన మొదటి ముగ్గురిలో ఒక డైన అబూబకర్‌ను ఎన్నుకొన్నారు. ఇతనిని తర వాత వచ్చిన వారిని ఖలీఫాలని అన్నారు. వివిధ వంశాలవారు ఈ స్థానాన్ని అలంకరించినారు. చివ రికి చీలిక లేర్పడటంవల్లను, మంగోల్ నాయకు డైన చెంగిజ్‌ఖాన్ దండయాత్ర ఫలితంగాను 13వ శతాబ్దాంతానికి ఈ స్థానం పూర్తిగా రూపు మాసింది.

## ఖా

**ఖాన్-ఇ-సమన్ Khan-E-Saman** మొఘల్‌ల కాలంలో న్యాయపాలనకు ఒక ఉద్యోగి. ఇతనికి సదర్-ఇ-కుల్, సదర్-ఇజహాన్ అని పేర్లుకూడా ఉన్నాయి. ఖురాన్ న్యాయసూత్రాల ననుసరించి న్యాయపాలన చేయడం, మత సంస్థలు, వాటికిచ్చే దానధర్మాలు, భూముల విషయంలో చక్రవర్తికి సలహాల నివ్వడం ఇతని విధులు. దేశంలో ఉన్న ఉలేమాలకు, చక్రవర్తికి ఇతడు మంతెనవంటివాడు.

**ఖారవేలుడు Kharavela** కళింగ రాజ్య పాల కుడు. అశోక మౌర్యుని అనంతరం కళింగ రాజ్యం చేది (మహామేఘవాహన) వంశంకింద విజృం భించింది. ఈ వంశంలో ఖారవేలుడు ప్రసిద్ధుడు. ఇతనిని గురించిన వృత్తాంతం ప్రాకృతభాషలో నిహాతీగుంఫా శాసనం (భువనేశ్వర్ సమీపంలో ఉదయగిరి గుహలలో ఉంది) లోఉంది. (క్రీ.పూ.2వ శతాబ్దం) ఇండో-గ్రీక్ డెమిత్రియస్‌ను పారదోలి నట్లు తెలుస్తుంది. ఇతని అనంతరం చేదివంశ ప్రసక్తి వినిపించదు.

**ఖాల్సా Khalsa** శిక్కు సైన్యం పేరు. శిక్కు మత గురువులలో 10వ వాడు గురుగోవింద్ (1676-1708) దీనిని తయారుచేసినాడు. 'ఖాల్సా' అంటే పవిత్ర సైన్యము అని అర్థము. ఖాల్సా సభ్యులు శిక్కుమత రక్షణకు తమ జీవితాన్ని అంకితం చేసినారు. మహారాజ రంజిత్‌సింగ్ (1780-1839) పాశ్చాత్య సేనానులను నియ మించి ధైర్యసాహసాలకు, క్రమశిక్షణకు సాటిలేని దిగా ఖాల్సాను తయారుచేసినాడు.

## గ

**గంగవాడి Gangavadi** పూర్వం పశ్చిమ గాంగ రాజ్యం పేరు. ప్రస్తుత మైసూరులోని అధిక భాగం దానిలో ఉండేది.

**గణపతిదేవుడు Ganapatideva** ఇతడు కాక తీయ రాజులలో గొప్పవాడు. (1199-1202) వెలనాటి రాజులను ఓడించి తీరాంధ్ర దేశాన్ని కంచివరకు ఆక్రమించి, గాంగ వంశస్థుల నుంచి దక్షిణ కళింగాన్ని, యాదవుల నుంచి పశ్చిమోత్తర తెలంగాణాన్ని ఆక్రమించినాడు. ఇతని కాలంలో తెలుగు దేశంలో సమైక్యత ఏర్పడింది. ఇతనికి మగసంతానం లేనందువల్ల కుమార్తె రుద్రమదేవి సింహాసన మధిష్ఠించింది.

**గతిశీల తటస్థ విధానము** Dynamic Neutrality అగ్రరాజుల కూటములలో దేని లోనూ చేరక, ఆ కూటముల విధానాలలోని మంచిని బలపరచి, చెడును గర్హించడం, భారత దేశ విదేశాంగ విధాన ప్రధాన లక్ష్యము. దీనికే గతిశీల తటస్థ విధానమని పేరు. దీనినే అలీన విధాన మంటారు. దీనివల్ల రెండు కూటముల మధ్యయుద్ధం రాకుండా, వివిధ దేశాల మధ్య స్నేహ సంబంధాలు ఏర్పడటానికి దోహదం చేసింది.

**గవర్నర్** Governor భారత యూనియన్‌లో ప్రతి రాష్ట్రానికి ఉండే ప్రధాన పాలకుడు. ఇతనిని రాష్ట్రపతి నియమిస్తాడు. పదవీకాలము 5 సంవత్సరాలు. 35 సంవత్సరాలు నిండిన భారతీయపౌరుడు అర్హుడు. రాష్ట్ర మంత్రిమండలి సలహా పాటిస్తూ అధికారాలను వినియోగిస్తాడు. రాష్ట్రాధిపతిగా కార్యనిర్వహణాధికారాలు అతనికి ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం రాజ్యాంగానికి అనుకూలంగా జరగనప్పుడు రాష్ట్రపతికి గవర్నర్ నివేదిస్తాడు. రాష్ట్రపతికి గవర్నర్ ఏజంట్‌గా పనిచేస్తాడు.

## గా

**గాంధీ మోహన్‌దాస్ కరమ్‌చంద్** Gandhi Mohandas Karamchand 1869-1948 మహాత్మా గాంధీగా ప్రసిద్ధి చెందినాడు. భారత జాతిపిత భారతదేశ స్వాతంత్ర్య సమరంలో 1920 నుంచి భారత జాతీయ కాంగ్రెస్ అతివాద నాయకుడయి సహాయ నిరాకరణోద్యమం సాగించినాడు. విద్యావంతులకే పరిమితంగా ఉన్న రాజకీయోద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చినాడు. అంతకుముందు దక్షిణాఫ్రికాలో ప్రయోగించిన సత్యాగ్రహ సాధనను భారతదేశంలో కూడా వర్తింప జేసినాడు. 1947 వరకు అహింసాయుతంగా జయప్రదంగా ఉద్యమం నడిపి స్వరాజ్యం సిద్ధించేటట్లు చేసినాడు. అస్పృశ్యతా నివారణ, ఖద్దర్ ఉద్యమం కూడా నడిపి సర్వోదయోద్యమాన్ని ప్రారంభించినాడు. 1948లో తుపాకి గుండుపల్ల మరణించినాడు.

**గాజుల లక్ష్మీనరసింహ చెట్టి** Gajula Lakshminarasimha chetty భారతదేశంలో తూర్పు ఇండియా సంఘము (కంపెనీ) పాలన కాలంలో మద్రాస్‌లో ప్రసిద్ధికెక్కిన పత్రికుడు. 1853లో 'మద్రాస్ నేటివ్ అసోసియేషన్' అనే దానికి వ్యవస్థాపకుడు. 'క్రిసెంట్' అనే ఆంగ్ల పత్రికను ప్రచురించి, దానికి సంపాదకుడుగా 'హార్లే' అనే ఆంగ్లేయుని నియమించి, కంపెనీ పాలనను విమర్శించినాడు.

**గాథా సప్తశతి** Gadha Sapta Sati ఆంధ్ర శాతవాహనులలో ప్రసిద్ధుడు. పదిహేడో రాజు హాలుడు. శృంగార గాథలను (సుమారు 700) సేకరించి 'గాథా సప్తశతి' అనే సంపుటిని తయారు చేసినాడు.

**గారిబాల్డీ, జోసెఫ్** Garibaldi Joseph (1807-1882) ఇటలీ ఏకీకరణ సమయంలో. అంతకుముందు దక్షిణఅమెరికాకు పారిపోయిన గారి బాల్డీ, 1848 లో తిరిగివచ్చి మాజినీ ఆదేశం ప్రకారం రోమన్ రిపబ్లిక్ రక్షణకు పూనుకొన్నాడు. రెడ్‌షర్ట్‌లు అనే దళానికి నాయకుడైనాడు. కవూరు ఏకీకరణ కృషికి సహకారమిచ్చి, సిసిలీని ఆక్రమించుకొని ఇటలీలోని నేపుల్స్ ప్రవేశించి రోమ్‌నగరం వైపు పురోగమిస్తున్నప్పుడు, అతడు రిపబ్లికన్ వాది కాబట్టి దక్షిణాదిన రిపబ్లిక్ స్థాపిస్తాడేమోనని భయపడి కవూర్ సార్డీనియా సైన్యాలను పోప్ రాజ్యంపైకి పంపినాడు.

గారిబాల్డీ విస్మయంచెంది, రెండు సిసిలీలను సార్డీనియా రాజుకు అప్పగించి పదవీవిరమణ చేసినాడు.

## గి

**గిలెటన్ Guillotine** శాసనసభలో సభాపతి (స్పీకర్) ఒక నిర్ణీత పద్ధతిలో కొన్ని నియమ నిబంధనల ప్రకారం కార్యక్రమాలు జరుపుతూ, చర్చనీయ విషయాలలోని ప్రతిఅంశానికి ఎంతెంత కాలాన్ని ఇవ్వవలెనో నిర్ణయించి, ఆ కాల వ్యవధి పూర్తికాగానే చర్చ పూర్తిఅయినా, కాకపోయినా, ఓటింగ్ జరిపితే దానిని గిలెటన్ పద్ధతి అంటారు.

## గీ

**గీత గోవిందము Git Govinda** క్రీ.శ. 1060 ప్రాంతంలో ఉత్తర ఒరిస్సాలోని సేన్ వంశీయు లమీదికి క్షత్రియులు దండెత్తివచ్చి తూర్పు బెంగా లులో పాలవంశీయులను జయించి తమ ప్రభుత్వం నెలకొల్పినారు. 1169-99 మధ్య పాలించిన లక్ష్మణసేనుని ఆస్థానకవి జయదేవుడు గీత గోవిందం రచించినాడు.

## గు

**గుణగ విజయాదిత్యుడు Gunaga Vijayaditya** తూర్పు చాళుక్యరాజులలో పేరు పొందిన వాడు (848-890). ఇతడు రాష్ట్ర కూటులను ఓడించి, చోళ, పాండ్యరాజ్య వ్యవహారాలలో జోక్యం కలిగించుకొన్నాడు. ఇతని సేనాని పండ రంగడు. ఇతని అద్దంకి శాసనంవల్ల గుణగ విజయాదిత్యుని విజయాలు తెలుస్తాయి.

**గుణాఢ్యుడు Gunadhya** శాతవాహనరాజు హాలుని కాలంలో (క్రీ. శ. మొదటి శతాబ్ది) పైశాచీ ప్రాకృతభాషలో 'బృహత్కథ' అనే ఉద్గ్రంథాన్ని రచించినవాడు. దీనిలో చాలాభాగం సంస్కృత 'కథాసరిత్సాగరా'నికి ఆధారమయింది.

**గుహాలయాలు Cave Temples** రాతి గుహ లను తొలిచి నిర్మించిన ఆలయాలు. వీటి నిర్మాణా నికి ఒరవడిపెట్టిన వారు మౌర్యులు. అజంతా, ఎల్లోరా, ఎలిఫెంటా, మహాబలిపురం ప్రసిద్ధ గుహాలయాలు.

## గె

**గెటిస్‌బర్గ్ ఉపన్యాసము Gettysburg Speech** గెటిస్‌బర్గ్ అనే ప్రదేశం అమెరికన్ చరిత్రలో అంతర్యుద్ధంలో పోరాటం జరిగినందుకు ప్రసిద్ధము. అంతేకాక 1863 లో మృతవీరులకు జాతీయ

ద్ధ స్మారక చిహ్నం నిర్మించే సందర్భంలో, ధ్యక్షుడు అబ్రహామ్‌లింకన్ చారిత్రాత్మకమైన క ఉపన్యాస మిచ్చినాడు. అందులో "ప్రజలదై, ప్రజలచేత, ప్రజలకోసం నెలకొన్న ప్రభుత్వం పుడమినుంచి అంతర్ధానం కాదు" అనేది సుప్రసిద్ధమైన వాక్యము.

# గో

**ఖలే గోపాలకృష్ణ Gokhale Gopalarishna** (1866-1915) మహారాష్ట్రకు చెందిన రతజాతీయనాయకుడు. భారతజాతీయ కాంగ్రెలో 1906 సూరత్ సమావేశంలో మితవాదులు, తీవాదులు అని చీలిక లేర్పడినాయి. గోఖలే తవాదనాయకుడు. బ్రిటిష్ ప్రభుత్వ ఔదార్యంద, ప్రజాస్వామ్యంమీద విశ్వాసముంచి, ఆందోన కార్యక్రమాలను చేపట్టక తమకోరికలను హజర్లలో తెలిపి చిన్న చిన్న సమావేశాలు రిపి ప్రజలను చైతన్యవంతులుగా చేయడం, తవాదుల ఉద్దేశము. గోఖలే 1905లో సర్వెంట్స్ ఫ్ ఇండియా సొసైటీ స్థాపించినాడు.

**పాలకృష్ణయ్య, దుగ్గిరాల Gopalakrishniah, Duggirala** భారత స్వరాజ్య సమరం (1920-22) సమయంలో సహాయ నిరాకరణోద్యమంలో ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరుజిల్లాలో చీరాల, పేరాల, అనే చోట్ల సత్యాగ్రహం జరిపిన జాతీయనాయకుడు. 1000 మంది వాలంటీర్లను 'రామదండు' అనేపేరుతో తయారుచేసి ఒక క్రొత్త పట్టణ మేర్పరిచి పంచాయతీ ఏర్పాటు చేసినాడు.

**గోల్కొండ Golkonda** దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ దగ్గరగా ఉన్న శిథిలమైన నగరము; కోట. ఇది ఒక రాజ్యం పేరు. దీనిని స్థాపించిన వాడు కులీ కుతుబ్‌షా (1512).
(కులీ కుతుబ్‌షా, అసఫ్‌జా చూడండి.)

# గౌ

**తమీపుత్ర శాతకర్ణి Gautami putra atakarni** ఆంధ్ర శాతవాహన రాజులలో రుగన్న రాజు. దిగ్విజయ యాత్రలుచేసి ంధ్రసామ్రాజ్యం వ్యాపింపచేసిన మహనీయుడు. శ్చిమక్షాత్రపుల నోడించి, యవన, పహ్లవులను శనం గావించి దక్షిణాపథమంతా కాక, మాళవ, రాష్ట్ర, రాజస్థాన్‌లు కూడా తన రాజ్యభాగాగా చేసుకొన్నాడు. విజయచిహ్నంగా క్షాత్రవ నాణేలమీద తన రాజ బిరుదాన్ని ముద్రించినాడు. ఇతని తల్లి గౌతమ బాలశ్రీ వేయించిన నాసిక్ శాసనంవల్ల ఇతనికి 'సాతవాహన కులయశః ప్రతిష్ఠాపనకరుడు', 'ఏకైక శేషబ్రాహ్మణుడు', క్షత్రియ దర్పమాన మర్దనుడు, 'త్రిసముద్ర తోయ పీతవాహనుడు', 'ఆగమ నిలయ' అనే బిరుదులున్నట్లు తెలుస్తుంది.

## గ్రీ

**గ్రీక్ నాగరకత Greek Civilisation** పాశ్చాత్య నాగరకతకు మూలం గ్రీక్ నాగరకత. గ్రీస్ తూర్పు మధ్యధరాలో ఒకదేశము. నేటి ప్రజాస్వామ్య, నియంతృత్వ రాజ్యాంగ విధానాలకు, జ్యూరీ, పౌరహక్కులు మొదలైన స్వతంత్ర రాజకీయ పద్ధతులకు బీజాలువేసినవారు ప్రాచీన గ్రీకులు. ఏథెన్స్, స్పార్టా, థీబ్స్, కొరింథ్‌లు ప్రాచీన గ్రీస్‌లో ప్రసిద్ధిచెందిన నగర రాజ్యాలు. ప్రాచీన గ్రీక్ రాజకీయ చరిత్ర అయిదు ప్రధాన ఘట్టాలుగా ప్రసిద్ధము. (1) హోమర్ యుగము (క్రీ. పూ. 1600-1100), (2) నగరరాజ్యాలు, (3) గ్రీక్-పర్షియా యుద్ధాలు, (4) ఏథెన్స్ స్వర్ణ యుగము, (5) మాసిడోనియా.

## గ్లా

**గ్లాడ్‌స్టన్, విలియమ్, ఇవార్ట్ Gladstone, William Ewart** (1809-1898) బ్రిటిష్ రాజకీయ దురంధరుడు. టోరీ పక్షంవాడుగా రాజకీయ జీవితం ప్రారంభించి, సందర్భానుసారంగాఅభిప్రాయాలు మార్చుకొని, బరల్ పార్టీ నాయకుడైనాడు. విక్టోరియా రాణి పాలన కాలంలో నాలుగు సార్లు ప్రధాన మంత్రి అయినాడు. ప్రతిపక్షనాయకుడు బెంజమిన్ డిస్రేలీ. గ్లాడ్‌స్టన్ ఉదార సంస్కరణలను ప్రసాదించినాడు.

## చ

**చంద్రగిరి Chandragiri** తిరుపతికి 11 కి. మీ. దూరంలో ఉన్నది. విజయనగరం పతనమైన తరవాత 1565 లో రాకాసిగండి యుద్ధమైన తరవాత ఆరవీడు వంశం పాలించిన విజయనగర రాజులకు పెనుగొండ, చంద్రగిరి రాజధాని నగరాలు. చంద్రగిరిని పాలిస్తున్న శ్రీరంగ రాయల నుంచి 1639 లో ఆంగ్లేయులు చెన్నపట్టణం సంపాదించినారు.

**చట్టము Act Law** శాసనమే చట్టము. సంఘంలో మానవుని వర్తన విషయమై సంఘ విషయమై న్యాయసిద్ధాంతాల ననుసరించి చేసిన నిబంధనలను, శాసనాలను, అధికారంతో కూడినవైతే చట్టాలు అంటారు. చట్టాలు అమలు జరపడానికి ప్రభుత్వానికి దండనాధికారము ఉంటుంది.

**చరిత్ర పూర్వయుగము Pre history, pre-historic age** లిపి పుట్టుక ముందున్న మానవ చరిత్రను చరిత్ర పూర్వయుగం అంటారు. చరిత్ర పూర్వయుగంలో మానవుడు ప్రాచీన శిలా యుగము,మధ్యశిలాయుగము, నవీన శిలాయుగము అనే దశలలో ఉన్నాడని అంచనా.

## చా

**చాంద్ బీబీ Chand Bibi** నిజాంషాహి వంశంలో మూడవ రాజయిన హుసేన్ నిజాంషా కూతురు ఆలీ అదిల్ షాకు పట్టపురాణి. అక్బర్ మొఘల్ చక్రవర్తి 1593 లో దక్కన్‌లో అహమద్ నగర్ మీద దండెత్తినప్పుడు అక్కడి సుల్తాన్ ముజఫర్ షా బాలుడైనందువల్ల ఈమె రాజ్యపాలనను నిర్వహించింది. ఈమె అసమాన ధైర్య సాహసాలతో ప్రతిఘటించినా లాభంలేక పోయింది. అహమద్ నగరంలోని శత్రుపక్షం వారు ఆమెను చంపినారు.

**చాణక్యుడు Chanakya**

కౌటిల్యుడు, అర్థశాస్త్రము చూడండి.

**చార్టర్‌ల ధ్రువీకరణ (Confirmation of the Charters)** ఇంగ్లండ్‌లో, 1215 లో జాన్ అనే రాజు హక్కుల పత్రము, మాగ్నాకార్టా అనే దానికి అంగీకరించిన ఫలితంగా, తరవాత పాలించిన రాజులు దీనిని ధ్రువీకరించవలెనను విధానము. 1297 లో మొదటి ఎడ్వర్డ్ అంతకుముందు తానుగాని, తన పూర్వులు గాని సత్పరిపాలనను గురించి ప్రజల హక్కులను గురించి చేసిన ప్రకటన లన్నింటినీ ధ్రువపరుస్తున్నట్లు తెలియజేసినాడు. ఇదే చార్టర్‌ల ధ్రువీకరణ.

**చార్టిస్ట్ ఉద్యమము Chartist movement, chartism** ఇంగ్లండ్‌లో 1832లో పార్లమెంట్ సంస్కరణ శాసనం తరవాత అసంతృప్తి కారణంగా జరిగిన ఉద్యమాలలో ఇది ఒక రాజకీయోద్యమము. ప్రజల హక్కుల పత్రం లోని (పీపుల్స్ చార్టర్) ఆశయాలకు సంబంధించినది కాబట్టి చార్టిస్ట్ ఉద్యమము, చార్టిజమ్ అయినది. సాంవత్సరీక పార్లమెంట్‌లు, వయోజన వోటింగ్ హక్కు, రహస్య వోటింగ్, పార్లమెంట్ సభ్యత్వానికి ఆస్తి అర్హత తొలగించడం, పార్లమెంట్ సభ్యులకు జీతాలివ్వడం, సమాన నియోజకవర్గాలు ఇందులో పేర్కొన్న ముఖ్యాంశాలు. ఈ కోరికలు అప్పుడు విప్లవాత్మకంగా తోచినా, వీటిలో ఆఖరిది తప్ప తక్కినవన్నీ క్రమంగా అమలులోకి వచ్చినాయి.

**చార్మినార్ Charminar** ఇది హైదరాబాద్ లోని నాలుగు స్తంభాలమీద నిర్మితమైన రాల (మినరెట్) భవనము. కుతుబ్‌షాహి వంశస్థుడు మొహమ్మద్‌కులీ 1593 లో దీనిని నిర్మించినాడు.

**చాళుక్యులు Chalukyas** భారతదేశం పడమటి దక్కన్‌లో పాలించిన రాజవంశము. క్రీ. శ. 6వ శతాబ్దం మొదలుకొని 8వ శతాబ్దం వరకు, బాదామి (వాతాపి) రాజధానిగా పాలించినారు. వీరిలో రెండో పులకేశి ప్రసిద్ధుడు (609-642). వీరు తిరిగి 10వ శతాబ్దం మొదలు 12వ శతాబ్దంవరకు 'కల్యాణి' రాజధానిగా పాలించినారు. మొదటివారిని తొలి చాళుక్యులనీ, రెండోవారిని, 'తరవాతి చాళుక్యులనీ' అనడం పరిపాటి. ముఖ్యంగా పడమటి దక్కన్‌లో పాలించినందువల్ల పడమటి చాళుక్యులని కూడా అంటారు. తొలి చాళుక్యులలో రెండో పులకేశి కాలంలో తూర్పు ఆంధ్ర తీరాన్ని వశపరచుకొని, తూర్పు చాళుక్యరాజ్యం ఏర్పరిచినారు. దీనికి 'వేంగి' రాజధాని. ఈ వంశము 7వ శతాబ్దం మొదలు 12వ శతాబ్దం వరకు పాలించినారు.

## చి

**చిత్తరంజన్ దాస్ Chittaranjan das**(1870-1925) ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు. బెంగాల్‌లో 1870 నవంబర్ 5న జన్మించినాడు. న్యాయవాదిగా ప్రారంభించి 1917లో రాజకీయాలలో ప్రవేశించినాడు. 1920 సెప్టెంబర్‌లో మహాత్మాగాంధి సహాయ నిరాకరణ తీర్మానాన్ని మొదట వ్యతిరేకించినా, తరవాత దానిని నడిపినాడు. కాని అప్పటి సంస్కరణల ప్రకారం శాసన సభ ఎన్నికలలో పాల్గొనవలెననే అభిప్రాయంతో పండిత మోతీలాల్ నెహ్రూ, లజపత్‌రాయ్‌లతో కలసి స్వరాజ్య పార్టీని స్థాపించి, శాసన సభలో ప్రముఖ పాత్ర నిర్వహించినాడు. కాంగ్రెస్ నాయకుడుగాను, స్వరాజ్య పార్టీ స్థాపకుడుగాను హిందూ, ముస్లిం ఐక్యతకు కృషిచేసినాడు. "దేశ బంధు" అనే పేరు సంపాదించినాడు.

## చె

**చెన్నపట్నము Chennapatnam** ఇది ప్రస్తుత మద్రాస్ నగరము. 1639లో ఫ్రాన్సిస్ డే అనే ఇంగ్లీష్ ఉద్యోగి చంద్రగిరి రాజ్యాన్ని పాలిస్తున్న శ్రీరంగ రాయలనుంచి పొందినాడు. స్థానిక రాష్ట్రపాలకుడైన దామెర్ల వెంకటాద్రి నాయని తండ్రి చెన్నప్ప పేర చెన్నపట్నం నిర్మితమైంది.

## చే

**చేర రాజ్యము The Chera kingdom** పడమటి తీరంలో కొంకణం వరకు దక్షిణ కోస్తాలో వ్యాపించిన రాజ్యము. సంగం యుగంలో వంజి రాజధాని. సెంగోట్టు వాన్ ముఖ్యరాజు. చేర రాజులు ఆర్య సంస్కృతిని, సంప్రదాయాలను పెంపొందించినారు. జైన, బౌద్ధమతాలను ఆదరించినారు.

## చై

**చైత్య శాలలు Chaityas** ఇవి బౌద్ధుల కట్టడాలలో ఒక రకము. అవలి చివర వర్తులాకారంగా ఉన్న దీర్ఘచతురస్రాకారపు ప్రార్థనా మందిరాలు. వృత్తభాగంలో స్తూపం ఉండి, చైత్యము ఆచ్ఛాదం బండిగూడు మాదిరి వంపుగా ఉంటుంది. ప్రాచీన చైత్యశాలలు మహారాష్ట్రలో భాజాదగ్గర, ఆంధ్ర ప్రదేశ్‌లో గుంటుపల్లి దగ్గర ఉన్నాయి. శాతవాహనులనాటి చైత్య శాలలో చాలా రమ్యమైనది మహారాష్ట్రలో కార్లీ దగ్గర ఉంది.

**చైనా (ప్రాచీన) నాగరకత Chinese civilisation** హొయాంగ్‌హొ, యాంట్సీ నదుల వల్ల భూమి సారవంతమైన వ్యవసాయానికి అనువుగా ఉండటం, రాకపోకల సౌకర్యాలు నదీ మార్గాలవల్ల ఏర్పడటం ప్రాచీన చైనా నాగరకత

ప్రాముఖ్యానికి కారణాలు. ప్రాచీన చైనాను పాలించిన రాజవంశాలు : షాంగ్ వంశము (క్రీ. పూ. సుమారు 1450-1050) చౌ వంశము (క్రీ. పూ. 1050 నుంచి 256 వరకు). ఈ కాలంలోనే ప్రసిద్ధ దార్శనికులు లౌత్సె, కన్ఫ్యూషియస్‌లు ఉద్భవించినారు.

## చో

**చోడులు** Chodas వేంగీ చాళుక్య (తూర్పు చాళుక్య) వంశం 1076 లో అంతరించడంతో ఆ రాజ్య ప్రాంతంలో మాండలిక రాజవంశాలుగా ఏర్పడినవారు. వెలనాటి చోడులు చందవోలు రాజధానిగాను, తెలుగుచోడులు నెల్లూరు రాజధానిగాను, రేనాటిచోడులు కడప, కర్నూలు ప్రాంతాలను పాలించినట్లు తెలుస్తుంది. కాకతీయుల ప్రాబల్యంవల్ల వీరి ప్రతిభ తగ్గింది.

**చోళులు** Cholas నేటి తమిళనాడులో తంజావూరు, తిరుచినాపల్లి, పుదుక్కోట ప్రాంతం పాలించినరాజ వంశము. ప్రాచీన చోళులకు రాజధాని ఉరయూర్. కరికాల చోళుడు తిరిగి 9-వ శతాబ్దంవరకు పాలించినాడు. ఈసారి వాళ్ల ముఖ్య పట్టణం తంజావూరు. వీరిలో సుప్రసిద్ధ రాజులు, అతని కుమారుడు రాజేంద్ర చోళుడు, తూర్పు చాళుక్యులతో సంబంధాలను నెరిపి వేంగీరాజ్యం మీద తమ ప్రాభవం చూపినారు. వీరిలో ఆఖరివాడు కులోత్తుంగ చోళుడు (కులోత్తుంగ చోళుడు, చూడండి.) పాండ్యరాజుల ప్రాబల్యంవల్ల చోళుల ప్రతిభ అంతరించింది. చోళుల పాలనలో స్థానిక ప్రభుత్వం విలక్షణంగా ఉన్నది. రాజరాజు తంజావూరులో బృహదీశ్వరాలయం కట్టించినాడు. రాజేంద్ర చోళుడు 'గంగైకొండ చోళపురం' నిర్మించినాడు.

## చౌ

**చౌత్** Chouth ఛత్రపతి శివాజీ ఆదాయం కోసం ప్రవేశపెట్టిన కొత్త వనరులలో ఇది ఒకటి. చౌత్ వసూలుచేసిన ప్రతి ప్రాంతంలో వారిని విదేశ దండయాత్రలనుంచి కాపాడే బాధ్యత శివాజీ వహించినాడు. కడపటి పీష్వాలవరకు మహారాష్ట్రులంతా చౌత్‌ను వసూలు చేసేవారు.

**చౌదరీలు** Chaudharies షేర్షా (1540-45) కాలంలో ప్రతి పరగణాలోను తగాదాలు తీర్చడానికి నియమితులైనవారు.

## ఛా

**ఛాయా మంత్రివర్గము** Shadow Cabinet పార్లమెంటరీ ప్రభుత్వాలలో మెజారిటీ పార్టీ (పక్షము) ప్రభుత్వాధికారం పొందినప్పుడు ప్రతిపక్షం ఒక మంత్రివర్గాన్ని ఏర్పరచుకొని, అందులోని సభ్యులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క పాలనాంశం ఇవ్వడం జరుగుతుంది. ఆ పాలనాంశాలలో నిష్ణాతులైనవారు ప్రభుత్వాధికారంలో మంత్రివర్గాన్ని నిశితంగా విమర్శిస్తారు.

## ఛి

**చిహల్‌గనీ** Chihalgani The Forty బానిస సుల్తానైన ఇల్టుట్‌మిష్ (Iltutmish) కాలంలో అతనికి బానిసలుగా చేరి క్రమంగా అమీర్లయిన తురుష్కులు నలభైమంది చిహల్‌గనీగా ఏర్పడినారు. తరువాత సుల్తాన్‌ను సైతం కీలుబొమ్మగా చేసుకోవడానికి ప్రయత్నించినారు. సుల్తానా రజియామీద కుట్రలు పన్నినారు. దాని నాయకుడైన ఘియాసుద్దీన్ బాల్బన్ 1266లో సుల్తానయినప్పుడు నిరంకుశుడై 'చిహల్‌గనీ'ని నామరూపాలు లేకుండా చేసినాడు.

## జ

**జటాచోడ భీముడు** Jatachoda Bhima (974 - 1000) కర్నూలు మండలంలో పెదకల్లును ఏలిన తెలుగుచోడుడు. తండ్రి జటాచోడుడు. తూర్పు చాళుక్య అమ్మరాజు బావమరిది. దానార్ణవుడు అమ్మరాజు సోదరుడు. అన్నను వధించి సింహాసనం ఆక్రమించిన కారణంగా జటాచోడ భీముడు వేంగిపైబడి దానార్ణవుని సంహరించి, అతని కుమారులు శక్తివర్మ, విమలాదిత్యులను పారదోలినాడు. వారు తంజావూర్ పారిపోయి, చోళరాజైన రాజరాజు సహాయంతో తిరిగి అతనిని ఓడించినారు.

**జనసంఘ్** Jana Sangh డా॥ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో 1950లో స్థాపితమై హిందూ సమాజ సంఘటితానికి పాటుపడుతున్న భారత రాజకీయపక్షము. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించడం, దేశ శ్రేయస్సు, జాతి ప్రగతి, ఈ పార్టీ ప్రధానలక్ష్యాలు. యువకు లందరికి నిర్బంధసైనిక శిక్షణనిచ్చి దేశరక్షణను పటిష్ఠం చేయడం. విదేశాంగ విధానము ఆర్థిక, శ్రామిక విధానాలు జాతీయ ప్రయోజనాల కనుగుణంగా రూపొందించడం, హిందీని జాతీయభాష చేయడం, గోహత్య నిషేధించడం - ఈ పార్టీ ఆదర్శాలు.

**జస్టీనియన్** Justinian ఇతడు మధ్యయుగ ప్రారంభ కాలంలో రోమన్ చక్రవర్తి (క్రీ. శ. 527-565). మొరటుజాతులను ఓడించి రోమ్ సామ్రాజ్య ప్రతిభను తిరిగి నెలకొల్పడానికి నిశ్చయించి, ప్రజ్ఞాశాలురైన సేనానుల సహాయంతో ఘనవిజయాలను సాధించినాడు. అతడు 'కార్పొరస్ జ్యూరిస్ సివిలిస్' అనే రోమన్ న్యాయశాస్త్రాన్ని ప్రకటించి 'నాగరక ప్రపంచ స్మృతికర్త' గా శాశ్వత ప్రఖ్యాతి సంపాదించినాడు.

**జహంగీర్** Jahangir (1605-1627) అక్బర్ కుమారుడు సలీమ్, నూరుద్దీన్ మొహమ్మద్ జహాంగీర్ అనే పేరుతో చక్రవర్తి అయినాడు. నూర్జహాన్ ఇతనిభార్య. ఇతనికాలంలోనే ఆంగ్లేయుల వర్తకసంఘము (ఈస్ట్‌ఇండియా కంపెనీ) 1615లో వర్తకసౌకర్యాలను సంపాదించి సూరత్, అహమ్మదాబాద్, బ్రోచ్, ఆగ్రాలలో ఫాక్టరీలు కట్టుకోవడానికి అనుమతి పొందింది. జహాంగీర్ 'తుజకె జహాంగీర్' పేరుతో స్వీయచరిత్ర వ్రాసినాడు.

## జా

**జాకిర్ హుస్సేన్ Zakir Hussain** (1897-1969). 1967 లో రాష్ట్రపతిగా ఎన్నికైనవాడు. 1962-67 లో ఉపరాష్ట్రపతిగా నున్నవాడు. 1948-56 లో అలీఘర్ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడు. 1956-62 లో బీహార్ గవర్నర్‌గా ఉన్నాడు. గొప్ప విద్యావేత్త, వేదాంతి, పాలనా దక్షత ఉన్నవాడు.

**జాతి-జాతీయత Nation & Nationality** రాజకీయంగా సంఘటితమై స్వతంత్రంగా ఉంటున్న లేదా స్వతంత్రంగా ఉండవలెనని అనుకొంటున్న జాతీయతా భావంగల జనమే జాతి. జాతీయత రూపొందించడంలో జాతి ఒకే వారసత్వము, సామాన్య భాష, ఒకే ప్రదేశంలో ఉండటం, మతము, సంస్కృతీ సంప్రదాయాలు, రాజకీయంగా ఒకేచోట కలిసి జీవించవలెననే కోరిక, కారకాలవుతాయి.

**జాతీయ భావము Nationalism** ఏజాతి కాజాతి తమ సంప్రదాయాల కనుగుణంగా తమ రాజ్యము ఉండవలెననే సిద్ధాంతము. జాతీయభావము ఉద్ధృతమైనప్పుడు సామ్రాజ్య తత్త్వానికి దారితీస్తుంది. రాజ్యాల మధ్య తీవ్ర రాజకీయ, ఆర్థిక స్పర్థలు బయలుదేరి, సంఘర్షణకు దారితీస్తాయి.

**జాతీయ సైన్యము (ఫిర్డ్) Fyrd** బ్రిటన్‌లో ఆంగ్లోసాక్సన్ రాజుల పరిపాలన కాలంలో స్వతంత్ర ప్రతిపత్తిగల పౌరులందరూ జాతీయ సైన్యం (ఫిర్డ్) లో చేరి రాజ్యరక్షణకు విధిగా కత్తి పట్టవలసి ఉండే పద్ధతి ఉంది.

**జాబితా పద్ధతి List System** నియోజక వర్గాలలో ఎన్నుకోవలసిన ప్రతినిధుల సంఖ్యమేరకు రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల పేర్లను వేరు వేరు జాబితాలలో పొందుపరుస్తాయి. ప్రతి వోటరు ప్రత్యేక అభ్యర్థులకు గాక, పార్టీలు సమర్పించిన జాబితాలలో తనకిష్టమైన జాబితాకు (అంటే పార్టీకి) వోటు చేస్తాడు.

**జాయప సేనాని Jayapasenani** కాకతీయ గణపతిదేవుని (1199-1202) వద్ద గజసాహిణి. 'నృత్త రత్నాకరము' అనే నాట్యశాస్త్ర గ్రంథానికి కర్త.

## జి

**జిజియా Jizia** హిందువుల మీద మహమ్మదీయ పాలకులు విధించిన పన్ను. మొదట అరబ్‌లు విధించినారు. తరవాత ఢిల్లీ సుల్తాన్‌లు విధించినారు. కాని మొగల్ చక్రవర్తి అక్బర్ రద్దుపరచినాడు. ఔరంగజేబ్ మళ్ళీ విధించినాడు.

**జిన్నా మహమ్మద్ అలీ Jinnah, Mohmad Ali** (1876-1948) పాకిస్తాన్ నిర్మాత. కరాచీలో జన్మించినాడు. బొంబాయిలో బారిస్టర్‌గా తరవాత కరాచీలోను పనిచేసినాడు. మితవాద కాంగ్రెస్ నాయకులలో ఒకడు. ముస్లింలీగ్‌లో చేరి ముస్లింల హక్కులకోసం కృషిచేసినాడు. అతనికి కైదీ-ఆజామ్ (గొప్ప నాయకుడు) అనే పేరుంది. 1947 లో పాకిస్తాన్ సాధించి ప్రథమ గవర్నర్ జనరల్ అయినాడు. కాశ్మీర్ విషయమై వివాదాన్ని లేవదీసినాడు. 1948 సెప్టెంబర్ 11 న కరాచీలో చనిపోయినాడు.

**జియోబర్టీ పక్షము Gioberti Party** ఇటలీ ఏకీకరణ సాధనకు విన్సెంట్ జియోబర్టి (1801-1852) అనే మతాచార్యుడు, పోప్ ఆధ్వర్యంలో ఇటలీ ఐక్యమయి ఇటలీలోని వివిధ రాజ్యాలు

సమాఖ్యగా ఏర్పడవలెననే పథకం వేసినాడు. ఇతని పక్షంవారు ధనికవర్గంవారు, కాథలిక్ మతాచార్యులు, పోప్‌పయస్ కాని 1948 విప్లవంవల్ల ఈ వాదము అణిగిపోయింది.

**జిహాద్** (Jihad) జిహాద్ అంటే పవిత్ర యుద్ధమన్నమాట. మహమ్మదీయులు మహమ్మదీయేతరుల మీద సాగించేయుద్ధము.

## జీ

**జీసస్ సమాజము** (Society of Jesus) యూరప్ లో 16వ శతాబ్దంలో ప్రాటెస్టంట్ మత సంస్కరణోద్యమాన్ని ప్రతిఘటించడానికి కాథలిక్ మత సంస్కరణ ఆరంభమయింది. దీని కోసం ఏర్పడిన సంస్థలలో ఒకటి జీసస్ సమాజము (సొసైటీ ఆఫ్ జీసస్). ఇగ్నేషియస్ లయోలా (1491-1556) అనే స్పానిష్ ప్రముఖుడు 1534 లో పోప్‌మూడోపాల్ అనుమతితో దీనిని స్థాపించినాడు. ఈ సంఘ సభ్యులను జెసూట్‌లు అంటారు.

## జూ

**జూలియస్ సీజర్** Julius Caesar ప్రాచీన రోమ్‌లో రోమన్ రిపబ్లిక్‌కు క్రీ. పూ. 59లో కాన్సల్‌గా ప్రసిద్ధికెక్కినవాడు. తన సహచరుడు పాంపే తూర్పున సిరియా పాలస్తీనాలను జయించగా సీజర్ గాల్ (ఫ్రాన్స్), బ్రిటన్‌లలో ఘన విజయాలు సాధించినాడు. ఈజిప్ట్‌లో క్లియోపాత్రా ప్రేమ కలాపాలలో పడి తరవాత రోమ్‌కు తిరిగివచ్చి నియంతగా ఎన్నికయినాడు. సంస్కరణలు ప్రవేశపెట్టినాడు. లీప్ సంవత్సరం, ఇతని కాలంనుంచే వచ్చింది. మాసాలలో 'జూలై' అనేది ఇతని పేరు మీదుగా వచ్చింది. గాల్, బ్రిటన్ దేశాల దండయాత్రలను గురించి వ్రాసిన వ్యాఖ్యానాలు (కామెంటరీస్) అనే గ్రంథము ఇప్పటికి లాటిన్ భాష పాఠ్యగ్రంథంగా వాడుకలో ఉంది. క్రీ. పూ. 44 లో, బ్రూటస్, కాసియస్ మొదలైన కులీన వర్గం కుట్రఫలితంగా హతుడైనాడు. 'సీజర్' అనే పదము చక్రవర్తికి నామాంతరమయింది.

## జె

**జె.వి.పి. కమిటీ నివేదిక** J.V.P. Report భారత దేశ స్వాతంత్ర్యానంతరము భాషా ప్రయుక్త రాష్ట్రాల విషయమై జాతీయ కాంగ్రెస్ జవహర్లాల్ నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్య గారలతో ఏర్పాటయిన కమిటీ నివేదిక దానిలో రాష్ట్రాల పునర్విభజన జరిగేటప్పుడు భాషా ప్రాతిపదిక ఒక్కటే కాక జాతిసమైక్యము, దేశరక్షణ, ఆర్థికాభివృద్ధి, పరిపాలన సౌలభ్యము, ఆయా ప్రాంతాల సాంస్కృతిక లక్షణాలు దృష్టిలో ఉండవలెననే సూచన ఉంది.

## జై

**జైనమతము Jainism** ఈ మతాన్ని వర్ధమాన మహావీరుడు (సుమారు క్రీ. పూ. 539-467) స్థాపించినాడని ప్రతీతి. అతడు 'జినుడు' (జయించినవాడు) అయినాడు కాబట్టి తన మతము జైనమతమైంది. ఈ మత సిద్ధాంతాలు ముఖ్యంగా వేదాలు ప్రమాణాలుకావు. మానవునిలో ఉండే గొప్ప శక్తుల కలయికే భగవద్భావన. మోక్షమే మానవుని పరమావధి. జన్మరాహిత్యమే మోక్షము. సమ్యక్ దర్శనము, సమ్యక్ జ్ఞానము, సమ్యక్ చారిత్రము (త్రిరత్నాలు) మోక్ష మార్గాలు. అహింస పరమధర్మము. సమకాలికంగా స్థాపిత మయిన బౌద్ధమతంతోబాటు, ఈ మతం కూడా హిందూ మత సంస్కరణకు తోడ్పడింది.

## జో

**జోనల్ కౌన్సిళ్లు Zonal Councils** భారత దేశ రాష్ట్రాల మధ్య సహకార సామరస్యాలను సాధించడానికి ఈ కౌన్సిల్‌లను 1956లో స్థాపించడం జరిగింది. మొత్తం రాష్ట్రాలను అయిదు మండలాలుగా విభజించినారు. 1. ఉత్తర మండలము (పంజాబ్, హర్యానా, రాజస్థాన్, జమ్మూకాశ్మీర్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్,) 2. మధ్యమండలము (ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్,) 3. తూర్పు మండలము (బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా అస్సామ్, మణిపూర్, త్రిపుర) 4. పశ్చిమ మండలము (మహారాష్ట్ర, గుజరాత్, మైసూర్). 5. దక్షిణమండలము (ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కేరళ), కౌన్సిల్ సభ్యులు. రాష్ట్రపతి నియమించిన కేంద్రమంత్రి, ఆయా మండల రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆయారాష్ట్ర మంత్రులిద్దరు, కేంద్రపాలిత ప్రాంతంనుంచి రాష్ట్రపతి నియమించిన ఒకసభ్యుడు, తూర్పుమండలంలో అస్సామ్ గవర్నర్‌కు ట్రైబల్ ప్రాంతాల విషయమై సలహాదారు.

## జ్వి

**జ్వింగ్లియా నిజమ్ Zwinglianism** యూరప్‌లో ప్రాటెస్టంట్ మత సంస్కరణోద్యమ సమయాన మార్టిన్ లూథర్‌కు సమకాలికుడు జ్వింగ్లీ (1484-1531) స్విట్జర్లండ్ ముఖ్యపట్టణమైన జూరిచ్‌లో మతసంస్కరణోద్యమమారంభించినాడు. దుర్నీతి, దురాచారాలకు ఆలవాలమైన క్రైస్తవ మతాలను, సన్యాసులను పూజించడం, తీవ్రంగా ఖండించినాడు. ఇతనివల్లనే చర్చి నిర్వహణలో ప్రజాస్వామ్య సిద్ధాంతాలను కాల్విన్ ప్రచారం చేసినాడు. ఇతని పేరుమీదుగా వచ్చిన మతము జ్వింగ్లియానిజమ్.

## ఝా

**ఝాన్సీ లక్ష్మీబాయి Jhansi Lakshmi Bai** 1857 తిరుగుబాటులో నాయకత్వం వహించిన వారిలో ప్రధమతారవంటిది ఝాన్సీ లక్ష్మీబాయి. ఈమె భర్త గంగాధరరావు మరణించగానే వారసులులేని కారణంగా ఝాన్సీని రాజ్య సంక్రమణ విధానాన్ననుసరించి ఆంగ్లేయులు తమ రాజ్యంలో కలుపుకొన్నారు. లక్ష్మీబాయి ఒక ఒప్పందానికి వచ్చినా తిరుగుబాటు సమయంలో ఝాన్సీని ముట్టడించినారు. తాంతియాటోపేతో కలిసి గ్వాలియర్‌ను ఆక్రమించినారు. లక్ష్మీబాయి పురుష వేషం ధరించి ధైర్యసాహసాలతో యుద్ధంచేసి ప్రాణాలు కోల్పోయింది. హ్యూరోస్‌సేనాని ఆమెను గురించి "అందమైనది, పొడవైనది, తెలివితేటలు కలది, ప్రసిద్ధురాలు" అని పొగుడుతూ వ్రాసినాడు.

## టా

**టాగూర్ రవీంద్రనాథ Tagore (1861-1941)** దేవేంద్రనాథ్ టాగూర్ పుత్రుడు. కలకత్తాలో జన్మించినాడు. భారతదేశ ఆధునిక కవులలో ప్రఖ్యాతుడు. అతడు బెంగాలీలో రచించిన 'గీతాంజలి'; అతడే చేసిన ఇంగ్లీష్ అనువాదానికి నోబెల్ బహుమానం వచ్చింది, విస్తృతంగా విదేశాలను పర్యటించినాడు. దేశభక్తుడు, స్వదేశ పరిశ్రమలు, గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమాల మీద శ్రద్ధ వహించడమేకాక శాంతినికేతన్‌లో విశ్వభారతి అనే విద్యాసంస్థను భోత్‌పూర్‌లో నెలకొల్పి విద్యార్థులకు స్వేచ్ఛావాతావరణంలో విద్యగరిపే అధునాతన పద్ధతులను ప్రవేశపెట్టినాడు. మహాత్మాగాంధి అతనిని తన మిత్రుడు తాత్త్వికుడు మార్గదర్శిగా గుర్తించినాడు. 'గురుదేవ్' అని సంబోధించేవాడు.

## టె

**టెన్నిస్‌కోర్ట్ శపథము Oath of the Tennis Court** ఫ్రాన్స్‌లో 1789లో పదహారో లూయీరాజు ఎస్టేట్స్ జనరల్‌ను సమావేశ పరుస్తానని హామీఇచ్చినా, ఆ సంవత్సరమే జూన్ 20వ తేదీన మూడో ఎస్టేట్ ప్రతినిధులు, సమావేశ భవనానికి వెళ్ళినప్పుడు, అదిమూత పడి ఉంది. తక్షణమే సమీపంలో ఉన్న టెన్నిస్ కోర్ట్‌లో ప్రవేశించి, ''దేశానికి రాజ్యాంగ చట్టాన్ని ఏర్పరిచే వరకు విడిపోము. అందుకని ఎప్పుడవసరమైతే అప్పుడు తిరిగి సమావేశం కాగలము.'' అని శపథం తీసుకొన్నారు. ఇదే టెన్నిస్‌కోర్ట్ శపథము. ఫ్రెంచ్ విప్లవంలో ఇది ఒక ముఖ్యఘట్టము.

## ట్ర

ట్రస్ట్ బస్టర్ Trust - Buster అమెరికా సంయుక్త రాష్ట్రాల ఫెడరల్ ప్రభుత్వము 1890 నాటికి షెర్మన్ ఆంటీ ట్రస్ట్ చట్టము జారీ చేసింది. ఎనిమిది ముఖ్యాంశాలతో కూడిన ఈ చట్టము మంచీ, చెడ్డా అనే వివక్షత లేకుండా ట్రస్ట్‌ల గుత్త వ్యాపారాన్ని పూర్తిగా నిషేధించింది. థియోడోర్ రూజ్‌వెల్ట్ అధ్యక్షుడు కాగానే ఈ శాసనాన్ని పటిష్ఠంగా అమలు జరిపి మార్గన్, హిల్ వంటి హేమాహేమీలకు గుణపాఠం చెప్పినందువల్ల 'ట్రస్ట్ బస్టర్' అనే పేరు పొందినాడు.

## ట్రూ

ట్రూమన్ సిద్ధాంతము Truman Droctrine అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు ట్రూమన్ 1947 మార్చి 12న కాంగ్రెస్‌కు హాజరై ఒక ప్రతిపాదన చేసినాడు. ఇదే ట్రూమన్ సిద్ధాంతము. దీని ప్రకారం సాయుధులైన అల్పసంఖ్యాకుల ద్వారాగాని మరే ఒత్తిడుల ద్వారాగాని పీడిత రాజ్యాలను స్వేచ్ఛా రాజ్యాలు అణిచివేసే ప్రయత్నం జరిగితే అమెరికా సహాయం చేస్తుంది.

## ట్రెం

ట్రెంట్ పరిషత్తు Council of Trent (1545-1563) 16వ శతాబ్దంలో కాథలిక్ మత సంస్కరణోద్యమ సమయంలో కాథలిక్ మతాభిమానులు ఒక ప్రత్యేక పరిషత్తులో, పోప్‌మూడో పాల్ పూనుకొన్నప్పుడు ట్రెంట్‌లో 1545 లో సమావేశమయినారు. 1563 వరకు ట్రెంట్ పరిషత్తు అడపాదడపా కలుసుకొని కాథలిక్ సిద్ధాంతాల పునరుద్ఘాటన జరగడమే గాక ఆ మత నిర్వహణలో ఎనలేని మార్పు వచ్చింది.

## డా

డాలర్ డిప్లొమసి Dollar diplomacy అమెరికా సంయుక్తరాష్ట్రి సామ్రాజ్యాన్ని స్థాపించడానికి యుద్ధమొక్కటే కాక మార్గేతరాలున్నాయనీ దానికి ధనము, తుపాకీ చాలా శక్తిమంతంగా పనికివస్తాయని రుజువుపరిచింది. పందొమ్మిదో శతాబ్దాంతానికి అమెరికా కరీబియన్ సముద్ర ప్రాంతంలోనూ, అమెరికన్ రాజ్యాలలోనూ విశేషంగా ధనంవెదజల్లి, తన ప్రజల పెట్టుబడుల సంరక్షణకోసం అమెరికన్ ప్రభుత్వము విదేశాలలో జోక్యం కలిగించుకొని రాజకీయాధికారాన్ని పెంపొందించుకోవడాన్నే 'డాలర్ డిప్లొమసీ' అని అభిజ్ఞులు వర్ణించినారు.

డాస్ పథకము Dawes plan వర్సై సంధి షరతుల ననుసరించి ఏప్రిల్ 1621 లో 'ఎలైడ్ రిపరేషన్ కమిషన్' వారు జర్మనీ 13,200 వేల కోట్ల బంగారు మార్కులు ఇవ్వవలసినట్లు తేల్చినారు. కాని జర్మనీ పరిస్థితి దివాలా తీసేటట్లుగా ఉంది కాబట్టి యుద్ధ నష్టపరిహారసంఘం (రిపరేషన్

కమీషన్) వారు పరిశీలనకు డాస్ కమిటీని 'జనరల్ డాస్' అధ్యక్షుడుగా నియమించడమైనది. ఆ కమిటీ తయారుచేసిన పథకానికి 'డాస్ పథకము' అని పేరు.

## డి

**డి|్రసేలీ బెంజమిన్ Disraeli Benjamin** (1804-1881) యూదువంశీయుడగు బెంజమిన్ డి|్రసేలి |్రబిటన్‌లో కన్సర్వేటివ్ పక్షనాయకుడు. విక్టోరియారాణి కాలంలో రెండుసార్లు |్రపధాన మం|్రతి అయినాడు. అతని |్రపత్యర్థి లిబరల్ పక్ష నాయకుడు గ్లాడ్‌స్టన్ వలెనే కామన్స్ సభను ఎట్లా లొంగదీసుకొనవలెనో తెలుసు. సా|్రమాజ్యవాది, బీకన్స్ ఫీల్డ్ |్రపభువు (ఎర్ల్ ఆఫ్ బీకన్స్ ఫీల్డ్)గా గౌరవాన్ని పొందినాడు.

## డూ

**డూరండ్ రేఖ Durand line** భారతదేశ |్రబిటిష్ గవర్నర్ జనరల్ లార్డ్ లాన్స్ డౌన్ (1888-1893) కాలంలో భారతదేశానికి ఆఫ్ఘనిస్తాన్‌కు సరిహద్దు నిర్ణయించిన రేఖను 'డూరండ్ రేఖ' అంటారు. సర్ హె|్రనీ మార్టిమర్ డూరండ్, ఆఫ్ఘన్ అమీరయిన అబ్దుల్ రహమాన్‌తో రాయబారం సలిపి నిర్ణయించినాడు కాబట్టి ఆ పేరు వచ్చింది.

## డో

**డోమ్స్ డే సర్వే Domsday survey** ఇంగ్లండ్‌లో నార్మన్ వంశపు మొదటిరాజు మొదటి విలియమ్ విజేతగా, హేస్టింగ్స్ యుద్ధము 1066 లో అయినతరవాత భూస్వామ్య పద్ధతి (ఫ్యూడలిజమ్) |్రపవేశపెట్టినాడు. ఆ సందర్భంలో 1086 లో దేశంలో |్రపతివ్యక్తికి ఉన్న ఆస్తిపాస్తుల వివరాలు సేకరించిన దానికి డోమ్స్‌డే సర్వే అని పేరు. దీనివల్ల |్రపజలనుంచి వీలైనంత ఆదాయం రాబట్టడానికి రాజుకు చక్కని అవకాశం లభించింది.

## డె

**|్రడెడ్ స్కాట్ కేసు Dred Scott case** ఇది |్రడెడ్ స్కాట్ అనే నీ|్రగో బానిస విషయమైన ఉదంతము. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మిసౌరీకి చెందినవాడు కనక, అతడు బానిసలు లేని ఇలినాయ్ రాష్ట్రానికి పోయి నివసించినా బానిసత్వంనుంచి విముక్తి పొందడు, అని |్రడెడ్ స్కాట్‌కు వ్యతిరేకంగా సు|్రపీమ్‌కోర్టు న్యాయమూర్తి టానె తీర్పు చెప్పినాడు. ఈ తీర్పు కాం|్రగెస్ బానిసత్వాన్ని నిర్మూలించజాలదు అనే విషయాన్ని స్పష్టంచేసింది.

## ఢి

**ఢిల్లీ Delhi** ప్రస్తుత భారతదేశ రాజధాని. మహాభారతకాలంలో పాండవుల ఇంద్రప్రస్థమిదే అంటారు. రాజపుత్ర యుగంలో తోమార వంశ రాజుల రాజధాని. చౌహాన్ వంశీయుడు పృథ్వీ రాజుకు కూడా ముఖ్యనగరము. మహమ్మదీయ యుగంలో ఢిల్లీ సుల్తానులకు, మొఘలాయీలకు రాజధాని. ఇక్కడ మొఘల్ షాజహాన్ ఎర్రకోట కట్టినాడు. కుతుబ్ మీనార్ దానిసరాజులు నిర్మించిన స్తంభము. 1912 లో బ్రిటిష్ ప్రభుత్వము భారతదేశ రాజధాని కలకత్తానుంచి ఇక్కడకు మార్చినారు. న్యూఢిల్లీ అనేది కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల స్థానము.

## త

**తటస్థవాదము Neutralism** అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధపరిస్థితులలో ఎటుపక్క చేరకుండా ఉండవలెననేవాదము. దీనికి, తాటస్థ్యానికి తేడా ఉంది. యుద్ధం చేస్తున్న రాజ్యాలపట్ల ఎటూ చేరకుండా ఉండే స్థితి తాటస్థ్యము.

**తమిళకము Tamilakam** తమిళభాష వాడుకలో ఉన్న దక్షిణభారతదేశమే 'తమిళకము' లేదా తమిళదేశము.

**తరాయిన్ Tarain** 1191లోను, 1192లోను ఈ ప్రాంతంలో మహమ్మద్ ఘోరీకి, రాజపుత్ర వంశ పృథ్వీరాజు చౌహాన్‌కు జరిగినయుద్ధము. మొదటిసారి ఘోరీ ఓడిపోయినాడు. రెండోసారి గెలిచినాడు. పృథ్వీరాజు వధకు గురిఅయినాడు. ఇది చివరికి 1206 లో సుల్తాన్‌ల పాలన స్థాపనకు దారితీసింది.

## తా

**తాంతియాటోపే Tantiatope** 1857 తిరుగుబాటు సమయంలో భారతదేశంలో, ఆంగ్లేయుల మీద తిరుగుబాటు చేసిన మహారాష్ట్ర బ్రాహ్మణుడు. 20,000 మంది ఉన్న గ్వాలియర్ దళంతో కల్పివద్ద నానాసాహెబ్‌ను కలుసుకొని కాన్పూర్ లోని బ్రిటిషు స్థావరాన్ని ఆక్రమించినాడు. తరవాత ఝాన్సీ లక్ష్మీబాయికి కుడిభుజమైనాడు. గ్వాలియర్ కేంద్రంగా నానాసాహెబ్‌ను పీష్వాగా ప్రకటించినారు. ఇంతలో హ్యూరోజ్ అనే అతడు గ్వాలియర్ ఆక్రమించినాడు. తాంతియాకు ఉరిశిక్ష విధించినారు. నానాసాహెబ్ అడవులకు పారిపోయినాడు.

చూ : నానాసాహెబ్.

**తాజ్ మహల్ Taj Mahal** మొఘల్ చక్రవర్తి షాజహాన్, తనభార్య ముంతాజ్‌బేగం స్మృతి చిహ్నంగా ఆగ్రాలో యమునానదీ తీరాన నిర్మించినాడు. దీని నిర్మాణకాలము 22 సంవత్సరాలు. 2 కోట్లు ఖర్చయింది. ప్రపంచంలోని ఏడు అద్భుతాలలో దీనిని ఒకటిగా పేర్కొంటారు. భౌతికసౌందర్యంతో భావదీపికలను పొదిగి పట్టుకొని మెరిసే సజీవశిల అనే అర్థం వచ్చేటట్లు ఎడ్విన్ ఆర్నాల్డ్ వ్రాసినాడు.

**తాటస్థ్య విధానము Neutrality** తటస్థవాదము.

**తాన్‌సేన్ Tansen** మొఘల్ చక్రవర్తి అక్బర్

ఆస్థాన గాయకుడు. రాజపుత్ర యువకుడు. అంతటి గాయకుడుగా వేయిసంవత్సరాలు భారత దేశంలో పుట్టలేదని సమకాలికుడు అబుల్ ఫజల్ అభిప్రాయము.

**తారాబాయ్** Tarabai మహారాష్ట్ర నాయకుడు రాజారామ్ భార్య. శంభూజీ మరణానంతరం, ఈమె తనకొడుకును మూడో శివాజీ బిరుదంతో ఛత్రపతిగా ప్రకటించింది. ఆమె నాయకత్వం కింద మహారాష్ట్రులు దక్కన్‌లో తమ శక్తికి ఎదురు లేదనిపించుకొన్నారు.

**తారీఖీ హుమాయూనీ** Tarikh-i-Humayuni అక్బర్ కాలంలో అతని కోరికమీద తన తండ్రి హుమాయూన్ చరిత్ర బయాజిద్ అనే వృద్ధుడు చెబుతూపోతూ ఉంటే అబుల్ ఫజల్ వ్రాసిన గ్రంథము.

**తాళపత్రాలు** Palm leaves మనదేశంలో అనాదినుంచి వ్రాత సామగ్రిగా ఉపయోగించినారు. తాళవృక్షాల పచ్చిఆకులు ఎండబెట్టి, నీటిలో నానబెట్టి, ఎండనిచ్చి ఒక నున్నటి గులకరాతితో చదునుచేసి, వాటిని కూర్చి పుస్తకాల వలె సిద్ధం చేసేవారు. వాటిమీద వ్రాయటానికి లోహ ఘంటమొకటి వాడేవారు. వ్రాసిన అక్షరాల మీద కొంచెం మసిపూస్తే అవి బాగా గోచరమయ్యేవి.

## తి

**తిలక్, బాలగంగాధర** Tilak. Balagangadhar (1856-1920) భారతజాతీయ కాంగ్రెస్ అతివాద నాయకులలో ప్రముఖుడు. మహారాష్ట్రకు చెందినవాడు. జాతీయ విద్యాప్రచారానికి కృషి చేసినాడు. 'కేసరి', 'మరాఠా' పత్రికలద్వారా జాతీయవాద భావాల వ్యాప్తికి కృషిచేసినాడు. "ఆర్కిటిక్ హోమ్ అఫ్ వేదాస్", "వేదాంగ జ్యోతిష్యము", ''గీతారహస్యం'' గ్రంథాలను రచించినాడు. "స్వరాజ్యము నా జన్మహక్కు"; దానిని సాధిస్తాను" అని చాటినాడు. లోకమాన్యుడని ప్రసిద్ధిపొందినాడు.

## తీ

**తీవ్రవాదము** Radicalism ఒక సమయంలో ఉండే వ్యవస్థ మౌలికంగా మార్పు చెందవలెననే వాదము తీవ్రవాదము. దీనికి అతివాదానికి (ఎక్స్ట్రిమిజమ్) తేడా ఉంది. అతివాది ఎటువంటి సాధననైనా తలపెడతాడు. తీవ్రవాది సాధన మాట ఎటున్నా మౌలిక మార్పు జరిగిందా అని చూస్తాడు.

## తు

**తుఘ్లక్, మొహమ్మద్ బిన్** Tuglak Mohammed Bin ఢిల్లీ సుల్తానులలో తుఘ్లక్‌వంశంలో (1320-1412) ముఖ్యుడు మొహమ్మద్ బిన్ తుఘ్లక్ (1325-1351). ఇతని అసలుపేరు జునాఖాన్, ఇతడు పిచ్చి తుఘ్లక్‌గా ప్రఖ్యాతుడైనాడు. కాని అతడు తలపెట్టిన కార్యాలు ప్రశంస

సియాలే అయినా ఆచరించడంలో పొరబాట్లుచేసి విఫలుడైనాడు. సామ్రాజ్యంలో తిరుగుబాట్లకు అవి దారితీసి చివరికి సామ్రాజ్యం క్షీణించి దక్షిణాన బహమనీ రాజ్యము, విజయనగరరాజ్యము స్థాపితమైనాయి. దీనివల్ల బాల్కన్‌లలో ఉద్ధృతంగా జాతీయభావంవల్ల తిరుగుబాట్లు, అగ్రరాజ్యాలు (రష్యా, ఫ్రాన్స్; బ్రిటన్, ఆస్ట్రియాలు) ప్రమేయం కలగచేసుకొని జోక్యం చేసుకోవడం మొదలైన అనేక పరిస్థితుల సముదాయమే తూర్పు యూరప్ సమస్య.

## తై

**తైమూరు దండయాత్ర** Timur's invasion ఇతడు బార్లాస్ తురుష్కుడు. సమర్కండ్‌కు 1369లో అమీరయినాడు. 1398 లో హిందూదేశం మీద దండెత్తినాడు. ఢిల్లీదాకా వచ్చి, చాలామందిని చంపినాడు. ఢిల్లీ పాలకుడు తుగ్లక్ సుల్తాన్ పారిపోయినాడు. తరువాత తైమూర్ అనుచరుడు ఖిజీర్‌ఖాన్‌సయ్యద్ వంశీయుడు సుల్తానయినాడు.

## తో

**తోడర్‌మల్ రాజా** Todarmal Raja అక్బర్ పాలనలో రెవెన్యూ మంత్రి రాజా తోడర్‌మల్. 'బందోబస్తు' అనే భూమిశిస్తు విధానాన్ని ప్రవేశపెట్టినాడు. ఉద్యోగస్థుల విధినిర్వహణకు, వ్యవసాయదారుని సంక్షేమంకోసం, తోడర్‌మల్ ఒక పెద్ద నిబంధనావళిని తయారు చేసినాడు.

## థ

**థగ్గులు** Thugs వీరు దారి దోపిడిదొంగలు. విలియమ్ బెంటింక్ గవర్నర్ జనరల్ కాలంలో, ప్రయాణికులను మోసంచేసి, వధించి, దోచుకోవడమే వీరివృత్తి. వీరికి కాళికాదేవి ఇష్టదైవము. నరబలి సమర్పించేవారు. ఈ దొంగలముఠాలను, బెంటింక్ నిర్మూలించినాడు.

## ద

**దయానంద సరస్వతి** Dayananda Saraswati (1824-1883) ఇతని అసలుపేరు మూల్ చంద్. కథియవార్‌లో 'మోర్వి' అనేచోట జన్మించినాడు. 1875 లో బొంబాయి చేరి ఆర్యసమాజం, స్థాపించినాడు. జాతీయైక్యం సాధించడానికి ఒకే మతము అవసరమని, వేదోక్తమైన హిందూమతము ఇతర మతాలకన్నా ఉత్తమమైనదని విశ్వసించినాడు. హిందూమతంలో ఇతర మతస్థులు చేరడానికి 'శుద్ధి' అనే సంస్కారాన్ని ప్రవేశపెట్టినాడు. "సత్యార్థ ప్రకాశిక" అనే ఉద్గ్రంథం రచించినాడు.

## దా

**దాన విక్రయాది పత్రాలు Sale Deeds** ప్రజలు కానీ ప్రభువులు కాని ఏ దేవాలయానికో, బ్రాహ్మణునికో, సత్రానికో చేసిన దానాలకూ, విక్రయాలకూ సంబంధించిన శాసనాలు, భూదానాలు సామాన్యంగాతామ్ర పత్రాలమీద వ్రాయించేవారు. శిలాశాసనాలుకూడా ఉన్నాయి. ఈ రకం దానపత్రాలలో గోత్రప్రవరాములతోసహా దాతృపరిగ్రహీతల పేర్లు, దానానికి హేతువు, ఈ ప్రక్రియలో అవలంబించిన విధానము, అందుకు సంబంధించిన రాజాధికారాలు మొదలైన విషయాలు, వివరాలు ఉంటాయి. దాత ప్రభువులు రాజులు కాకపోయినా రాజుపేరు, వంశావళి, అతని పాలనలో ఉన్న విశిష్టత మొదలైనవి సాధారణంగా పేర్కొనడం ఉంటుంది.

**దారోగా Daroga** మొఘలాయీల పరిపాలనలో ఇతడు టంకశాలాధికారి. ఒక్కొక్క టంకశాలకు ఒక్కొక్క లేఖనమూ (మానోగ్రామ్) ఇచ్చి ప్రతి టంకశాలనుంచి వెలువడే నాణేలను ఆధారంగా చేసుకొని వాటికోసం వినియోగపడిన రాగి, వెండి, బంగారు లోహాల మొత్తం నివేదికను చక్రవర్తికి సమర్పించేవాడు.

## ది

**దివాన్ Diwan** మొఘల్ పరిపాలనలో భూమిశిస్తు, పన్నులు, ఆదాయం వ్యయాలలోను, ఇతర ఆర్థిక విధానాలలోను చక్రవర్తికి కుడిభుజంవంటివాడు. యావత్తు రెవెన్యూ ఉద్యోగస్థుల నియామకంలో రాష్ట్ర దివాన్‌లమీద ఇతడుసర్వాధికారి.

## దీ

**దీనె ఇ లాహి Din-Ila-Hi** మొఘల్ చక్రవర్తి అక్బర్ 'దీనె ఇ లాహి' అనే క్రొత్తమతాన్ని ప్రతిపాదించినాడు. ఇది సర్వమతాల సారము. జాతీయ సమన్వయంమీద ఆధారపడిన దేశభక్తిని ప్రజలలో ఉద్బోధించగల సాధనంగా దానిని అక్బర్ రూపొందించినాడు. దీనిలో పూజాస్వాతంత్ర్యము ప్రధాన సూత్రము.

## దు

**దురాక్రమణ Agression** అంతర్జాతీయ రాజకీయాలలో రాజ్యాలు అనుసరించే దీర్ఘకాలిక విధానాలలో ఒకటి. తమ లక్ష్యాలను సాధించడానికి పోటీపడే రాజ్యాలు, లాభనష్టాలు జాగ్రత్తగా చూసుకొని, దౌత్యనీతిద్వారా, ప్రచ్ఛన్నయుద్ధ సంబంధమైన యుక్తులద్వారా, బహిరంగ సంఘర్షణల ద్వారా దీనిని చేస్తాయి.

## దృ

**దృఢరాజ్యాంగము Rigid constitution** రాజ్యాంగాన్ని సులభంగా సవరించడానికి వీలులేని రాజ్యాంగము దృఢరాజ్యాంగము. రాజ్యాంగ చట్టాన్ని రూపొందించే పద్ధతులు వేరువేరుగా ఉంటాయి.

చూ ; అదృఢ రాజ్యాంగము.

## దే

**దేవ ప్రతిమా లక్షణశాస్త్రము Iconography** ఇది దైవప్రతిమలకు, దేవతారాధనకు సంబంధించిన విద్య. ప్రతిమా లక్షణ విద్య. మత సంప్రదాయాలను, ఆచారాలను తెలియచేస్తుంది. రాతి, కంచు విగ్రహాలు దేవాలయాలలోను, వస్తు సంగ్రహాలయాలలోను ఉంటాయి. నాణేలమీదను, ముద్రికలమీదను కూడా ఇష్టదైవ మూర్తులను చెక్కడం ఉంది. దేవప్రతిమా లక్షణాలను గురించి గ్రంథాలనేకము ఉన్నాయి.

## దై

**దైవదత్తాధికార సిద్ధాంతము Divine Right Theory** రాజ్యము భగవంతుడు సృష్టించినదని, దాని నిర్వహణ అతని ప్రతినిధి (రాజు)కి అప్పగించడం జరిగిందనీ అనే రాజనీతి సిద్ధాంతము. రాజు భగవంతునికే బాధ్యుడు. ప్రజలు అతని ఆజ్ఞను తప్పకుండా శిరసావహించవలె. రాజ శాసనాలు వ్యతిరేకించడానికి, తిరుగుబాటు చేయడానికి ప్రజలకు హక్కులేదు. మధ్యయుగంలో కొందరు రాజులు, ముఖ్యంగా ఇంగ్లండ్‌లో స్టూవర్ట్ వంశ మొదటి జేమ్స్ ఫ్రాన్స్‌లో పధ్నాలుగో లూయీ తమ నిరంకుశ రాజ్యాధికారాన్ని బలపరుచుకోవడానికి ఈ సిద్ధాంతాన్ని బలపరిచినారు. కాని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు, రిపబ్లిక్ రాజ్యానికి విరుద్ధము.

## దౌ

**దౌత్యనీతి Diplomacy** పోటీదారుల ప్రయోజనాల సంఘర్షణలోనుంచి ఏ ఒక్కరికీ పూర్తిగా అసంతృప్తి కలిగించని విధంగా మధ్యే మార్గం కనుక్కోవడమే దౌత్యనీతి లక్షణము. స్వతంత్ర రాజ్యాల ప్రభుత్వాల మధ్యగల అధికార సంబంధాల నిర్వహణకు వర్తించే మేధాశక్తి, చాకచక్యము, దౌత్యనీతిగా వర్తిస్తూ ఉన్నది.

**దౌర్జన్యవాదులు Terrorists** భారతస్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ మితవాదనాయకుల అభ్యర్థన విధానాన్ని ఏవగించుకొని, జాతీయవాదుల శాంతియుత ఆందోళన కార్యక్రమాలు భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొని రావేవని, హింసాపద్ధతిలో బ్రిటిష్ పాలనను అంతమొందించవలెనని ప్రయత్నించినవారు దౌర్జన్యవాదులు.

# ద్రా

**ద్రావిడ మున్నేట్ర కజగమ్ (డి. ఎమ్. కె) Dravida munnetra kazhagam, D.M.K.** తమిళనాడులో ఏర్పడిన ప్రాంతీయ సంఘము. 1967 ఎన్నికలలో అధికారాన్ని చేబట్టింది. 1971 ఎన్నికలలో కూడా అధికారాన్ని నిలబెట్టుకొన్నది. భారతరాజ్యాంగాన్ని సవరించి రాష్ట్రాల కెక్కువ స్వాతంత్ర్యం చేకూర్చవలెనని భావిస్తుంది. కేంద్ర భాషావిధానాన్ని వ్యతిరేకిస్తుంది. తమిళభాషను, సంస్కృతిని పెంపొందించడానికి కృషిచేస్తుంది. నిత్యజీవితావసర వస్తువులకు సరసమైన ధరలు, పన్నులభారం తగ్గించడం, ఉత్పత్తి పెంచడం ముఖ్య ఆశయాలు. 1977 లో ఈ పార్టీలో చీలిక ఏర్పడి, వేరే అన్నా డి.ఎమ్.కె. అనేది స్థాపిత మైంది.

**ద్రావిడులు Dravidians** 'ద్రావిడ' అనేది జాతికాదు. భాషాకుటుంబాన్ని తెలుపుతుంది. ఆర్యులు వచ్చేసరికి భారతదేశంలో ఉన్నవారు. ఆర్య దండయాత్రలలో పరాజితులై కొందరు ద్రావిడులు దక్షిణానికి వలసవచ్చి స్థిరపడినారు. అసలు వీరు మధ్యధరా జాతులంటారు. సింధు నాగరకత నాటి నిర్మాణ సంప్రదాయాలనే దక్షిణ దేశంలో తమిళులు కొనసాగించినారని ఆర్. ఎ. మజుందార్‌వంటి చరిత్రకారుల అభిప్రాయము.

# ద్వ

**ద్వంద్వపాలన Dyarchy** భారతదేశ రాష్ట్రాలకు 1919 లో భారతప్రభుత్వ చట్టము పరిపాలనకు రాష్ట్రవిషయాలను రెండువర్గాలుగా విభజించి, విద్య, ఆరోగ్యము, వ్యవసాయము, సహకారము మొదలైన శాసనసభలకు బాధ్యులైన మంత్రులవశం చేయడమైంది. ఇవి శాసనసభాధీశ అంశాలు ట్రాన్స్‌ఫర్డ్ అంశాలు (Transfered subjects) అని అంటారు. మిగిలినవి ప్రభుత్వాధీన అంశాలు (రిజర్వ్‌డ్ అంశాలు) అని అంటారు. గవర్నర్ కార్యనిర్వాహక సంఘము ఈ విధంగా పాలన సాగించడానికి ద్వంద్వ పరిపాలన అని పేరు.

**ద్వంద్వ పౌరత్వము Dual citizenship** సమాఖ్య రాజ్యంలో ప్రజలకు ద్వంద్వ పౌరత్వము అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఉంది. అంటే పౌరులకు సమాఖ్య ప్రభుత్వమూ పౌరత్వమిస్తుంది, రాష్ట్రప్రభుత్వమూ వేరొక పౌరత్వమిస్తుంది.

**ద్వంద్వ ప్రభుత్వము Dual government** భారతదేశంలో రాబర్ట్ క్లైవ్ కంపెనీ గవర్నర్ జనరల్ బక్సార్ యుద్ధమయిన తరవాత (1764), భారతదేశానికి వచ్చి మొఘల్ చక్రవర్తితోను, అయోధ్య నవాబుతోనూ, వజీర్ నవాబుతోనూ అలహాబాద్ (1765) సంధి చేసుకొన్నాడు. దీని ప్రకారం బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో 'దివానీ' అధికారాన్ని కంపెనీకి చక్రవర్తి అప్పగించినాడు. దీనితో ఆ ప్రాంతాలలో ద్వంద్వప్రభుత్వము ఏర్పడింది. 'దివానీ' అంటే శిస్తు వసూలుచేసే అధికారము కంపెనీది, నవాబుది. 'నిజామత్'- అంటే శాంతిభద్రతల బాధ్యత. ఉభయులు నిర్వహిస్తున్న పరిపాలన కాబట్టి ద్వంద్వప్రభుత్వము అన్నారు.

# ద్వి

**ద్వివిధ శాసనసభ Bicameral Legislature** ప్రజాస్వామ్యరాజ్యాలలో శాసనాలు రూపొందించడానికి శాసనసభ రెండు విభాగాలుగా ఉండే దానిని ద్వివిధ శాసనసభ అంటారు. ఒకటి ఎగువ సభ, రెండోది దిగువసభ. దిగువసభ ప్రత్యక్ష ఎన్నికల మూలాన వచ్చిన ప్రతినిధులతో సమావేశమయ్యేది. ఎగువసభ వంశపారంపర్యంగా గాని, పరోక్ష ఎన్నికలవల్లగాని, నియామకంవల్లగాని ఏర్పడిన సభ్యులు సమావేశమయ్యేది. ఉదా: ఇంగ్లండ్‌లో ప్రభు సభ ఎగువసభ; కామన్స్‌సభ దిగువ సభ. భారతదేశంలో రాజ్యసభ ఎగువసభ, లోక్‌సభ దిగువ సభ. ఒకసభ ఉంటే నియంతృత్వానికి దారి తీస్తుందని, దిగువ శాసనసభ త్వరితంగా రూపొందించే శాసనాలను ఎగువసభ క్షుణ్ణంగా పరిశీలిస్తుందని, అన్ని అంశాలు ప్రకాంతంగా చర్చించేటందుకు శాసనసభకు వ్యవధి తక్కువ కాబట్టి రెండోసభ చేయడానికి అవకాశము ఉంటుందని, దిగువసభలో ప్రాతినిధ్యానికి వీలు పడని వివిధవర్గాలకు ఎగువసభ ప్రాతినిధ్యం కలగజేస్తుందనే కారణాలచేత ద్వివిధ శాసనసభ అవసరమయింది. రెండుసభలు ఉండటంవల్ల, కొంత జాప్యమైనా, ఎక్కువ ఖర్చుఅయినా, క్లిష్ట పరిస్థితులు ఏర్పడటానికి అవకాశమున్నా, ఆధునిక రాజ్యాలలో ముఖ్యంగా సమాఖ్య రాజ్యాలలో ద్వివిధ శాసనసభ పద్ధతి లాభదాయకమైనది.

# న

**నగర రాజ్యాలు City-States** ప్రాచీన గ్రీస్‌లో వర్ధిల్లిన రాజ్యాలు. అయితే నగరానికే పరిమితమై ఉన్నది నగరరాజ్యము. ఇవి స్వతంత్ర రాజ్యాలు. అప్పటి గ్రీస్‌లో ఆర్గాస్, కారింథ్, మెగారా, పిక్యాన్, కాల్సిస్, థీబ్స్. ఏథెన్స్, స్పార్టా అనేవి. గ్రీస్‌చరిత్రలో ప్రసిద్ధికెక్కినవి స్పార్టా, ఏథెన్స్ నగర రాజ్యాలు.

**నయాముస్లిమ్‌లు New Muslims** ఢిల్లీ సుల్తాన్ జలాలుద్దీన్ ఖిల్జీకాలంలో (1292)మంగోలులు భారతదేశంమీద దాడిచేసినారు. వారిలో కొందరు ఇస్లామ్ మతం స్వీకరించి, జలాలుద్దీన్ అనుమతితో ఈ దేశంలో స్థిరపడినవారిని నయా ముస్లిమ్‌లన్నారు.

**నలభై అయిదు (జాకొబైట్ తిరుగుబాటు 1745) The forty five : Jacobite Rebellion : 1745)** : ఇంగ్లండ్‌లో హనోవర్ వంశస్థుడు రెండో జార్జ్ కాలంలో జరిగిన తిరుగుబాటు. 1745 లో జరిగినది కాబట్టి ఈ విధంగా వ్యవహారంలోకి వచ్చింది. స్టూవర్ట్ రెండో జేమ్స్ అనుచరులు జాకొబైట్‌లు చేసిన రెండో తిరుగుబాటు (మొదటిది : పదిహేను, జాకొబైట్ తిరుగుబాటు 1715 చూడండి). రెండో జేమ్స్ మనుమడు చార్లెస్ ఎడ్వర్డ్ (యంగ్‌ప్రిటెండర్) తిరుగుబాటు స్కాట్లండ్‌లో జరిపినాడు. ఫ్రెంచ్ సహాయము అతనికి అందకుండా ఇంగ్లీష్ సేనలు చేసినాయి. అందువల్ల అది విఫలమయింది.

**నల్లమారి Black death** ఇంగ్లండ్‌లో వ్యాపించిన గొప్ప అంటువ్యాధి. విశేషంగా ఇది సేద్యజానిసలను (సెర్ఫ్‌లు) భూదాసులను (విల్లిన్స్) ఏదలను, కూలినాలి జనాన్ని తుడిచివేసింది. భూస్వామిక విధానము భూదాసులు లేకపోతే చెడిన ఇంటివలె కూలిపోయింది. భూస్వామిక విధానము

(ఫ్యూడలిజమ్) పీగిపోయింది.

**నవ విధానము New Deal** అమెరికా సంయుక్త రాష్ట్రాలలో డెమోక్రాటిక్ పార్టీకి చెందిన ఫ్రాంక్లిన్ డి రూజ్‌వెల్ట్ పార్టీ తరపున పోటీ చేస్తున్నప్పుడు రూజ్‌వెల్ట్ చేసిన వాగ్దానాలకే న్యూ డీల్, నవ విధానమని పేరు వచ్చింది. నిరుద్యోగులకు సహాయము, కార్మికుల కనువుగా చట్టాలు, వ్యవసాయాభివృద్ధి, వ్యాపార రంగాన్ని అదుపులో పెట్టడం - వీటికి కేంద్ర చట్టాలు రూపొందిస్తానని చెప్పినాడు.

**నవీన శిలాయుగము Neolithic Age** రమారమి క్రీ. పూ. 10,000 నుంచి క్రీ. పూ. 5,000 వరకు ఉండిన కాలము. ఈ యుగంలో మానవుడు ప్రాచీన శిలాయుగపు మానవుని కంటె ఎంతో అభ్యున్నతి పొందినాడు. శిలా నిర్మితాలైనప్పటికి పనిముట్లు పదునుగా, నునుపుగా, నాగరకంగా చేసుకొన్నందువల్ల కొత్త రాతియుగము అనే పేరు వచ్చింది. స్థిరనివాసము, వ్యవసాయము, లోహాల ఉపయోగము, గుడ్డల నేత, మృతులను సమాధి చేయడం, కుండలమీద రంగులతో చిత్రించడం - ఈ లక్షణాలు అప్పుడున్నట్లు తెలుస్తుంది.

# నా

**నాగార్జునుడు Nagarjuna** కుషాన్ రాజు కనిష్కుని పోషణలోని ప్రసిద్ధ విద్వాంసులలో నాగార్జును డొకడు. మహాయాన బౌద్ధ మతాన్ని ఆంధ్రదేశంలో వ్యాపింపజేసినాడు. 'నాగార్జున కొండ' అనేది అతనిని బట్టి వచ్చింది. ఇతని పేరుమీదుగా నాగార్జున విశ్వవిద్యాలయం వెలిసింది. అతని రచనలు 'సుహృల్లేఖ, మాధ్యమకారిక' అనేవి.

**నాణేలు Coins** నాణేన్ని టంకము అనికూడా అంటారు. క్రయవిక్రయాల కార్యక్రమం నాణేల మార్పిడిలో జరుగుతుంది. నిశ్చితమైన ఆకారము, తూకము ఉండి, ప్రామాణ్యానికి నిదర్శనంగా అధికార లాంఛనమున్న లోహఖండాలను నాణేలంటారు. ప్రాచీనకాలం నుంచి భారతదేశంలో నాణేల కోసం ప్రధానంగా వాడిన లోహాలు వెండి, రాగి, బంగారము, సీసము, నికెల్, పోటిన్ (సీసము + రాగి) అనే మిశ్రమ లోహాలు. ఇవి చరిత్రకారులకు, చరిత్ర రచనకు సాధనాలుగా ఉపయోగపడతాయి.

**నానా జాతి సమితి The League of Nations** 1918-19 పారిస్ శాంతి సమావేశంలో అమెరికా అధ్యక్షుడు వుడ్రో విల్సన్ నిర్దేశించిన సూత్రాలలో ఒకదాని ప్రకారం ప్రపంచ శాంతిస్థాపనకు ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ (1920). ఈ సమితిలో నాలుగు ప్రధాన అంగాలున్నాయి: సమితి మహాసభ, సమితి మండలి, సమితి సచివాలయము, అంతర్జాతీయ న్యాయస్థానము. సమితి కేంద్రస్థానము స్విట్జర్లండ్‌లోని జినీవా. సమితి మహాసభలో స్వతంత్ర రాజ్యాలు, బ్రిటిష్ అధినివేశ రాజ్యాలు సభ్యులుగా ఉండవచ్చు. ఒక సభ్యదేశానికి ఒక వోటు ఉంటుంది. తీర్మానాలు ఏకగ్రీవంగా జరగవలె. సమితి మండలిలో అయిదుగురు శాశ్వత సభ్యులు, కొందరు తాత్కాలిక సభ్యులు. సమితి సచివాలయము జినీవాలో నిర్వహిస్తుంది. దాని అధిపతి సెక్రటరీ జనరల్. అంతర్జాతీయ న్యాయస్థానము కేంద్ర స్థానము 'ది హేగ్'. 15 గురు న్యాయాధిపతులుంటారు. అంతర్జాతీయ న్యాయ పరిష్కారం చేయడం దీని ముఖ్య కర్తవ్యము. సమితి రాజకీయంగా కొన్ని రాజకీయ వివాదాలు అంతర్జాతీయమైనవి పరిశీలించినా, మొత్తంమీద బలవత్తర దేశాలు చేసే దురాక్రమణను ఆపలేకపోయింది.

సమితి వైఫల్యమే రెండో ప్రపంచ యుద్ధానికి కారణమయింది. అయినా ఆదిష్ట పద్ధతి ద్వారా వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసింది. అంతర్జాతీయ కార్మిక పరిస్థితుల మెరుగుపరచడం కోసం కృషి చేసింది.

**నానాసాహెబ్ Nanasaheb** ఆఖరి పేష్వా దత్తపుత్రుడు నానాసాహెబ్. డల్‌హౌసీ రాజ్య సంక్రమణ సిద్ధాంతం కారణంగా తన పదవిని కోల్పోయి, 1857 తిరుగుబాటులో తాంతియా టోపే, ఝాన్సీ లక్ష్మీబాయ్‌లతో కలిసి, గ్వాలియర్‌ను స్వాధీనం చేసుకొని, పేష్వాగా ప్రకటించుకొన్నాడు. కాని, ఆంగ్ల సేనాని హ్యురోజ్ గ్వాలియర్‌ను ఆక్రమించగా, నానాసాహెబ్ అడవులకు పారిపోయి మరణించినాడు.

**నాయుడు, సరోజిని (Naidu, Mrs. Sarojini):** భారతదేశ రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన మహిళలలో ప్రప్రథమురాలు, సుప్రసిద్ధ కవయిత్రి. 'నైటింగేల్ ఆఫ్ ఇండియా' అనే ప్రఖ్యాతి గడించింది. 1879 లో హైదరాబాద్‌లో జన్మించింది. అఘోర్‌నాథ్ చటోపాధ్యాయ కుమార్తె. డా॥ గోవిందరాజులు నాయుడుతో ఆమె వివాహము కందుకూరి వీరేశలింగం ఆధ్వర్యములో జరిగింది. 1915 స్వాతంత్ర్యోద్యమంలో చేరింది. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష స్థానాన్ని అలంకరించిన తొలి మహిళ. స్వాతంత్ర్యానంతరం 1947 లో ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమితురాలైంది.

**నారా యుగము Nara Age** ప్రాచీన జపాన్ రాజ్యము. క్రీ. శ. 710 నుంచి 784 వరకు ఉన్న కాలానికి నారా యుగ మని పేరు. రాజధాని 'యమతో' నుంచి 'నారా' అనే స్థలానికి మారింది. కొత్త రాజధానిలో దేవాలయాలు, రాజప్రాసాదాలు మొదలైనవి నిర్మితమైనాయి. బౌద్ధ మతం వ్యాప్తి చెందింది. కళాసాహిత్యాలు వికసించినాయి. జపాన్ ప్రథమ వంశాను చరిత్రలను (క్రానికిల్స్), 'కొజికి', 'నిహన్‌షోకి' అనే ప్రాచీన విషయాల రికార్డులను ఈ యుగంలో పూర్తిచేయడమైంది.

# ని

**నిజామ్ (ఉల్-ముల్) Nizam-ul-mulk** చూ : అసఫ్‌జా : హైదరాబాద్.

**నిమిష వీరులు Minute men** అమెరికా స్వాతంత్ర్య సమరమందు అమెరికా వలసలు 'ప్రాతినిధ్యం లేనిదే పన్ను విధింపును అరికట్టవలె, అనే నినాదంతో పౌరసైన్యాన్ని ఏర్పాటు చేసినాయి. దీనికే నిమిష వీరులు (మినిట్ మెన్) అని పేరు. వీనితో అమెరికా స్వాతంత్ర్యసమరం మొదలయిందని చెప్పవచ్చు.

**నియంతృత్వము Dictatorship** ప్రభుత్వాధికారమంతా నిరవధికంగా, నిరాటంకంగా చెలాయించే ఒకవ్యక్తి లేదా వ్యక్తుల పాలన. వీనిలో పాలన ప్రభుత్వం నిర్బంధంవల్ల నడుస్తుంది. వ్యక్తిస్వేచ్ఛ పరిమితమవుతుంది. ఇది హద్దులేని అధికారాన్ని సమర్థిస్తుంది.

**నియోజక గణము Electoral college** వోటర్లు తమ ప్రతినిధులను ఎన్నుకోవడంలో ప్రత్యక్షంగా పాల్గొనకుండా ఒక మధ్య సంస్థ ద్వారా ఎన్నుకొంటే ఆ పద్ధతిని పరోక్ష ఎన్నిక పద్ధతి అంటారు. ఈ నియోజకుల మధ్య సంస్థను నియోజక గణము అంటారు.

**నియోజకులు Electorate** వోటు హక్కు ఉండి, ప్రతినిధులను ఎన్నుకొనే పౌరులను నియోజకులంటారు.

**నియోజక శాసన నిర్మాణాధికారము Delegated Legislation** శాసనసభ ఆమోదించే బిల్లులలో ప్రధానాంశాలు మాత్రం ఉంటాయి. వాటిని అమలుపరచడానికి అవసరమయ్యే వివరాలను రూపొందించే అధికారము, శాసనసభ కార్యనిర్వాహకవర్గానికి దత్తంచేసే అధికారము, ప్రభుత్వ విధులు ఎక్కువ కావడం, వాటికి కావలసిన శాసనాలు అనేకం అనివార్యం కావడంవల్ల, ఈ లక్షణము ఆధునిక ప్రభుత్వాలలో ముఖ్యంగా ఉంది.

**నిరోధ సమతుల్య పద్ధతి System of checks and balance** సమాఖ్య ప్రభుత్వంలో మూడు శాఖలు: కార్యనిర్వాహకశాఖ, శాసనసభ, న్యాయ-శాఖలలో ఏ ఒక్కశాఖ అధిక ప్రాబల్యంతో, నియంతృత్వ ధోరణిలో వ్యవహరించకుండా ఉండడానికి, ప్రతిశాఖకు తక్కువశాఖలమీద నియమన, నిగ్రహాధికారాలు ఉంటే, ఈ విధానానికి 'నిరోధ సమతుల్యపద్ధతి' అని పేరు. ఈ పద్ధతి ఉదాహరణకు అమెరికా సంయుక్తరాష్ట్రాల ఫెడరల్ రాజ్యాంగంలో ఉంది.

**నిర్ణాయక వోటు Casting vote** శాసనసభ అధ్యక్షుడు సభాపతికి ఉండేహక్కు. నిర్ణాయకవోటు హక్కు. శాసనసభ్యులు ఒక బిల్లు విషయంమీద వోటు చేసినప్పుడు, ఏ నిర్ణయానికి రాలేక రెండు పక్షాలుగా అయి సమాన సంఖ్యలో రెండూ ఉన్నప్పుడు, తన నిర్ణాయక వోటును ఉపయోగించి అధ్యక్షుడు నిర్ణయిస్తాడు.

**నిర్దేశక సూత్రాలు Directive Principles of State policy** ఇవి భారత రాజ్యాంగంలో నాలుగో అధ్యాయంలో ప్రత్యేకంగా వివరించిన ఆదేశిక సూత్రాలు. మౌలిక హక్కులు కాని కొన్ని హక్కులు సంక్షేమ రాజ్యస్థాపనకు అవసరమైన నైతిక ఆదర్శాలుగా ప్రభుత్వం పాటించవలసిన వాటిని రాజ్యాంగంలో చేర్చడమయింది. ఏటికి, ప్రాథమిక హక్కులకు భేదము, ప్రాథమిక హక్కులను రక్షించే అధికారము న్యాయశాఖకు ఉంది. నిర్దేశక సూత్రాలను అట్లా న్యాయశాఖ రక్షించకపోయినా, అవి వివిధ స్థాయులలో ఉన్న ప్రభుత్వాలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఈ సూత్రాలు స్థూలంగా రెండు ముఖ్యాంశాలలో రాజ్యాంగంలో ఉన్నాయి. (1) రాజ్యాంగ లక్ష్యాలను స్పష్టపరచడం, (2) సాంఘిక ఆర్థిక సంస్కరణలు రూపొందించడంలో మార్గదర్శిగా ఉండటం. ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య స్థాపనకు శ్రేయోరాజ్య సిద్ధికి ఈ సూత్రాలు దోహదమిస్తాయి.

**నిష్కము Nishka** ఋగ్వేదకాలపు ఆర్యులు ఉపయోగించిన ఆభరణాలలో ఒకటి. ఇది కంఠాభరణము. దానిలో 'మణి' అనే ప్రత్యేకమైన పతకాన్ని అమర్చేవారు. నిష్కము వస్తుమార్పిడి సాధనంగా కూడా ఉపయోగపడేది.

# నె

**నెపోలియన్ న్యాయస్మృతి Code-de Nepolion** ఫ్రాన్స్‌లో విప్లవసమయంలో ఒకదశలో నెపోలియన్ బోనపార్టీ కాన్సల్‌గా అయి ప్రవేశపెట్టిన సంస్కరణలలో ఇది ఒకటి. ఒక కమీషన్‌ను ఏర్పరచి 1800-1804 మధ్య దేశంలో ఉన్న వివిధరకాల న్యాయస్మృతులను ప్రజలందరికీ అనుకూలంగా ఉండేటట్లు ఒకే న్యాయస్మృతిగా క్రోడీకరింప జేసినాడు. దీనినే నెపోలియన్ న్యాయస్మృతి అన్నారు.

**నెహ్రూ, జవాహర్‌లాల్ (1888-1964) Nehru, Pandit jawaharlal** ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, భారత రాజకీయాలలో

ప్రముఖ నాయకుడు. ఇంగ్లండ్‌లో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో విద్య నభ్యసించి, న్యాయ వాద వృత్తిలో ప్రవేశించినాడు. 1919 సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నాడు. 1923 లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసినాడు. 1930 లో శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొన్నాడు. 1947 స్వాతంత్ర్య సముపార్జన అనంతరం 1964 వరకు (తొలి) ప్రధానమంత్రిగా ఉన్నాడు. భారతదేశాభివృద్ధికి పంచవర్ష ప్రణాళికల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ ప్రతిష్ఠ పెంపొందించే విధానాన్ని అనుసరించి, ఎంతో కృషిచేసినాడు.

**నెహ్రూ నివేదిక Nehru Report** 1928లో పండిత మోతీలాల్ నెహ్రూ, సర్వపక్ష సమావేశము ఏర్పాటుచేసిన కమిటీకి నాయకత్వం వహించి భారతరాజ్యాంగం స్వరూపానికి, రాజ్యాంగ నివేదికను తయారుచేసినాడు. అప్పటి భారత రాజ్య కార్యదర్శి లార్డ్ ది బర్కెన్‌హెడ్, భారతీయులను సవాలుచేసిన ఫలితంగా మహాత్మాగాంధి ఆదేశం ప్రకారం ఇది జరిగింది. కాని ముస్లిమ్ లీగ్ ఈ నివేదికను తిరస్కరించింది. బ్రిటిష్ ప్రభుత్వము దానిని స్వీకరించలేదు.

**నెహ్రూ, మోతీలాల్ Nehru Pandit Motilal** కాశ్మీర్ వాస్తవ్యుడు. అలహాబాదులో న్యాయవాదవృత్తి చేపట్టి సంపన్నుడైనాడు. 1917 లో రాజకీయాలలో ప్రవేశించినాడు. ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు చిత్తరంజన్‌దాస్ స్థాపించిన స్వరాజ్యపార్టీలో చేరి శాసనసభ ఎన్నికల్లో పాల్గొన్నాడు. 1921 లో అఖిలపక్ష సమావేశము ఏర్పరచిన కమిటీ అధ్యక్షుడుగా భవిష్యత్ భారతరాజ్యాంగ సముగ్రరూపాన్ని ఏర్పరచినాడు. అదే "నెహ్రూ నివేదిక" (నెహ్రూరిపోర్ట్) 1930 శాసనోల్లంఘనంలో పాల్గొన్నాడు. 1931 లో స్వర్గస్థుడైనాడు. జవహర్‌లాల్ నెహ్రూ అతని కుమారుడు. అలహాబాద్‌లో వారి నివాసభవనము 'ఆనందభవనము' నాటి రాజకీయ సమావేశాలకు కేంద్రస్థానంగా వెలిసింది.

## నై

**నైతిక హక్కులు Moral Rights** ప్రజల నైతిక ప్రవర్తన నియమాలమీద ఆధారపడినవి నైతిక హక్కులు. వీటిని రాజ్యశాసనాలు సమర్థించక పోవచ్చు. సమాజంలో ప్రజల నైతిక భావనే, దానికి బలము. నైతిక హక్కులను ఉల్లంఘించడం చట్టరీత్యా శిక్షార్హం కాదు.

**నైష్పత్తిక ప్రాతినిధ్యము Reportional representation** ఇది ఒక ఎన్నిక పద్ధతి. రాజ్యంలో అన్నివర్గాల అభిప్రాయాలకూ, ప్రయోజనాలకూ వాటికి లభించిన వోట్ల బలానికి అనుగుణంగా ప్రాతినిధ్యం లభించడానికి ఉద్దేశించింది. ఈ పద్ధతిలో శాసనసభలో ఒకపార్టీకి సంబంధించిన స్థానాల శాతం, అది సంపాదించిన వోట్లకు నైష్పత్తికంగా ఉంటుంది.

## నో

**నోబిలి రాబర్ట్ డి Nobili Robert De** ఇతడు 1606-17 లలో దక్షిణాదిన మధురకు వచ్చిన ఇటాలియన్ క్రైస్తవ మిషనరీ, క్రైస్తవ మతానికి ప్రజలను ఆకర్షించడానికి, తాను

రోమన్ బ్రాహ్మణుడనని సన్యాస జీవితం గడుపుతూ, హిందూ ఆచారాలను పాటిస్తూ, సంస్కృతాధ్యయనం చేసి, ప్రజల భాష నేర్చుకొని సేలం వరకు ఫలప్రదమైన కృషిచేసినాడు. అప్పటి మధురపాలకుడు తిరుమలనాయకుడు క్రైస్తవ మతంపట్ల ఆదరణ చూపినాడు. నోబిలి 1656లో మరణించినాడు.

# నౌ

**నౌరోజీ, దాదాభాయ్ Naoroji Dadabhai** తొలి జాతీయనాయకులలో సుప్రసిద్ధుడు.(1825-1919) 'బాంబే అసోసియేషన్', 'బాంబే ప్రెసిడెన్సీ అసోసియేషన్' మొదలైన సంస్థలను స్థాపించినాడు. బరోడా సంస్థాన దివాన్‌గా ఉన్నాడు. 1892-95 లో లిబరల్ పార్టీ తరఫున బ్రిటిషు పార్లమెంట్‌లోని కామన్స్ సభ సభ్యుడుగా ఉన్నాడు. ఆ పదవి నలంకరించిన మొదటి భారతీయుడు. భారతజాతీయ కాంగ్రెస్ సంస్థాపనకు కృషిచేసిన ప్రముఖులలో ఒకడు. కాంగ్రెస్ సంస్థ అధ్యక్షునిగా మూడుసార్లు ఉన్నాడు. అతివాద మితవాద శక్తుల మధ్యవర్తిగా, అపూర్వ సేవ చేసినాడు.

# నా

**న్యాయము Law** రాజనీతి శాస్త్రంలో 'లా' అంటే న్యాయమని, మానవజీవితాన్ని క్రమబద్ధం చేసే నియమ సంహిత అని అర్థము. ప్రజల జీవన విధానాన్ని నిర్దేశించి దానికి వాళ్లు విధేయులై ఉండవలెనని శాసిస్తూ సార్వభౌమాధికారి జారీచేసే ఆజ్ఞ న్యాయశాసనము. న్యాయ పరిపాలన చేసేది ప్రత్యేక న్యాయశాఖ. అప్పుడు న్యాయము అంటే 'జస్టిస్' అని అనేది.

చూ : శాసనము : చట్టము.

**న్యాయవిరుద్ధము Ultravives** రాజ్యాంగ సూత్రాలను అతిక్రమించి ప్రవర్తిస్తే, అతిక్రమణ అని, రాజ్యాంగ విరుద్ధమని కోర్టులు ప్రకటిస్తాయి.

**న్యాయశాంతి రక్షకుడు Justice of the peace** బ్రిటన్‌లో స్థానిక ప్రభుత్వ విధానంలో కౌంటీలనే వాటిలో ఉన్న స్థానికాధికారి. గ్రామాల మీద అజమాయిషీ చేసి శాంతిని రక్షించే అధికారమున్నవాడు.

# న్యా

**న్యాయశాఖ Judiciary** ప్రభుత్వాంగాలలో చట్టాలను తగినరీతిగా అన్వయించి, వాటిని అతిక్రమించిన నేరస్తులను శిక్షించి, శాసనాలు న్యాయశాసన సమ్మతంగా ఉన్నదీ లేనిదీ పరీక్ష చేసే ప్రభుత్వాంగము న్యాయశాఖ. ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో పౌరహక్కులను కాపాడే కర్తవ్యము దీనికి ఉంది. అందువల్ల న్యాయశాఖ స్వతంత్రంగా వర్తించడానికి వ్యవస్థ ఏర్పాటు చేయవలె.

చూ : స్వతంత్ర న్యాయశాఖ.

**న్యాయ సమీక్షాధికారము Judical Review** ప్రభుత్వంలో శాసనసభ రూపొందించిన శాసనాలు రాజ్యాంగ సమ్మతం కాకుంటే న్యాయస్థానం వాటిని తోసిపుచ్చే అధికారము. ఇంకా కార్యనిర్వాహకవర్గము అమలుపరచడం, ప్రభుత్వ విధానాలు రాజ్యాంగబద్ధంగా ఉన్నాయో లేవో విచారించడం న్యాయ సమీక్షాధికారము.

# ప

**పంచదార పాతర Sugar bowl** పశ్చిమ ఇండియా దీవులలో 'క్యూబా' దీవికి ఈ పేరు. ఇక్కడ పంచదార ఉత్పత్తి అధికంగా ఉన్నందువల్ల దానిమీద అమెరికా ఆసక్తి ఇనుమడించింది.

**పంచశీల Panchaseela** భారతదేశ విదేశాంగ విధానాలలో శాంతియుత సహజీవన సూత్రము, 1954 ఏప్రిల్ 20న టిబెట్ విషయమై ఇండియా చైనాలు సమ్మతించిన ఒక ఒడంబడిక, 'పంచశీల'లో ప్రస్తావించడం జరిగింది. ఇందులో అయిదు సూత్రాలు; ఇరుగుపొరుగురాజ్యాలు : (1) ఒకరి ప్రాంతీయ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని పరస్పరం గౌరవించవలె, (2) దురాక్రమణ చేయకూడదు, (3) ఒకరి ఆంతరంగిక వ్యవహారాలలో ఇంకొకరు జోక్యం కలిగించుకోగూడదు, (4) సమానత్వానికి, సహకారానికి పరస్పరం కృషిచేయవలె, (5) శాంతియుత సహజీవనాన్ని పాటించవలె.

**పటేల్, సర్దార్ వల్లభభాయ్ Patel, Sardar Vallabhai (1875-1950)** గుజరాత్‌లో జన్మించినాడు. ప్రఖ్యాత దేశభక్తుడు. ప్రముఖ కాంగ్రెస్ సభ్యుడు, రాజకీయవేత్త, బార్డోలీ సత్యాగ్రహంలో ముఖ్యపాత్ర వహించినాడు. 1931 లో కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్నాడు. 1842 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. 1946 లో మధ్యంతర భారతప్రభుత్వంలో హోమ్‌శాఖ అధిపతిగా ఉన్నాడు. స్వాతంత్ర్యానంతరం హోమ్ శాఖామంత్రి, ఉపప్రధానమంత్రిగా కృషిచేసి, దృఢనిశ్చయంతో సంస్థానాల విలీనీకరణకు పాటుపడినాడు. ఆ కారణంవల్ల ఇతనిని 'ఇండియన్ బిస్మార్క్' అని పిలుస్తారు. 1950 డిసెంబర్ 15 న మరణించినాడు.

**పదిహేను (1715 జాకొబైట్ తిరుగుబు) The fifteen, 1715 Jacobite Rebellion** ఇంగ్లండ్‌లో హనోవర్ వంశంరాజు మొదటి జార్జికాలంలో జరిగిన తిరుగుబాటు (1715) స్టూవర్ట్ రెండో జేమ్సు అనుచరులకు జాకొబైట్‌లు అనిపేరు. అతని కుమారుడు జేమ్సు ఎడ్వర్డ్ (పెద్ద ప్రిటెండర్)ను సింహాసన మెక్కించవలెనని ఫ్రాన్సులో చేసిన కుట్ర, స్కాట్లండ్‌లో చేసిన తిరుగుబాటు విఫలమయినాయి. హనోవర్ వంశస్థుల రాచరికం స్థిరపడింది.

**పధ్నాలుగు సూత్రాలు Fourteen points** ప్రథమ ప్రపంచ సంగ్రామం సమయంలో (1914-18), అమెరికా అధ్యక్షుడు వుడ్రో విల్సన్ (1913-21) యుద్ధానంతరం శాంతిసంభాషణలు నెరపటానికి అనుకూల వాతావరణం సృష్టించడంకోసం విల్సన్, 1918 జనవరి 8 వ తేదీన పధ్నాలుగు సూత్రాలను సూచించినాడు. వీటిలో ముఖ్యమైనవి : వివిధజాతుల మధ్య ఒడంబడికలు బహిరంగంగా ఉండవలె, రహస్యంగా ఉండకూడదు: అందరికీ స్వేచ్ఛా సముద్రయానపు హక్కులుండవలె; దేశాల మధ్య ఆర్థిక అసమానతలు తొలగించవలె, మారణాయుధాలను ప్రతిదేశం తగ్గించవలె, వలసప్రదేశాలమీద ఆధిపత్యం నిర్ణయం

పలసదేశాల ప్రజల అభీష్టాన్ని కూడా పరిగణనకు తీసుకోవలె, యూరప్ జాతీయ విభాగాల ఒరవడిలో యూరప్‌దేశాల పునర్నిర్మాణం జరగవలె, పర స్పర జాతీయ రక్షణకు నిర్దిష్ట పథకాలతో ఏర్ప డిన సార్వదేశిక ప్రతిపత్తితో ఒక సంస్థను స్థాపించవలె.

**పబ్లిక్ అకౌంట్స్ కమిటీ Public accounts committee** శాసనసభ కమిటీలలో ప్రభుత్వ ఖాతాలకు సంబంధించిన కమిటీ, కేంద్ర పార్ల మెంట్‌లోను, రాష్ట్ర శాసనసభలోను ఉన్నాయి. దీని ముఖ్య విధులు : కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సమర్పించిన నివేదిక ఆధారంగా ప్రభుత్వ ఖర్చులు తనిఖీ చేయడం, పాలనశాఖలు అధిక వ్యయాన్ని అదుపు చేయడానికి చర్యలు తీసు లేదా కొన్నవా అనేవి.

**పబ్లిక్ సర్వీస్ కమీషన్ Public Service Commission :** భారత రాజ్యాంగం ప్రకారం కేంద్రంలోనూ ఒక యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, రాష్ట్రాల్లోను పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు ఏర్పాటయినాయి. యూనియన్ కమీషన్ సభ్యులు రాష్ట్రపతిచే నియామకమైనవారు. రాష్ట్ర కమీషన్ సభ్యులు రాష్ట్ర గవర్నర్‌చే నియమితులైనవారు. పదవీ కాలము 6 సంవత్సరాలు. వాటి విధులు : ఆయా ప్రభుత్వాలకు సంబంధించిన ఉద్యోగాలకు తగిన వ్యక్తులను ఎంపిక చేయడంలో ప్రభుత్వాలకి సహాయపడడం, అభ్యర్థులకు పోటీ పరీక్షలు నిర్వ హించడం; ఈ విషయాలకు ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

**పరగణా Pargana :** షేర్షా పరిపాలనలో కొన్ని వందల గ్రామాలు చేరి ఏర్పడిన ప్రాదేశిక విభాగము. ఇది ఆనాటి పాలన వ్యవస్థలో రెండవ ప్రమాణ దశ.

**పరిణామ సిద్ధాంతము Evolutionary Theory :** రాజ్యావతరణ దైవికంగా గాని, మానవ ప్రయత్న పూర్వకంగా గాని ఏర్పడలేదని, అది సహజ పరిణామ ఫలితమని ఈ సిద్ధాంతం చెబుతుంది. దీనినే చారిత్రక సిద్ధాంతమంటారు. రాజ్యావతరణ అనేక దశలలో జరిగింది. అనేక ప్రభావాలు, బంధుత్వము, మతము, యుద్ధము, రాజకీయ చైతన్యము దానికి దోహదం చేసి ఉండ వచ్చు.

**పరిణామాత్మక రాజ్యాంగము Evolved Constitution** ఒక రాజ్యంలో కాలక్రమేణా జరిగే రాజ్యాంగ సంస్కరణల ఫలితంగాను, క్రమాభివృద్ధి పొందే సంప్రదాయాల, రాజకీయ సంస్థల ఫలితంగా, న్యాయమూర్తుల తీర్పుల ఫలి తంగా ఏర్పడిన రాజ్యాంగము. బ్రిటిష్ రాజ్యాం గము ఈ కోవలోది.

చూ : శాసనాత్మక రాజ్యాంగము.

**పరిపాలక చట్టము Administrative Law** కార్యనిర్వాహక శాఖ పరిపాలనలో న్యాయశాఖ బాధ్యతలు వహించినప్పుడు, ఆ పద్ధతిని పరిపాలక చట్టమంటారు. ప్రభుత్వోద్యోగులు బాధ్యతలు నిర్వహించడంలో కొన్ని సమస్యలుండవచ్చు. ఈ వివాదాలు పరిపాలక చట్టం నిర్వహిస్తుంది. ఇది సామాన్య చట్టాలకు భిన్నంగా ఉంటుంది. దీని మూలంగా ఏర్పడిన వివాదాలను విచారించే న్యాయ స్థానాలు వేరు. అవే పరిపాలక న్యాయస్థానాలు (అడ్మినిస్ట్రేటివ్ కోర్ట్స్).

**పరిపాలక న్యాయ నిర్ణయము Administrative Adjudication) :** కార్యనిర్వాహక వర్గానికి న్యాయ నిర్ణయాధికారమున్నప్పుడు అది పరిపాలక న్యాయ నిర్ణయ మవుతుంది. ప్రభుత్వ కార్యకలా పాలు అధికం కావడంవల్ల ఈ పద్ధతి అనివార్య మయింది.

**పరిపాలక శక్తి Administrative Power** ప్రభుత్వ స్వరూపమేమైనప్పటికీ అన్ని కాలాల లోనూ ప్రభుత్వ విధానాలను అమలుపరచడంలోనే

కాక, వాటిని రూపొందించడంలో కూడా వ్యక్త మయ్యే శక్తి పరిపాలక శక్తి.

**పరిమిత రాచరికము** Limited Monarchy చూ : రాచరికము.

**పల్లవులు** Pallavas క్రీ. శ. 3-వ శతాబ్దంలో దక్షిణాదిన ఇక్ష్వాకుల రాజ్యాన్ని ఆక్రమించినవారు. పల్లవులెవరు? వారి జన్మస్థానమేది? అనే విషయంమీద అభిప్రాయ భేదాలున్నాయి. శకులు మొదలైనవారి వలె విదేశీయులని, భారత దేశానికి వచ్చి స్థిరపడి, తరవాత కంచి రాజధానిగా చేసుకొని పాలించినారని అంటారు. వీరకూర్చవర్మ మూలపురుషుడు. తొలి పల్లవులు క్రీ. శ. 6-వ శతాబ్దం వరకు, తరవాత మహాపల్లవులు అప్పటి నుంచి 10-వ శతాబ్దం వరకు పాలించినారు. వీరిలో ముఖ్యుడు నరసింహవర్మ పల్లవుడు. చివరికి చోళుల ప్రాబల్యంవల్ల వీరి ప్రతిభ నశించింది.

**పవిత్ర రోమన్ సామ్రాజ్యము** Holy Roman Empire మధ్యయుగంలో యూరప్‌లో తిరిగి రాజకీయ సమైక్యం సాధించే ఆశయంతో, రోమన్ చర్చి అధిపతి పోప్ వల్ల, ఫ్రాన్స్ రాజైన షార్లమాన్ పవిత్ర రోమన్ చక్రవర్తిగా అభిషిక్తుడయినాడు (క్రీ. శ. 800). ఇతని సామ్రాజ్యమే పవిత్ర రోమన్ సామ్రాజ్యము.

## పా

**పాండ్యులు** The Pandyas ఇప్పటి తిరునల్వేలి, రామనాథ్, మధుర జిల్లాలు చేరినది పాండ్యరాజ్యము. సంగం యుగంలో ముఖ్యమైన రాజు నెడుంజెలియన్. మధుర ముఖ్యపట్టణము. పాండ్యరాజుల పోషణలో తమిళ సంగం (పరిషత్తు) వర్ధిల్లినది. ప్రాచీన చరిత్రను తెలుసుకోవడానికి 'సంగం' వాఙ్మయము చాలా ఉపయోగపడుతుంది. క్రీ. శ. 6-వ శతాబ్దం వరకు పాండ్యులు మరుగున ఉండి తరవాత కొంత కాలానికి వైభవాన్ని పుంజుకొన్నారు. 7-వ శతాబ్దంలో కడుఙ్గోన్ అనే రాజు మళ్ళీ అధికారాన్ని స్థాపించినాడు. ఇప్పటినుంచి 13-వ శతాబ్దం వరకు పాలించినారు. మార్కోపోలో అనే ఇటాలియన్ యాత్రికుడు పాండ్య రాజ్యాన్ని సందర్శించి అప్పటి రాజును గురించి పొగుడుతూ వర్ణించినాడు. చివరికి అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో మాలిక్ కఫూర్ అనే సేనాని పాండ్యరాజ్యం మీదకు పోయినప్పుడు పాండ్యుల ప్రాభవము తగ్గినది.

**పాకిస్తాన్** Pakistan 1947 ఆగస్ట్ 15 న భారతస్వాతంత్ర్య చట్టం ఫలితంగా ఏర్పడిన స్వతంత్రరాజ్యము. అఖండ భారతదేశము చీలిపోయి, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రము, బలూచిస్తాన్, సింధు, పశ్చిమ పంజాబ్, తూర్పుబెంగాల్ చేరి ఏర్పడింది. మతప్రయుక్తంగా ముస్లిములు అధికసంఖ్యాకులుగా ఉన్న ప్రాంతాలు కలిసినది. కరాచి మొదట రాజధాని. తరవాత రావల్పిండి, ఇప్పుడు ఇస్లామాబాద్ రాజధాని. అసలు 'పాకిస్తాన్' అంటే పవిత్రభూమి (లాండ్ ఆఫ్ ది ప్యూర్). 1933 లో చౌధరీ రహ్మత్ అలీ అనే అతను ఆ పదం ఆంగ్ల అక్షరాలు 'పి' అంటే పంజాబ్, 'ఎ' అంటే అఫ్ఘన్‌లు (సరిహద్దు రాష్ట్రము), 'కె' కాశ్మీర్, 'ఎస్' అంటే సింధు, చేరిన స్తాన్ అని నిర్వచనం చేసినాడు. ఇప్పుడు తూర్పు బెంగాల్ పాకిస్తాన్ నుంచి విడిపోయి స్వతంత్ర బంగ్లాదేశ్ అయింది. అది మినహా మిగతా ప్రాంతాలు 1947 లో ఏర్పాటయినవి పాకిస్తాన్‌లో ఉన్నాయి.

**పానిపట్టు** Panipat ఇది యుద్ధరంగము,

భారతదేశంలో ఉత్తరాన ఉంది. మూడుసార్లు ఇక్కడ నిర్ణయాత్మక యుద్ధాలు జరిగినాయి. మొదటి పానిపట్టు యుద్ధము 1526 లో ఏప్రిల్ 21 న ఢిల్లీసుల్తాన్ ఇబ్రహీంలోడీకి, మొఘల్ వంశానికి చెందిన బాబర్‌కు జరిగినది. దానిలో ఇబ్రహీంలోడీ ఓడి చనిపోయినాడు. బాబర్ మొఘల్ రాజ్యాన్ని భారతదేశంలో స్థాపించినాడు. రెండో పానిపట్టు యుద్ధము 1556 లో నవంబర్ 5 న, మొఘల్ వంశ అక్బర్‌కు, హుమాయూన్ మరణించిన తరవాత ఢిల్లీ నాక్రమించిన హేమూ అనే అతనికి జరిగింది. అక్బర్ జయం పొంది మొఘల్ అధికారాన్ని తిరిగి స్థాపించగలిగినాడు. మూడో పానిపట్టు యుద్ధము 1761 జనవరి 14 న మహారాష్ట్రుల నాయకత్వంలో భారతీయులకు, ఆఫ్ఘనిస్తాన్ పాలకుడు అహమద్‌షా అబ్దాలీకి జరిగినది. భారతీయులు ఓడిపోయినారు. మొఘల్ సామ్రాజ్య పతనానికింకా దోహదమిచ్చింది. బ్రిటిష్‌వారి అధికారము భారతదేశంలో వ్యాపించడానికి అవకాశం కలిగింది.

**పార్లమెంట్ Parliament** భారత యూనియన్ శాసనసభకు పేరు. ఇందులో రాష్ట్రపతి, రాజ్యసభ, లోకసభ ఉన్నాయి. రాజ్యాంగం కేటాయించిన పాలనాంశాలమీద చట్టాలను రూపొందించే అధికారముంది. కేంద్ర ప్రభుత్వంమీద అజమాయిషీ చేయడం, రాష్ట్రపతి న్యాయమూర్తులమీద అభిశంసన మొదలైన అధికారాలు దీనికి ఉన్నాయి. (చూ. రాజ్యసభ, లోకసభ) రెండు సభలు బిల్లులను ఆమోదించిన తరవాత రాష్ట్రపతి అనుమతికి పంపడమవుతుంది. సాధారణ బిల్లులు (ఆర్థికం కానివి) విషయంలో రెండు సభలకు భేదాభిప్రాయము ఉంటే, దానిని పరిష్కరించడానికి రాష్ట్రపతి ఉభయసభల సంయుక్త సమావేశంలో నిర్ణయిస్తాడు.

**పార్లమెంట్ శాసనము 1911 Parliament act of 1911** బ్రిటన్‌లో ప్రభుసభ అధికారాలను తగ్గించడానికి పార్లమెంట్‌తో 1911 లో శాసనం చేసింది. దాని ప్రకారం కామన్స్ సభ ఆమోదించిన ఆర్థికబిల్లు ప్రభుసభకు చేరిన నెల లోగా ఆ ప్రభు సభ అంగీకరించకున్నా పార్లమెంటరీ శాసనం కావచ్చు. ఇతర బిల్లు ఏదైనా కామన్స్ సభ వరస సమావేశాలు మూడింటిలో ఆమోదించినట్లయితే ప్రభు సమ్మతి లేకున్నా అది పార్లమెంటరీ చట్టమవుతుంది. అయితే శాసనాధికారంలో 1911 పార్లమెంట్ చట్టం తరవాత దీని ప్రాధాన్యం తగ్గిపోయింది. కామన్స్ సభ ప్రాముఖ్యం హెచ్చింది. అయినా సుప్రసిద్ధసభ్యులుండటంవల్ల ఆ సభలోని చర్చలు ఉన్నత స్థాయిలో ఉండి కామన్స్ సభకు సలహాదారుగా అదనపు సభ (సెకండ్ చాంబర్)గా ప్రాముఖ్యం పొందింది.

**పార్లమెంట్ సంస్కరణ చట్టము 1832 Parliamentary Reform Act** బ్రిటన్‌లో 19వ శతాబ్దం (1830) మొదటి అర్ధభాగం వరకు పార్లమెంట్ ప్రాతినిధ్య విషయంలో సంస్కరణ జరగలేదు. తొలి ప్రయత్నాలు విఫలమయి, 1832 లో పార్లమెంట్ సంస్కరణ శాసనము ప్రభుసభ నిరాకరించినా, రాజు నాలుగో విలియమ్ ప్రమేయం కలగజేసుకొన్నందువల్ల చివరికి చట్టమయింది. దీని ప్రకారం 2000 కన్న తక్కువ జనసంఖ్య ఉంటే 57 పట్టణాలకు ప్రాతినిధ్యం తీసివేసినారు. నాలుగువేలమంది కంటె తక్కువ జనసంఖ్య ఉన్న 30 పట్టణాలు ఒక్కొక్క ప్రతినిధిని పోగొట్టుకొన్నాయి. 22 పట్టణాలకు (అందులో కొన్ని లండన్ నగరభాగాలు) ఇద్దరేసి ప్రతినిధులను ఎన్నుకొనే హక్కు వచ్చింది. వాటికంటె తక్కువ ప్రాముఖ్యమున్న 21 పట్టణాలు ఒక్కొక్క సభ్యుని కామన్స్ సభకు ఎన్నుకొనే హక్కు పొందినాయి. కౌంటీలు మునుపటి కన్నా 40 షిల్లింగ్‌లు సంవత్సరాదాయ మిచ్చే సొంతభూమి ఉన్నవారికి, సంవత్సరానికి 50

పౌనులు మక్తా చెల్లించే భూఖామందులకు, అన్ని రకాల రైతులకు వోటింగ్ హక్కు ఇవ్వడం జరిగింది. పట్టణాలలో 10 పౌన్లు అద్దె రాగల ఇళ్లలో ఉన్నవారికి వోటుహక్కు వచ్చింది. స్కాట్లండ్, ఐర్లండ్‌లకు ప్రత్యేక సంస్కరణలను చేసినారు. ఈ చట్టం ఫలితము కామన్స్ సభ వోటర్ల మొత్తం సంఖ్య 50 వంతులు పెరిగింది. రాజకీయాధికారం మధ్యతరగతివారికి రావడం ఆరంభమయింది. తరవాత సంస్కరణలకు దారితీసింది. (చూ : ప్రజా ప్రాతినిధ్య చట్టము, 1867, 1884).

**పొలిట్‌బ్యూరో Politbureau** 1919 లో రష్యాలో కమ్యూనిస్ట్‌పార్టీలో కాంగ్రెస్ సమావేశంలో, కేంద్ర కమిటీలో ఒకభాగంగా [illegible] స్థాపించినారు. అయినా కేంద్రకమిటీని పార్టీ వ్యవస్థను తన అదుపులో ఉంచేది. [illegible] మంది సభ్యులు ఇందులో ఉన్నారు. కాని తరువాత దీని పేరు ప్రిసీడియమ్ అని మార్చినారు. [illegible] మంది పూర్తి సభ్యులు [illegible] మంది ప్రొబేషనరీ సభ్యులు ఉన్నారు. ఇది పార్టీ యంత్రాంగమును 'సమష్టి నాయకత్వంగా', [illegible].

## పి

**పిండారీలు Pindaris** వీరు దోపిడిదొంగలు. గవర్నర్ జనరల్ హేస్టింగ్స్ ప్రభువు (1813-1828) కాలంలో మధ్యఇండియా వీరు కేంద్రంగా ఏర్పరచుకొన్నారు. కరీంఖాన్, కాసల్‌ఖాన్, చీటు, షేక్‌దుల్లోలు ముఖ్యనాయకులు. ఇంగ్లిష్ సైన్యం పంపగా వారిమీద దాడి 1818 లో జరిపి, ఆ ముఠాలను హేస్టింగ్స్ అంతమొందించినాడు.వాసిల్ ఆత్మహత్యచేసు కొన్నాడు. చీటు అడవులకు పారిపోయి పులివాత పడినాడు. కరీంఖాన్‌కు జాగీర్ లభించింది.

**పితృ స్వామిక సిద్ధాంతము Patriarchal Theory** ఈ సిద్ధాంతము రాజ్యము మానవ కుటుంబాల సంఘటిత వ్యవస్థ అని, కుటుంబ పరంపరాభివృద్ధికి పురుషుడే కారకుడు, కుటుంబంలో పెద్దవాడయిన తండ్రియే నిరంకుశుడుగా అధికారం నిర్వహిస్తాడని చెబుతుంది. ఈ సిద్ధాంతాన్ని బలపరచిన వారిలో సర్ హెన్రీ మెయిన్, [illegible] అనేవారు ముఖ్యులు. కాని ఈ సిద్ధాంతం విమర్శకు లోనయింది. కుటుంబంలో సంబంధ బాంధవ్యాలు తండ్రివైపునే కాక తల్లిపరంగా సాగించడం జరిగిందని కొందరు అభిప్రాయపడినారు.

**పిల్గ్రిమేజ్ ఆఫ్ గ్రేస్ Pilgrimage of grace** ఇంగ్లండ్‌లో మత సంస్కరణోద్యమ సమయంలో ప్రొటెస్టంట్ మతావలంబికుల్లో [illegible] లో మతాలు [illegible] కాథలిక్ మతంపట్ల [illegible] ఉత్తర ప్రాంతీయ రాబర్ట్ [illegible] నాయకత్వంలో జరిగిన తిరుగుబాటుకు ఈ పేరు. [illegible] ఎనిమిదో హెన్రీ దానిని అణచివేసి [illegible] మంది నాయకులను ఉరితీయించినాడు.

## పీ

**పీష్వా Peshwa** మహారాష్ట్రుల పరిపాలనలో శివాజీకాలంలో అష్టప్రధానులనే మంత్రులలో ప్రధానమంత్రి. రాజకీయ, పాలనా వ్యవహారాలను ఛత్రపతితో సమానంగా [illegible] వ్యక్తి.

# పు

**పునరాయనము Recall** ప్రజా ప్రతినిధులు బాధ్యతారహితులై, నియోజకవర్గానికి, రాష్ట్ర లక్ష్యాలకు భిన్నంగా ప్రవర్తిస్తే, ప్రజల శ్రేయస్సును పాటుపడకపోతే, వారి అభీష్టానుసారం వ్యవహరించకపోతే, వారిని పునరాయనం ద్వారా పదవీకాలం పూర్తికాకుండానే వెనుకకు రప్పించడం జరుగుతుంది.

**పురాణాలు Puranas** భారతదేశ చరిత్రకు ఉపలభ్యమయ్యే వాఙ్మయాధారాలలో ఇవి ఒకటి. ఇవి అష్టాదశ పురాణాలు. హిందూమతంలో వేరు వేరు శాఖలనుగురించిన అంశాలనూ, సాంఘిక జీవనాన్ని తెలియజేస్తున్నాయి. పురాణాల పంచలక్షణాలు : సర్గ, ప్రతిసర్గ, వంశ, మన్వంతర, వంశాను చరిత్రలు. శైశునాగులనుంచి గుప్త రాజులవరకు ఉన్న రాజవంశావళిని కూడా పేర్కొనడమైనది.

**పురుషోత్తముడు**
చూ : పోరస్

**పులకేశి, రెండో Pulakesin II** దక్కన్‌లో పాలించిన బాదామి చాళుక్యులనే పశ్చిమ చాళుక్యులలో గొప్పరాజు. బాదామి లేదా వాతాపి ఇతని రాజధాని. ఇతనిని గురించి రవికీర్తి అనే అతడు రచించిన అయ్యావోలు (ఐహోల్) శాసనం చెబుతుంది. పులకేశి సకల దక్షిణాపథపతి. కనూజ్ రాజైన శ్రీహర్షుని నర్మదానదీతీరంలో ఓడించినాడు. తూర్పు దక్కన్ తీర భూములమీద విష్ణుకుండినులను ఓడించి వేంగిని ఆక్రమించి, తమ్ముడైన కుబ్జ విష్ణువర్ధనుని అక్కడ నిలిపినాడు. పల్లవరాజు నరసింహవర్మచేత ఓడిపోయినాడు. పులకేశి కాలముననే చీనా యాత్రికుడగు హ్యూన్ త్సాంగ్ క్రీ. శ. 640 వ సంవత్సర ప్రాంతమున దక్షిణాపథ దేశములను చూచుటకు వచ్చి పులకేశిని, అతని ప్రభుత్వమునుగూర్చి వర్ణించెను. పర్షియన్ చక్రవర్తి రెండో ఖుస్రూకు, పులకేశికి మధ్య రాయబారాలు నడిచినాయి. అజంతా మొదటి గుహలోని రెండుచిత్రాలు ఈ రాయబారాలకు సంబంధించినవే అని కొందరి అభిప్రాయము. ఒక చిత్రము పర్షియన్ రాయబారి పులకేశిని దర్శిస్తున్నట్లు ఉన్నది.

# పూ

**పూర్ లా కోడ్ Poor law code** ఇంగ్లండ్‌లో మొదటి ఎలిజబెత్‌రాణి కాలంలో పేదల శాసనాలు 1563, 1572, 1598 లలో చేసింది. వాటినన్నిటిని కలిపి 'పూర్ లా కోడ్' పేర రూపవరిచినారు. శక్తిహీనులైనవారిని పోషించడానికి, అనాథులైన పిల్లలకు వృత్తి శిక్షణ ఇవ్వడానికి, దార్ఢ్యం గలవారికి ఉద్యోగం కల్పించడానికి ఇది నిర్దేశితమయింది. మధ్య యుగంలో దానధర్మాలు నిర్వహించే పని చర్చివారు, దుర్గాధిపతులలు, ట్యూడర్‌లకాలంలో ప్రభుత్వమే బాధ్యతగా చేపట్టింది.

**పూర్ణయ్య Purnaiya** ఇతడు 1811 వరకు మైసూర్ దివాన్‌గా ఉన్నాడు. హైదరాలీ, టిప్పు సుల్తాన్‌ల పాలనలో సామర్థ్యంతో పాలించినాడు. నాలుగో మైసూరు యుద్ధానంతరం, ఆంగ్ల కంపెనీ హిందూరాజ కుటుంబానికి చెందిన కృష్ణరాజేంద్ర ఒడయార్‌ను మైసూరు సంస్థానాధిపతిగా చేసినప్పుడు కూడా పూర్ణయ్యే దివాన్.

## పె

**పెరిక్లిస్** Pericles పెరిక్లిస్ ఆధిపత్యంలో ఏథెన్స్ నగరం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినది. ఏథెన్స్ చరిత్రలో ఆ యుగము స్వర్ణ యుగము. అతడు ప్రజాస్వామ్యవాది, సామ్రాజ్య వాది, గొప్పనిర్మాత. ఎక్రొపొలిస్ వద్ద నిర్మించిన మహాసౌధాలు ఆయన సాధించిన ఘనకార్యాలలో మహోత్కృష్టమైనవి. అత్యద్భుతమైన పార్థినాన్ దేవాలయాన్ని నిర్మించింది పెరిక్లిస్.

## పో

**పోత్‌దార్** Potdar పేష్వా పాలనలో కోశాధికారి అనవచ్చు. పరగణాలోని ధన ధాన్యాగారాల మీద కాపలా ఉండటం ఇతని విధి.

**పోప్** Pope రోమ్ నగరంలో ఉన్న కాథలిక్ మత బిషప్‌ను 'పోప్' అంటారు. అంటే 'తండ్రి' అని అర్థము. మధ్యయుగ కాలం నుంచి క్రైస్తవ మతము యూరప్ అంతటా వ్యాపించి క్రైస్తవ ప్రపంచమని వ్యవహరించడ మయింది. పోప్‌ను క్రీస్తు ప్రతినిధిగా భూలోకంలో సత్కరించడంవల్ల మతాధికారు లనేకులు అతని కింద వివిధ దేశాల చర్చిలలో పనిచేసేవారు. అతని కింద కార్డినల్స్, ఆర్చిబిషప్‌లు, బిషప్‌లు, మాంక్ అనే సన్యాసులు, ప్రీస్ట్ అనే మతాచార్య వర్గము, క్రమానుగత శ్రేణిలో అతని ఆజ్ఞను పాటించి వర్తిస్తూ ఉండే వారు.

**పోరస్ (పురుషోత్తముడు)** Porus (Purushottama) గ్రీక్ చక్రవర్తి అలెగ్జాండర్ భారత దేశంమీద దండెత్తినప్పుడు జీలం నది ప్రాంతంలో క్రీ. పూ. 326 లో, ఆ ప్రాంతానికి పాలకుడైన పోరస్ (పురుషోత్తముడు) తో యుద్ధం చేసినాడు. పోరస్ ఓడిపోయినా, అతని ధైర్యసాహసాలకు మెచ్చుకొని అతని రాజ్యాన్ని అతనికి అలెగ్జాండర్ తిరిగి ఇచ్చివేసినాడు. గ్రీకులు పురుషోత్తముని 'పోరస్' అన్నారు.

## పౌ

**పౌరశాస్త్రము** Civics పౌరశాస్త్రము భూత, భవిష్యద్వర్తమానాలలో పౌరునికి సంబంధించిన స్థానిక, ప్రాదేశిక, జాతీయ, మానవీయ వ్యవహారాలన్నింటిని చర్చించే సమూహ విజ్ఞాన విభాగము. పౌరుడంటే ఎవరు? అతని లక్షణాలేవి? హక్కులేవి? బాధ్యతలేవి ? కుటుంబంలోనూ, సమాజంలోనూ, రాజ్యంలోనూ ఉండే స్థానమేది? అనే విషయాలను చర్చిస్తుంది.

**పౌర సమానత్వము** Civil equality రాజ్యంలో పౌరహక్కులు, స్వేచ్ఛలు అనుభవించడంలో పౌరులందరికీ ఒకే విధంగా, విచక్షణ లేకుండా, అవకాశమున్నప్పుడు పౌర సమానత్వమున్నదని తెలుస్తుంది.

**పౌర హక్కులు** Civil rights రాజ్యంలో వ్యక్తుల ప్రాణ, ఆస్తి సంరక్షణలకు సాంఘిక పరిస్థితులను సృష్టించేవే పౌర హక్కులు. ప్రాణ రక్షణ హక్కు, నిష్కారణ నిర్బంధంనుంచి విముక్తికి హక్కు, సమావేశ స్వాతంత్ర్యానికి హక్కు, పత్రికా స్వాతంత్ర్యానికి హక్కు, సంస్థలు నెలకొల్పుకొనే హక్కు మొదలైనవి పౌరహక్కులు.

**పౌరుని ప్రధానమైన హక్కులు** Fundamental Rights of the Citizen.
చూ : ప్రాథమిక హక్కులు

# ప

**ప్రకాశం, టంగుటూరి Prakasam, Tanguturi** (1872-1957) ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, ఆంధ్రుడు, 'ఆంధ్ర కేసరి' అని ప్రసిద్ధి కెక్కినవాడు. మద్రాస్‌లో న్యాయవాద పట్టా పొంది, ఇంగ్లండ్‌లో బారిస్టర్ పట్టం పొంది, మద్రాస్ హైకోర్టు న్యాయవాదిగా పనిచేసినాడు. 1921 లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనినాడు. స్వరాజ్య పార్టీలో మోతీలాల్ నెహ్రూ, చిత్తరంజన్ దాస్‌లతో చేరినాడు. సైమన్ కమీషన్‌కు నిరసన చూపినాడు. 1930 లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నాడు. మద్రాస్ లో 1937 లో రాజాజీ నాయకత్వాన ఏర్పడిన కాంగ్రెస్ మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా పని చేసినాడు. కొంతకాలం 'స్వరాజ్య' పత్రికను నడిపినాడు. 1946 లో మద్రాస్ ముఖ్యమంత్రిగా ఉన్నాడు. తరవాత కాంగ్రెస్ సంస్థనుంచి విడిపోయి ఆంధ్ర రాష్ట్రావతరణకు పనిచేసినాడు. 1953 లో ఆంధ్ర రాష్ట్రానికి ప్రప్రథమ ముఖ్యమంత్రి అయినాడు. అసమాన ధైర్య సాహసోపేతుడు కాబట్టి 'ఆంధ్రకేసరి' అనే పేరు అతనికి సార్థకమైనది.

**ప్రజా నిర్ణయ సేకరణ Plebiscite** రాజ్యంలో ముఖ్యమైన సమస్యలపై ప్రభుత్వము ప్రజల నిర్ణయాన్ని సేకరిస్తుంది. ఉదా॥ 1942 లో కెనడా నిర్బంధ విద్యావిధానం గురించి ప్రజానిర్ణయాన్ని సేకరించింది.

**ప్రజా ప్రాతినిధ్య శాసనము (1867) Representation of the People Act, 1867** బ్రిటన్‌లో విక్టోరియా మహారాణి కాలంలో జరిగిన రెండో పార్లమెంట్ సంస్కరణ చట్టమిది. అంతకు ముందు 1832 లో జరిగిన పార్లమెంట్ సంస్కరణ చట్టం కింది తరగతులప్రజలకు వోటు హక్కు రానందువల్ల, ఈ చట్టము జారీ అయింది. పట్టణాలలో గృహ యజమానులైన పురుషులందరికి, పట్టణాలలో సంవత్సరానికి పన్నెండు పౌన్లు ఇంటి అద్దె చెల్లించేవారికి, కౌంటీలలో సంవత్సరానికి పన్నెండు పౌన్లు మక్తా చెల్లించే గృహ యజమానులకు వోటు హక్కునిచ్చింది. చేతి వృత్తులవారికి, సన్నకారు రైతులకు ఈ చట్టము నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది వేసింది.

**ప్రజా ప్రాతినిధ్య శాసనము (1884) People's representation Act, 1884** ఇది మూడో పార్లమెంట్ సంస్కరణ చట్టము. బ్రిటన్‌లో జారీఅయినది. దీనివల్ల కొద్దిమంది మినహా అందరు గృహ యజమానులకు వోటు హక్కు వచ్చింది. మొట్టమొదటిసారిగా వ్యవసాయ కూలీలకు వోటు హక్కు వచ్చింది.

**ప్రజాభిప్రాయ సేకరణ Referendum** శాసనసభ ఒకబిల్లును చర్చించిన తరవాత ప్రజాభిప్రాయాన్ని సేకరించవచ్చు. అధిక సంఖ్యాక ప్రజలు దానిని ఆమోదిస్తే అది చట్టమవుతుంది. ఈ పద్ధతి స్విట్జర్లండ్‌లో ఉన్నది.

**ప్రజారాజ్యాలు Democratic State** ప్రజలు తమ సంక్షేమంకోసం తమను తామే పరిపాలించుకొనే పద్ధతి రాజ్యాలు. పరిపాలనాధికారము ఒక ప్రత్యేక వర్గంలోనో, ప్రత్యేకవర్గాలలోనో కాక బాలావరకు సంఘంలో ఉన్న వ్యక్తులందరిలోనూ ఉండే రాజ్య - విధానమే ప్రజారాజ్యము.

**ప్రజా సోషలిస్ట్‌పార్టీ Praja socialist party** ఇది ఒక భారతదేశపు రాజకీయపక్షము. కిసాన్ మజ్దూర్, ప్రజాపార్టీల కలయికవల్ల 1952 లో ఏర్పడింది. వ్యవసాయరంగంలో వివిధ భూసంస్కరణలు అవశ్యకాన్ని తన కార్యక్రమావళిలో ప్రకటించింది.

**ప్రజాస్వామిక వికేంద్రీకరణ Democratic Decentralisation** ప్రజాస్వామ్య ప్రభుత్వంలో రాష్ట్రాల అధికారాన్ని వికేంద్రీకరణ చేసి ప్రజాస్వామ్య వ్యవస్థను స్థానిక సంస్థల స్వపరిపాలనకు విస్తృతపరచడం దీని మూల సూత్రము. 1952 లో భారతప్రభుత్వము సామాజికాభివృద్ధి పథకాన్ని ఆరంభించినది, పరిశీలించ డానికి ఏర్పడిన బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఈ సూచన చేసింది. ఈ వికేంద్రీకరణ పంచాయతీరాజ్య సంస్థలద్వారా మూడుస్థాయులలో (జిల్లా పరిషత్తు, పంచాయతిసమితి, గ్రామపంచాయతీలు) జరుగుతుంది.

**ప్రణాళికా సంఘము Planning Commission** సర్వతోముఖాభివృద్ధి సాధించి శ్రేయోరాజ్యాన్ని స్థాపించవలసిందిగా భారతరాజ్యాంగంలోని నిర్దేశక నియమాలు ఆదేశించిన ప్రకారం భారతప్రభుత్వము 1950 మార్చిలో జాతీయ ప్రణాళికా సంఘాన్ని నెలకొల్పింది. సెప్టెంబర్ 1967 లో పరిపాలనా సంస్కరణ సంఘం సిఫారసుల ననుసరించి పునర్నిర్మితమైంది. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షుడు. ఒక ఉపాధ్యక్షుడున్నాడు. కేంద్ర ఆర్థికమంత్రి సభ్యుడు. వీరు కాక నలుగురు పూర్తికాలపు సభ్యులు ఉంటారు. దీని విధులు: దేశంలో సహజవనరుల ఖనిజ సంపద, ఆర్థికస్తోమత, అంగబలము దేశాభివృద్ధి కోసం వినియోగించే మార్గాలను పరిశీలించి, ప్రణాళిక రూపొందించడం, లక్ష్యసాధన విజయవంతం కావడానికి యంత్రాంగాన్ని నియమించడం, దీని కనువుగా ప్రభుత్వ విధానాలను మార్చడానికి సలహాలివ్వడం. ఇప్పటికి నాలుగు పంచవర్షప్రణాళికలు తయారుచేసింది. అయిదో పంచవర్షప్రణాళికను రూపొందించింది.

**ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతులు Direct Democratic Devices** ఆధునిక రాజ్యాలలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యము ఆచరణసాధ్యం కానిది. అయినా కొన్ని ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతులు వాడుకలో ఉన్నాయి. అని ప్రజానిర్ణయ సేకరణ, అభిప్రాయ నివేదన, పునరాయనము (చూ: ఈ శీర్షికలలో)

**ప్రధానమంత్రి Prime Minister** బ్రిటన్‌లో హనోవర్ వంశంరాజులు మొదటి జార్జ్, రెండో జార్జ్‌ల కాలంలో కాబినెట్ (మంత్రివర్గము) సమావేశాలను, వారికి ఆంగ్లభాష రానందువల్ల, కాబినెట్ నాయకుడు అధ్యక్షుడుగా ఉండి రాజుకు జరిగిన సమాచారం నివేదిస్తూ ఉండటం అనే పద్ధతి ఏర్పడింది. ఆ నాయకుడే ప్రధానమంత్రి. అతడు శాసనసభలో మెజారిటీ పార్టీకి చెందవలె. ఇతని అధికారాలు నిర్వచించే శాసనమేమీలేదు. పరంపరాగతమైన సంప్రదాయంవల్ల సిద్ధించినాయి.

**ప్రభుత్వము Government** రాజ్యలక్షణాలలో ప్రభుత్వ మొక ముఖ్యలక్షణము. రాజ్య ఆదేశాలను అమలుపరచడానికి రాజ్యము ప్రభుత్వాన్ని సృష్టిస్తుంది. ప్రభుత్వాధికారాలు రాజ్యాంగంలో నిర్వచించడం జరుగుతుంది. ప్రభుత్వము రాజ్యం నడిపే యంత్రాంగము. హద్దుమీరి ప్రవర్తిస్తే ప్రభుత్వాన్ని తొలగించే హక్కు రాజ్యానికి ఉంది. రాజ్యానికే సార్వభౌమాధికారము (సర్వసత్తాధికారము) ఉంది. ప్రభుత్వము ఈ అధికారాన్ని నిర్దిష్టపరిమితిలోనే నిర్వహిస్తుంది. ఏ ప్రభుత్వంలోనైనా మూడు ముఖ్యాంగాలు ఉంటాయి. కార్యనిర్వాహకవర్గము, శాసననిర్మాణ సభ, న్యాయశాఖ.

**ప్రభువుల సభ House of Lords** బ్రిటిషు పార్లమెంట్‌లో ఎగువసభ. ప్రపంచంలో ప్రాచీన విభాగము. దీని సభ్యత్వానికి పౌరసత్వం ప్రాతిపదిక. ఈ సభలో 900 కు పైగా సభ్యులు గలరు.

**ప్రస్తావన** Preamble రాజ్యాంగ వివరాలు తెలిపే ముందు, రాజ్యాంగంలో ప్రస్తావన ఉంటుంది. దానినిబట్టి రాజ్యాంగ స్వభావము, లక్ష్యము తెలుస్తుంది. భారత రాజ్యాంగంలో ప్రస్తావన ఉంది. అది భారతదేశాన్ని సర్వసత్తాక ప్రజాస్వామ్య రిపబ్లిక్ రాజ్యంగా వర్ణించింది. పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, భావస్వాతంత్ర్యము, భావప్రకటన స్వాతంత్ర్యము, మత విశ్వాసము, ఆరాధన స్వాతంత్ర్యము, హోదాలో, అవకాశాలలో సమానత్వాన్ని కలిగిస్తూ వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యాన్ని కాపాడుతూ వారి మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి దృఢనిశ్చయం ప్రకటించింది. 1949 నవంబర్ 26-వ తేదీన రాజ్యాంగ సభలో ఆమోదించడమయింది అని దీనిలో ఉన్నది.

## ప్రా

**ప్రాంత్** Prant మహారాష్ట్ర ఛత్రపతి శివాజీ పాలనలో రాష్ట్రానికి పేరు. కొందరు జిల్లాపేరు అంటారు. కేంద్రంలో ఛత్రపతివలె ప్రాంత్‌లో ముఖ్యదేశాధిపతి అధికారికి,అష్టప్రధానులనే 8మంది మంత్రులున్నారు.

**ప్రాగ్మాటిక్ శాంక్షన్** Progmatic sanction మేరియా థెరీసా (1740-1820) ఆస్ట్రియా రాణి తాను సింహాసనం హక్కు పొందడానికి తండ్రికి ఏకైకపుత్రిక కావడంవల్ల, పొందిన అనుమతి.

**ప్రాచీన శిలాయుగము** Paleolithic age (రమారమి క్రీ. పూ. 30,000 - 10,000) ఈ యుగంలో మానవుడు పశుప్రాయుడు. ఆహార సేకరణ మాత్రం తెలిసేది. గుహలలో నివసించడం, మృతకళేబరాన్ని ప్రక్కకే వదలివేయడం వంటి లక్షణాలుండేవి. అతి కఠినమైన పలుగు రాళ్లతో పనిముట్లు తయారుచేసుకొన్నారు. అవి మోటుగా ఉండేవి. అందువల్ల ఈ యుగానికి ఆ పేరు చరిత్రకారులు పెట్టినారు.

**ప్రాచ్య సమస్య** Eastern question చూ : తూర్పు యూరప్ సమస్య.

**ప్రాథమిక హక్కులు** Fundamental rights పౌరుల బహుముఖ వికాసానికి అత్యంత ప్రధానమైన హక్కులు. ప్రాథమిక హక్కులలో ముఖ్యమైనవి: ప్రాణరక్షణ - వ్యక్తి భద్రతలహక్కు, వ్యక్తిగతస్వేచ్ఛ, ప్రకటన స్వాతంత్ర్యాల హక్కు, వాక్స్వాతంత్ర్య, సంస్థా సభ్యత్వ హక్కులు, విద్యార్జనహక్కు, సమానత్వపు హక్కు, మతస్వాతంత్ర్య హక్కు, ఆస్తిహక్కు, ఒడంబడిక హక్కు, సాంఘిక ఆర్థికహక్కులు, పనిహక్కు, వీటిని అతిక్రమించడానికి శాసన సభకూ, కార్యనిర్వాహకవర్గానికీ ఏ అధికారం లేదు. ఒక వేళ అతిక్రమణ జరిగితే న్యాయస్థానాలు జోక్యం కలుగజేసుకొని ప్రాథమిక హక్కులను కాపాడవలసి ఉంది. భారతరాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు లిఖితరూపంలో ఉన్నాయి.

**ప్రాబల్య సమతౌల్యము (తుల్య ప్రాబల్యము)** Balance of Power ఏ ఒక్కదేశమూ ఇతర దేశాలమీద ఇచ్ఛను బలవంతంగా రుద్దగలిగేటంత ప్రబలంగా ఉండకుండాన్యాయమైన సమతౌల్యమే ప్రాబల్య సమతౌల్యము.

## ప్రి

**ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టము Preventive Detention Act** భారతదేశంలో ఈ చట్టంకింద నిర్బంధించబడిన వ్యక్తిని విచారణ చేయకుండా 3 నెలలకు మించి నిర్బంధించరాదు. అట్లా నిర్బంధించిన వ్యక్తిని ఒక సలహామండలిద్వారా విచారణ జరిపించవలె. ఆ బోర్డ్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలున్నవారిని నియమించవలె. ఆ బోర్డు నిర్ణయిస్తే ఆ వ్యక్తి నిర్బంధాన్ని పొడిగించవచ్చు. నిర్బంధించిన వ్యక్తికి కారణాలను, ఏ చట్టంకింద నిర్బంధంలో ఉంచింది తెలియజేయవలె.

## ప్రి

**ప్రివీ కౌన్సిల్ Privy Council** బ్రిటిష్ రాచరికము ఉద్భవించినప్పటినుంచి రాజుకు కొందరు సలహాదారులు ఉండేవారు. ఆ సలహా సంఘమే క్రమేణా ప్రివీకౌన్సిల్‌గా ఆవిర్భవించింది. నార్మన్ రాజుల కాలంనుంచి అది కింగ్స్ కౌన్సిల్, కాల్రక మేణా ప్రివీకౌన్సిల్‌గా పరిణామం పొందింది.

## ప్రొ

**ప్రొటెక్టరేట్ Protectorate** అంటే రక్షిత రాజ్యము అని అర్థము. రక్షక ప్రభుత్వమున్న రాజ్యము. ఇంగ్లండ్‌లో ఆలివర్ క్రామ్‌వెల్ అనే ప్యూరిటన్ నాయకత్వంలో, రాచరికం పోయి గణరాజ్య మేర్పడినప్పుడు, సైన్యాధిపతులు చేరి నూతన రాజ్యాంగాన్ని, 'ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ గవర్న్‌మెంట్' అనేదానిని తయారుచేసినారు. క్రామ్‌వెల్ పరిరక్షకుడుగా ఉండేటట్లు చేసినారు.

**ప్రొహిబిషన్ Prohibition** ఉన్నత న్యాయస్థానము తన కింది న్యాయస్థానానికి ఈ రిట్‌ను జారీచేస్తుంది. ఈ కింది కోర్టు నిర్ణయంవల్ల అంతకుముందున్న పరిస్థితిని యథాతథంగా ఉంచవలసిందని రిట్ ఆజ్ఞాపిస్తుంది.

## ప్లా

**ప్లాసీయుద్ధము Plassey (1757)** 1757 జూన్ 23 న జరిగిన యుద్ధము. బెంగాల్ నవాబ్ సిరాజుద్దౌలాను తొలగించడానికి రాబర్ట్ క్లైవ్ నాయకత్వంలో ఇంగ్లిష్ కంపెనీకి సిరాజ్‌తో జరిగింది. ఫలితము సిరాజుద్దౌలా ఓడి వధించబడినాడు. మీర్జాఫర్ అనే అతనిని క్లైవ్ నవాబుగాచేసి ఇంగ్లిష్ కంపెనీకి 24 పరగణాల జమీందారీ బహుమానంగా సంపాదించినాడు.

# ప్లూ

**ప్లూరల్ ఓటింగ్ Plural voting** ప్రతి వోటర్‌కు ఒక వోట్ చొప్పున మామూలుగా ప్రజాస్వామ్యదేశాలలో ఉంటుంది. అట్లా కాక వ్యక్తుల తెలివితేటల ననుసరించి, ప్రత్యేకత ననుసరించి, విద్య తదితర అర్హతలనుబట్టి వోటర్‌కు ఒకటి కంటె ఎక్కువ వోట్లనిచ్చే పద్ధతిని ప్లూరల్ వోటింగ్ అంటారు. బెల్జియమ్‌లో ఈ పద్ధతిఉన్నది. దీనిని మిల్ అనే రాజనీతి తత్త్వవేత్త సమర్థించినాడు. నైష్పత్తిక ప్రాతినిధ్యంద్వారా వీలవుతుందని అతని అభిప్రాయము. దీనినే భారిత (వెయిటెడ్) వోటింగ్ పద్ధతి అంటారు.

# ప్లే

**ప్లేటో Plato** గ్రీక్‌తత్వ వేత్తలలో ముఖ్యుడు. సోక్రటీజ్‌కు ప్రధాన శిష్యుడు. ఏథెన్స్ నగరవాసి. ఏథెన్స్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థ పతనం కావడం ప్లేటోకు బాధ కలిగించి సోక్రటీజ్‌వంటి నిస్స్వార్థపరులైన తాత్త్వికులు పాలన చేయవలెనని, అప్పుడు ఏథెన్స్ పూర్వవైభవాన్ని పొందుతుందని అతడు కలలుగన్నాడు. ఈ కలల సాధనకు అతడొక రాజ్యాంగ వ్యవస్థను 'రిపబ్లిక్' అనే గ్రంథంలో సూచించినాడు. ప్లేటో గ్రంథాలను డైలాగ్‌లు అంటారు. ఇవి అతని రాజనీతిని విశదపరుస్తాయి. ఇతర రచనలలో, స్టేట్స్‌మన్, లాస్ అనేవి ముఖ్యమైనవి. ఆరిస్టాటిల్ అతని శిష్యుడు.

# ఫా

**ఫాసిజమ్ Fascism** ఇది ఒక రాజ్యసిద్ధాంతము. మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఇటలీలో ముస్సోలినీ నాయకత్వంలో బయలుదేరిన నిరపేక్ష రాజ్యాధికార సిద్ధాంతము. ఫాసిజమ్, నాజీజమ్ అనే రెండుసిద్ధాంతాలు రెండవ ప్రపంచ యుద్ధానికి కారణమయ్యాయి. రాజ్యము ప్రధానము. వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యము రాజ్యానికి అంకితమవుతాయి. రాజ్యాశయాలూ రాజ్యాధికారాలూ అన్నిటికంటె అత్యున్నతమైనవి. మానవ జీవితానికి రాజ్యాధికారమే పరమావధి.

**ఫాహియాన్ Fahien** బుద్ధుని జన్మభూమి అయిన భారతదేశాన్ని సందర్శించడానికి వచ్చిన చైనా యాత్రికులలో ఫాహియాన్ ఒకడు (400-411). బౌద్ధ గ్రంథాలను సేకరించడానికి, గుప్త రాజుల కాలంలో వచ్చినాడు. 11 సంవత్సరాలు భారతదేశంలో గడిపి తామ్రలిప్తి దగ్గర ఓడనెక్కి సముద్రమార్గాన స్వదేశం చేరుకొన్నాడు. ఇతని వ్రాతల మూలకంగా ఆ నాటి గుప్త సామ్రాజ్య స్థితిగతులు తెలుస్తాయి.

## ఫి

**ఫిజియో క్రాట్స్ Physiocrats** ఫ్రెంచ్ ఆర్థిక శాస్త్రజ్ఞులలో 17, 18 శతాబ్దాలలో ప్రసిద్ధులైన ఒకవర్గంవారు, ముఖ్యులు ఫ్రాన్స్వా కెనే, మార్క్విస్ డి గూర్నెలు, పరిశ్రమలమీద, వాణిజ్యంమీద ప్రభుత్వము నిర్బంధాలు విధించరాదని, వాణిజ్యము పోటీద్వారానే లాభదాయకమని, స్వేచ్ఛా వ్యాపారవిధానం అనుసరించవలెనని, అంతర్జాతీయ వ్యాపార విధానము అవలంబించవలెననివీరి వాదము.

## ఫె

**ఫెరిష్టా Ferishta** (1570-1612) బిజాపూర్ సుల్తాన్ రెండో ఇబ్రహీమ్ ఆడిల్‌షా పోషణ పొందిన పర్షియన్ చరిత్రకారుడు. తారీఖి ఫెరిష్టా అనే గ్రంథాన్ని వ్రాసినాడు.

## ఫే

**ఫేబియనిజమ్ Fabianism** సామ్యవాదంలో ఒకరకం వాదము. దీని ముఖ్యోద్దేశము సామ్యవాదాన్ని బ్రిటన్‌లో ప్రచారంచేస్తూ స్థానిక ప్రభుత్వాలచేత సామ్యవాద సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టించడమే. దీనికి ఫేబియన్ సొసైటీ అనేది 1884లో స్థాపితమైంది. ప్రాచీన రోమ్ చరిత్రలో ఫేబియన్ కంక్టేటర్ అనే సేనాని తరుణం చూసి తన వ్యూహాలను ఆచరణలో పెట్టినట్లుగా, సామ్యవాద సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టవలెనని, సొసైటీకి ఆ పేరు పెట్టినారు. ఇందులో ప్రముఖనాయకులు సిడ్నీవెబ్, జార్జ్‌బెర్నార్డ్‌షా, సిడ్నీఆలివర్, గ్రాహమ్‌వాలెస్, మిసెస్ బిసెంట్, హెడ్‌లామ్, పీస్ ఇత్యాదులు.

## ఫ్రె

**ఫ్రెంచ్ విప్లవము French Revolution** ఫ్రాన్స్‌లో 1789-1815 లో జరిగిన రాజకీయ విప్లవము. దాదాపు రెండు శతాబ్దాలనుంచి రాజుల నిరంకుశపాలనలో అణగతొక్కి ఉంచిన సామాన్య ప్రజలుచేసిన దారుణమైన తిరుగుబాటు. స్వేచ్ఛ, సర్వ సమానత్వము, సౌభ్రాతృత్వము, అనే వాటిని ప్రాతిపదికగా నిరంకుశాధికారానికి స్వస్తిచెప్పి, ప్రపంచచరిత్రలో నూతనశకాన్ని ప్రారంభించింది.

## ఫ్లో

**ఫ్లోర్ క్రాసింగ్ Floor crossing** రాజకీయ పక్షాలలో పార్టీ ఫిరాయింపు విధాలలో ఒకటి. శాసనసభలో ప్రతిపక్షసభ్యులు ప్రభుత్వపక్షంలో చేరటం. దీనిని ఫ్లోర్ క్రాసింగ్ అంటారు.

# బ

**బడితెపక్రవిధానము Big stick policy** అమెరికా అధ్యక్షుడు థియోడోర్ రూజ్‌వెల్ట్ (1901-9), అమెరికా విదేశవిధానం వివరిస్తూ "సునిశితంగా మాట్లాడుతూనే బడితెక్రను చేత పట్టుకొంటే కాని'' విదేశాలతో వేగటం కష్టమని చెప్పినాడు. కేవలం చెప్పడమే కాక, సైన్యాన్ని, నౌకాదళాన్ని పటిష్ఠం గావించి ఎప్పుడూ సర్వ సన్నద్ధంగా ఉంచేవాడు.

**బలప్రయోగ సిద్ధాంతము Force theory** రాజ్యావతరణ బలప్రయోగంద్వారా జరిగిందని ఈ సిద్ధాంతం తెలుపుతున్నది. ఆదిమానవ సమాజంలో అంతఃకలహాలు ఎక్కువగా ఉండేవనీ, ఒక తెగవాళ్ళు మరొక తెగమీద యుద్ధంచేసి ఓడించి వారి ఆస్తిపాస్తులను ఆక్రమించినారని, తరవాత తెగలు జాతులుగాను, రాజ్యంగాను మారినాయని చెబుతుంది. మధ్యయుగంలోనూ, వ్యక్తి శ్రేయోవాద పరంగానూ కూడా రాజ్యము బలం ద్వారా అవతరించిందని ఉన్నది. సామ్యవాదులు కూడా ఈ సిద్ధాంతంతో ఏకీభవించినారు. రాజ్యానికి, రాజ్య సుస్థిరతకు బలప్రయోగము ముఖ్యరులు మైనదని వాదన.

**బలి Bali** మౌర్యచక్రవర్తుల కాలంలో రాజ్యానికి గ్రామాలలో వసూలుచేస్తుండిన 'భాగము'. 'బలి' అనే పన్నులవల్ల ఎక్కువ ఆదాయం వస్తుండేది. 'బలి' అంటే బహుళ భూములను వ్యవసాయానికి వాడుకోవడానికి ఇచ్చినందుకు వ్యవసాయదా చక్రవర్తికి చెల్లించే పన్ను.

**బహమనీ రాజ్యము Bahmani kingdom** మహమ్మద్ - బిన్ - తుఘ్లక్ అవసానకాలంలో దక్కన్‌లో గుల్బర్గా రాజధానిగా ఏర్పడిన స్వతంత్రరాజ్యము. హసన్‌గంగు బహమనీ అనే అతడు 1347 లో స్థాపించినాడు. ఇతనినే ఒకటో అల్లాఉద్దీన్ బహమన్‌షా అంటారు. ఇతని రాజ్యము ఉత్తరాన పెన్గంగా నుంచి దక్షిణాన కృష్ణా నదివరకూ, తూర్పున భువనగిరినుంచి పశ్చిమాన గోవాతో సహా సముద్రతీరంవరకూ ఉండేది. వీరిలో చెప్పుకోదగిన సుల్తాన్‌లు ఫిరోజ్‌షా (1397-1422), మూడో మహమద్‌షా (1463-82). మూడో మహమ్మద్‌షా ముఖ్యమంత్రి మహమ్మద్ గవాన్. పరిపాలనాదక్షుడు. విజయనగర రాజులతో బహమనీరాజులు రాయచూరు అంతర్వేదికోసం యుద్ధాలు చేసినారు. చివరికి 1518 నాటికి బహమనీరాజ్యము చీలిపోయి, బిదర్, బెరార్, అహమ్మద్‌నగర్, బిజాపూర్, గోల్కొండ అనే స్వతంత్రరాజ్యా లేర్పడినాయి.

**బహిరంగ దౌత్యనీతి Open diplomacy** అంతర్జాతీయ సంబంధాలలో బహిరంగంగా నిర్ణయించిన బహిరంగ లిఖిత ఒడంబడికలమీద ఆధారపడినదే బహిరంగ దౌత్యనీతి.

**బహిరంగ వోటింగ్ Public voting** వోటింగ్ రహస్యంగా కాక బహిరంగంగా జరగవలెననే మిల్ భావన. కొన్ని ప్రత్యేక సమయాలలో మినహాయించి సాధారణంగా వోటింగ్ బహిరంగంగా జగగవలెనన్నది.

**బహుత్వ వాదము Pluralism** రాజ్యాధిపత్యమే సార్వభౌమత్వము అనే సిద్ధాంతాన్ని వ్యతిరేకించే వాదము. దీనికి బహుత్వ సిద్ధాంతమని కూడా పేరు. ఆస్టిన్ సిద్ధాంతం ప్రకారం రాజ్యాధికారము అంతులేనిది, అప్రతిహతమైనది అనేదానిని ఖండిస్తుంది. రాజ్యమేకాక సమాజంలో సమూహాలు, ఇతర సంఘాలున్నాయని, అవి కూడా వ్యక్తి వికాసానికి ప్రాముఖ్యం కావడంచేత, రాజ్యము సమాజంలో ఒకటే అని, రాజ్యాధికారం వీలైనంతవరకు పరిమితం చేయవలెననే వాదము. గైర్కీ, మేట్‌లాండ్, దర్క్‌హీమ్, లాస్కీ,

కోల్, మైక్రైవర్, లింద్స్ మొదలైనవారు ఈ వాదాన్ని బలపరిచినవారిలో ముఖ్యులు.

**బహుపాలకవర్గము బహుళ కార్యనిర్వాహక వర్గము Plural executive** కార్యనిర్వాహక వర్గ రకాలలో ఇది ఒకటి. ఇందులోని సభ్యులను శాసనసభ ఎన్నుకొంటుంది. వీరు అధిక రాజకీయపక్షానికి చెంది ఉండనవసరంలేదు. ఏ రాజకీయపక్షానికి చెందకపోవచ్చు. ఆ పదవులు వంతుల వారీగా నిర్వహిస్తారు. 'ప్రధానమంత్రి' అనేవారు లేరు. దీనినే సమబాధ్యత కార్యనిర్వాహకవర్గము (కొలీజియేట్ ఎగ్జిక్యూటివ్) అంటారు. శాసనసభ విశ్వాసంమీద వీరి పదవీకాలం ఆధారపడిఉండదు. శాసనసభ సమావేశాలలో పాల్గొనవచ్చు. కాని సమష్టిబాధ్యత ఉండదు.

# బా

**బాక్సర్ విప్లవము Boxer Rebellion** ఇరవయ్యో శతాబ్దారంభంనాటికి చైనాదేశము సామ్రాజ్యవాదుల వంచనకు గురిఅయి, క్రైస్తవ మత బోధకులకు స్థానం ఏర్పడి ఉన్న కారణాన, ఈ దుస్థితినుంచి చైనాను కాపాడటానికి చైనీయులలో రహస్యసంఘాలు ఏర్పడినాయి. ఈ సభ్యులు శరీర వ్యాయామాన్ని, ముఖ్యంగా మల్లయుద్ధాన్ని (బాక్సింగ్) అధికంగా అభ్యసించినందువల్ల వారిని బాక్సర్లన్నారు. రాజబంధువులు, రాష్ట్రపాలకులకు, చివరకు రాజమాత సానుభూతి చూపించె. 1900 నాటికి ఆకస్మాత్తుగా క్రైస్తవమత బోధకులమీదా, ఇతర విదేశీయులమీదా పడి హత్యలు చేయసాగినారు. రేవు పట్టణాలను మూసివేసినారు. విదేశీ రాయబారుల గృహాలను ముట్టడించినారు. చివరకు అమెరికా ఆధ్వర్యంలో ఏర్పడిన అంతర్జాతీయ విమోచన సైన్యసహాయంతో బాక్సర్ విప్లవాన్ని అంతమొందించడమయింది.

**బాధ్యతలు Duties** పౌరునికి రాజ్యంలో హక్కులతోబాటు బాధ్యతలు కూడా ఉన్నాయి. ప్రతిహక్కుకూ రెండువిధాల బాధ్యతలుఉంటాయి: ఒకటి హక్కుదారుడు తన హక్కులను వినియోగించుకోవలసిన బాధ్యత, రెండోది ఒకహక్కుకు సంబంధించిన సంస్థకో, వ్యక్తికో ఎవరికైతే ఆ హక్కు ఉన్నదో వారి హక్కును పాటించవలసిన బాధ్యత ఉంటుంది. ప్రభుత్వానికి విధేయుడై ఉండటం, శాసనాలను విధేయతతో పాటించడం, అవసరమైతే సైన్యంలో చేరడం, పన్నులు చెల్లించడం, న్యాయపాలనలో ప్రభుత్వానికి సాయపడటం, మొదలైనవి పౌరుని బాధ్యతలు.

**బానిసత్వ విమోచన శాసనము Edict of Emancipation** రష్యాలో భూస్వామిక కుటుంబాలు సేద్యబానిసలను తమనే అంటిపెట్టుకొని ఉండేటట్లు, తమ అనుమతిలేనిదే విడిచిపోవడానికి వీలులేనట్లు పద్ధతి ఉండేది. 1861 లో అప్పటి రష్యా చక్రవర్తి జార్ రెండో అలెగ్జాండర్ బానిసత్వ విమోచన శాసనము ప్రకటించి, బానిసత్వ నిర్మూలన గావించినాడు. అందుకే అతనికి 'జార్ ది లిబరేటర్' (విముక్తి నిచ్చిన జార్) గౌరవపదం దక్కింది.

**బానిసవంశము Slave dynasty** భారతదేశంలో 1206లో ఢిల్లీలో స్థాపితమయిన మహమ్మదీయ వంశము. స్థాపకుడు, సుల్తాన్ కుతుబుద్దీన్ ఐబక్ మొదట మహమ్మద్ ఘోరీ బానిస. ఇతని తరవాత వంశానుగతంగా పాలకులు ఉన్నా, సమర్థులయిన రాజులు కూడా బానిసలు కావడం చేత, సామాన్యంగా ఈ రాజులను బానిస వంశ రాజు లంటారు.

**బాబర్ Babar** (1523-30) మొఘలాయి

సామ్రాజ్య స్థాపకుడు. అసలు పేరు జహీరుద్దీన్ మహమ్మద్. తైమూర్, చెంఘిజ్‌ఖాన్‌ల సంతతి వాడు. మధ్యఆసియాలోని 'ఫర్గానా' అనే ప్రాంతంనుంచి వచ్చి, కాబూల్ నాక్రమించి లోడీ సుల్తాన్‌ల కాలంలో భారతదేశంమీద దండెత్తిన వాడు. 1526 లో మొదటి పానిపట్టు యుద్ధంలో ఢిల్లీ సుల్తాన్ ఇబ్రహీమ్‌లోడీని ఓడించి ఢిల్లీ నాక్రమించినాడు. రాజపుత్రులను సిక్రీ (కణ్వాహా) యుద్ధంలోను, ఆఫ్ఘన్ నాయకులను గోగ్రాయుద్ధం లోను ఓడించి 1530 నాటికి సింహాసనం సుస్థిరం చేసుకొన్నాడు. ఇతడు స్థాపించిన రాజ్యము అక్బర్‌కాలంనుంచి మహా సామ్రాజ్యమైనది. తన స్వీయచరిత్రను టర్కీభాషలో వ్రాసినాడు.

**బాల్బన్** Balban భారతదేశంలో బానిసవంశపు సుల్తానులందరిలోను సమర్థుడు. ప్రజలను హింసిస్తున్న కొండజాతివారిని కఠినంగా అణచివేసి, ఛహల్‌గనీ అనే 40 మంది బానిస ప్రముఖుల కూటమి నణచి, వాయవ్యప్రాంతాన మంగోలుల దాడులను తిప్పికొట్టి, రాష్ట్ర గవర్నర్లను అదుపులోనుంచి, సుల్తాన్‌ల ప్రతిష్ఠను ఇనుమడింప జేసినాడు. ఇతని తరవాత ఈ వంశం బలహీన మయి ఖిల్జీవంశము అధికారములోకి వచ్చింది.

## బి

**బిసెంట్, అని** Besant Anne ఈమె దివ్యజ్ఞాన సమాజ నాయకురాలు. ఐర్లండ్‌కు చెందినది. 1916 లో భారతదేశంలో స్వయంపరిపాలనోద్యమాన్ని (హోమ్‌రూల్) ఆరంభించింది. బాలగంగాధరతిలక్‌తోబాటు అఖిలభారత స్వదేశపరిపాలన సమితిని స్థాపించింది.

**బిస్మార్క్, ఆటోవాన్** Bismarck Ottovan (1815-1898) 19వ శతాబ్ది రెండో అర్ధభాగంలో జర్మన్ ఏకీకరణ సాధించిన రాజకీయవేత్త. ప్రష్యా రాజ్యం చాన్స్‌లర్‌గా ఉండి, రాజకీయ సమస్యలు సిద్ధాంతాల వల్లగానీ, శాసనసభ రాద్ధాంతాలవల్లగానీ పరిష్కారంకావని, కత్తిని ఉపయోగించి, రక్తపాతం చేయడానికి సిద్ధమైతేనే (Blood and iron,) అంటే దండోపాయము ఉపయోగిస్తేనే కాని పరిష్కారం జరగదని చెప్పినాడు. ఏకీకరణ అనంతరం కొత్త జర్మన్ సామ్రాజ్యానికి సారథ్యం వహించి, రెండు దశాబ్దాల కాలం జర్మనీ భవితవ్యాన్ని తీర్చి దిద్ది అగ్రరాజ్యంగా చేసినాడు.

## బీ

**బీదల శాసనము** Poor law ఇంగ్లండ్‌లో మొదటి ఎలిజబెత్‌రాణికాలంలో పార్లమెంట్‌చేసిన శాసనము. ధరవరలనుబట్టి కనీస వేతనాలను ఏర్పాటుచేసింది. పేదలకు, వృద్ధులకు, వ్యాధిగ్రస్తులకు సౌకర్యాలు కలగచేసింది.

## బు

**బుద్ధుడు** Buddha గౌతముడను రాకుమారుడు సత్యమును తెలిసికోవడంవల్ల బుద్ధుడై బౌద్ధమతమును ఉపదేశించెను. క్రీ. పూ. ౫౬౩ వ సంవత్సరమునకు పూర్వము కపిలవస్తు నగరాన్ని ఏలిన శుద్ధోదనుని కుమారుడు. ప్రపంచములో బాధలన్నీ స్వార్థమువలన కలుగుచున్నవని, అహింసే పరమ

ధర్మమని బుద్ధుడు బోధించెను. ఈయనను అనుసరించేవారు బౌద్ధులు.

**బుషిదో** Bushido 12 వ శతాబ్దంలో జపాన్ సైనిక పరిపాలన ఉండటంవల్ల, సైనికవర్గానికి ఉద్దేశించిన నియమావళి 'బుషిదో'. ప్రతి సాంఘిక కార్యకలాపంలోనూ సైనిక విధులేమిటో నియమించింది. సంప్రదాయంగా మన్నించే ఆత్మహత్యకు సంబంధించిన కర్మకాండను గురించి నియమాలున్నాయి.

# బృ

**బృహత్ఫలాయనులు** Brihatphalayanas వీరు సాతవాహన సామ్రాజ్యం క్షీణించిన తరవాత, ఇక్ష్వాకుల పతనం ఫలితంగా కృష్ణామండల ప్రాంతంలో స్వతంత్రులైన వంశస్థులు. కొండముది తామ్రశాసనము వీరినిగురించి చెబుతుంది. జయవర్మ అనే రాజు 'గూడూరాహారాన్ని' పాలించాడని, మహేశ్వరభక్తుడని తెలుస్తుంది.

# బె

**బెంథామ్ జెరిమి** Bentham Jeremy రాజనీతి తత్త్వవేత్త. 18 వ శతాబ్దంలో ఇంగ్లండ్‌లో ఉపయోగితావాదము (యుటిలిటేరియనిజమ్) ప్రతిపాదించినవారిలో ముఖ్యుడు (చూ : ఉపయోగితావాదము). ఇతని సిద్ధాంతాలు సంస్కరణలమీద అత్యంత ప్రభావం చూపినాయి.

**బెనర్జీ డబ్ల్యు. సి.** Benerjee W. C. (1844–1906) భారతజాతీయ కాంగ్రెస్ ప్రథమ అధ్యక్షుడు. ఇతడు తన కుటుంబాన్ని ఆంగ్లీకరణ చేసినాడు. తనపేరు బొనర్జీ అని, తన కుమారునికి ఆంగ్లకవి షెల్లీ అని పేరు పెట్టుకొన్నాడు. ఇంగ్లండ్‌లో 1902లో స్థిరనివాసస్థుడై తన జీవితాంతంవరకు కాంగ్రెస్‌కు సేవచేసినాడు.

**బెనర్జీ సురేంద్రనాథ్** Banerjee surendranath (1848–1925) భారతజాతీయ కాంగ్రెస్ నాయకులలో ప్రముఖుడు. బ్రిటిష్ పాలకులకు సింహస్వప్నంగా ఉండేవాడు. దేశహిత కార్యక్రమాలను కొనసాగించడానికి ఆనందమోహన్ బోస్ వంటి సహచరులతో కలిసి 1876 లో "ఇండియన్ అసోసియేషన్"ను స్థాపించినాడు. 1905 లో బెంగాల్ విభజనను తీవ్రంగా ఖండించినాడు. 'ది ట్రంపెట్ వోయిస్ ఆఫ్ ఇండియా' అనేపేరు ఇతనికి వచ్చింది.

# బే

**బేర్‌బోన్స్ పార్లమెంట్** Barebon's Parliament బ్రిటన్‌లో ఆలివర్ క్రామ్‌వెల్ పాలనలో రంప్ పార్లమెంట్ రద్దయిన తరువాత ఏర్పడిన పార్లమెంట్ (1657). దీనిలోని ఒక సభ్యునిపేరు 'బేర్‌బోన్'. అందువల్ల దానికాపేరు వచ్చింది. కొద్దికాలంలో అది విపరీతమైన పనులు తలపెట్టేసరికి దానిని రద్దుచేయడమయింది.

# బో

**బోడిన్. జీన్ Bodin Jean** జీన్ బోడిన్ ఫ్రాన్స్‌లో 16 వ శతాబ్దంలో రాజనీతి తత్వవేత్తగా పేరుగన్నవాడు. సార్వభౌమాధికార సిద్ధాంతాన్ని మొట్టమొదటగా నిర్దిష్టంగా వివరించిన ఘనత ఇతనికే చెందుతుంది. 'డి రిపబ్లికా' అనే గ్రంథంలో ఇతడు సార్వభౌమాధికారమంటే 'పౌరులమీద, పాలితులమీద, శాసన నిర్బంధం లేని సర్వాధికారము' అని నిర్వచించినాడు. సార్వభౌమాధికారాన్ని నిశితదృష్టిలో పరిశీలించి దాని స్వభావలక్షణాలను వివరించినాడు.

**బోయర్‌లు Boers** వీరు దక్షిణాఫ్రికాలో కేప్ కాలనీ వలసలో స్థిరపడిన డచ్ వ్యవసాయదారులు. బ్రిటిష్‌వారు ఆ వలసను ఆక్రమించి, 1833 లో బానిసత్వ నిర్మూలన గావించడంచేత, బోయర్‌లకు దుఃఖహేతువైంది. యుద్ధాలు జరిగినాయి. అవే బోయర్ యుద్ధాలు. బ్రిటిష్‌వారు చివరికి వారిని ఓడించినారు.

**బోస్, సుభాష్‌చంద్ర Subhash Chandra Bose** (1897-1945) భారతజాతీయకాంగ్రెస్‌లో 1921 లో చేరిన రాజకీయవేత్త. కలకత్తా కార్పొరేషన్ ముఖ్యాధికారిగా 1924 లో పనిచేసినాడు. 1938 లో కాంగ్రెస్ అధ్యక్షుడు. గాంధీతో భేదాభిప్రాయాలు వచ్చి, 1939 లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసినాడు. ఫార్వర్డ్‌బ్లాక్ అనే రాజకీయపార్టీని స్థాపించినాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో తన స్వరాష్ట్రం బెంగాలునుంచి [illegible] చేసినాడు. తరవాత ఆజాద్ హింద్ ఫౌజ్ తయారుచేసి స్వాతంత్ర్యయుద్ధము బ్రిటిష్ ప్రభుత్వంమీద బర్మావైపునుంచి ప్రకటించినాడు. 'జై హింద్' అనే నినాద మతడు ప్రవేశపెట్టినదే. చివరికి 1945 లో విమాన ప్రమాదంలో మరణించినాడు.

**బోస్టన్ తేనీటివిందు Boston tea party** ఉత్తర అమెరికా వలసలకు బ్రిటిష్ ప్రభుత్వము 1773 లో తూర్పుఇండియా కంపెనీ గుత్తాధికారంతో తేయాకు దిగుమతిచేస్తున్నప్పుడు పన్ను విధించగా వలసలోని దేశ భక్తులు బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎట్లాంటి హక్కులేదన్నారు. దానికి నిరసనగా, తీవ్రవాదులు కొందరు బోస్టన్‌రేవులో ఓడలోని తేయాకు దింపి, బ్రిటిష్ అధికారుల కళ్ల ముందే సముద్రంలోకి నెట్టివేసినారు. ఈ సంఘటననే 'బోస్టన్ తేనీటివిందు' (బోస్టన్ టీ పార్టీ) అని చరిత్రపుటలలో కెక్కింది.

**బోస్టన్ హత్యాకాండ Bostan Massaere** అమెరికా వలసప్రజలు బ్రిటిష్ సరుకులను దిగుమతి చేసుకోరాదని, వలసవర్తకులు దొంగచాటుగా ఇతరదేశాలనుంచి దిగుమతి చేసుకొంటున్నప్పుడు "స్వేచ్ఛాపుత్రులు" అనుకొన్నవారిమీద 1770 మార్చి 5 వ తేదీన బ్రిటిష్ సైనికులు కాల్పులు జరిపినందువల్ల నలుగురైదుగురు వలస ప్రజలు మరణించినారు. ఈ ఉదంతము బోస్టన్ హత్యాకాండ (Bostan Massaere) అనే పేరుతో చరిత్రపుటలలోకి ఎక్కింది.

## బౌ

**బౌద్ధమతము Buddhism** బౌద్ధమత స్థాపకుడు గౌతమబుద్ధుడు (క్రీ. పూ. ౬ వ శతాబ్దము). ఉపనిషత్తుల తాత్త్విక ఆలోచనాపరంపరలను, పరిశోధనలను సమన్వయపరచి, ఆముష్మిక సుఖాలు అందరికీ అందుబాటులో ఉండేటట్లు చేయవలెనని కృషిచేసిన ఫలితము బౌద్ధమతము. దాని సిద్ధాంతాలు: తృష్ణ దుఃఖానికి మూలము. తృష్ణను అణచివేస్తే దుఃఖవిముక్తి కలుగుతుంది. అందుకు అష్టాంగమార్గాలను పాటించవలె. అవి – సమ్యక్ వాక్కు, సమ్యక్ క్రియ, సమ్యక్ జీవనము, సమ్యక్ శ్రమ, సమ్యక్ ఆలోచన, సమ్యక్ ధ్యానము, సమ్యక్ నిశ్చయము, సమ్యక్ దృష్టి.

## బ్రా

**బ్రాహ్మీ లిపి Brahmi script** ప్రాచీనులకు తెలిసిన రకరకాల లిపులలో బ్రాహ్మీ లిపి ఒకటి. అశోకుని శాసనాలలో చాలావాటిలో వాడిన లిపి. ఇది ఎడమనుంచి కుడికి వ్రాసేది. క్రీ. శ. 4 వ శతాబ్దంనుంచి బ్రాహ్మీలిపి ఉత్తరదేశంలో నాగరలిపిగాను, దక్కన్‌లో తెలుగు, కన్నడ లిపిగాను రూపొందింది. దాని ఉత్పత్తి స్వదేశీయమా, విదేశీయమా ఇంకా తేలలేదు.

## బ్రౌ

**బ్రౌన్, ఛార్లెస్ ఫిలిప్ Brown Charles Philip** (1798–1884) సి. పి. బ్రౌన్ భారత సివిల్ సర్వీస్ ఉద్యోగి. కంపెనీ పాలనలో కడపలోనూ, తదితర మద్రాస్ రాజధాని ప్రాంతాలలో రెవిన్యూ, న్యాయశాఖలలో పనిచేసి తెలుగులో అత్యంత పాండిత్యం సంపాదించిన పాశ్చాత్య ప్రముఖులలో ఒకడు. తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవచేసినాడు. అతని గొప్ప పనులలో ఒకటి అతడు రచించిన 'తెలుగు – ఇంగ్లీష్', 'ఇంగ్లీష్–తెలుగు' నిఘంటువులు. వేమన పద్యాలను ఆంగ్లంలోకి అనువదించినాడు.

## భ

**భక్తి ఉద్యమము Bhakti movement** ఇస్లామ్ మత ప్రభావము భారతదేశ సంస్కృతి మీద చూపిన ఫలితంగా, హిందువులలో మార్పు వచ్చి, దేశంలో భక్తి ఉద్యమానికి దారితీసింది. వివిధమతాలు, భగవంతుని చేరడానికి వివిధమార్గాలనీ, బాహ్యాడంబరాలు అనవసరమని, వర్ణ, కుల భేదాల విచక్షణలేకుండా అందరూ అర్హులని, భక్తే – ప్రధానమని మహనీయులు కొందరు బోధించినారు. రామానుజాచార్యులు, నామదేవుడు, రామానందుడు, కబీర్, నానక్, వల్లభాచార్యులు, చైతన్యుడు మొదలైనవారు వీరిలో ముఖ్యులు.

# భా

**భారత కమ్యూనిస్ట్‌పార్టీ Communist party of India** ప్రముఖ భారతదేశపు రాజకీయ పక్షం. కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు ఆధారంగా చేసుకున్న వామపక్షము 1964 లో రెండుగా చీలిపోయినది. 1967 తర్వాత చీలికల్లో చీలికలు కలిగాయి. పార్లమెంటరీ పద్ధతులమీద కొన్ని చీలికలకు నమ్మకం ఉన్నది. మరికొన్ని శాఖలకు లేదు.

**భారతజాతీయ కాంగ్రెస్ Indian National congress** 1885 డిసెంబర్ 28 వ తేదీన భారతదేశ వివిధ ప్రాంతాలలోని రాజకీయ సంస్థల ప్రతినిధులు, కొందరు రాజకీయ ప్రతినిధులు, విద్యావేత్తలు, బొంబాయిలో ప్రథమ భారతజాతీయ కాంగ్రెస్‌ను సమావేశపరిచినారు. ఏటేటా సమావేశమవుతూ, పరిపాలనా విధానం లోని లోపాలను విమర్శించడం, వాటిని తొలగించడానికి మార్గాలను సూచించడం పరిపాటిఅయింది. క్రమేపి భారతదేశాన్నంతా ఏకంచేసి స్వాతంత్ర్యం సంపాదించడానికి ఆయుధమయింది. ప్రధాని ఇందిరాగాంధి హయాములో కాంగ్రెస్‌లో చీలికలు వచ్చి వ్యవస్థా కాంగ్రెస్, అధికార కాంగ్రెస్ అని రెండువర్గాలుగా విడిపోయింది.

**భారతదేశము India** భారతదేశము అనేపేరు భరతుడనే రాజు పాలించినందువల్ల వచ్చిందని ప్రతీతి. భరతుడు శకుంతలా దుష్యంతుల పుత్రుడు. భరతుడు ప్రసిద్ధుడైన చక్రవర్తి కాదు. ఇతడు భరతులు అనే తెగకు చెందినవాడు. వీరు ఈ దేశానికి వచ్చిన సుప్రసిద్ధ ఆర్యతెగలలో ప్రథమ లని ప్రతీతి.

**భారత రాజ్య కార్యదర్శి Secretary of State for India** 1858 నుంచి 1947 వరకు బ్రిటిష్ మంత్రివర్గంలో సభ్యుడు. భారతరాజ్య కార్యదర్శి భారతదేశ వ్యవహారాల కార్యదర్శిగా వ్యవహరించి నాడు.

**భారతరాజ్యాంగము Indian Constitution** పరాధీనమైన భారతదేశము 1947 సంవత్సరానికి ముందు బ్రిటిష్ పార్లమెంట్ రూపొందించిన చట్టాల ప్రకారం జరిగిన పాలనకు లోనైనది. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని ప్రజాప్రతినిధులతో కూడిన రాజ్యాంగ పరిషత్తు 1946 నుంచి 1949 వరకు కృషిచేసి రూపొందించింది. ప్రపంచ రాజ్యాలలో కెల్లా పెద్దది. భారతరాజ్యాలను, భారతదేశాన్ని సర్వసత్తాక ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా నిర్మించింది.

**భారత సోషలిస్ట్‌పార్టీలు** భారత జాతీయ కాంగ్రెస్‌నుంచి విడిపోయి సోషలిస్ట్‌పార్టీని జయప్రకాశ్ నారాయణ్, రామ్‌మనోహర్ లోహియా, అశోక్ మెహతా, ఆచార్య నరేంద్రదేవ్, అచ్యుత్ పట్వర్ధన్, అరుణా అసఫ్ అలీ మొదలైనవారు స్థాపించినారు. తరవాత చీలికలు వచ్చి అనేక పార్టీలుగా అయింది : ప్రజాసోషలిస్ట్; సంయుక్త సోషలిస్ట్; కిసాన్ మజ్దూర్. సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానత్వాలను తొలగించడం ఈ పార్టీ ధ్యేయము. సామ్యవాద సమాజాన్ని ప్రజాస్వామ్య పద్ధతులద్వారా సాధించవలె. పరిశ్రమలను జాతీయంచేసి, ఉత్పత్తిని పెంచి, కార్మికులకు యాజమాన్యంలో భాగస్వామ్యమిచ్చి, భూస్వామ్య వ్యవస్థను రద్దుచేసి భూ సంస్కరణలను అమలు చేయవలె. విదేశ వ్యవహారాలలో తటస్థ విధానాన్ని అవలంబించి ఐక్యరాజ్యసమితిద్వారా ప్రపంచశాంతికి కృషిచేసి, ఇరుగుపొరుగు రాజ్యాలతో స్నేహసంబంధాలు పెంపొందించుకోవలె.

## భూ

**భూఖండ విధానము Continental system** ఫ్రెంచి విప్లవసమయంలో 1807నాటికి నెపోలియన్ బోనపార్టీ చక్రవర్తి అయి యూరప్ రాజ్యాలన్నీ టినీ తన చెప్పుచేతలలో ఉంచుకొన్నాడు. కాని ఇంగ్లండ్ లొంగలేదు. ఇంగ్లండ్ వాణిజ్యంమీద దెబ్బకొట్టడానికి బ్రిటిష్‌దీవులు ముట్టడిలో ఉన్నాయని, ఇంగ్లిష్ సరుకులు సరఫరా చేసే నౌక ఏదైనా ఫ్రెంచ్ రేవుపట్టణాలలోగాని, మిత్ర రాజ్యాల రేవుపట్టణాలలోగాని ఆగకూడదని, దిగ్బంధన ప్రకటించినాడు. దీనికే భూఖండ విధానమని పేరు. చివరికిది జయప్రదం కాలేదు.

**భూర్జపత్రము Bhurjapatra** పూర్వకాలంలో దీనిమీద వ్రాసేవారు. హిమాలయాలలో విరివిగా పెరిగే భూర్జవృక్షాల బెరడు లోపలిభాగాన్ని చదును చేసి, నూనెతో రుద్ది, అవసరమైన పరిమాణాలకు కోసి, ఆ ముక్కలను వ్రాతపత్రాలుగా ఉపయోగించేవారు. భూర్జపత్ర గ్రంథాలు ప్రాచీనమైనవి కొన్ని ఖరోష్ఠిలిపిలో ఉన్నవి కూడా ఉన్నాయి. ఈ పత్రాలమీద వ్రాయడానికి నాళాల (రీడ్స్)తో తయారుచేసిన కలము, ఒక రకమైన సిరా ఉపయోగించేవారు. కలాలకు అవర్ణకాలని, కలకాలని, దూలికలని పేర్లు. గృహ్యసూత్రాలలో 'సిరా' అనే అర్థమిచ్చే 'మసి' అనేమాట ఉన్నది.

**భూస్వామ్య వ్యవస్థ Feudalism** యూరప్‌లో మధ్యయుగకాలంలో రోమన్ సామ్రాజ్య పతనానంతరం ఏర్పడిన అరాజక పరిస్థితులనుంచి భూస్వామ్యవ్యవస్థ ఉద్భవించింది. రాజు భూమికంతకు సర్వాధికారి. భూసంబంధాలమీద ఏర్పడిన వ్యవస్థ. రాజు కొంతభూమిని సొంత సేద్యానికి ఉంచుకొని మిగిలిన భూమిని కొన్ని షరతులమీద పెద్ద భూస్వాములకు పంచుతాడు. భూస్వాములు రాజుకు కప్పం కట్టవలె. యుద్ధకాలంలో సైనిక సహాయం చేయవలె. పెద్ద భూస్వాములు తిరిగి తమ భూములను చిన్నతరహా భూస్వాములకు పంచిపెడతారు. కింది తరగతివారు సేద్యబానిసలు (సర్ఫ్‌లు). యజమానుల అధీనంలో స్వాతంత్ర్యం లేకుండా ఉండేవారు.

## భౌ

**భౌగోళిక ఏకాంతము Geographical Isolation** ఒకరాజ్యము భౌగోళికంగా ఇతర రాజ్యాలకు దూరంగా ఉండటం.

## మ

**మక్‌రాకర్స్ Muckrackers** 1902–1906 సంవత్సరాల మధ్య అమెరికాలో కొందరు రచయితలు ఉన్న సమాజంలో ఉన్న అసమానత్వాన్ని తేటతెల్లంచేస్తూ ఉండేవారికి ఈ పేరు. వీరి రచనలు పెట్టుబడిదారి విధానాన్ని కూలదోయడం కంటె దానిని పరిశుద్ధం చేయడానికి అంకితమయినాయి. ఆ విధానంలో ఉన్న లోపాలనబడే మురికి, మాలిని నిర్మూలించడం లక్ష్యం కాబట్టి, ఆ రచయితలు 'మక్‌రాకర్స్' అనేపేరుతో ప్రసిద్ధులైనారు.

**మధ్యశిలాయుగము** Mesolithic age దీనికి మధ్యరాతియుగమని కూడా పేరు. ఈ యుగంలో మానవుడు ఇసుక శిలలతో కూడా పనిముట్లను, అల్ప పరిమాణం గల సాధనాలను తయారుచేసినాడు. మానవుడు స్వయంగా ఆహారం సిద్ధం చేసుకొనే స్థితిని పొందినాడు.

**మన్రో, సర్ థామస్** Munro, Sir Thomas సర్ థామస్ మన్రో (1761-1827) ఆంగ్ల కంపెనీ కాలంలో ఉద్యోగి. మద్రాస్‌లో జిల్లాకలెక్టర్, మేజిస్ట్రేట్‌గాను తరవాత గవర్నర్‌గా పనిచేసినాడు (1820-27). రైతువారీ భూమిశిస్తు విధానాన్ని ప్రవేశపెట్టినాడు. విద్యాసంస్కరణలు సూచించినాడు. రాష్ట్రప్రజలు అతనిని 'మాండవ మునీ' అని కొనియాడినారు.

**మన్రో సిద్ధాంతము** Munro doctrine ఒక శతాబ్దంపాటు అమెరికా విదేశాంగ విధానానికి ప్రాణాధారమైన రాజకీయసిద్ధాంతము. ఉత్తరఅమెరికాలు యూరపుతో రాజకీయంగా పూర్తిగా విడిపోవాలి అని ఆ సిద్ధాంతము. అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడు జేమ్స్ మన్రో (1817-25), 1823 డిసెంబర్ 2న సిద్ధాంతాన్ని ప్రతిష్ఠం చేసినాడు. దీని ప్రకారం పశ్చిమార్ధగోళంలో ఏ యూరపిదేశమూ వలసలు స్థాపించరాదు. ఆ గోళంలో అప్పటివరకు ఉన్న స్వతంత్రదేశాల వ్యవహారాలలో యూరపిదేశాలు ఏ విధమైన జోక్యం కలిగించుకోరాదు, యూరపు అంతరంగిక వ్యవహారాలలో అమెరికా సంయుక్తరాష్ట్రాలు జోక్యం కలిగించుకోవు.

**మన్సబ్‌దారీ విధానము** Mansabdari system మన్సబ్ అంటే సైనిక శ్రేణిలో ఒక అంతస్తు అని అర్థము. మన్సబ్‌దారీ అంటే సైనిక శ్రేణీ విధానము. మన్సబ్‌దార్ అంటే ఒక సైనిక శ్రేణి అధికారి అని అర్థము. మొఘల్ చక్రవర్తి అక్బర్ మన్సబ్‌లను 33 తరగతులుగా విభజించినా, 33 తరగతులవరకే అమలులో పెట్టినాడు. మన్సబ్‌దారులు సైనికోద్యోగులే అయినా వీరిలో చాలామంది విధులుకూడా నిర్వర్తించేవారు. ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఉన్నతోద్యోగికి ఒక మన్సబ్ ఉండేది. ఈ విధానము సైనిక, జమీందారీ సివిల్ పద్ధతులు ఒకటిగా కలిసిన సంకీర్ణపద్ధతి అని అనవచ్చు. చక్రవర్తి వీరిమీద సర్వాధికారి. వీరిని నియమించడం, తొలగించడం, బదిలీచేయడం, అన్నీ అతని ఇష్టానుసారం జరిగేవి. కొద్దిమందికి భూములే ఇచ్చినా చక్రవర్తి చాలామందికి సేనల పోషణకు, మన్సబ్‌దార్లకు జీతాలకు సరిపడే డబ్బు ఇచ్చేవాడు. జాగీర్‌దారీ విధానం రద్దయింది. మన్సబ్‌దారీలు వంశపారంపర్యంగా కాక అర్హతనుబట్టి మాత్రమే ఇవ్వడం జరిగింది. ఈ విధానంలో "జాత్", "సవారీ" పద్ధతులుండేవి. "జాత్" హోదాను తెలియజేస్తుంది. "సవార్" అదనపు అలవెన్స్‌ను తెలియజేస్తుంది.

**మహతాసిబ్** Mahtasib మొఘలుల పరిపాలనలో ఇతడు నీతి నిజాయతీలను పరిరక్షించేవాడు. ఇస్లామ్ సూత్రాలను, ప్రవక్తను దూషించినవారిని శిక్షించడం, రంజాన్‌ను నడపడం ఇతని విధులు.

**మహాబలిపురము** Mahabalipuram (చూ : మామల్లపురం)

**మహాభియోగము** Impreachment రాజ్యాధినేత (ఉ॥ అమెరికా సంయుక్తరాష్ట్రాలు) తొలగింపవలెనంటే అనుసరించే పద్ధతి. దీని ప్రకారము, దేశద్రోహము, లంచగొండితనము, మొదలైన తీవ్ర నేరాలకుమాత్రమే అధ్యక్షుని విచారించవచ్చు. నేరారోపణ దిగువ శాసనసభ 2/3 మెజారిటీతో ఆమోదించవలె. దానిని సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన ఎగువసభ విచారిస్తుంది. దాని అనంతరం ఈ సభ కూడా 2/3 మెజారిటీతోఆమోదిస్తే, అతడు పదవీచ్యుతుడవుతాడు. తరవాత అతనిని సాధారణ న్యాయస్థానాలలో విచారించవచ్చు.

**మహారాష్ట్రులు** Maharatras దక్కన్ పీఠభూమికి పడమటిదిక్కున ఉన్న పర్వత, అరణ్యాల ప్రాంతము మహారాష్ట్రము, ప్రజలు మహారాష్ట్రులు. క్రీ. శ. 8, 9 శతాబ్దాలలో రాష్ట్రకూటులనేవారు పాలించిన కారణంచేత, ఈ ప్రాంతం మహారాష్ట్రమైనదని అంటారు. 18 వ శతాబ్దం వరకు మహారాష్ట్రులు సమైక్యం కావడానికి అనుకూల పరిస్థితు లేర్పడలేదు. శివాజీ నాయకత్వాన అది సిద్ధించింది.

**మహావిప్లవము** Glorious Revolution
చూ : [illegible]

**మహావీరుడు** Mahavira [illegible]
[illegible]
కొన్నారు.
చూ : జైనమతము.

# మా

**మాంటెస్‌కూ** Montesquieu (1689-1755) ఇతడు ఫ్రెంచి తత్త్వవేత్త. "స్పిరిట్ ఆఫ్ లాస్" అనే గ్రంథంలో సుప్రసిద్ధ రాజ్యాంగవిధానాలను వ్రాసినాడు. ప్రజలకు రాజకీయ స్వాతంత్ర్యం సురక్షితంగా ఉండవలెనంటే, ప్రభుత్వాధికారాలు, శాసన నిర్మాణ, కార్యనిర్వాహకము, న్యాయవిభాగాలు, వికేంద్రీకరణ జరిగినప్పుడే [illegible] తొలగిపోతుంది. అధికార [illegible] వలె. (చూ : అధికార [illegible] సిద్ధాంతము.)

**మాండమస్** Mandamus [illegible] నివారణ చర్యలలో [illegible] రక్షణకోసం సుప్రీమ్‌కోర్ట్ [illegible] రిట్‌లో ఒకటి. "మాండమస్" [illegible] కారిమీద, లేదా ఒక సంస్థమీద జారీచేస్తుంది. దాని ప్రకారం ఆ అధికారిగాని, సంస్థగాని నెరవేర్చవలసిన విధిని పాలించవలసి ఉన్నది.

**మాక్‌మాహన్ సరిహద్దు రేఖ** Macmahon Line క్రీ. శ. 1914 లో టిబెట్, ఇండియాల మధ్య సరిహద్దును నిర్ణయించిన దానిని మాక్ మాహన్ సరిహద్దురేఖ అంటారు. [illegible] లోంఛన్ షాత్ర అంగ్ల ప్రభుత్వం [illegible] హెచ్. మాక్‌మాహన్ [illegible]

[illegible]

**మాకియవెలి, నికోలో** Machiavelli Niccolo [illegible]

**మాజినీ, జోసెఫ్** Mazzini Joseph 1805-1872 [illegible]

అసవమ్ము. 1518 నుంచి 1870 వరకు ఇటలీలో జాతీయ ఐక్యానికి చేసిన యత్నాలను అతని భావాలే ఉద్దీపింప జేసినాయి.

**మాజిలాన్, ఫెర్డినాండ్** Magellan Ferdinand ఇతడు పోర్చుగీస్ నావికుడు. 1519 లో స్పెయిన్ చక్రవర్తి ఆధ్వర్యంలో భూప్రదక్షిణ చేసి ప్రఖ్యాతి పొందినాడు.

**మాతృస్వామిక సిద్ధాంతము** Matriarchal Theory రాజ్యము మానవకుటుంబాల సంఘ జీవ వ్యవస్థలకు, కుటుంబానికి పెద్దతల్లి అని ఈ సిద్ధాంతం చెబుతుంది. పురాతనయుగంలో స్త్రీకి చాలామంది భర్తలుండేవారని, సంబంధ బాంధవ్యాలు తల్లి మూలంగా ఏర్పడేవని ఉంది. రక్త సంబంధం, స్త్రీవల్లనే గుర్తించడం జరిగింది. ఆస్తి కుటుంబంలో స్త్రీకే చెందుతుంది. కాని ఈ సిద్ధాంతానికి చారిత్రకమూలంగాని, ఆధారాలుగాని లేవు. పితృస్వామిక కుటుంబాలు కూడా ఉన్నాయి.

**మానవహక్కుల ప్రకటన** Declaration of the Rights of Man మానవుని సహజమైన హక్కులు, స్వేచ్ఛ, ఆస్తి, భద్రతలను రక్షించే బాధ్యత రాజకీయ సంస్థ ముఖ్యోద్దేశము కాబట్టి, ఈ హక్కులను రాజ్యాంగంలో ప్రకటించడం అత్యవసరము. ఫ్రాన్స్‌లో 1791 లో చేసిన రాజ్యాంగానికి పీఠికగా హక్కుల పత్రము ఉంది.

**మామల్లపురము** Mamallapuram దక్షిణ భారతంలో పల్లవరాజులలో నరసింహవర్మ (630–668) కు మహామల్లుడు (మామల్ల) అనే బిరుదు ఉంది. అతడు కట్టించినదే మామల్లపురము. ఇదే మహాబలిపురము. ఇక్కడ ఏక శిలారథాలు ఏడు ఉన్నవి. పల్లవుల వాస్తు కళా వైభవానికి తార్కాణాలు.

(చూ : మహాబలిపురము).

**మార్క్స్, కార్ల్** Marx Karl (1818–1883) ఆధునిక విప్లవాత్మక కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని, సామ్యవాదాన్ని ప్రతిపాదించినవాడు మార్క్స్. 1837 లో ఫ్రెడరిక్ ఏంజెల్స్‌తో కలిసి "దాస్ కాపిటల్ Das kapital" అనే గ్రంథం ప్రచురించినాడు. "కమ్యూనిస్టు మానిఫెస్టో"ను కూడా రచించినాడు. చారిత్రక భౌతికవాదాన్ని ప్రవేశపెట్టినాడు. సమాజంలో ఎప్పుడూ ఉన్నవారు, లేనివారు అనే రెండువర్గాలుంటాయని, నిరంతరం పోరాటానికి లోనయి, హింసాత్మక విప్లవం తప్పదని, శ్రామిక నియంతృత్వము తాత్కాలికంగా ఏర్పడుతుందని, వర్గరహిత సమాజమేర్పడి చివరకి రాజ్యమనేది అవసరంలేకుండా పోతుందని అతడు అభిప్రాయపడినాడు. రష్యాలో ప్రథమంగా ఇతని సిద్ధాంతము అమలులో పెట్టి, రాజకీయంగా జయప్రదమవుతున్నది. ప్రపంచంలో ఇది పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకశక్తిగా అత్యంతప్రభావం వహిస్తున్నది.

## మి

**మింగ్‌లు** Mings చైనాదేశంలో 14 వ శతాబ్దంలో స్థాపించిన రాజవంశము. చూ-యూ-అన్‌చాంగ్ (హూ-యూన్-ఫంగ్) అనే అతడు మూలపురుషుడు. "మింగ్" అంటే ఉజ్జ్వలము అని అర్థము. ఈ పేరుతో వంశంలో ప్రథముడుగా ప్రకటించుకొన్నాడు. 1368 నుంచి 1643 వరకు ఈ మింగ్‌లు పాలించినారు.

**మినోవన్ నాగరకత** Minoan Civilisation చూ : ఈజియన్ నాగరకత

**మిల్ జె. ఎస్.** Mill J. S. (1806–1873) బ్రిటన్‌లో ఉపయోగితావాదాన్ని వ్యాపిచేయడా

నికి మిల్ కృషిచేసినాడు. అతని రాజనీతి సిద్ధాంతము అతని రచనలైన "ఆన్ లిబర్టీ", "రిప్రజెంటేటివ్ గవర్నమెంట్". "యుటిలిటేరియనిజమ్" అనే వాటిద్వారా వ్యక్తమవుతుంది. ఉదారవాదము ప్రాతిపదికగా అతని సిద్ధాంతము ఉంది. వ్యక్తి స్వాతంత్ర్యానికి ప్రాధాన్యమిచ్చి, ప్రజాప్రతినిధులు అర్హులైనవారుగా ఉండవలెననే ఇతని సిద్ధాంతంలో ముఖ్యాంశాలు.

**మిలినరీ అభ్యర్థన** Millenary Petition బ్రిటన్‌లో మొదటి జేమ్స్‌రాజు (1603-1625) కాలంలో 1000 మంది **ప్యూరిటన్** ప్రొటెస్టంట్ మతోద్యోగులు కొన్ని సంస్కరణలు కోరుతూ సంతకాలు చేసిన అర్జీ మిలినరీ అభ్యర్థన. కాని తరవాత జరిగిన హాంప్టన్ కోర్ట్ సమావేశంలో జేమ్స్ విశదీకరించిన విధానము ప్యూరిటనేలకు హితవుగా లేకపోవడంచేత, వారిలో కొందరు హాలండ్‌కు, మరికొందరు మేఫ్లవర్ అనే ఓడ నెక్కి అమెరికాకు వలసపోయినారు.

**మిళిందపన్హ** Milindapanha మత ప్రామాణిక గ్రంథము. పాళీభాషలో ఉంది. బౌద్ధాచార్యుడైన నాగసేనునికి, మౌర్యసామ్రాజ్య క్షీణానంతరం వాయవ్యాన వెలసిన ఇండో-బాక్ట్రియన్ (ఇండో-గ్రీక్) రాజులలో ప్రసిద్ధుడు మినాండర్‌కూ జరిగిన చర్చ. మినాండర్ బౌద్ధమతం స్వీకరించి మిళిందుడయినాడు.

## మీరా

**మీరాబక్షీ** Mir Bakshi మొఘలుల పరిపాలనలో జీతాలిచ్చే అధికారి. ఇతని ప్రధాన విధులు సైనిక సంబంధమైనవి; రాజసైన్యాలను, మన్సబ్దార్ల సేనలను తనిఖీచేయడం, సైన్యసమీకరణ, యుద్ధ సమయాలలో సేనల నడవడిని పరిశీలించడం, సైనిక వ్యూహాలు పన్నడం, సేనాధిపతుల నియామకం మొదలైనవి.

## ము

**ముక్తీలు** Muqtis బానిసవంశరాజు ఇల్‌టుట్‌మిష్ పాలనలో రాజ్యాన్ని సైనికరాష్ట్రాలు (ఇక్తాలు)గా విభజించి, తురుష్క సర్దారులకు (ముక్తీలు) పంచిఇచ్చినాడు. ముక్తీల విధులు-శిస్తు వసూలు, న్యాయనిర్వహణ, సైన్యాలను పోషిస్తూ సుల్తాన్ కోరినప్పుడు సైన్యాలను సరఫరా చేయడం. భూస్వామి విధానంవలె ఉన్నా ముక్తీలకు వారసత్వపు హక్కులులేవు.

**ముఖ్యమంత్రి** Chief Minister భారతదేశంలోని రాష్ట్రగవర్నర్‌కు సలహా ఇవ్వడానికి ఏర్పాటయిన మంత్రిమండలి ఇతని ఆధ్వర్యాన ఏర్పడుతుంది. రాష్ట్ర శాసనసభలో మెజారిటీ పార్టీనాయకుని గవర్నర్ ఆహ్వానించి ముఖ్యమంత్రిగా నియమిస్తాడు. ముఖ్యమంత్రి సలహామీద గవర్నర్ ఇతర మంత్రులను నియమిస్తాడు. మంత్రిమండలి శాసనసభకు బాధ్యత వహిస్తుంది. మంత్రిమండలి సమావేశాలకు ముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తాడు. ఇతడు శాసనసభానాయకుడు.

**మున్సిఫి-మున్సిఫాన్** Munsifi-Munsifan షేర్షా పాలనలో పరిపాలనా విభాగమయిన సర్కార్ అంతకు న్యాయాధిపతి. రెవెన్యూ తగాదాలను పరిశీలించడం, అమీన్‌లను అదుపులో ఉంచడం, అతని ముఖ్యవిధులు.

**ముస్లిమ్‌లీగ్** Muslim League 1906 లో

స్థాపితమయిన మహమ్మదీయ రాజకీయ పక్షము. ముస్లిమ్ ప్రయోజనాలకు కృషిచేసింది. మహమ్మ దాలీ జిన్నా నాయకత్వాన చివరికి 1947 వేరే పాకిస్తాన్ సాధించింది.

**ముస్సోలినీ, బెనిటో** Mussolini Benito (1883-1945) ఇటలీలో ఫాసిస్ట్ పక్షనాయకుడు, నియంత. బలాత్కారంగా ఇటలీ రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకొని (1922), ఫాసిస్ట్ సిద్ధాంతం అనుసరించి సంఘటిత రాజ్యాన్ని (కార్పొరేట్ స్టేట్) నెలకొల్పినాడు. వ్యక్తి స్వాతంత్ర్యం లేకుండా రాజ్యమే సంపూర్ణాధికారంతో ఉండే రాజకీయ వ్యవస్థ. వేరే రాజకీయ పక్షానికి తావులేదు. విదేశాంగవిధానంలో వలసలు సంపాదించి, విస్తరణ విధానంకోసం దురాక్రమణ విధానము అనుసరించినాడు. నాజీపార్టీ నాయకుడైన జర్మన్ నియంత హిట్లరతోను, జపాన్‌తోను అక్షరాజ్యాల కూటమిని ఏర్పరిచి రెండో ప్రపంచయుద్ధానికి కారకుడైనవారిలో ఒకడు. చివరికి 1945 లోనే ఉత్తర ఇటలీలో తుపాకి గుండ్లవల్ల హతుడైనాడు. అతనిని ఇటలీ ప్రజలు 'ఇల్ డ్యూస్' (నాయకుడు) అనేవారు.

# మె

**మెటర్నిఖ్** Metternich (1773-1859) 1809 లో ఆస్ట్రియా హంగరీరాజ్యానికి చాన్స్‌లర్‌గా నియమితుడైనాడు. నిరంకుశాధికారత్వము సుస్థిరం చేయవలెననే భావమున్నవాడు. విప్లవానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకి. ఫ్రెంచ్ విప్లవానికి విముఖుడు. 1830, 1848 మధ్య జరిగిన విప్లవాలు అణచడంలో కృషిచేసినాడు. 1815లో జరిగిన వియన్నా కాంగ్రెస్‌లో ప్రముఖపాత్ర వహించినాడు. అతని పద్ధతికి మెటర్నిఖ్ పద్ధతి అని పేరు వచ్చింది. యూరప్ అంతటా 1848 వరకు అత్యంత ప్రాభవం చూపినాడు. చివరికి 1848 లో ఆస్ట్రియానుంచి వెళ్ళిపోవలసివచ్చింది.

**మెథడిస్ట్‌లు** Methodists 18 వ శతాబ్దంలో ఇంగ్లండ్‌లో మతసంస్కర్తలు, సమాజము మరల వాస్తవ లోనై జనులు పాపపంకంలో ఉండే జాన్ వెస్లీ (1703-91) అతని సోదరునితోబాటు మెథడిస్ట్ అనే మతసమాజ సమావేశానికి పాటుపడుతూ మతప్రచారం గావించినాడు. 1745 తరవాత ఈ ఉద్యమం బాగా బలపడింది. దీని ఫలితంగా ఆంగ్ల చర్చిలో ఎవాంజెలికల్ ఉద్యమం వచ్చింది.

**మెయిజి పాలన** Meiji rule (regime) క్రీ. శ. 1867 లో జపాన్‌లో భూస్వామ్య (ఫ్యూడల్) వ్యవస్థ (షోగునేత్) రద్దయి చక్రవర్తి మహోన్నతస్థానము పునఃప్రతిష్ఠితమై, ముట్సోహిటో అనే 14 సంవత్సరాల యువరాజు సింహాసనము అధిష్ఠించి 1912 వరకు పరిపాలించినాడు. మెయిజి (నాగరక, ప్రాజ్ఞ ప్రభుత్వము) అనే పాలకనామం వహించినాడు.

**మెసపొటేమియా నాగరకత** Mesopotamian civilisation మెసపొటేమియా అంటే 'రెండునదుల మధ్య ప్రదేశము' అని అర్థము. యూఫ్రటిస్ టైగ్రిస్ అనే నదులు ప్రవహించే పశ్చిమ ఆసియాలోని ప్రదేశము. ఈ లోయలో పరిణామం చెందిన మెసపొటేమియా నాగరకత ప్రాచీనమైనది. క్రీ. పూ. 3000-2400; సుమేరియా నాగరకత; క్రీ. పూ. 2400-2000 అకాడియా నాగరకత; క్రీ. పూ.2000-900 అమొరైట్ నాగరకత; క్రీ. పూ. 900-600 అసీరియా నాగరకత; క్రీ. పూ. 600-539 కాల్డియా నాగరకత వెలసినాయి.

## మొ

**మొహమ్మద్** Mohammad (567-632) మహమ్మదీయ మతస్థాపకుడు; ప్రవక్త. అరేబియాలోని మక్కాలో పుట్టినాడు. అరబ్బుల అమాయకత్వము, మూఢాచారాలు, బహుదేవతారాధన అతని మనస్సును కలచివేసినవి. వారిని వాటినుండి రక్షించవలెనని స్వర్గమే మహమ్మదీయ మతమును స్థాపించి ప్రచారం చేసినాడు. మానవులందరికి అల్లాయే దేవుడని, తాను అల్లా సందేశాన్ని లోకానికి చాటే ప్రవక్తనని మహమ్మద్ బోధించినాడు.

## యం

**యంగ్ పథకము** Young plan జర్మనీ, మొదటి ప్రపంచయుద్ధానంతరం, చెల్లించవలసిన నష్టపరిహారం మొత్తం నిర్ణయించవలసివచ్చినప్పుడు, 1929 ఓవెన్‌యంగ్ అధ్యక్షుడుగా, జె. పి. మోర్గన్ సభ్యుడుగా, ఒక సంఘము నియమితమై పథకము తయారుచేసింది. అదే యంగ్‌పథకము. సాలీనా జర్మనీ కట్టవలసిన మొత్తాన్ని తగ్గించింది. జర్మనీమీద విధించిన విదేశీ అజమాయిషీని తొలగించింది. వస్తురూపేణా పదిసంవత్సరాలవరకు జర్మనీ ఋణవిముక్తి చేసుకోవచ్చునని, రిపరేషన్ కమిషన్‌నుంచి పథక నిర్వహణను గ్రహించి 'బాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్' అనే వ్యాపార సంస్థకు ఇవ్వటం జరిగింది. 1930 లో ఈ పథకము కొన్ని మార్పులతో అమలులోకి వచ్చింది.

**యవనులు** Yavanas 'యోనా' నుంచి వచ్చిన పదము. గ్రీకులను ప్రాచీనభారతీయులు యవనులన్నారు. అంటే అయోనియా ప్రాంతం నుంచి వచ్చినవారు కాబట్టి అట్లా అన్నారు.

## యా

**యాదవులు** Yadavas వీరు క్రీ. శ. 12-14 శతాబ్దాలలో నేటి మహారాష్ట్రలో ఖాందేశ్, నాసిక్, అహమ్మద్‌నగర్ జిల్లాలో రాష్ట్రకూటులకు తరవాత చాళుక్యులకు సామంతులుగా ఉన్నారు. యదువంశస్థులని చెప్పుకొనేవారు. వంశకర్త దృఢప్రహారుడు. ఇతని కుమారుడు స్యూణచంద్రుడు. అందువల్ల ఈ రాజవంశాన్ని స్యూణవంశమని కూడా అంటారు. వీరిలో గొప్పరాజు సింఘణుడు (1210-1247). ఇతను కవి. పండిత పోషకుడు. రామచంద్రుడు (1271-1311) పాలిస్తున్నప్పుడు అల్లాఉద్దీన్ ఖిల్జీ దండయాత్ర జరిగింది. 1317లో చివరికి హరపాలుడనేవాడు ఓడిపోగా అంతటితో యాదవ వంశమంతరించింది. ఈరాజుల ఆదరణతో మరాఠీ సారస్వతము, సంగీతశాస్త్రము, గణిత జ్యోతిష శాస్త్రాలు బాగా వృద్ధిపొందినాయి.

# యూ

**యూరప్ జబ్బుమనిషి** Sickman of Europe ఆటోమన్ టర్కీ సామ్రాజ్యము 19 వ శతాబ్ద తొలికాలంనాటికి పతనమయిపోగా దానికీ పేరు వచ్చింది. "యూరప్ జబ్బుమనిషి" అని వ్యవహారంలోకి వచ్చింది.

**యూరప్ రాజ్యబద్ధ కూటమి** Concert of Europe ఫ్రెంచ్ విప్లవ యుద్ధానంతరం నెపోలియన్ పతనమైన వెంటనే 1815 లో నవంబర్ 20 వ తేదీన, వియన్నా కాంగ్రెస్ తీర్మానాలను కనీసం 20 సంవత్సరాలవరకు పాటించేటట్లు చూడటానికి, ఆస్ట్రియా, రష్యా, ప్రష్యా, ఇంగ్లండులు చేరి యూరప్ బద్ధకూటమిగా ఏర్పడినాయి.

# ర

**రంజిత్‌సింగ్** Ranjit Singh (1780-1839) శిక్కురాజులలో ముఖ్యుడు. మజిలీలుగా ఉన్న శిక్కుప్రాంతాలను సమైక్యంచేసి పంజాబ్‌కు ప్రభువై ఉత్తరాన కాశ్మీర్‌వరకు, పశ్చిమాన ముల్తాన్‌వరకు, వాయవ్యాన పెషావర్‌వరకు సామ్రాజ్యాన్ని రంజిత్‌సింగ్ విస్తరింపుకొన్నాడు. 1809 సట్లెజ్‌నది దాటనని ఆంగ్లేయులతో అమృతసర్ సంధిచేసుకొని, చివరివరకు దానికి బద్ధుడై ఉన్నాడు. తన సైన్యానికి (ఖాల్సా) పాశ్చాత్యపద్ధతుల ప్రకారం శిక్షణ నిప్పించి కట్టుదిట్టం చేసినాడు. 'కోహినూర్' వజ్రము, గుర్రము, 'లైలీ' అంటే అతనికి అమిత ప్రీతి. తాను సర్వాధికారి అయినా నిరంకుశుడు గాక ప్రజానురంజకంగా పాలించినాడని ప్రతీతి.

**రక్తమయ న్యాయస్థానాలు** Bloody Assizes బ్రిటన్‌లో రెండో జేమ్స్‌రాజు (1685-1688) నిరంకుశుడై తిరుగుబాటుదారులను అణిచి వాళ్ళకు, విచారణ చేయడానికి ప్రధాన న్యాయాధీశుడు జెఫ్రీస్‌ను, మరో నలుగురు న్యాయాధీశులను నియమించినాడు. వీరి విచారణ స్థానాలకు ఈ పేరు వచ్చింది.

**రక్తపాతరహిత విప్లవము** Blood Revolution బ్రిటన్‌లో 1688 లో రెండో జేమ్స్ రాజు నిరంకుశుడై నందువల్ల, కాథలిక్ మతాభిమాని, మతస్థుడైనందువల్ల, విప్లవం జరిగి, పార్లమెంట్ అతని ప్రొటెస్టంట్ కుమార్తె అయిన మేరీకి, ఆమె భర్త ఆరంజ్ రాజకుమారుడు విలియమ్‌కు ఆహ్వానం పంపి, వారిని సింహాసనాసీనులుగా చేయడం జరిగింది. ఒక్క నెత్తురుబొట్టుకూడా నేలమీద చిందకుండా ఈ విప్లవం విజయం పొందింది. ఇటువంటి అహింసాయుతమైన రాజకీయ విప్లవము చరిత్రలోనే అరుదైనది. అందుకు దీనికి 'రక్తపాతరహిత విప్లవము'ని 'మహావిప్లవము' (గ్లోరియస్ రెవొల్యూషన్) అని పేర్లు వచ్చినాయి.

**రక్షితదేశాలు** Protectorates భారతదేశానికి భూటాన్, సిక్కిమ్‌లకు ప్రత్యేకసంబంధమున్నది. వాటిని భారతదేశము రక్షిస్తున్నది. అందువల్ల అట్లా రక్షణపొందే దేశాలు రక్షితదేశాలు.

**రనడే, మహాదేవగోవింద** Ranade Mahadeva govinda మహాదేవగోవింద రనడే (1842-1901) సుప్రసిద్ధ మహారాష్ట్ర హైకోర్ట్ న్యాయమూర్తి (1893). విద్యావంతుడు, విద్వాంసుడు, రాజనీతివిశారదుడు, దేశాభిమాని, ఆధ్యాత్మికవాది, సంఘసంస్కర్త. 'ప్రార్థన సమాజాన్ని' స్థాపించినాడు. కాంగ్రెస్ మితవాదులలో

పేరెన్నికగన్నవాడు. 'దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ' ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్‌ల సంస్థాపనలో అతని పాత్ర ప్రశంసనీయము.

**రష్యన్ విప్లవము** Russian Revolution 1917 లో రష్యాలో చక్రవర్తుల (జార్‌ల) నిరంకుశత్వాన్ని అణచడానికి జరిగిన సోషలిస్ట్, కమ్యూనిస్ట్ సిద్ధాంతాల ననుసరించి జరిగిన విప్లవము.

చూ : లెనిన్.

**రహస్య వోటింగ్** Secret ballot ప్రతి పౌరునికి ఉన్న రాజకీయ హక్కులలో వోటింగ్ హక్కు, కుల, మత, వర్ణ, స్థల, ప్రాంతాలు మొదలైన వాటితో ప్రమేయంలేకుండా, తనకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవడానికి, ఏ ఒత్తిడులకు లొంగకుండా రహస్యంగా వినియోగించడానికి ఏర్పాటయిన పద్ధతి.



**రాకాసిగుండ్లు, రాక్షసిగుండ్లు** Dolmers ప్రాచీన నాగరకతా యుగాలలో, చనిపోయినవారికి పెద్దబండలు ఉపయోగించి సమాధులు నిర్మించేవారు. ఇవే రాకాసిగుండ్లు లేదా రాక్షసిగుండ్లు అంటారు.

**రాచరికము** Monarchy రాచరికమంటే వంశ పారంపర్యంగా సంక్రమించిన సర్వసత్తాధికారము. ఒక్కడే నిర్వహించే ప్రభుత్వము. రాచరికము రెండురకాలు. నిరపేక్ష రాచరికము, పరిమిత రాచరికము. మొదటిదానిలో రాజుసర్వాధికారి అయి రాజ్యకలాపాలు తన స్వేచ్ఛానుసారం నిర్వహిస్తాడు. రెండోదానిలో ప్రభుత్వం నిర్వహించే అధికారము చాలా పరిమితమైనది. రాచరికము రాజ్యాంగ బద్ధమై ఉంటుంది.

**రాజకీయ జీవి** Political animal రాజ్య నియమాలను పాటించి రాజ్యాధిపత్యంలో మెలిగే మానవుని రాజకీయ జీవి అనవచ్చు.

**రాజకీయ పక్షము (లేదా పార్టీ)** Political party జాతియ ప్రయోజనాలను పెంపొందించటానికేనంటూ కొన్ని సిద్ధాంతాలు విశ్వసించి ఒక సంఘటిత శక్తిగా ఏర్పడి, రాజ్యాధికారాన్ని చేపట్టి, లేదా చేపట్టడానికి ప్రయత్నించి, తమ సిద్ధాంతాలను సమష్టికృషిద్వారా ఆచరణలో పెట్టటానికి సంకల్పించే ప్రజాసమూహాన్ని రాజకీయపార్టీ

**రాజకీయబద్ధత** Polittcal obligation రాజ్యంలో సభ్యుడయిన పౌరుడు రాజశాసనాలకు బద్ధుడై ఉండటం రాజకీయబద్ధత.

**రాజకీయ సమానత్వము** Political equality రాజకీయ సమానత్వమంటే పౌరులందరికీ ఒకేవిధమైన రాజకీయపు హక్కులు ఉండవలెనని అర్థము.

**రాజకీయ సాంఘికీకరణము** Political Socialisation రాజకీయాలనుగురించి పౌరుడు అభిప్రాయాలను ఏర్పరచుకొనే పద్ధతినే 'రాజకీయ సాంఘికీకరణము' అంటారు.

**రాజకీయ హక్కులు** Political Rights ఒకవ్యక్తి తన వ్యక్తిగత హోదాలో కాక కేవలం ఒక పౌరునిగా మాత్రమే అనుభవించే రాజకీయ హక్కులు. దేశపాలనలో పాల్గొనడానికి రాజ్యాంగం ద్వారాను, రాజశాసనాలద్వారాను, ప్రమాణను పై పౌరుడు రాజకీయపు హక్కులద్వారా అవకాశం లభిస్తుంది. వోటుహక్కు, ఎన్నికలలో పోటీచేసే హక్కు, ప్రభుత్వోద్యోగాలు నిర్వహించే హక్కులు మొదలైనవి.

**రాజగోపాలాచారి చక్రవర్తి** Rajagopala-

chari, chakravarthy దక్షిణభారతీయుడు (1879-1972). న్యాయవాదిగా పనిచేసినాడు. కాంగ్రెస్‌లో ప్రముఖనాయకుడు. 1937-39 లో మద్రాస్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నాడు. 1950-55 లో కూడా తిరిగి మంత్రి అయినాడు. భారత ఉపఖండ విభజనకు దోహదమిచ్చినాడు. స్వాతంత్ర్య సముపార్జన ఫలితంగా స్వతంత్ర భారత మొదటి గవర్నర్‌జనరల్ అయినాడు. (1948-50). 1950-51లో జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో హోమ్‌శాఖ మంత్రిగా ఉన్నాడు. తరవాత కాంగ్రెస్‌నుంచి విడిపోయి 'స్వతంత్ర పార్టీని' స్థాపించినాడు.

**రాజత్వము** Monarchy చూ : రాచరికము.

**రాజనీతిశాస్త్రము** Political science రాజనీతి శాస్త్రమంటే గతకాలంలో రాజ్యాలెట్లా ఉండేవనే చారిత్రక పరిశీలన, ఈనాటిరాజ్యాలెట్లా ఉన్నవనే విశ్లేషణాత్మక అధ్యయనము, రాజ్యాలెట్లా ఉంటే బాగుంటాయనే రాజకీయ నైతికాత్మకమైన చర్చ. ఈ శాస్త్రాధ్యయనంలో చర్చించే మౌలికాంశాలు, రాజ్యంపుట్టుక, దాని స్వభావము, రాజకీయసంస్థల వివిధరూపాలు, వాటి స్వభావాలు, వీటిద్వారా రాజనీతిశాస్త్రం పెరుగుదలకు, అభివృద్ధికి మూలమైన కొన్ని సామాన్యీకరణలు చేయడం.

**రాజప్రతినిధి** Viceroy భారతదేశ ప్రభుత్వంతో బ్రిటిష్‌వారి పాలనలో ప్రభుత్వానికంతకు సర్వాధికారి గవర్నర్ జనరల్. సంస్థానాధీశుల పట్ల రాజప్రతినిధి (వైస్రాయ్)గా అధికారాలు, బాధ్యతలు వహిస్తూ ఉండేవాడు.

**రాజసభ** Curia Rejis బ్రిటన్‌లో నార్మన్ రాజుల పాలనలో సంస్థ ఇది. రాజపరిషత్తు 'ప్రివీ కౌన్సిల్' అనే పేరుతో ఏర్పడి, న్యాయ విచారణ చేసేపట్ల అది 'రాజసభ' (క్యూరియా రెజిస్) అనేపేరు పొందింది. కొంతకాలాని కిది ప్రత్యేకసంస్థగా రూపొందింది.

**రాజస్థాన్ చరిత్ర** Annals of Rajasthan టాడ్ అనే ఆంగ్లేయఉద్యోగి రచించిన ప్రామాణిక గ్రంథము. చరిత్రకెంతో ఉపయోగపడుతుంది. రాజస్థాన్ అంతటా తిరిగి అనేక చరిత్రలను సేకరించి పండితుల సహాయంతో రచించినాడు.

**రాజేంద్రప్రసాద్, బాబు** Rajendraprasad, Babu (1894-1962); భారత రిపబ్లిక్ మొదటి రాష్ట్రపతి. బిహార్‌లో జన్మించినాడు. న్యాయవాద వృత్తి నవలంబించి పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా ఉన్నాడు. ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు. గాంధీ అనుచరుడు. 1922 లో కాంగ్రెస్ కార్యదర్శి, 1934, 39 లో కాంగ్రెస్ అధ్యక్షుడు. భారతరాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు (1946-1949). భారత రిపబ్లిక్ అవతరణ అనంతరం తొలి రాష్ట్రపతి.

**రాజ్యము** State ఒక నిర్ణీత ప్రదేశంలో నివసించే ప్రజలు తాము నియమించుకొన్న ప్రభుత్వానికి విధేయులై ఉన్నప్పుడు, ఆ ప్రభుత్వానికి ఆ సంఘాన్ని శాసించే సార్వభౌమాధికారము ఉంటే దానిని రాజ్యమంటారు. రాజ్యము లక్షణాలు- ప్రదేశము, ప్రజానీకము, ప్రభుత్వము, సార్వభౌమాధికారము.

**రాజ్యసంక్రమణ సిద్ధాంతము** Doctrine of Lapse బ్రిటిష్ కంపెనీ పాలనలో గవర్నర్ జనరల్ డల్‌హౌసీ ప్రభువు (1848-56) ఆంగ్ల సామ్రాజ్యాన్ని భారతదేశంలో విస్తరింపచేయడానికి అనుసరించిన విధానాలలో ఈ సిద్ధాంతము అమలులో పెట్టినది. దీనిప్రకారం సామంతులైన స్వదేశ సంస్థానాలలో సరిఅయిన వారసులు లేని సంస్థానాలు, సార్వభౌముల పరమవుతాయి. దత్తత బ్రిటిష్ సార్వభౌముల సమ్మతిమీద జరగవలె. ఔరసులు లేని సంస్థానాలను బ్రిటిష్ సామ్రాజ్యంలో కలిపినాడు. అట్లా చేర్చినవి సతారా, జయత్పూర్, సంబల్పూర్, ఝాన్సీ, ఉదయపూర్,

ఝాన్సీ, నాగపూర్ మొదలైనవి.

**రాజ్యసభ** Council of state భారత్‌యూనియన్‌లో పార్లమెంట్‌లో ఇది ఎగువసభ సభ్యుల సంఖ్య 250 కి మించరాదు. వీరిలో 230 మంది రాష్ట్రాలనుంచి ఎన్నికవుతారు. 12 మందిని శాస్త్రంలో సాహిత్యంలో, లలితకళలలో సంఘసేవలో సుప్రసిద్ధులైనవారిని రాష్ట్రపతి సభ్యులుగా నియమిస్తారు. సభకు పోటీచేసేవారు 30 సంవత్సరాల వయసునిండిన భారతపౌరుడై ఉండవలె. రాష్ట్రాలలో ఎన్నికయిన సభ్యులు నైష్పత్తిక ప్రాతినిధ్య విధానం ప్రకారం సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటుద్వారా ఎన్నికవుతారు. కేంద్ర పాలితప్రాంతాలలో వీరి ఎన్నికను పార్లమెంట్ నిర్ణయిస్తుంది. సభ్యుని పదవీకాలము 6 సంవత్సరాలు. 1/3 వ వంతు సభ్యులు ప్రతి రెండుసంవత్సరాల కొకసారి పర్యాయం పదవీ విరమణ చేస్తారు. దిగువసభ అయిన లోక్‌సభతోబాటు సమానంగా శాసనాధికారాలున్నా, ఆర్థిక విషయాలలో లోక్‌సభకే ఎక్కువ అధికారము. రాష్ట్రాల జాబితాలోని ఏ పాలనాంశమైనా జాతీయ ప్రయోజనాలదృష్ట్యా ముఖ్యమైనదని తీర్మానించవచ్చు. అప్పుడు దానిమీద చట్టంచేసే అధికారము పార్లమెంట్‌కు సంక్రమిస్తుంది. దీనికి అమెరికన్ సెనేట్‌కున్న అధికారాలు లేవు. ఉపరాష్ట్రపతి దీనికి అధ్యక్షుడు. ఉపాధ్యక్షునికూడా ఎన్నుకోవడం జరుగుతుంది.

**రాజ్యసమ్మేళనము** Confederation సర్వసత్తాక లేదా సంపూర్ణ సార్వభౌమాధికార రాజ్యాలు ఒక అంతర్జాతీయ ఒడంబడిక ప్రకారం ఒక క్రొత్త సమ్మేళనంగా రూపొందుతాయి. ఆ ప్రభుత్వంలో వాటికి సభ్య రాజ్యాలలోని పౌరులమీద కాక, ఆ సభ్య రాజ్యాలమీద మాత్రమే కొంత అధికారము ఉంటుంది.

**రాజ్యాంగ అపనోదన హక్కు** Right to Constitutional remedy ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు న్యాయస్థానంద్వారా వాటిని అమలు చేయించే హక్కును అపనోదన హక్కు అంటారు. భారత రాజ్యాంగంలోని 32వ ప్రకరణము ఈ అపనోదన హక్కును ప్రతిపౌరునికి ప్రసాదించింది. న్యాయస్థానాలు వీటి అమలుకు అవసరమైన రిట్లను జారీచేస్తాయి.

**రాజ్యాంగతావాదము** Constitutionalism పరిమిత ప్రభుత్వము జాగ్రత్తగా రూపొందించిన నియమాలకు అనుగుణంగా ప్రభుత్వ చర్యలు ఉండవలెననడమే రాజ్యాంగతా వాదము.

**రాజ్యాంగ పరిషత్తు (సభ)** Constituent Assembly దేశానికి రాజ్యాంగాన్ని తయారు చేయడంకోసం నెలకొల్పిన ప్రజా ప్రతినిధుల సభ రాజ్యాంగ పరిషత్తు లేదా రాజ్యాంగ సభ.

**రాజ్యాంగము** Constitution రాజ్యాంగమంటే సార్వభౌమాధికారమున్న రాజ్య వ్యవస్థలోని వివిధరంగాలను నిర్వచిస్తూ ఆ సార్వభౌమాధికారాన్ని ఏ రీతిలో ఏఏ అంగాలు ఎంతవరకు చెలాయించవలెనో తెలియజేసే నియమ నిబంధనలు. అంతేకాక సమాజాన్ని ఏ విధంగా సంఘటితం చేయవలెనో, పాలించవలెనో, సమైక్యంగా ఉంచవలెనో తెలియజేసే సూత్రాలు కూడా ఉంటాయి.

**రాజ్యాంగ సంప్రదాయాలు** Conventions ఇవి చట్టంలోఒకభాగం కాకపోయినా కొన్ని సంప్రదాయాలు ప్రజలు, ప్రభుత్వము, న్యాయస్థానాలు గుర్తించిన రాజకీయసంస్థల నియమాలు. ఇవి రాజకీయపార్టీల ప్రవర్తనావళినుంచి, చారిత్రక సంప్రదాయాలనుంచి, ప్రభుత్వాధికారుల అభిప్రాయమైన సవరణికనుంచి ఏర్పడిన రాజకీయ ఆచారాలు.

**రాజ్యాంగ సవరణ** Amendment of the Constitution రాజ్యాంగసవరణ సౌలభ్యమే, [illegible] పరిస్థితులకనుగుణ్యంగా ఉపయోగపడుతుంది.

రాజ్యాంగము దృఢమా, అదృఢమా అనేది రాజ్యాంగసవరణ విధానంమీద ఆధారపడింది. సవరణవిధానము క్లిష్టమయితే అది దృఢరాజ్యాంగము, సులభమైతే అది అదృఢ రాజ్యాంగము.

**రాధాకృష్ణన్ డా॥ సర్వేపల్లి Radhakrishnan Sarvepalli** (1888-1975) దక్షిణభారతంలో జన్మించినాడు. భారత రిపబ్లిక్ రాష్ట్రపతిగా ఉన్నాడు. (1962-1967). ఆధునిక తత్త్వవేత్తలలో అగ్రగణ్యుడు. అంతకుముందు మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలలో తత్త్వశాస్త్రాధ్యాపకుడుగాను, బనారస్ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగాను, సోవియట్ రష్యాకు భారత రాయబారిగాను, భారత ఉపరాష్ట్రపతిగాను ఉన్నాడు. చాలా గ్రంథాలు వ్రాసినాడు. ముఖ్యమైనది 'ది హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ'.

**రామ్ మోహన్ రాయ్, రాజా Rajaram Mohanroy** (1772-1833) మత, సంఘ సంస్కర్తలలో మొట్టమొదటివాడు. బెంగాల్ రాష్ట్రంలో రాధానగరంలో జన్మించినాడు. బహు భాషలలో ప్రజ్ఞ సంపాదించినవాడు. విశాలదృష్టి కలవాడు. బెంటింక్ గవర్నర్ జనరల్ కాలంలో, సతీసహగమన నిషేధానికి, పాశ్చాత్య విద్యా విధానం ప్రవేశపెట్టడానికి కృషిచేసినవాడు. భగవంతుని దృష్టిలో మానవులందరూ సమానులే, ఈశ్వరుడొక్కడే అనే తన విశ్వాసాన్ని వ్యాపింపజేయడానికి 1828 బ్రహ్మమందిరము నిర్మించి, బ్రహ్మసమాజాన్ని స్థాపించినాడు. పత్రికా స్వాతంత్ర్యరక్షణకు పోరాడినాడు. మొఘల్ చక్రవర్తి భరణం విషయమై బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొనేందుకు 'రాజు' అనే బిరుదు పొంది 1830 లో ఇంగ్లండ్‌కు వెళ్ళినాడు. ఇంగ్లండ్‌లో 'బ్రిస్టల్' నగరంలో మరణించినాడు. భారత దేశ పునర్వికాసానికి నాంది పలికిన మహావ్యక్తిగా పరిగణితుడైనాడు.

**రాష్ట్రజాబితా State List** భారత రాజ్యాంగంలో సమాఖ్య విధానాన్ని అనుసరించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన జరిగింది. రాష్ట్ర జాబితాలో శాంతి భద్రతలు, పోలీసు, భూమిశిస్తు, స్థానిక సంస్థలు మొదలైన 66 పాలనాంశాలున్నాయి.

**రాష్ట్రపతి President** ఇతడు భారతరాజ్యాధిపతి. అయిదేండ్ల కాలపరిమితికి దేశంలో ఎన్నికయిన శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులచే ఎన్నికయినవాడు భారతపౌరుడుగా ఉండవలె. 35 సంవత్సరాల వయసు ఉండవలె. ఇతడు భారతదేశ ప్రథమ పౌరుడు.

**రాష్ట్రపతిపాలన President's Rule** భారత రాజ్యాంగంలో 250-వ ప్రకరణం ప్రకారం ఒక రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని రాష్ట్రపతి ప్రకటించినప్పుడుపార్లమెంట్ ఆ రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలమీద చట్టాలు చేస్తుంది. రాజ్యాంగయంత్రాంగము ఆ రాష్ట్రంలో పని చేయలేనప్పుడు రాష్ట్రపతి పాలనలోకి అదివచ్చి, పార్లమెంట్ రాష్ట్రానికి కావలసిన చట్టాలు చేస్తుంది.

**రాష్ట్రశాసనసభ State Legislature** కొన్ని రాష్ట్రాలలో ఏక శాసనసభ, ఇంకా కొన్ని రాష్ట్రాలలో రెండు శాసనసభల సంస్థలు ఉన్నాయి. రెండూ ఉన్న రాష్ట్రాలలో, ఎగువసభను శాసన మండలి అని దిగువసభను శాసనసభ అని అంటారు. శాసనసభాధ్యక్షుడు సభాపతి ఎన్నికయినవాడు. శాసన మండలికి అధ్యక్షుడు ఎన్నికయినవాడు. ఆయా సభల కార్యక్రమాలను నడుపుతారు. రాష్ట్రశాసనసభ రాష్ట్రజాబితా, ఉమ్మడిజాబితాలోని పాలనాంశాల మీద చట్టాలు చేయవచ్చు. రాష్ట్రిమంత్రి మండలి శాసనసభకు బాధ్యులు. శాసనసభ కాలపరిమితి 5 సంవత్సరాలు, శాసనమండలి 6 సంవత్సరాలు. మూడో వంతుసభ్యులు ప్రతి రెండు సంవత్సరాలకు తిరిగి ఎన్నికవుతారు. శాసనసభ ప్రత్యక్షఎన్నిక

ల ద్వారాను, శాసనమండలి 5/6 వంతువరకు పరోక్ష ఎన్నికలద్వారాను 1/6వ వంతు సాహిత్యం, శాస్త్రము, కళలు, సహకారరంగము, సంఘ సేవలో ప్రసిద్ధులైనవారు గవర్నర్‌చే నియమితుల వుతారు.

**రాష్ట్రాల పునర్విభజన కమీషన్ State Reorganisation Commission** 1653-వ సంవత్సరంలో భారత కేంద్రప్రభుత్వము రాష్ట్రాలపునర్విభజనకు తగిన సూచనలనివ్వడానికి సయ్యద్ ఫజుల్ ఆలీ అధ్యక్షుడుగా, హృదయనాథకుంజ్రూ, సర్దార్ పణిక్కర్ సభ్యులుగా రాష్ట్రాల పునర్విభజన కమీషన్‌ను నియమించినది. ఈ కమీషన్ నివేదికను 1955లో సమర్పించిన సూచనలననుసరించి కేంద్రపార్లమెంట్ రాష్ట్రాల పునర్విభజన చట్టాన్ని ఆమోదించింది.

**రాష్ట్రాల స్వపరిపాలన Provincial Autonomy** భారతదేశంలో భారత ప్రభుత్వ చట్టం ప్రకారం. రాష్ట్రాలకు ప్రసాదించిన ప్రతి ప్రత్తి, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు అందరూ ప్రజా ప్రతినిధులైన మంత్రులు. వాళ్ళకు రాష్ట్ర వ్యవహారాలనన్నింటినీ నిర్వహించే బాధ్యత, అధికారము అప్పగించడం జరిగింది. బాధ్యతాయుత ప్రభుత్వము రాష్ట్ర రంగంలో పూర్తిగా నెల కొల్పడం జరిగింది. కానీ దీనికి అనేక పరిమితులు. మినహాయింపులు ఉన్నాయి. రాష్ట్రాధిపతి గవర్నర్‌కు ప్రత్యేకాధి కారాలున్నాయి.

# రి

**రిట్‌లు Writs** పౌరప్రాథమిక హక్కుల రక్షణ కోసం రాజ్యాంగబద్ధమైన చర్యలలో సుప్రీమ్‌కోర్టు తనకు సముచితమని తోచిన రిట్‌లను జారీచేయవచ్చు. ఉ: హెబియస్‌కార్పస్, మాండమస్ మొదలైనవి.

# రూ

**రూజ్‌వెల్ట్ ఉపసిద్ధాంతము Roosevelt Corollary** ఇది మన్రోసిద్ధాంతానికి ఉపసిద్ధాంతము. అమెరికా ఖండరాజ్యాలు అప్పులు చేసినప్పుడు ఋణశేషమున్న దేశాలమీద ఏ జర్మనీవంటి దేశమో బాకీ వసూలుకు యుద్ధం తలపెట్టవచ్చునని, అటువంటి పరిస్థితులలో, మన్రో సిద్ధాంతాన్ని అధిగమించడం జరుగుతుందని అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు థియొడోర్ రూజ్‌వెల్ట్, వాదించినాడు. ఆ ఆపద నుంచి తప్పించుకోవ డానికి, నివారక అంతరాయము, (ప్రివెంటివ్ ఇంటర్వెన్షన్) కల్గించడమే మంచి తరుణోపాయ మని నిశ్చయించినాడు.

**రూసో, జీన్ జాక్స్ Rousseau, Jean Jacuqes** (1712-1778) ప్రపంచ ప్రఖ్యాతిపొందిన ఫ్రెంచ్ తత్త్వవేత్త అంతకుముందు థామస్ హాబ్స్, జాన్ లాక్‌లనే తత్త్వవేత్తలు ప్రతిపాదించిన సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని ప్రాతిపదికగా చేసుకొని, మానవుడు స్వేచ్ఛా జీవిగా పుట్టినాడని, కాని, అన్నిచోట్ల శృంఖలాబద్ధుడై కనిపిస్తున్నాడని తన సుప్రసిద్ధ గ్రంథము 'సోషల్ కాంట్రాక్ట్'లో వ్రాసినాడు. ఇతని సిద్ధాంతం ఒడంబడిక ప్రజాసమ్మతిమీద జరిగిందని, సార్వభౌమాధికారము ప్రజలదని, ప్రభుత్వము ప్రజలు నియమించిన తాత్కాలిక ప్రతినిధివంటిదని, ప్రత్యక్ష

[illegible] ప్రోత్సాహ భాగ [illegible] ఉన్నది. మానవునికి [illegible] యున్నాయని అన్నాడు. ఇతని సిద్ధాంతము తరవాతకాలంలో హక్కుల ప్రకటన, ప్రజాసార్వభౌమత్వంమీద ఆధారపడిన ప్రభుత్వాల కోసం విప్లవాలకు దారితీసింది.

## రో

**రోమ్ రిపబ్లిక్ Roman Republic** రోమ్ [illegible] ప్రాచీనమైనది. క్రీ. పూ. 500 లో [illegible] రోమ్‌లో ఎట్రుస్కన్ అనేవారి పరి[illegible] అంతమైంది, రాచరిక ప్రభుత్వము రద్దయి [illegible] ప్రభుత్వము (రిపబ్లిక్) స్థాపితమయింది. 200 సంవత్సరాలపాటు ఇరుగుపొరుగు ప్రాంతాలవారితో యుద్ధంచేసి రోమ్ ఆధిక్యాన్ని నెలకొల్పుకొన్నది. క్రి. పూ. 265 నాటికి ఇటలీ ద్వీపకల్పమంతా స్వాధీనం చేసుకొన్నది.

## ల

**లజపతిరాయ్ లాలా Lala lajapatiroy** '[illegible]కేసరి'గా పేరుపొందిన జాతీయవాది [illegible] సభ్యుడు. 1919లో [illegible] భారతజాతీయ కాంగ్రెస్ సమావేశానికి [illegible] నిరాకరణోద్యమంలో [illegible] వహించినాడు. అతివాదులలో ఒకడు. 1928 సైమన్ కమీషన్‌కు నిరసనగా ఉద్యమము జరిగినప్పుడు లాఠీచార్జికి లోనయినాడు. ఆ సంవత్సరమే చనిపోయినాడు. 'అన్‌హాపీ ఇండియా' అనే గ్రంథము అతని రచనలలో ముఖ్యమైనది. బ్రిటిష్ పాలనను ఖండించినాడు.

## లా

**లాంగ్ పార్లమెంట్ Long Parliament** [illegible] మొదటి చార్లెస్ (1625-1649) [illegible] లో సమావేశపరచిన సమా[illegible] పార్లమెంట్, దీర్ఘకాలిక పార్లమెంట్. [illegible] ఒకటిగా ఉన్నది కాబట్టి [illegible] రాజరికానికి [illegible] ప్రభుత్వంలోను [illegible] చేసినందుకు ఖండించినాడు. [illegible] కోరికలను మన్నించడానికి [illegible] అంతర్యుద్ధానికి దారి [illegible]

**లాక్, జాన్ Locke John** (1632-1704) ఆంగ్ల రాజనీతి తత్త్వవేత్త. సామాజిక ఒడంబడిక సిద్ధాంతము, రాజ్యావతరణ విషయమై థామస్ హాబ్స్ చెప్పినది ప్రాతిపదికగా, తన 'ట్రీటైజస్ ఆన్ సివిల్ గవర్న్మెంట్' అనే గ్రంథంలో తన అభిప్రాయాలు వ్యక్తం చేసినాడు. ప్రాకృతికావస్థలో వివేచనాశక్తి, సంఘీభావము నెలకొని మానవజీవనము శాంతియుతంగానే సాగేదని, మానవునికి సహజహక్కులున్నాయని, కొన్ని ఇబ్బందులను తొలగించుకోవడానికి నాగరకసంఘాన్ని నెలకొల్పుకొంటాడని, అది సామాజిక ఒడంబడిక వల్ల రాజ్యమేర్పడి, ప్రభుత్వ ఒడంబడిక కూడా

ఏర్పడుతుందని చెప్పినాడు. సార్వభౌమాధికారము ప్రజల సహజహక్కులను పరిరక్షించడానికి పరిమితం చేయవలె. ప్రభుత్వంలో అధికార విభజన జరగవలె. ప్రజల సమ్మతిపై జరగవలె. తిరుగుబాటుకు హక్కు ఉంది. లాక్ సిద్ధాంతాన్ని బలపరిచినవాడు రూసో.

**లాల్‌బహదూర్ శాస్త్రి Lalbahadur Sastri** (1904-1966). జవాహర్‌లాల్ నెహ్రూ తరవాత భారతయూనియన్ ప్రధానమంత్రిగా ఉండినవాడు. వారణాసి జన్మస్థలము. శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొన్నాడు. కేంద్రప్రభుత్వంలో మంత్రిత్వాన్ని నిర్వహించి ప్రధాని అయి, 1966లో ఇండియా-పాకిస్తాన్ యుద్ధానంతరం సంధి ఒడంబడికల నిమిత్తమై పోయినప్పుడు, తాష్కెంట్‌లో చనిపోయినాడు.

## లి

**లిఖిత రాజ్యాంగము Written Constitution** రాజ్యమౌలిక సూత్రాలు ఒకపత్రంలో లిఖితపూర్వకంగా ఉంటే అది లిఖిత రాజ్యాంగము.

## లూ

**లూథర్, మార్టిన్; లూథరనిజమ్ Luther Martin, Luthernism** మార్టిన్ లూథర్ స్థాపించిన ప్రొటెస్టంట్ మతానికి లూథరనిజమ్ అనిపేరు. అతడు జర్మనీలోని ఎస్లీబెన్ అనే గ్రామంలో 1483 లో జన్మించినాడు. విశ్వవిద్యాలయ విద్య నభ్యసించి క్రైస్తవ మతాచార్యుడుగా 1510లో రోమ్ దర్శించి, తిరిగి జర్మనీచేరి, మానవుని రక్షణ సాధన మార్గంలో కాథలిక్ చర్చిలో విశ్వాసము కోల్పోయినాడు. చర్చిలో దుర్నీతి, దురాచారాలవల్ల కాథలిక్ చర్చికి, తనకు అభిప్రాయభేదం కలిగింది. దానికి వ్యతిరేకంగా లూథర్ రక్షణ పొందడానికి సత్క్రియలుగాని, చర్చిగాని అవసరంలేదనీ భగవంతుని కృపా పారావారంలో అచంచల విశ్వాసమే మోక్షప్రదమని దృఢంగా చెప్పినాడు. ఇతని ప్రభావంవల్లనే ప్రొటెస్టంట్ మతమనే విభాగము, కాథలిక్ మతం నుంచి వీడిపోయి ఏర్పడింది. లూథర్ బోధించిన మతానికి లూథరనిజమ్ అనిపేరు. జర్మనీలోను వివిధ దేశాలలోను వ్యాపించింది.

## లె

**లెనిన్ Lenin** (1870-1924) ఇతని పూర్తి పేరు వ్లాడమిర్ ఇలిచ్ ఉల్యనోవ్. రష్యాలో సింబిర్స్క్ అనేచోట జన్మించినాడు. రష్యాలో 1917 లో జరిగిన కమ్యూనిస్ట్ విప్లవనాయకుడు. బోల్షెవిక్ పక్షంవాడు. కెరెన్‌స్కీ అనే అతనినాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వాన్ని కూలదోసి నూతన సోవియట్ ప్రభుత్వ కౌన్సిల్‌కు అధ్యక్షుడైనాడు. మార్క్స్ అనుచరులలో ప్రసిద్ధుడు. రష్యాగతినే మార్చివేసినాడు.

## లో

**లోక్‌సభ** House of People పార్లమెంట్ లోని దిగువసభను భారత్ యూనియన్‌లో, లోక్‌సభ అని అంటారు. దీనిలో సుమారు 500 పైగా సభ్యులు ఉంటారు. వయోజన వోటింగ్ ప్రాతిపదికగా ప్రత్యక్ష ఎన్నికలద్వారా వివిధ నియోజకవర్గాలనుంచి ఎన్నికవుతారు. పోటీచేసే వ్యక్తి 25 సంవత్సరాలు వయస్సు నిండిన భారత పౌరుడై ఉండవలె. నియోజకవర్గాలలో కొన్నింటిని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులవారికి కేటాయించినారు. ఆంగ్లోఇండియన్‌లకు తగిన ప్రాతినిధ్యం లభించలేదని భావిస్తే రాష్ట్రపతి, ఇద్దరు ఆ వర్గంవారిని నియమించవచ్చు. కాలపరిమితి 5 సంవత్సరాలు. రాజ్యసభతోబాటు శాసనాధికారాలు సమంగా ఉన్నా, ఆర్థిక విషయాలలో లోక్‌సభ కెక్కువ అధికారమున్నది. కార్యనిర్వహణాధికారాలు, కేంద్ర మంత్రిమండలి మీద అజమాయిషి, ప్రభుత్వంమీద అజామాయిషీ,చెలాయిస్తుంది. సభాపతి ఎన్నికయి ఈ సభకార్యక్రమాలను నడుపుతాడు. ఉపసభాపతిని కూడా ఎన్నుకోవడం జరుగుతుంది.

**లోహయుగము** Metalage (క్రీ. పూ. సమారమి 1600–1000) మానవుడు ఈయుగంలో రాగి, కంచు, లోహాలతో పనిముట్లు తయారు చేయడం నేర్చుకొన్నాడు. ప్రాథమిక దశే తామ్ర శిలా యుగము.

## లౌ

**లౌకికరాజ్యము** Secular State రాజ్యంలో ఏ ఒక్క మతసిద్ధాంతం ప్రకారం రాజ్యవ్యవహారాలు నిర్వహించకుండా, ఏ మతస్థులకు ప్రజాసంస్థలలో ప్రత్యేక హక్కులను అవకాశాలను కల్పించక, మతసంబంధ విషయాలలో ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యం, సమానత్వం లభించే పరిస్థితి ఉన్న రాజ్యము. ప్రస్తుతము భారతరాజ్యాంగము మతప్రమేయం లేని రాజ్యము. అది లౌకిక రాజ్యము.

**లౌత్స** Laotse ప్రాచీన చైనాలో క్రీ. పూ. 1050 నుంచి క్రీ. పూ. 256 వరకు పాలించిన చౌ రాజవంశ కాలంలో ప్రధాన దార్శనికులలో ఒకడు. 'లౌత్స' అనే పదానికి 'పురాతన దార్శనికుడు', అని అర్థము. అతడు ప్రచారం చేసిన దర్శనాన్ని 'దౌయిజమ్' అంటున్నారు. 'దౌ' అంటే దార్శనికంగా మార్గము అనే భావంలో ఉంది. అది సహజత్వాన్ని, స్వార్థప్రయోజన రహితమైన నిష్కామకర్మను సూచిస్తుంది.

## వ

**వకీల్** Vakil మొఘల్ పరిపాలనలో ప్రధాన మంత్రులలో 'వకీల్' అంటే రాజప్రతినిధి. ఇది కడపటి మొఘల్‌కాలంలో 'వకీల్–ఇ–మతలక్' (ఉప చక్రవర్తి) అనే బిరుదుతో స్థిరపడి పోయింది.

**వలయబద్ధ విధానము** Ring fence policy 1753 నుంచి ఆంగ్లేయులకు భారతదేశంలో స్వదేశ సంస్థానాధీశులతో ఉన్న సంబంధంలో మొదటి ఘట్టము. అనవసరంగా సంస్థానాధీశులతో యుద్ధం చేయకుండా వారితో స్నేహంగానే ఉండి కొన్ని

ప్రదేశాలు పొంది, విదేశ, రక్షణ వ్యవహారాలతో సలహాలిస్తూ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలగచేసుకొంటూ, వారు దానికి సహించకపోతే వారితో యుద్ధం చేసేవారు.

# వా

**వాకాటకులు Vakatakas** సాతవాహన సామ్రాజ్యం క్షీణించినప్పుడు మహారాష్ట్ర ప్రాంతంలో అభీరుల అనంతరం విజృంభించిన రాజ వంశము. వింధ్యశక్తి వాకాటక రాజ్యస్థాపకుడు. గుప్తరాజుల సమకాలీనులు. రెండో చంద్రగుప్త విక్రమాదిత్యుని కుమార్తె ప్రభావతి, వాకాటక రాజు రెండో రుద్రసేనుని పెండ్లాడినది. వీరి సహాయంతో గుప్తరాజు శకులను ఓడించి 'శాకారి' అనే బిరుదు పొందినాడు. చివరకు క్రీ. శ. 6వ శతాబ్దంలో చాళుక్యులు వాకాటకులను జయించి నారు. వాకాటకులు హిందూమత పునరుద్ధరణకు, సంస్కృతభాషాభివృద్ధికి కృషిచేసినారు.

**వాటర్‌లూ Waterloo** 1815 లో ఫ్రెంచ్ విప్లవ ఫలితంగా అధికారానికి వచ్చిన నెపోలియన్ బోనాపార్టీకి, రష్యా, ప్రష్యా, ఆస్ట్రియా, ఇంగ్లండ్ రాజ్యాలు డ్యూక్ ఆఫ్ వెల్లింగ్‌టన్ అనే సేనాని (ఆంగ్ల) నాయకత్వంలో ఉన్నవాటికి జరిగిన యుద్ధము. నెపోలియన్ పూర్తిగా ఓడి పోయినాడు. ఫ్రెంచ్ విప్లవయుద్ధాలు దీనితో ముగిసినాయి.

**వాణిజ్యపద్ధతి Mercantile system** అమెరికా వలసలపట్ల మాతృదేశమైన ఇంగ్లండ్ అనుసరించిన పద్ధతి. మాతృదేశంతోనే వలసలువర్తకం చేయవలెనని, ఇతరదేశాలతో వ్యాపారం చేయడం గాని, తమ వస్తువులు తామే తయారుచేసుకోవడం గాని చేయరాదని బ్రిటన్ కట్టుదిట్టం చేసిన వాణిజ్య పద్ధతి.

**వాయిదా తీర్మానము Adjournment Motion** శాసనసభ మంత్రిమండలిని అదుపులో ఉంచడానికి ఉపయోగించే పద్ధతులలో ఒకటి. ఆక్షేపణ తీర్మానాలను, శాసన సమావేశం వాయిదా వేయవలెననే తీర్మానాలను ప్రతిపాదించి ప్రభుత్వాన్ని అదుపులో ఉంచి పరిపాలనలోని తప్పొప్పులను బహిర్గతం చేయడానికి ఉపయోగించే సాధన.

**వార్ హాక్స్ War Hawks** 1812 లో జరిగిన యుద్ధానికి కారకులు. బ్రిటన్ అమెరికా సంయుక్తరాష్ట్రాల తటస్థదేశాల హక్కులను ఉల్లంఘించి, పశ్చిమ విస్తరణను అడ్డగించినందు వల్ల బ్రిటన్‌మీద శత్రుత్వం వహించినవారు. దేశ పశ్చిమ ప్రాంతంనుంచి కాంగ్రెస్‌కు ఎన్నికైన సభ్యులకు వార్ హాక్స్ అనిపేరు. వీరికి నాయకుడు హెన్రీక్లే. 1812 న జూన్ 18 న అమెరికన్ కాంగ్రెస్ బ్రిటన్‌మీద యుద్ధం ప్రకటించింది.

**వాస్కోడిగామా Vascodigama** ఇతడొక పోర్చుగీస్ నాయకుడు. 1497 లో పోర్చుగల్ రేవు పట్టణమైన లిస్బన్‌నుంచి బయలుదేరి ఆఫ్రికా పడమర, దక్షిణదిక్కుగా సముద్రప్రయాణం చేసి కేప్ ఆఫ్ గుడ్ హోప్‌నుచుట్టి 1498 మేనెలలో భారతదేశ పశ్చిమభాగంలో ఉన్న కళ్ళికోట చేరినాడు. ఇదే యూరప్ ఆసియాల మధ్య ప్రథమంగా జరిగిన సముద్రయానము.

**వాస్తుకళ Architecture** ఆలయాలు, గృహాలు, పట్టణాలు, దుర్గాలు, ఇటువంటి నిర్మాణక్రమం వివరించేది వాస్తుకళ.

# వి

**విక్లిఫ్, జాన్ Wycliff John** మధ్యయుగాంతంలో ఇంగ్లండ్‌లో క్రైస్తవ మతాచార్యులలో ధర్మనిష్ఠాపరత లుప్తం కావడాన్ని విమర్శిస్తూ తిరుగుబాటు చేసిన ఆంగ్ల బిషప్. జాన్ వికిఫ్‌ను మత సంస్కరణోద్యమ వేగుచుక్క (మోర్నింగ్‌స్టార్ ఆఫ్ రిఫార్మేషన్) అని అన్నారు. అతని అనుచరులను లోల్లార్డ్‌లని విమర్శించే వారు.

**విచక్షణాధికారాలు Discretionary Powers** రాజ్యాధినేతగాని, రాష్ట్రపాలకుడుగాని తన విచక్షణను ఉపయోగించి నిర్వహించగలిగే అధికారాలు. బ్రిటన్ లో రాజువిచక్షణాధికారాలు ఏ పద్ధతి ప్రకారం నిర్వహించవలెనో సంప్రదాయాలననుసరించి ఉంటుంది.

**విటనేజ్ మోట్ Witanegemot** బ్రిటన్‌లో నార్మన్‌రాజులకు పూర్వం ఆంగ్లోసాక్సన్ రాజుల కాలంలో రాజుకు రాజ్య వ్యవహారాలలో సలహా నివ్వడం కోసం సమావేశమయ్యే విజ్ఞుల సభ.

**విదేశాంగవిధానము Foregin Policy** ఒక రాజ్యానికి ఇతర రాజ్యాలతో గల సంబంధాన్ని కట్టుదిట్టం చేసే నియమాల ఆచరణల సముదాయము. విదేశ సంబంధాల సారాంశము.

**విద్యాసాగర్, ఈశ్వరచంద్ర Vidyasagar, Iswarachandra** (1820-1891) ఇతడు సంఘ సంస్కర్త. బెంగాల్ లో వీరసింఘ గ్రామం లో జన్మించినాడు. హిందూ ధర్మశాస్త్ర ప్రత్యేక పరీక్షలో ఉత్తీర్ణుడై 'విద్యాసాగర్' అనే పట్టం పొందినాడు. విద్యావ్యాప్తికి కృషిచేసినాడు. స్త్రీ విద్యా వ్యాప్తికి, స్త్రీ జనోద్ధరణకు ఎడతెగని కృషి సలిపినాడు.

**విధాయక ప్రజాభిప్రాయసేకరణ Obligatory referendum**
చూ : ప్రజాభిప్రాయసేకరణ.

**విధులు Duties** పౌరునికి హక్కులతోబాటు కొన్ని విధులుంటాయి. 'విధి' అంటే బాధ్యత లేదా ధర్మము. బాధ్యతలు లేకుండా హక్కులు లేవు. సంవర్ధక విధులు,సంరక్షక విధులని రెండురకాలు. సంవర్ధక విధులు రాజధర్మాలను నెరవేర్చడంలో ప్రభుత్వానికి సహకార మందిస్తాయి. పౌరుడు శాసనం నిషేధించినపని చేయనప్పుడు, అది సంరక్షకవిధి అవుతుంది. పౌరుని ముఖ్యవిధులు రాజ్య విధేయత, శాసన విధేయత, పన్నుల చెల్లింపు మొదలైనవి.

**విష్ణుకుండినులు Vishnukundins** క్రీ.శ. 5,7 శతాబ్దాలమధ్య ఆంధ్ర దేశంలో కొంత ప్రాభవాన్ని అనుభవించిన రాజవంశము. వీరు మొదట గుంటూరు మండలంలోని వినుకొండ నాగార్జునకొండ ప్రాంతాలలో పాలించినారు. పల్లవుల ధాటికాగలేక ఉత్తరంగా వ్యాపించి సాలంకాయనుల నోడించి వేంగిరాజ్యాన్ని ఆక్రమించినారు. ఈ వంశపుమూలపురుషుడు ఒకటో మాధవవర్మ. ఈ రాజులందరిలో మూడో మాధవవర్మ గొప్ప వాడు, 'జనాశ్రయ' అనే బిరుదు ఇతనికి ఉంది. కాని ఈ బిరుదు రెండో గోవిందవర్మ అనే అతనికి ఉన్నట్టుకొందరి అభిప్రాయము. 'జనాశ్రయఛందో విభితి' అనే ఛందోగ్రంథము వీరి కాలంలో తయారయిందని అంటారు. వేంగి సమీపంలోని దెందులూరుకు రాజధాని మార్చినారు. చివరకు చాళుక్యులు వీరిని జయించినారు.

**విస్కీతిరుగుబాటు Whiskey Rebellion** అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 1891 లో అలెగ్జాండర్

హామిల్టన్ కోశాధికారిగా ఉన్నప్పుడు విస్కీ-మీద పన్ను కు బిల్లు ప్రవేశపెట్టినాడు. దానికి నిరసనగా పశ్చిమ పెన్సిల్వేనియాలో 1494 లో తిరుగుబాటు జరిగింది. చివరికి దీనిని అణచివేయడం జరిగింది.

**విహారాలు** Viharas [illegible] ఒక పెద్దపల్లె, వారి [illegible] ఉండేవి [illegible]...

## వీ

**వీటో** Veto శాసనసభ జారీచేసిన బిల్లును కార్యనిర్వాహక అధిపతి తిరస్కరించవచ్చు. దీనినే వీటో అధికారమంటారు. ఐ. రా. స. భద్రతాసమితిలో శాశ్వత సభ్య రాజ్యాలకు వీటో అధికారమున్నది.

**వీరశైవమతము** Veerasaivism భారత దేశంలో చాళుక్యయుగంలో బిజ్జలుని మంత్రి అయిన బసవేశ్వరుడు ఆరంభించిన ఉద్యమము. ఇతని సిద్ధాంతంలో జైన బౌద్ధాల సాంఘిక సమత్వ సూత్రమూ, పౌరాణిక మతంలో భక్తిమార్గమూ జోడించడమైంది. వర్ణ వ్యత్యాసాలను ఖండించి ఏకాగ్రచిత్తంతో పరదైవమని శివుని సేవించిన వారికి ముక్తి లభిస్తుంది అని బోధించినాడు. శివునికి చిహ్నమైన శివలింగాన్ని ధరించడం ఈ మతంలోని ముఖ్యలక్షణము. [illegible]

**వీరేశలింగము, కందుకూరి** Veeresalingam Kandukuri 1848 - [illegible] సుప్రసిద్ధ సంఘ సంస్కర్త. [illegible] నివాసి. సంఘంలో [illegible] హోలు, స్త్రీహింస, అవినీతి, [illegible] లైన దురాచారాలను [illegible] వివాహాలకు తీవ్రంగా కృషిచేసినాడు. [illegible] చరిత్ర 'రాజశేఖర చరిత్ర' [illegible] మొదలైన గ్రంథాలు వ్రాసినాడు.

## వృ

**వృత్తిసంఘ సామ్యవాదము** Guild socialism సమష్టివాదానికి, శ్రామికసంఘవాదానికి మధ్యేమార్గంగా ఉన్న వాదము. ఇంగ్లండ్‌లో అభివృద్ధిచెందింది. ఒక పరిశ్రమలో పనిచేసే కార్మికులంతా కలిసి ఒక సహకారసంస్థ స్థాపించి, తద్వారా ఆ పరిశ్రమలో పనిచేసే కార్మికులంతా కలిసి ఒక సహకారసంస్థ స్థాపించి తద్వారా ఆ పరిశ్రమను నిర్వహించవలె. ఇదే 'గిల్డ్' లేదా వృత్తిసంఘము. శాసనసభలకు ఎన్నికయే వారు, ప్రభుత్వ మంత్రివర్గాలలో స్థానం కోరే వారు వృత్తిపద్ధతిని [illegible] (ఫంక్షనల్ రిప్రజెంటేషన్) [illegible] నిధులు సంఘశ్రేయస్సుకోసం [illegible] ఈ వాదం చెబుతుంది. [illegible] మాదిరిగానే శాంతిమార్గాన [illegible] కాశాలు [illegible] పాటుపడటం. వృత్తిసంఘ [illegible] ప్రముఖులు పెంటీ, హాబ్సన్, కోల్, [illegible] రసెల్‌లు.

## వె

వెస్ట్‌మినిస్టర్ శాసనము Statute of Westminster బ్రిటిష్ సామ్రాజ్యంలో ఉండే కొన్ని రాజ్యాలు డొమినియన్ స్టేటస్ అంటే అధినివేశ ప్రతిపత్తి పొందిన వాటిని సంపూర్ణ స్వతంత్ర దేశాలుగా 1931లో చేసిన శాసనము. బ్రిటిష్ పార్లమెంట్ పెత్తనము పూర్తిగా తొలగించడమైంది.

## వే

వేదాలు Vedas ఆర్యులనుగురించిన విజ్ఞానానికి ఇవి ఆధారాలు. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదమని నాలుగువేదాలు. ప్రతివేదంలోను సంహితలు, బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, ఉపనిషత్తులు ఉన్నాయి. సంహిత ప్రాచీనతమభాగము. ఈ భాగాలు ఆర్యసంస్కృతి పరిణామంలో వేరువేరు దశలను సూచిస్తాయి. వీటిలో ప్రాచీనమైన ఋగ్వేదము దైవప్రీత్యర్థం క్రతువులలో అధ్వర్యం వహించి కొన్ని కుటుంబాలు పఠించిన మంత్రాల సంకలనం మాత్రమే. 1017 మంత్రాలు ఇందులో ఉన్నాయి. యజుర్వేదము క్రతువులు నెరవేర్చే అధ్వర్య పురోహితులకు ఆధారగ్రంథము. సామ్యవాదము శ్రావ్యమైన స్వరసంకలనము. అధర్వవేదము మంత్రతంత్రాలకు సంబంధించినది.

## వో

వోల్టేర్ Voltaire ఇతడు ఫ్రెంచ్ తత్త్వవేత్త. ఫ్రాన్స్వామారీ అర్వే' అని అసలుపేరు. వోల్టేరుగా సుప్రసిద్ధుడైనాడు. ఫ్రెంచ్ విప్లవానికి ముందు ప్రజలలో ప్రాభవం చూపిన తాత్త్వికులలో ఒకడు. మతాచారాలను ఖండించినాడు. నిరంకుశ ప్రభుత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖండించినా ప్రాజ్ఞ నిరంకుశత్వాన్ని సమర్థించినాడు. ఇతని ప్రబోధనలు ఫ్రెంచ్ ప్రజలను విప్లవోన్ముఖులను చేసినాయి. అందువల్ల వోల్టేరును విప్లవంలో అర్ధభాగము అన్నారు.

## వ్య

వ్యక్తి స్వేచ్ఛావాదము Individualism రాజ్యాధికారం గురించిన సిద్ధాంతము. దీనినే స్వేచ్ఛా విధానము, లేసా 'ఫేర్' అని కూడా అంటారు. అంటే 'జోక్యం కలుగజేసుకోక'. ప్రభుత్వము తక్కువ అధికారాలను నిర్వహిస్తూ ప్రజలకు ఎక్కువ స్వాతంత్ర్యం ఇవ్వడం, వాణిజ్యంలోను, పరిశ్రమలలోను జోక్యం బాగా తగ్గించడం. కాని దీర్ఘకాలికంగా చూస్తే సమాజానికి కీడుచేస్తుంది. తక్కువవేతనాలు, ఎక్కువకాలం పనిచేసే కార్మికులకు నష్టం కలగచేయడమే కాక అసమానతలకు దారితీస్తుంది. కాని ఈ సిద్ధాంతము వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, వ్యక్తి స్వేచ్ఛను సమష్టి

వాదానికీ, రాజ్యాధికారానికీ బలిపెట్టకూడదని ప్రబోధిస్తుంది.

**వ్యవస్థాపిత చట్టము Organic Law** ఫ్రాన్స్‌లో 1958 లో నూతన రాజ్యాంగము ఏర్పడి, అది అమలులోకి రావడానికి ఆమోదించిన చట్టము వ్యవస్థాపితచట్టము. శాసనసభల కాలపరిమితి, సభ్యుల జీతబత్యాలు, అర్హతలు, తదితర విషయాలు ఈ వ్యవస్థాపిత చట్టం నిర్ణయిస్తుంది.

## శ

**శక్తి Power** ఇతరుల సేవను అధికారపూర్వకంగా పొందడానికి, ఇతరులు అందుకు సమ్మతించడానికి మధ్య సంబంధమే శక్తి. రాజకీయ శక్తి, పరిపాలన శక్తి, ఆర్థికశక్తి, సాంఘికశక్తి, మత శక్తి అని రకాలు. జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో శక్తి ప్రధానపాత్ర నిర్వహిస్తుంది.

## శా

**శాంతియుత సహజీవనము Peaceful co-exitence** వివిధ రాజకీయ ఆర్థిక సంప్రదాయాలు గల విభిన్న సిద్ధాంత దృక్పథాలుగల స్వతంత్రరాజ్యాల మధ్య శాంతియుత సహజీవనాన్ని సాధించడం భారత విదేశాంగ విధానంలోని ముఖ్యలక్షణము. దీనిని 'పంచశీల' ఒడంబడికలో ప్రస్తావించడం జరిగింది.

**శాసనము Law**
చూ : చట్టము; న్యాయము.

**శాసనసభ Legislature** శాసన నిర్మాణాధికారము ఉన్న ప్రభుత్వాంగము. శాసన నిర్మాణము ఏకసభగాగాని, ద్వివిధ శాసనసభగాగాని ఉంటుంది. శాసనసభ విధులు: శాసన నిర్మాణము, ఆర్థిక విషయంలో బడ్జెట్‌ను ఆమోదించి రాజ్య ఆర్థిక వ్యవస్థను అజమాయిషీచేయడం, పరిపాలనా యంత్రాంగంమీద నియంత్రణ, రాజ్యాధిపతిమీద, ఉన్నతాధికారులమీద ఆరోపణలు వస్తే విచారించడం, రాజ్యాంగ శాసనాలను రూపొందించడం, కొందరు అధికారులను ఎన్నుకోవడం మొదలైనవి.

**శాసనాత్మక రాజ్యాంగము Enacted Constitution** రాజ్యంలో ఒక పర్యాయము ఒక రాజ్యాంగ నిర్మాణసభ ఏర్పరిచిగాని, రాజ్యాధినేత శాసనసభను సమావేశపరిచి ప్రత్యేక రాజ్యాంగ సభద్వారా రూపొందించి గాని అమలుపరిచిన రాజ్యాంగము. ఒకే అధికారపత్రంగాను లేదా అనేక అధికారపత్రాలతో కూడినదిగాను కూడా రూపొందించవచ్చు.

**శాసనాల మూలాధారాలు Sources of Law** రాజ్యంలో ఉండే న్యాయశాసనాలు, చట్టాలు తరతరాలనుంచి అమలులోకి వచ్చినవి కొన్ని ఆధారాల ఫలితము అని చెప్పవచ్చు: సాంఘికాచారము, మతసంప్రదాయాలు, ధర్మసంహితలు, న్యాయస్థానాలిచ్చిన తీర్పులు, సమత, ధర్మబద్ధత, శాసనసభలు తయారుచేసినవి.

**శాసనాలు Inscriptions** ప్రభువులుకాని, సామాన్యులు కాని తాము చేసిన గణనీయకృత్యాలను తెలియజేస్తూ వ్రాయించిన ప్రకటనలను శాసనాలు అంటారు. చిరకాలము శిథిలం కాకుండా ఉంచడానికి రాతిమీదా లేదా లోహాలమీద లిఖించేవారు. తామ్ర, శిలాశాసనాలు మనదేశ ప్రాచీన

[illegible] సమర్థించడానికి ముఖ్యాధారాలుగా [illegible] వాటి విషయాలనుబట్టి [illegible] ప్రబోధాలు, ప్రశ[illegible] [illegible] పత్రాలు, స్మారక [illegible].

**శాసనోల్లంఘనోద్యమము Civil Disobedience Movement** గాంధీజీ 1930 లో మార్చి [illegible] ప్రభుత్వము భారతావనికి స్వాతంత్ర్య ప్రదానం చేయకపోవడంచేత, ప్రారంభించిన ఉద్యమము. ఆయన ఉప్పుచట్టాన్ని ప్రతిఘటించినాడు. సబర్మతీ ఆశ్రమం నుంచి చరిత్రాత్మకమైన దండియాత్ర (దండిమార్చ్) ప్రారంభించి ఏప్రిల్ 5 న ఉప్పు తయారుచేసి సత్యాగ్రహాన్ని కొనసాగించినాడు. ఈ ఉద్యమంలో శాసనోల్లంఘనంచేసి గాంధితోదాటు 60 వేల మంది ప్రజలూ ప్రజానాయకులూ అరెస్ట్ అయినారు.

## శి

**శిక్కులు Sikhs** శిక్కులు గురునానక్ శిష్యులు. [illegible] శతాబ్దంలో ఇస్లామ్ మతప్రచారంవల్ల [illegible] బయలుదేరిన మత సంస్కర్తలలో నానక్ [illegible] (1469–1538). తన మరణానంతరం [illegible] కొనసాగించడానికి వారసుడుగా అంగద[illegible] నియమించినాడు. నాలుగో గురువు రామదాస్ [illegible]. అమృతసర్ నిర్మించినాడు. [illegible] కుమారుడు గురు అర్జున్ శిక్కుల [illegible] 'ఆది గ్రంథ్' సంకలనము చేసి[illegible]. శిక్కులకు పాలకుడుగా కూడా అయి[illegible]. [illegible] గురువు తేజ్‌బహదూర్. 10 వ గురువు గోవింద్ కాలంలో శిక్కులందరూ 'సింగ్' [illegible]. సైనిక జాతిగా తయారైనారు. [illegible] (చూ : ఖాల్సా రంజిత్ సింగ్).

**శివాజీ ఛత్రపతి Sivaji chatrapati** ([illegible]) స్వతంత్ర మహారాష్ట్ర స్థాపకుడు శివాజీ. షాజీ భాన్స్లే కుమారుడు. తల్లి జిజియా ఇచ్చిన క్రమశిక్షణవల్ల, దాదాజీ కొండదేవునిదగ్గర క్షత్రియోచిత విద్యలను నేర్చి, ప్రసిద్ధ మత సంస్కర్తలైన తుకారామ్, సమర్థ రామదాస్‌లవల్ల ప్రభావితుడై, బిజాపూర్ సుల్తాన్‌ను ఎదిరించి, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్‌నెదిరించి, చివరికి 1674 లో ఛత్రపతి శివాజీ అనే బిరుదుతో 'స్వరాజ్యాన్ని' స్థాపించినాడు. పశ్చిమతీరం దామన్‌నుంచి కార్వార్‌వరకున్న ప్రాంతాన్ని పాలించి, కర్ణాటకంమీద దండెత్తినాడు. శ్రీశైలం దర్శించినాడు. హైదరాబాద్ దర్శించి తానీషాతో సంధిచేసుకొన్నాడు. జింజి వెల్లూర్ దుర్గాలను ఆక్రమించి, తంజావూర్ మీదపడి వెంకోజీని సామంతుడుగా చేసుకొన్నాడు. సత్పరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టినాడు. ఇతనిని జాతి నిర్మాతలలో ఒకడుగా పేర్కొనవచ్చు.

## శ్రా

**శ్రామిక సంఘ వాదము Syndicalism** [illegible] శతాబ్దం చివరిభాగంలో జనించిన [illegible]. శ్రామిక సంఘాలద్వారా వర్గపోరాటంతో విప్లవాన్ని సాధించి, రాజ్యాన్ని, రాజ్య యంత్రాంగమైన ప్రభుత్వాన్ని తొలగించి సమాజాధిపత్యాన్ని శ్రామిక సంఘపరం చేయ

వలెననేదే ఈ వాదం ముఖ్యభావన. ప్రత్యక్ష [illegible] [illegible] [illegible] [illegible] చర్యలద్వారా ఈ లక్ష్యాన్ని సాధించవలెనని [illegible]



**శ్రీరాములు, పొట్టి Sriramulu Potti** ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము ఏర్పడవలెనని దీక్ష వహించి ప్రాణత్యాగము చేసిన వీరుడు (1901-1952). మద్రాసులో జన్మించినాడు. ఇంజనీరుగా పనిచేసి 1927 లో పదవికి రాజీనామా చేసి, గాంధీనాయకత్వంలో [illegible] సమరంలో చేరి, అనేకసార్లు జైలు [illegible] 1952 లో 58 రోజులపాటు [illegible] ప్రాణం [illegible] [illegible]



**శ్రేయోరాజ్యము Welfare State** రాజ్యంలో అందరికీ, సాంఘిక, ఆర్థిక రాజకీయన్యాయం సమకూర్చే వ్యవస్థ నేర్పరిచి ప్రజల శ్రేయస్సునే పెంపొందించడానికి ప్రయత్నించవలె ననేదే శ్రేయోరాజ్యసిద్ధాంతము. [illegible] [illegible] పెంపొందించవలసి [illegible] [illegible] [illegible]



**షార్లమాన్ Charlemagne** చార్లెస్ ది గ్రేట్ లేదా షార్లమాన్ (క్రీ.శ. 768-814), మధ్య యుగంలో ఫ్రాన్సురాజు ఫ్రాంక్‌ల నాయకుడు. వారి రాజులందరిలో అగ్రగణ్యుడు. సైనిక బలంతో యూరప్ నంతటినీ స్వాధీనం చేసుకొన్నాడు. క్రైస్త [illegible] [illegible] అతను ఒక [illegible] [illegible] [illegible] [illegible] షార్లమాను [illegible] [illegible] [illegible]



**షింటోమతము Shintoism** జపానులోని మతము షింటోమతము. ఈ మతంలో ఆరాధనకు సూర్యుడికి ప్రధాన స్థానముంది. షింటో దేవతలమార్గము. షింటో ప్రధాన ప్రకృతి శక్తులను ఆరాధించేది. షింటో ప్రధాన తత్త్వము. "దేవతలను పూజించు, దేశాన్ని ప్రేమించు, అతని ఆజ్ఞనుశిరసావహించు." ఈ మతము [illegible] [illegible] [illegible] [illegible] దానికి [illegible]

**షిక్‌దార్ Shiqdar** [illegible] [illegible] [illegible] [illegible]

**షిక్‌దార్ - ఇ - షిక్‌దారన్** షేర్షాపరిపాలనలో ఇతడు సర్కారుకు పెద్ద. ఇతడు ప్రభుశ్రేణికి చెందిన వాడయి ఉండవలె. ఇతని ప్రధానమైన విధులు: శాంతి భద్రతలను కాపాడటం, షిక్‌దార్ లమీద అజమాయిషీ చేయడం, రాజాజ్ఞను ఉల్లంఘించిన జమీందార్లను అణిచివేయడం.

## షె

**షెర్మన్-ఆంటీ-ట్రస్ట్ చట్టము Sherman anti Trust Act** అమెరికాసంయుక్తరాష్ట్రాలలో గుత్త వ్యాపారసంస్థలు ట్రస్ట్‌లనీ, వాటిని అదుపులో ఉంచడానికి ఫెడరల్ ప్రభుత్వం జారీ చేసిన చట్టము. ఇది ట్రస్ట్‌ల గుత్త వ్యాపారాన్ని పూర్తిగా నిషేధించింది. షెర్మన్ అనే అతడు (సెనేటర్) దీనికి కారకుడు కాబట్టి ఆ పేరు వచ్చింది.

## షో

**షోగునేత్ Shogunate** క్రీ. శ 1205-1333లో జపాన్‌లో 'హోజ్' పరిపాలనలో ఆషికాగాత కాంజి తిరుగుబాటు చేసి, ఆ పరిపాలనను కూలదోసి షోగునేత్ అనే ఫ్యూడల్ వ్యవస్థను స్థాపించినాడు. రాజధానిని 'కుయుతో' కు మార్చినాడు. దీని ఫలితము ఎడతెగని ఫ్యూడల్ కలహాలకు జపాన్ ఆలవాలమయింది.

## స

**సంగంయుగం Sangam Age** దక్షిణ భారతంలో తమిళచరిత్రలో సంగంయుగం ప్రసిద్ధి చెందింది. సాతవాహనయుగానికి సమకాలికము. 'సంగం' అనేది మధురైలోని ప్రాచీనకవి, పండితపరిషత్తు. ఇందులో సభ్యులైన వందలకొద్దీ కవులు సృష్టించిన సారస్వతమే సంగం వాఙ్మయంగా ప్రసిద్ధమయింది. దీనిలో తమిళదేశసంస్కృతి స్పష్టంగా ప్రతిఫలిస్తూఉంది.

**సంచితవోటుపద్ధతి Cumulative system of voting** ఒక నియోజకవర్గంనుంచి ఎంత మంది అభ్యర్థులు ఎన్నిక కావలసి ఉన్నారో అన్ని వోట్లు నియోజకుడు వేయటానికి అనుమతించే వోటు పద్ధతి సంచితవోటు పద్ధతి.

**సంపద స్రావ సిద్ధాంతము Drain theory** బ్రిటిష్‌వారు భారతదేశాన్ని ఆర్థికంగా దోపిడి చేయడాన్ని బట్టి దాదాభాయ్‌నౌరోజీ సామ్రాజ్య స్వభావాన్ని గురించి: సంపదస్రావసిద్ధాంతాన్ని (డ్రెయిన్ థియరీ) రూపొందించినాడు.

**సభాపతి Speaker** ప్రజాస్వామ్యప్రభుత్వాలలో శాసనసభలు ఎన్నికయిన తరవాత, దిగువసభ చర్చనీయాంశాలను, కార్యక్రమాలను కొన్ని ఎన్నికైన నియమనిబంధనల ప్రకారం నిర్వహించడానికి ఎన్నికైన సభాధ్యక్షుడు. ఇంకొకరిని ఉప సభాపతిగా కూడా ఎన్నుకోవడం జరుగుతుంది. దిగువ శాసనసభ కాలపరిమితి దాకా పదవిలో ఉంటాడు. అంతకుముందు ఏ పార్టీకి చెందినా ఎన్నికైన తరవాత ఏ పార్టీకి చెందరు.

**సభాహక్కులతీర్మానము Privilege Motion**

శాసనసభా కార్యక్రమాలకు ఎట్లాంటి అవరోధం కలగనీయకుండా సభ్యులకు, సభకు ప్రత్యేక హక్కులున్నాయి. సభా హక్కులకు భంగంవాటిల్లినదని తలచినప్పుడు శాసనసభ గావించే తీర్మానము. దీనిప్రకారం ఆ హక్కులను భంగపరిచే వారినిగాని న్యూనపరచడానికి ప్రయత్నించిన వారిని గాని శిక్షించడానికి సభకు పూర్తి హక్కు ఉన్నది.

**సమష్టిబాధ్యత Collective Responsibitity** ప్రభుత్వంలో మంత్రివర్గసభ్యులు శాసనసభకు సమష్టి బాధ్యత వహించవలెననేది. ఏ ఒక్క మంత్రి ప్రతిపాదన వీగిపోయినా మంత్రివర్గమంతా రాజీనామా చేయవలె. మంత్రులందరూ సమైక్యంగా అవిభాజ్యమైన బాధ్యత వహించి ఒకే వ్యక్తిగా వ్యవహరించవలె. ఇది బాధ్యతాయుత ప్రభుత్వం లోని ముఖ్యలక్షణాలలో ఒకటి.

**సమష్టి భద్రత Collective Security** రూఢమైన అంతర్జాతీయ వ్యవస్థమీద జరిగే దాడిని నివారించడానికిగాని, తిప్పికొట్టడానికిగాని ఉమ్మడిగా చర్య తీసుకోవడానికి ఉద్దేశించిన యంత్రాంగము. మధ్యతరహా రాజ్యాలమూలంగాను, అగ్రరాజ్యాలలో దేనిమూలంగానయినా శాంతిభద్రతలకు ప్రమాదం వాటిల్లకుండా ఆరికట్టే శక్తి.

**సమష్టి వాదము Collectivism** సామ్యవాద పద్ధతులలో ఒకటి. రాజ్యానికి వ్యతిరేకం కాదు. ఉత్పత్తి సాధనాలన్నింటిని జాతీయం చేయవలె, పరిశ్రమలన్నిటినీ జాతీయంచేసి ప్రభుత్వాధీనం లోనే ఉంచవలెనని చెబుతుంది.

**సమాఖ్య రాజ్యాంగము, ప్రభుత్వము Federal Constitution Government** కొన్ని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాలు కారణాంతరాలవల్ల తమ స్వతంత్ర ప్రతిపత్తిని కొంత విడనాడి ఒక ఒడంబడిక చేసుకొని ఒక సమాఖ్య రాజ్యంగా రూపొందుతాయి. అటువంటి రాజ్యంలో ప్రభుత్వం ముఖ్యలక్షణాలు: రాజ్యాంగ ఆధిపత్యము, కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ, స్వతంత్ర న్యాయశాఖ రాజ్యాంగాన్ని సంరక్షించేది.

**సమానత్వము Equality** రాజనీతి శాస్త్ర పరిభాషలో సాంఘిక, ఆర్థిక, రాజకీయాలలో ప్రజలందరికి జాతి, మత, లింగ, వర్ణ, భాషా, ప్రాంతీయ, విద్యాసంపన్నతల వివక్షత లేకుండా ఉండటమే. హెచ్చుతగ్గులు లేకుండా పౌరులంతా హక్కులన్నింటిని అనుభవించగలిగేటట్లు ఉండటం.

**సరిహద్దు గాంధి Frontier Gandhi** భారత స్వాతంత్ర్య సమరంలో 1930-31 లో ఉప్పు సత్యాగ్రహం జరిగినప్పుడు వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ అహింసా మార్గాన ఉద్యమం సాగించినందువల్ల ఆతనిని సరిహద్దు గాంధి (ఫ్రాంటియర్ గాంధి) అన్నారు. అతని అనుచరులు ఖుదాయ్ ఖిద్మత్‌గార్స్ అనే సంస్థ వాలంటీర్లు-రెడ్‌షర్ట్‌లు.

**సర్కార్ Sarkar** షేర్షాకాలంలోను, మొఘల్‌ల పరిపాలనలోనూ సర్కార్ ఒక ప్రాదేశిక విభాగము. షేర్షా తనరాజ్యంలో 66 సర్కార్‌లను ఏర్పాటు చేసినాడు.

**సర్దేశ్‌ముఖి Sardeshmukhi** మహారాష్ట్ర నాయకుడైన శివాజీపాలనలో విధించిన పన్నులలో ఒకటి. ఆదాయములో 1/10 వ భాగము ప్రతివానిదగ్గరనుంచి వసూలుచేసినది. దేశాయ్, దేశస్వామి, దేశ్‌ముఖ్ అనే ప్రాంతీయ నాయకులకు పెద్ద వంశపారంపర్యంగా వస్తున్న ఈ హక్కును గుర్తించి సర్దేశ్‌ముఖ్‌కి ఇచ్చిన పన్నుకావడంచేత దీనికి సర్దేశ్‌ముఖి అనే పేరు వచ్చింది.

**సర్పలేఖనము Bonstrephedon** ఇది కుడి నుంచి ఎడమలకు వ్రాసిన లేఖనము. సింధు లిపి ఈ విధమైనదేనని కొందరు, చిత్రలిపి వంటిదని కొందరూ అన్నారు. ఇందులోని గుర్తులు చాలా

వరకు సాంకేతికాలే. కొన్ని మాత్రం మత్స్య, మానవ, పక్షి ఆకృతులలో ఉన్నాయి. ప్రథమంలో చిత్రరూపాలుగా ఉండి క్రమంగా ఇవి గుర్తులుగా స్థిరపడినాయి. ఇంతవరకు 400 చిహ్నాలను గుర్తించడం జరిగింది.

**సర్వసత్తాధికారము** Soverginty
చూ : సార్వభౌమాధికారము.

**సర్వసమున్నతత్వము** Paramountcy భారతదేశ స్వదేశ సంస్థానాధీశులపట్ల బ్రిటిష్ ప్రభుత్వం వెల్లస్లీ కాలంలో అతడు సహాయక సంధి పద్ధతిని ప్రవేశపెట్టినాడు. మార్క్విస్ ఆఫ్ హేస్టింగ్స్‌కాలంలో ఆ పద్ధతికే కొత్తరూపాన్నిచ్చి, స్వదేశ సంస్థానాధీశులు ఆంగ్లేయుల సర్వసమున్నతత్వాన్ని అంగీకరించేటట్లు చేసినాడు. ఈ నూతన పద్ధతిలో సంస్థానాధీశులు ఆంగ్లేయుల ఆధిపత్యానికి లోబడి ఉంటామని మాట ఇవ్వవలె. ఆంగ్లేయులకు సామంతులు.
చూ : సహాయక సంధిపద్ధతి.

**సర్వోదయ ఉద్యమము** Sarvodaya అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సే సర్వోదయలక్ష్యము. గాంధీజీ ఆశించిన ఆదర్శ సాంఘిక వ్యవస్థకు ఇది ప్రతీక. ఈ వ్యవస్థలో అందరూ సమానులే. అందరూ శ్రమ ఫలితాన్ని పొందుతారు. బలహీనులను బలవంతులు రక్షిస్తారు. ప్రతివ్యక్తి అందరి శ్రేయస్సుకూ పాటుపడతాడు.

**సహాయక సంధిపద్ధతి** Subsidiary Alliance System వెల్లస్లీ సంస్థానాధీశులపట్ల అనుసరించిన పద్ధతి. ఆంగ్లేయుల మైత్రి నపేక్షించే సంస్థానాధీశుడు, ఆంగ్లేయులను తప్ప ఇతర విదేశీయులెవ్వరినీ తన కొలువులో చేర్చుకోకూడదు. తన సైన్యాలను తగ్గించుకోవలె, ఆంగ్లసైన్యము ఆ సంస్థానంలో ఉండవలె. దానికయ్యే ఖర్చు సంస్థానాధీశుడు భరించవలె, లేదా ఆ ఖర్చుకు సరిపడే ఆదాయం తెచ్చే ప్రాంతాన్నయినా ఆంగ్లేయుల కివ్వవలె; ఆ సంస్థానంలో ఆంగ్ల అధివాసి (రెసిడెంట్) ఉండి; అతని సలహాలను సంస్థానాధీశుడు పొందవలె. ఆంతరంగిక వ్యవహారాలలో సంస్థానాధీశునికి పూర్తిస్వేచ్ఛ ఉంటుంది; సర్వకాల సర్వావస్థలలోనూ శత్రుభయం లేక సంస్థానాధీశుని రక్షించే బాధ్యత ఆంగ్లేయులది. ఈ పద్ధతి ఫ్రెంచివారిని దేశంనుంచి పారదోలి ఆంగ్ల సార్వభౌమత్వం స్థాపించడానికి ఉద్దిష్టమయింది.
చూ : సర్వసమున్నతత్వము.

**సహాయ నిధులు** Grants-in-aid ప్రభుత్వంలో, ఉదాహరణకు సమాఖ్య ప్రజాక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయంగా ఇచ్చే నిధులు. వీటిని ఖర్చుపెట్టడంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం విధించిన నియమ నిషేధాలను పాటించవలె. ఒక సంస్థ వేరొక సంస్థకు సహాయం చేసే దృష్టితో ఇచ్చే నిధులు. సంస్థలు, కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలైనా కావచ్చు, ప్రభుత్వ శాఖలైనా కావచ్చు.

# సా

**సాంఘిక శాస్త్రాలు** Social sciences సాంఘిక జీవనంలోని వివిధ విషయాల మీద అధ్యయనం చేసే శాస్త్రాలను 'సాంఘిక శాస్త్రాలు' అంటారు. చరిత్ర, రాజనీతి శాస్త్రము, అర్థ శాస్త్రము, సమాజ శాస్త్రము, నీతి శాస్త్రము, తత్త్వ శాస్త్రము, మనోవిజ్ఞాన శాస్త్రము, మొదలైనవి సాంఘిక శాస్త్రాలు.

**సాంస్కృతిక పునరుజ్జీవనము** Renaissance యూరప్‌లో 14వ శతాబ్దం నుంచి 16వ శతాబ్దం

వరకు ఏర్పడిన సాంస్కృతిక వైజ్ఞానిక పరిణామాన్ని సాంస్కృతిక పునరుజ్జీవనము అంటారు. సూక్ష్మంగా ఇది ప్రాచీన గ్రీక్, రోమన్ సంస్కృతుల పునరుజ్జీవనము, తద్వారా ఆధునిక సాహిత్యకళారంగాలలో కలిగిన మార్పు. దీని లోని ముఖ్యాంశాలు ఇంకా మానవతా వాదము, మత విద్యలపట్లనిరసన, నూతన జ్ఞానాన్వేషణ, వైజ్ఞానిక, భౌగోళిక పరిశోధనలు.

**సాతవాహనులు Satavahanas** మౌర్య సామ్రాజ్యం క్షీణించిన అనంతరం దక్కన్‌లో ఆంధ్ర సామ్రాజ్యాన్ని స్థాపించినవారు. పురాణాలలో ఆంధ్రులనీ, శాసనాలలో సాతవాహనులనీ, ఉండటంచేత వీరిద్దరూ ఒకరు కాదని వాదన ఉన్నా, పేర్లు రెండింటిలోను ఒకటిగానే కనిపిస్తున్నందువల్ల ఒకరే అని నిర్ధారణ అయింది. 'సాత 'అనేది వంశ నామము. 'ఆంధ్ర' అనేది దేశానికి గాని, జాతికి గాని చెందినది. సాతవాహన సామ్రాజ్యానికి మూలపురుషుడు శ్రీముఖుడు. క్రీ. పూ. 3వ శతాబ్ది నాలుగోపాదం మొదలు, క్రీ. శ. మూడో శతాబ్ది మొదటిపాదం వరకు రాజ్యం చేసినారు. ఈ వంశ రాజులలో ముఖ్యుడు 23-వరాజు, గౌతమీపుత్ర శాతకర్ణి. చివరికి ఈ సామ్రాజ్యము విచ్ఛిన్నమై అభీరులు, ఇక్ష్వాకులు, చుటుకులస్తులు, పల్లవులు, వివిధ ప్రాంతాలను ఆక్రమించుకొన్నారు.
చూ : గౌతమీ పుత్ర శాతకర్ణి: ఆంధ్రులు, సాతవాహనులు.

**సామాజిక ఒడంబడిక సిద్ధాంతము Social contract theory** రాజ్యము మానవులు ఉద్దేశ పూర్వకంగా చేసుకొన్న ఒడంబడిక ఫలితమే అనేది ఈ సిద్ధాంతం సారాంశము. దీనిని ప్రతి పాదించిన వారు ముఖ్యంగా థామస్ హాబ్స్, జాన్ లాక్, జీన్‌జాక్స్ రూసోలు. వీరు మానవ జీవితాన్ని పూర్వ సాంఘిక (ప్రీసోషల్), పూర్వ రాజకీయ (ప్రీ పొలిటికల్) అని విభజించినారు. రాజ్యము ఏర్పడక ముందు ప్రాకృతికావస్థ ఉండేదని, దానిలో ఏర్పడిన ఇబ్బందులను [illegible] మానవులు పరస్పర సమ్మతితో [illegible] ఏర్పరచుకొన్నారని [illegible] ఇది విమర్శకు లోనైంది. [illegible] కనిపించదు. కల్పితంగా [illegible] ఈ సిద్ధాంతం మూలంగానే [illegible] గల సంబంధం [illegible] ప్రజల సమ్మతిమీద ఆధారపడి [illegible] మానవులకు పూర్వం [illegible] మైంది.

**సామ్యవాదము Socialism** [illegible] నం తెచ్చిన అవస్థలకు [illegible] జనించింది. ఉత్పత్తి సాధనాలు [illegible] మాన్యంలో ఉంచి, సంపదను సమానంగా [illegible] చేయడం సామ్యవాదలక్ష్యం. [illegible] జాగుచేయడానికి, ఉత్పత్తి [illegible] దృక్పథంతో జరిపి, సంపదను [illegible] వినియోగించడానికి ఉద్దేశించిన [illegible] వాద సిద్ధాంతాన్ని [illegible] బద్ధంగా, శాంతిమార్గాన [illegible] కాని రావలెననే వారు కొందరు. [illegible] కాంతతో ఏర్పడవచ్చునని [illegible] ఇట్లా వివిధ సామ్యవాద [illegible] [illegible] రూపాన్ని [illegible]

**సామ్రాజ్యవాదము Imperialism** [illegible] మైన జాతి లేదా రాజ్యము [illegible] దాయాలు నివసించే దేశాలను [illegible] దమే సామ్రాజ్యవాదము.

**సారవంతమైన చంద్రరేఖ Fertile crescent** క్రీ. పూ. 4000 ప్రాంతంలో [illegible] శాఖనుంచి ఉత్తర [illegible] వరకూ సారవంతంగా ఉండేది. ఈ ప్రాంతము [illegible] అర్ధచంద్రాకారంగా ఉండటంవల్ల [illegible] కాడుకు సారవంతమైన చంద్రరేఖ అన్నారు.

**సార్వభౌమత్వ బహుత్వ సిద్ధాంతము Pluralistic theory of sovereignty.**
చూ : బహుత్వవాదము

**సార్వభౌమాధికారము Sovereignty** శాసనాలు చేయడానికి, బల ప్రయోగంతోనైనా అమలు చేయడానికి రాజ్యానికి ఉన్న అత్యున్నతాధికారము లేదా సార్వభౌమాధికారము లేదా సర్వోన్నతాధికారము. దీని లక్షణాలు నిరపేక్షత, సార్వజనీనత, శాశ్వతత్వము, అనన్యసంక్రమత్వము, అవిభాజ్యత సార్వభౌమాధికారము. సార్వభౌమత్వం నాలుగు రకాలు: నామమాత్రపు సార్వభౌమత్వము, వాస్తవ సార్వభౌమత్వము, అంతర సార్వభౌమత్వము, బాహ్య సార్వభౌమత్వము.

# సి

**సింధు (లోయ) నాగరకత Indus valley civilisation** సింధు రాష్ట్రంలోని లార్ఖానా జిల్లాలో మొహంజొదారో, పంజాబ్ రాష్ట్రంలోని మాంట్‌గామరీజిల్లాలో హరప్పా ప్రదేశాలలో 1922 లో దొరికిన శిథిలాలను బట్టి ఈ ప్రాంతపు నాగరకత దాదాపు 4,000 సంవత్సరాల నాటిదని చాల మంది అభిప్రాయపడుతున్నారు. సింధునది ప్రాంతంలో ఈ లోయలో నాగరకత వెలసినందువల్ల 'సింధు (లోయ) నాగరకత' అని అన్నారు. దీనిని మూలభారతీయ నాగరకత (ప్రొటో ఇండియన్ సివిలేజేషన్) అనీ, హరప్పా నాగరకత అనీ అంటారు. ఇది తామ్ర శిలాయుగానికి చెందినది. ఈ సంస్కృతీ నిర్మాతలు ఆర్యేతరులేనని, ప్రధానంగా ద్రావిడులై ఉంటారని చెప్పడం భారతచరిత్రగతికి అనుగుణమయిందని అంటారు. ఈ నాగరకతకు చెందిన శిథిలాలు బెలూచిస్తాన్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, నర్మదా తీరాలలో దొరికినాయి.

**సిద్ధసైన్యము Standing Army** భారతదేశంలో సుల్తాన్‌ల పాలనలో ముఖ్యంగా అల్లాఉద్దీన్ ఖిల్జీ పాలనలో, ప్రభుత్వము జాగీర్దార్‌లమీద సైన్య సేకరణకు ఆధారపడక, సిద్ధసైన్యము తయారుచేసేది. ఇందులోని సైనికులను, సేనాపతులను ప్రభుత్వమే నియమించి జీతాలిచ్చేది. సైనికులకు గుర్రాలు, ఆయుధాలు, ఇతర సాధన సామగ్రి ప్రభుత్వమే సరఫరా చేస్తుంది.

**సిపాయిల తిరుగుబాటు Sepoy Mutiny** 1857 బ్రిటిష్ పరిపాలనపట్ల భారతదేశంలో కలిగిన అసంతృప్తివల్ల 1857 లో పెద్ద తిరుగుబాటు జరిగింది. దీనిలో సిపాయిలు ప్రముఖ పాత్ర నిర్వహించినారు కాబట్టి ఆ పేరు వచ్చింది. అయినా సైనిక కారణాలతోబాటు అత్యంత క్లిష్టమైన రాజకీయ, ఆర్థిక, సంఘపరిస్థితులు కూడా కారణమైనాయి. కాని దీనిని బ్రిటిష్‌వారు చివరికి అణిచివేయగలిగినారు. దీనిని ప్రథమ భారత జాతీయ స్వాతంత్ర్యయుద్ధంగా (ఇండియన్ నేషనల్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్) అని కొందరు వర్ణించినారు. ఇది దేశవ్యాప్తం కాకపోవడంచేత విఫలమయింది. దీని ఫలితము బ్రిటిష్ కంపెనీ పాలన పోయి, బ్రిటిష్ సార్వభౌములకు బదిలీ అయింది. విప్లవాత్మకమైన పరిణామాలకు దారి తీసింది. కాబట్టి ఈ తిరుగుబాటును జాతీయ తిరుగుబాటు అనవచ్చు.

## సు

**సుబా Subah** అక్బర్ సామ్రాజ్యాన్ని సుబాలుగా విభజించి,సుబాలను సర్కార్‌లుగా, సర్కార్‌లను పరగణాలుగా విభజించినాడు. సుబాకు అధిపతి సుబేదార్.

**సుబేదార్ Subehdar** మొఘల్‌ల పాలనలో సుబాకు సర్వాధికారి. ఇతనిని సిపాహిసాలార్, నాజిమ్, సాహెబ్ సుబా అనే పేర్లతో పిలిచేవారు.

**సువర్ణభూమి Suvarnabhumi** ప్రాచీనకాలంలోని భారతీయులు ఇండో-చైనా ద్వీపకల్పాన్ని, మలయా ద్వీపసమూహాన్ని సువర్ణభూమి అనేవారు. మలయా ద్వీపకల్పాన్ని మాత్రం 'సువర్ణ ద్వీపము' అనేవారు.

**సుహృద్భావ శకము Era of good feelings** అమెరికా సంయుక్తరాష్ట్రాలలో జేమ్స్ మన్రో (1817-25) అధ్యక్షపదవి స్వీకరించగానే దేశమంతటా సుహృద్భావ పర్యటన చేసినాడు. 'కొలంబియన్ సెంటినెల్' అనే పత్రిక దీన్ని వ్యాఖ్యానిస్తూ సుహృద్భావ శకమారంభమైందని వ్రాసింది. మొదటిసారి పార్టీ విభేదాలు అంతరించినాయి. మన్రో 8 సంవత్సరాల పదవీకాలం ఈ పేరు పొందింది.

## సూ

**సూచితాధికారాలు Implied powers** రాజ్యాంగనిర్మాతలు ఊహించని విధంగా ప్రభుత్వ న్యాయస్థానానికి ఇమిడిఉన్న అధికారాలు. ఈ విధంగా అమెరికా సంయుక్తరాష్ట్రాలలో రాజ్యాంగాన్ని విస్తృతపరచడానికి, కేంద్ర ప్రభుత్వాధికారాలు పెరగడానికి అవకాశం కలిగింది. వీటినే స్వతస్సిద్ధ అధికారాలు అనవచ్చు.

**సూన్‌యాట్‌సేన్ Sunyat Sen** చైనాలో మంచూ చక్రవర్తులు బలహీనులయిన కారణంగా ఏర్పడిన పరిస్థితులలో చైనాలో రిపబ్లిక్ రాజ్యాన్ని స్థాపించినవాడు సూన్‌యాట్‌సేన్ (1912). అతడే మొదటి అధ్యక్షుడు. 1925 అతని మరణకాలందాకా చైనా రిపబ్లిక్ నిర్మాణంలో, కాంటన్ రాజధానిగా, కృషిచేసినాడు. క్వోమిన్‌టాంగ్ అనే ప్రజా జాతీయపక్షాన్ని స్థాపించినాడు. అతని సూత్రాలు సెన్. మిన్, షెన్. (జాతీయత, ప్రజాస్వామ్యము, సామ్యవాదము.

**సూఫీలు Sufis** హిందువులతో సంపర్కము వల్ల మహమ్మదీయులలో సంచలనం కలిగించగా ఏర్పడిన సూఫీసిద్ధాంతము. సూఫీలు కర్మవాదులు (మిస్టిక్స్). కర్మ, పునర్జన్మలను విశ్వసించినారు. హిందువుల 'వేదాంతా'నికి పోలిక ఉంది. సూఫీలు మతసహనం బోధించినారు.

## సె

**సెప్టెంబరు హత్యలు September Massaeres** ఫ్రెంచ్ విప్లవకాలంలో రాజు పదహారో లూయీని తొలగించిన నాటినుంచి సెప్టెంబర్ 1792, 20వ తేదీన జాతీయ కన్వెన్షన్ సమావేశమయ్యేవరకు దారుణ అరాచకం ప్రబలి, డాంటన్ అనే వాని నాయకత్వం కింద నిరంకుశపాలన నెలకొనా

దవం చేసింది. రాజాభిమానులను వివక్షతలేకుండా చంపించినాడు. ఈ దారుణం సెప్టెంబర్‌లో జరిగింది కాబట్టి, ఈ హత్యలకు సెప్టెంబర్ హత్యలని పేరు వచ్చింది.

**సెర్టియోరరి Certiorari** ఇది ఉన్నత న్యాయస్థానము కింది న్యాయస్థానానికి చేసే ఉత్తరువు. కింది న్యాయస్థానంలో ఉన్న వివాదము సక్రమంగా జరగడంలేదని భావించినప్పుడు దానికి సంబంధించిన రెకార్డులు అన్నీ పైకోర్టుకు ఈ ఉత్తరువు ప్రకారం పంపవలె.

## సై

**సైమన్ కమిషన్ Simon Commission** 1919 మాంట్‌ఫర్డ్ సంస్కరణలే విధంగా ఆచరణలో ఉన్నాయి అనే విషయాన్ని పరిశీలించడానికి బ్రిటిష్ ప్రభుత్వము సర్ జాన్ సైమన్ అనే అతని నాయకత్వాన 7 గురు సభ్యులుగల కమీషన్‌ని ఏర్పరిచింది (1928). ఇందులో భారతీయుడు ఒక్కడూ లేనందువల్ల జాతీయకాంగ్రెస్ దీనిని బహిష్కరించింది. ఆందోళనకర పరిస్థితులలోనే సైమన్‌కమీషన్ విచారణ పూర్తిచేసి నివేదికను సమర్పించింది. దీని ఆధారంగా రౌండ్‌టేబిల్ సమావేశాలు జరిగినాయి.

## సౌ

**సౌత్‌సీబబుల్ (దక్షిణ సముద్రపు బుగ్గ) South Sea Bubble** ఇంగ్లండ్‌లో 1711 లో దక్షిణసముద్ర సంఘము (సౌత్ సీ కంపెనీ) స్థాపితమై, కొద్దికాలంలోనే దివాలా దీసింది. వ్యాపారం నీటిబుడగ వేసినట్లు నష్టపోయింది. ఈ ఆర్థిక సంక్షోభానికి సౌత్ సీ బబుల్ అని పేరు వచ్చింది.

## స్కు

**స్కుటేజ్ Scutage** ఇది యుద్ధధనము. ఇంగ్లండ్‌లో నార్మన్‌రాజుల కాలంలో భూస్వామ్య పద్ధతి ప్రకరం ప్రభువులు సైనిక సేనలకు బదులుగా, పరిహారంగా కొంత సొమ్ము చెల్లించేపద్ధతి. దీనినే స్కుటేజ్ (యుద్ధధనము) అంటారు.. ఇది క్రమంగా ప్రభువుల సైనికశక్తి కోల్పోవడాని దారితీసింది.

## స్టి

**స్టిమ్‌సన్ సిద్ధాంతము Stimson Doctrine** అమెరికా సంయుక్తరాష్ట్రాల ఆంతరంగిక కార్యదర్శి స్టిమ్‌సన్. 1931 లో జపాన్‌పట్ల ప్రకటించిన సిద్ధాంతము. చైనా కొమిన్‌టాంగ్ ప్రభుత్వము మంచూరియాలో తమ అధికారాన్ని పునఃస్థాపితం చేయడానికి ప్రయత్నించినప్పుడు,జపాన్

బలప్రయోగంచేసి నైనా అధికారులను తొలగించి మంచూరియాలో కీలుబొమ్మ ప్రభుత్వాన్ని నెల కొల్పింది. సంధిషరతులకు వ్యతిరేకంగా బల ప్రయోగంద్వారా [illegible] రాజ్యాలను అమెరికా అంగీకరించదని ప్రకటించినారు.

# స్తూ

**స్తూపము Stupa** ఇది బౌద్ధకట్టడాలలో ఒకటి. గోళాకృతిలో బుద్ధుని తాలూకుగాని, బౌద్ధమతా చార్యుల తాలూకుగాని, శారీరకావశేషాలమీదనో, వారు ఉపయోగించిన వస్తుసామగ్రిమీదనో కడుతూ ఉంటారు. ఇది స్తూప ప్రధానభాగము అండము. అండంచుట్టూ వేదిక, దానిచుట్టూ శిలాప్రాకారము. కొంచెం ఎడంగా స్తూపాలకు ప్రధాన కారకాలైన శిలాప్రాకారము, రాతితోరణాలు ఉంటాయి. వేదిక, శిలాప్రాకారాల మధ్యభాగము ప్రదక్షిణ పథము. అండంపైన ఉండేది ఒక హర్మిక (పాల్పురి), దాని మధ్య ఒక ఛత్ర యష్టి. [illegible] స్తూపము ఈ పద్ధతిని [illegible] ఉంటుంది. ఆంధ్రరాష్ట్రంలో అమరావతి, నాగార్జునకొండ, ఘంటసాల, [illegible] మొదలైనచోట్ల బయటపడినాయి.

# స్థా

**స్థానిక ప్రభుత్వము Local Government** పరిపాలన సౌష్ఠవానికి, సౌలభ్యానికి ఒకదేశంలో పరిపాలన మొత్తం దేశానికే వ్యాప్తమైతే, దానిని కేంద్రప్రభుత్వమని, రాష్ట్రవ్యవహారాలకు పరి మితమైతే దానిని రాష్ట్రప్రభుత్వమని, రాష్ట్రం లోని అంతర్భాగాలైన మండలాలకు, జిల్లాలకు దానికి సంబంధించే పరిపాలనా విషయాలను నిర్వహించే ప్రభుత్వ విధానమైతే స్థానిక ప్రభుత్వ మని అంటారు.

# స్పా

**స్పాయిల్స్ సిస్టమ్ Spoils system** అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడు ఆండ్రూ జాక్సన్ (1829-37) పదవి నలంకరించిన తరవాత తన అనుచరులకు, శ్రేయోభిలాషులకు ఉద్యోగాలు పంచిపెట్టినారు. అతడు [illegible] అను చరులను చాలామందిని ఉద్యోగాలనుంచి తొలగించి వారి స్థానంలో తన అభిమానులను నియమించి నారు.

# స్వ

**స్వతంత్రన్యాయశాఖ Independent Judiciary** న్యాయము సక్రమంగా జరగవలెనంటే న్యాయ శాఖ ఏ విధమైన ఒత్తిడులకు లోనుకారాదు. న్యాయ స్థానాలు నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి [illegible]

అవసరం. రాజ్యానికి విరుద్ధంగా ఉన్న శాసనాలను త్రోసివేయవలెననే భయము, ఆదరణ మొదలైన బలహీనతలకు లోను కాకుండా పౌరులందరికీ న్యాయం చేకూర్చటానికి స్వతంత్ర న్యాయశాఖ అవసరము.

**స్వతంత్ర పార్టీ Swatantra party** భారత దేశంలోని సామ్యవాదపక్షాలకు వ్యతిరేకమైనదిగా 1959వ సంవత్సరంలో స్వతంత్ర పార్టీ స్థాపిత మైంది. ప్రప్రథమంగా 1962 సాధారణ ఎన్నిక లలో పాల్గొన్నది. శ్రీ చక్రవర్తి రాజగోపాలచారి, రంగా, మొదలైనవారు స్వతంత్రపార్టీ స్థాప కులు.

**స్వయంరద్దుచట్టము Self-Denying Ordinance** బ్రిటన్‌లో మొదటి చార్లెస్ రాజుకాలంలో జరిగిన అంతర్యుద్ధ సమయంలో సైన్యాధిపత్యంలో మార్పు అవసరమని తలచి, పార్లమెంట్ ఈ చట్టం ప్రవేశపెట్టింది. దీని ప్రకారం సభ్యులు తమ సైనిక పదవులకు రాజీనామా నిచ్చినారు. సైన్యాన్ని పున ర్వ్యవస్థీకరించడం జరిగింది.

**స్వరాజ్యము Swaraj** మహారాష్ట్ర ఛత్రపతి శివాజీ రాజ్యానికి 'స్వరాజ్య' మని నామకరణం చేసినాడు. స్వాతంత్ర్య పోరాటంలో స్వరాజ్య నినాదానికి భారత జాతీయ కాంగ్రెస్ వాడిన పదము ఇదే. తిలక్ 'స్వరాజ్యము నాజన్మహక్కు' అన్నాడు.

## స్వా

**స్వాతంత్ర్యప్రకటన Decalration of Independence** అమెరికా వలసల ప్రతినిధులు 1776 జులై 4న సమావేశమయి కాంగ్రెస్ స్వాతంత్ర్య తీర్మానాన్ని ప్రకటించినారు. ఈకాంగ్రెస్‌లో ప్రతి నిధులు తామంతా ఒకజాతిగా, ఒక ప్రజగా, ఒక ఐక్య దేశంగా ప్రకటించుకోవలసిన అగత్యము ఉందని తీర్మానము ఆదేశించింది. మూడోజార్జ్ రాజు నిరంకుశ ప్రభుత్వ విధానాన్ని తూలనాడింది.

## స్వే

**స్వేచ్ఛ Liberty** 'లిబర్టీ' అనేమాట లాటిన్‌భాషలో 'లిబర్' అనే పదం నుంచి పుట్టింది. 'స్వతంత్రంగా వ్యవహరించడం' అని అర్థం. అంటే 'ఎటువంటి నిర్బంధం లేకపోవడం' అనేదిఇందులోస్ఫురిస్తుంది. కాని వాస్తవానికి ఎటువంటి ఆంక్షలూ లేని స్వేచ్ఛ అనుభవించడం అసంభవము. స్వేచ్ఛ అంటే ఇతరుల స్వాతంత్ర్యానికి హాని కలిగించని స్వాతంత్ర్యము. స్వేచ్ఛ రకాలు: సహజ స్వేచ్ఛ, పౌర స్వేచ్ఛ, రాజకీయ స్వేచ్ఛ, ఆర్థిక స్వేచ్ఛ, జాతీయ స్వేచ్ఛ, సాంస్కృతిక స్వేచ్ఛ అనేవి.

**స్వేచ్ఛా పుత్రులు Sons of Liberty** అమెరికా విప్లవం తొలిరోజులలో, శామ్ఆడమ్స్, పాట్రిక్ హెన్రీ మొదలైనవారి నాయకత్వంలో 'స్వేచ్ఛా పుత్రులు' అనే ముఠాగా ఏర్పడి ప్రజా స్వామ్య ఉద్యమాన్ని కొనసాగించినారు.

**స్వేచ్ఛా వాణిజ్య విధానము Laissez faine** ప్రతి వ్యక్తికీ ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యము ఉండవలెనని ఈ సిద్ధాంతంలోని ముఖ్యాశయము.

# హా

**హంబుల్ పిటిషన్ అండ్ అడ్వైస్ Humble Petition and Advice** బ్రిటన్‌లో ఆలివర్ క్రామ్‌వెల్ కాలంలో 1654 లో పార్లమెంట్ సమావేశమై కొత్త రాజ్యాంగాన్ని తయారుచేసి, "మా వినయపూర్వకమైన మనవి, సలహా" (The Humble Petition and Advice) అని క్రామ్‌వెల్‌కు సమర్పించింది. రాజు పదవి స్వీకరించమని అన్నారు కాని సంరక్షకుని తన తరవాత కావలసినవారిని నియమించే అధికారాన్ని పొందినాడు. తన కుమారుడు రిచర్డ్ క్రామ్‌వెల్ అతని తరువాత సంరక్షకుడయినాడు.

**హక్కుల అర్జీ Petition of Rights** పార్లమెంట్ 1628 లో బ్రిటన్‌లో సమావేశమైనప్పుడు స్టూవర్ట్ రాజు మొదటి చార్లెస్‌కు సమర్పించిన అర్జీ. ఇది రాజాధికారాన్ని పరిమితంచేసి, రాజు సైనిక నియంత కాకుండా, సామాన్య ప్రజలను సైనిక న్యాయస్థానాలలో విచారించకుండా ఉండటానికి ఉద్దిష్టమైనది. ఇది ఒక పౌరపత్రంగా ఎంచబడయింది.

**హక్కుల చట్టము (శాసనము) Bill of Rights** 1688 రక్తరహిత విప్లవం ఫలితంగా ఇంగ్లండ్‌లో విలియమ్ ఆఫ్ ఆరంజ్, మేరీలను రాజ్యాధికారం వహించవలసిందిగా చేసిన అభ్యర్థనలతోబాటు పార్లమెంట్ ప్రజల హక్కులను కాపాడే నిబంధనలను చేసింది. ఇదే హక్కుల చట్టము. శాసనంగా 1689 లో రూపొందింది. ఇది రాజ్యాధికారాన్ని పరిమితం చేసింది. రాజు అధికారంతో చట్టాలను తాత్కాలికంగా రద్దుచేయకూడదు. పార్లమెంట్ ఆమోదంలేనిదే పన్నులు విధించకూడదు. హైకమిషన్ కోర్ట్‌వంటి న్యాయస్థానాలుంచరాదు. ప్రశాంతమైనకాలంలో రాజు పార్లమెంట్ సమ్మతిలేనిదే సిద్ధ సైన్యాలుంచరాదు. సైన్యం విషయంలో పార్లమెంట్ సాలీనా సైనిక చట్టం చేయవలె. అంటే పార్లమెంట్ ప్రతియేటా తప్పక సమావేశం కావలసిఉంది. స్వాతంత్ర్యయుతమైన ఎన్నికలు జరిగి, స్వేచ్ఛగా చర్చించడానికి హక్కు ఉండవలె. దీనివల్ల పార్లమెంట్‌కు ప్రభుత్వంమీద అదుపు, అధికారాలు పెరిగినాయి. రాజ్యాంగబద్ధమైన రాచరికానికి పునాదులు ఏర్పడినాయి.

**హక్కులు Rights** రాజ్యంలోని పౌరునికి హక్కులు ఉన్నాయి. మానవుడు తనలో అంతర్గతమై ఉన్న శక్తులను ఏ సాంఘిక జీవిత పరిస్థితులు లేకుండా రాణింప చేసుకోలేడో ఆ పరిస్థితుల యథార్థానికి హక్కులు. వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి, సమాజ ప్రగతికి అవి అవసరము. నైతిక హక్కులు, చట్టబద్ధమైన హక్కులు (పౌరహక్కులు, రాజకీయ హక్కులు) అని వివిధరకాల హక్కులు. చూ : పౌరహక్కులు

**హర్షవర్ధనుడు Harshavardhana** పుష్యభూతి వంశస్థుడు. స్థానేశ్వరం రాజ్యస్థాపనకు మూల పురుషుడు ప్రభాకరవర్ధనుడు. ఇతని కుమారుడే హర్షవర్ధనుడు. 606-647 వరకు పాలించి, ఇప్పటి తూర్పుపంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పడమటి బంగాళము చేరిన సామ్రాజ్యానికి అధిపతి అయినాడు. అయితే నర్మదానది దాటి దక్షిణానికి రాలేక చాళుక్యరాజు రెండో పులకేశిచే ఓడిపోయినాడు. హర్షునికాలంలోనే చైనా యాత్రికుడు హ్యుయాన్‌త్సాంగ్ భారతదేశాన్ని సందర్శించినాడు. (చూ : హ్యుయాన్‌త్సాంగ్). మహాయాన బౌద్ధమతంపై ఆసక్తి చూపినాడు. విద్యా, వాఙ్మయ పోషకుడు. 'కాదంబరి', 'హర్షచరితము'లను వ్రాసిన బాణుడు ఆస్థాన పండితుడు. హర్షుడుకూడ 'నాగానందము', 'ప్రియదర్శిక', 'రత్నావళి' అనే నాటకాలను రచించినాడు.

# హా

**హాబ్స్, థామస్ Hobbes Thomas** ఆంగ్ల రాజనీతి తత్త్వవేత్త (1588-1679). అతని 'లెవియాథన్' అనే గ్రంథంలో సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని విశదీకరించినాడు. ప్రాకృతికావస్థలో మానవులు ఒకరితో ఒకరు తగవులాడుకొంటూ ఉండేవారని, దుర్భర పరిస్థితినుంచి మానవుడు విముక్తుడు కావలెనని, మరణభీతి తొలగించుకోవలెనని, తోటిమానవులతో సమ్మతించి ఒక ఒడంబడిక చేసుకొంటాడు. ఇదే సామాజిక ఒడంబడిక. తమ సహజహక్కులను సార్వభౌముడనేవానికి (వ్యక్తిగాని, కొందరు వ్యక్తులుగాని) అర్పిస్తారు. సార్వభౌమాధికారానికి తిరుగులేదు. ప్రభుత్వమే సార్వభౌమాధికారాన్ని చెలాయిస్తుంది. ప్రభుత్వాన్ని ఎదిరించడానికి వ్యక్తులకు హక్కులేదు. పౌరస్వేచ్ఛ రాజ్యానికి వ్యతిరేకంగా ఉండకూడదు. ప్రభుత్వ వర్గీకరణ మాట ఎటున్నా నిరపేక్ష రాచరికము ఉత్తమమైనది అంటారు. ఈ సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని తరవాత జాన్‌లాక్, రూసోలు తమ సిద్ధాంతాలలో వినియోగించుకొన్నారు.

# హి

**హిట్లర్, హెర్ Hitler, Her** (1889-1945) నాజీపక్షనాయకుడై జర్మనీలో నియంతృత్వం నెరిపినాడు. 1933 లో అధికారంలోకి నాజీ (నేషనల్ సోషలిస్ట్) పక్షం తరఫునవచ్చి, క్రమేపి నియంతృత్వాధికారం నిర్వహించినాడు. నాజీ పార్టీ సిద్ధాంతం ప్రకారం ఫాసిస్టులవలెనే రాజ్యానికి సంపూర్ణాధికారము ఉంది, వ్యక్తి దానికి లోబడవలె. వేరే రాజకీయపక్షానికి తావులేదు. అయితే జర్మన్‌జాతి ఔన్నత్యము, యూదుజాతి హైన్యముగురించి ఉద్బోధించి, యూదులను దేశంనుంచి తరిమి, మూడో జర్మన్ సామ్రాజ్యాన్ని నెలకొల్పవలెనని ఉద్దేశించినవాడు. అతనిగ్రంథము 'మైన్ కాంఫ్' (నా పోరాటము) అతని కార్యక్రమం తెలుపుతుంది. విస్తరణకోసం దురాక్రమణ విధానాన్ని అనుసరించి, ఇటలీ, జపాన్‌లతో అక్షరాజ్యాలకూటమిచేరి, రెండో ప్రపంచ యుద్ధానికి కారకుడైనాడు. చివరికి ఓడి 1945 లో ఆత్మహత్య చేసుకొన్నాడు. జర్మన్‌లు అతనిని ఫూరర్ (అధినేత) అనేవారు.

# హు

**హుయాన్‌త్సాంగ్ Hieun tsang** భారతదేశానికి హర్షవర్ధనుడు (606-647) పాలిస్తున్నప్పుడు వచ్చిన చైనాయాత్రికుడు. 630 నుంచి 644 వరకు బౌద్ధక్షేత్రాలను సందర్శించి, బౌద్ధమత గ్రంథాలను సేకరించిడానికి పర్యటన చేసినాడు. హర్షవర్ధనుని బౌద్ధసభలలో పాల్గొన్నాడు. దక్షిణాన చాళుక్యరాజ్యము, పల్లవరాజ్యము సందర్శించి, తన అనుభవాలను చక్కగా వ్రాసినాడు. నలందా విశ్వవిద్యాలయం గురించి విపులంగా వర్ణించినాడు. ఇతనికి 'రెండో శాక్యముని' అనే పేరు ఉంది. ఇతనినే 'యువాన్ చ్వాంగ్' అని అనడం కద్దు.

## హె

**హెగెల్, జార్జ్ విల్ హెల్మ్ Hegel George Wilhelm** ఇతడు సుప్రసిద్ధ జర్మన్ రాజనీతి తత్త్వవేత్త (1770-1831). అతనితత్త్వ విచారణలో గతి తార్కికపద్ధతిని ఉపయోగించినాడు. జాతీయరాజ్యము సిద్ధాంతపరంగా రాజకీయాధికారాన్ని వ్యక్తంచేస్తుందనడం. ఆదర్శవాది. ఆదర్శవాదసిద్ధాంతము రాజ్యాలను మానవాభ్యున్నతికి అవసరమైన సాధనాలుగా కాక రాజ్యాన్నే పరమావధిగా భావిస్తుంది. (చూ: 'ఆదర్శవాదము') హెగెల్ పద్ధతి, తత్త్వవిచారము కార్ల్‌మార్క్స్‌ను మీద బాగా పనిచేసినాయి. ఇంగ్లండ్‌లోని రాజనీతి శాస్త్రజ్ఞుల ఉదారవాదసిద్ధాంతంలో మార్పులు రావడానికి దోహదం చేసింది. ఇటలీలో ఫాసిస్ట్ ఉద్యమానికి రూపకల్పన చేసింది.

**హెబియస్ కార్పస్ Habeus Corpus** రాజ్యాంగబద్ధమైన నివారణ చర్యలో పౌరునికి తన హక్కుల నిరూపణ, రక్షణకోసం సుప్రీమ్‌కోర్టు జారీచేయగలిగే రిట్‌లలో ఒకటి. ఒక వ్యక్తిని నిర్బంధించే అధికారిమీద ఇది జారీ అవుతుంది. ఈ ఆజ్ఞప్రకారం నిర్బంధించిన అధికారి, తన నిర్బంధంలో ఉన్న వ్యక్తిని కోర్టు ముందు హాజరు పరచవలె. కోర్టువిచారణ జరుగుతుంది.

## హే

**హేర్ విధానము Hare System** నైష్పత్తిక ప్రాతినిధ్యంలో ముఖ్యమైనది హేర్‌విధానము. థామస్‌హేర్ అనేఅతడు ఈ విధానాన్ని రూపొందించినాడు. వోటర్లు తాము కోరుకొన్న విధంగా బాలట్‌ప్రతం మీద ఉన్న పోటీదార్ల పేర్లకు సరిగ్గా 1, 2, 3, 4 అని సూచించవలె. ఎంత మంది ప్రతినిధులుకావలెనో అంతవరకు సూచనలు చేయవచ్చును. ఎన్నికకావడానికి ప్రతి అభ్యర్థి కొన్ని నిర్ణీతమైన వోట్లను (కోటా)పొందవలె. ఈ కోటా ఎన్నికలలో పోల్గొన్న వోటర్ల సంఖ్యను ఎన్నుకోవలసినస్థానాల సంఖ్యతో భాగిస్తే వచ్చే సంఖ్య. ఒక అభ్యర్థివోట్లను ఇతర అభ్యర్థులకు కొన్ని సందర్భాలలో బదిలీ చేయడానికి వీలుండదు. దీనినే సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోట్‌సిస్టమ్ అని, ఎంపికగా అభ్యర్థులను సూచించేపద్ధతి ఉన్నది కాబట్టి ప్రిఫరెన్షల్ సిస్టమ్ అనికూడా అంటారు.

## హై

**హైకోర్టు High Court** భారతదేశ రాష్ట్రాలలో ఉన్నత న్యాయస్థానము. రాష్ట్రపతి నిర్ణయించే ఒక ప్రధాన న్యాయమూర్తి మేరకు ఇతర న్యాయమూర్తులు ఉంటారు. రాష్ట్రపతి భారత సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తిని, రాష్ట్రగవర్నర్‌ను సంప్రదించి ఆ రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమిస్తాడు. ఇతర న్యాయమూర్తులను, ఆరాష్ట్రప్రధాన న్యాయమూర్తిని కూడా రాష్ట్రపతి సంప్రదిస్తాడు. హైకోర్టుకు ప్రాథమిక విచారణాధికారము, ఒరిజినల్ అధికారాలు, జిల్లాకోర్టుల నుంచి సివిల్ క్రిమినల్ కేసుల అప్పీళ్ళను విచారించే అధికారము, రిట్లుజారీచేసే అధికారము. దిగువ కోర్టులను అజమాయిషీచేసే అధికారము ఉన్నాయి.

# హొ

**హొయసాలులు** Hoysalas గంగవాడికి పశ్చిమంగా ఉన్న పర్వతప్రాంతము (మైసూర్ ప్రాంతము) హొయసాల వంశస్థుల జన్మస్థానము. ఈ వంశము మూలపురుషుడు 'సాలు' అనేవాడని, ఒక జైనయతి ఆజ్ఞాపించగా అతడు పులిని చంపినాడని, అందుకు ఆ పేరు కలిగిందని అంటారు. ద్వారసముద్రము (హళేబీడు) వారి ముఖ్యపట్టణము. రాజ్యస్థాపకుడు బిత్తిగ విష్ణువర్ధనుడు (1110-1152). రామానుజాచార్యుని ప్రోత్సాహంతో వైష్ణవుడైనాడు. ఈ రాజులలో ప్రసిద్ధుడు మూడో బల్లాలుడు, యాదవులతోనూ, పాండ్యులతోనూ యుద్ధాలు జరిపినాడు. చివరికి మధుర సుల్తానులతో యుద్ధం జరిగి, హొయసాల రాజ్యమంతరించింది. హొయసాలులు గొప్ప దేవాలయాలను, బేలూరు, హళేబీడు మొదలైనచోట్ల కట్టించినవి మనోహరమైన వాస్తు శిల్పసంపదకు పేరు పొందినవి.

# హ్యూ

**హ్యూమ్** ఎ. ఒ. **Hume A. O.** ఆంగ్లేయుడు. (1829) లో ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగి. భారతదేశం పట్ల అభిమానము గలవాడు. 1885లో భారతజాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపనలో ప్రముఖ పాత్ర వహించినవాడు. 1885-1908 కాలంలో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఉన్నాడు. భారత జాతీయ కాంగ్రెస్ జనకుడనీ 'వ్యవస్థాపకుడని' అన్నారు.